సమావేశము – III
వాల్యూం – I
నెం. 6

వెల : రూ. 170–00
30 జూలై, 2024
మంగళవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజి. నెం.
I. ప్రభుత్వ బిల్లు		
2024, యువ భారత నైపుణ్యాల విశ్వవిద్యాలయ – (ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం) బిల్లు.	...	01
II. 2024–2025 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక(బడ్జెట్)	...	01

2024–2025 సంవత్సరానికి గాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై రెండవ మరియు చివరి రోజు ఓటింగ్:

1. పశు సంవర్ధన మరియు మత్స్య పరిశ్రమ
2. క్రీడలు మరియు యువజన సేవలు
3. సాంఘిక సంక్షేమం
4. గిరిజన సంక్షేమం
5. అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం
6. నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి
7. పౌరసరఫరాల నిర్వహణ
8. వ్యవసాయం
9. సహకారం
10. పర్యాటక, కళలు మరియు సాంస్కృతికం

11. మత సంబంధ ధర్మాదాయాల నిర్వహణ

12. అడవులు, శాస్త్ర సాంకేతిక మరియు పర్యావరణం

13. రోడ్లు మరియు భవనాలు

14. మహిళా, శిశు మరియు వికలాంగుల సంక్షేమం

15. పంచాయతీరాజ్

16. గ్రామీణాభివృద్ధి

17. రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు సహాయం

18. గృహ నిర్మాణం

19. సమాచార మరియు పౌర సంబంధాలు

III. వాయిదా ప్రతిపాదనలు ... 24

IV. ప్రకటన : ... 25

V. **2024-2025 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక(బడ్జెట్) :** ... 25

2024-2025 సంవత్సరానికి గాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై రెండవ మరియు చివరి రోజు ఓటింగ్:

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎస్.ప్రసన్న కుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీమతి ఎస్. నాగమణి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎస్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
		శ్రీ సి.కె.వినోద్‌కుమార్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(మూడవ సమావేశం – ఆరవ రోజు)

మంగళవారము, జూలై 30, 2024

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER:- Now, we will take up Government Bill.

GOVERNMENT BILL

THE YOUNG INDIA SKILLS UNIVERSITY (PUBLIC-PRIVATE PARTNERSHIP) BILL, 2024.

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs to move the Motion for Leave to introduce the Young India Skills University (Public –Private Partnership) Bill, 2024.

SRI D.SRIDHAR BABU:- (MINISTER FOR INORMATIONI TECHNOLOGY, ELECTRONIC & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS):- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Young India Skills University Public-Private Partnership Bill, 2024.

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave to be granted to introduce the Young India Skills University Public - Private Partnership Bill, 2024.

Those who are for the Motion, please say Aye'

Those who are against, please say 'No'

'Ayes have it 'Ayes' have it

The Motion is carried and the Bill is introduced.

2024–2025 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక(బడ్జెట్) - 2024–2025 సంవత్సరానికి గాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై రెండవ మరియు చివరి రోజు ఓటింగ్.

మిస్టర్ స్పీకర్:- సభ్యులకు మనవి. నిన్న రాత్రి 3.15 నిమిషాల వరకు సభ జరిగింది. 19 పద్దులపై చర్చ మరియు సమాధానాలకు సంబంధించిన చర్చ జరిగింది. నేడు కూడా 19 పద్దులపై చర్చ జరగవలసి ఉంది. తదనంతరం గౌరవ మంత్రులు సమాధానం ఇవ్వవలసి ఉంటుంది. అన్ని డిమాండ్లను కలిపి ఒకేసారి చర్చకు తీసుకోవడం జరుగుతుంది. కావున సభ్యులు తాము మాట్లాడాలనుకున్న డిమాండ్లకు పరిమితమై ఒకేసారి క్లుప్తంగా మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

సమయాభావాన్ని దృష్టిలో ఉంచుకొని నిన్నటిలాగా సుదీర్ఘ ఉపన్యాసాలు ఇవ్వకుండా, సభ్యులకు కేటాయించిన 15 నిమిషాల్లోనే తప్పని సరిగా తమ ప్రసంగాలను ముగించవలసిందిగా కోరుతున్నాను. ఈరోజు అజెండాలో అంశాలు ఎక్కువగా ఉన్నందున, సభ్యులు సహకరించాలని నా మనవి.

MR.SPEAKER:- I request the Minister for Agriculture on behalf of the Chief Minister to move the Demand No.XXVIII (28) - Veterinary, Animal Husbandry and Fisheries.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, ధన్యవాదాలు. తమరికి మరియు ప్రతిపక్షసభ్యులందరికీ కూడా ధన్యవాదాలు. నిన్న పగలు మూడు గంటల వరకు సభ జరుగుతుందన్నారు. కానీ, రాత్రి మూడు గంటల వరకు సభను కొనసాగించడానికి సహకరించిన వారందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

II. <u>ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2024- 2025:</u>

SECOND AND LAST DAY of voting of Demands for Grants for 2024-2025:

SRI TUMMALA NAGESHWARA RAO (MINISTER FOR AGRICULTURE, MARKETING, CO-OPERATION, AND HANDLOOMS & TEXTILES) (DEPUTIZING THE CHIEF MINISTER) :- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1970,84,04,000/- under Demand No.XXVIII (28) - Veterinary, Animal Husbandry and Fisheries, Dairy Development."

SRI TUMMALA NAGESHWARA RAO (MINISTER FOR AGRICULTURE, MARKETING, CO-OPERATION, AND HANDLOOMS & TEXTILES) :- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.33,493,87,55,000/- under Demand No.XXVII (27) - Agriculture."

"That the Government be granted a sum not exceeding Rs. 146,87,07,000/- under Demand No.XXX (30) - Co- operation."

SMT.KONDA SUREKHA (MINISTER FOR ENVIRONMENT & FOREST, ENDOWMENTS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.426,30,26,000/- under Demand No.XV (15) - Sports and Youth Services."

SMT.KONDA SUREKHA (MINISTER FOR ENVIRONMENT & FOREST, ENDOWMENTS) :- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.237,07,27,000/- under Demand No.XXVI (26) Administration of Religious Endowments."

"That the Government be granted a sum not exceeding Rs.1063,87,07,000/- under Demand No.XXIX (29) Forest, Science, Technology and Environment."

SMT.D. ANASUYA SEETHAKKA (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY) WOMEN & CHILD WELFARE (DEPUTIZING THE CHIEF MINISTER):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.28724,53,30,000/- under Demand No.XXI (21) - Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.15,123,91,97,000/- under Demand No.XXII (22) Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.3002,60,27,000/- under Demand No.XXIV (24) Minority Welfare."

SMT.D. ANASUYA SEETHAKKA (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY) WOMEN & CHILD WELFARE:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2669,81,07,000/- under Demand No.XXV (25) Women, Child and Disabled Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.9341,56,34,000/- under Demand No.XXXI (31) - Panchayat Raj."

"That the Government be granted a sum not exceeding Rs.13179,54,57,000/- under Demand No.XXXII (32) - Rural Development."

SRI NALAMADA UTTAM KUMAR REDDY (MINISTER FOR IRRIGATION & CAD, FOOD & CIVIL SUPPLIES):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.22160,48,96,000/- under Demand No.XXXIII (33) - Irrigation and Command Area Development."

"That the Government be granted a sum not exceeding Rs.2497,71,64,000/- under Demand No.XXXVIII (38) Civil Supplies Administration."

SRI JUPALLY KRISHNA RAO (MINISTER FOR PROHIBITION & EXCISE, TOURISM & CULTURE AND ARCHAEOLOGY):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.620,16,82,000/- under Demand No.XXXVII (37) Tourism, Art and Culture."

SRI KOMATIREDDY VENKAT REDDY (MINISTER FOR ROADS & BUILDINGS CINEMATOGRAPHY):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.5787,49,38,000/- under Demand No.XI (11) Roads and Buildings."

SRI PONGULETI SRINIVAS REDDY (MINISTER FOR REVENUE AND HOUSING, INFORMATION & PUBLIC RELATIONS):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1161,79,83,000/- under Demand No.V (5) Revenue, Registration and Relief."

"That the Government be granted a sum not exceeding Rs.8424,06,97,000/- under Demand No.XVIII (18) Housing."

"That the Government be granted a sum not exceeding Rs.424,78,59,000/- under Demand No.XIX (19) Information and Public Relations."

MR.SPEAKER:- Demands are moved. Cut Motions No.19 to 32 are deemed to have been moved. Now. the discussion on the Demands for grants.

DEMAND No. XV - SPORTS AND YOUTH SERVICES

Sri Thanneeru Harish Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 426,30,26,000/- for Sports and Youth Services by Rs. 100/-

సిద్దిపేట్ నియోజకవర్గంలో - వాలీబాల్ అకాడమీ ప్రారంభించకపోవడం, కోచ్‌లు నియమించకపోవడానికి నిరసనగా.

DEMAND No. XXV - ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS

Sri Ram Rao Pawar:- Speaker Sir, I beg to Move:

To reduce the allotment of Rs. 237,07,27,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

Inadequate allocation and spending on development of Hindu temples inspite of huge income generated in the State of Telangana.

DEMAND No. XXI - SOCIAL WELFARE

Sri Thanneeru Harish Rao:- Speaker Sri, I beg to move:

To reduce the allotment of Rs. 28724,53,30,000/- for Social Welfare by Rs. 100/-

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడానికి నిరసనగా, హాస్టల్ పిల్లలపై భువనగిరిలో రేప్ జరగడం, హాస్టల్స్, రెసిడెన్షియల్‌స్కూల్స్‌లో ఫుడ్ పాయిజన్, దళితబంధు నిధులు కేటాయించనందుకు నిరసనగా ఆర్.టి.ఎఫ్./ఎం.టి.ఎఫ్. బిల్ పెండింగ్ కు నిరసనగా.

DEMAND No. XXII - TRIBAL WELFARE

Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 15123,91,97,000/- for Tribal Welfare by Rs. 100/-

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయనందుకు, హాస్టల్స్‌లో ఫుడ్ పాయిజన్ జరగడం, ఓవర్సీస్ స్కాలర్షిప్ నిధులు విడుదల చేయనందుకు నిరసనగా, నిర్మాణంలో ఉన్న తండా రోడ్స్‌కు, జి.పి. బిల్డిగ్స్‌కు నిధులు విడుదల చేయకపోవడం, నిర్మాణంలో ఆలస్యానికి నిరసనగా ఆర్.టి.ఎఫ్/ఎం.టి.ఎఫ్. బిల్ పెండింగ్.

DEMAND No. XXIV - MINORITY WELFARE

Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3002,60,27,000/- for Minority Welfare by Rs. 100/-

మైనారిటీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆర్.టి. బిల్ పెండింగ్ ఓవర్సీస్ స్కాలర్షిప్ పెండింగ్, ఇమామ్/మోజంల జీతాలు పెంచనందుకు ఉర్దూ స్పెషల్ డిఎస్సి నిర్వహించనందుకు నిరసనగా, ఎం.టి.ఎఫ్. బిల్ ఇవ్వకపోవడానికి.

DEMAND No. XXXI - PANCHAYAT RAJ

Sri Thanneeru Harish Rao:- Speaker Sri, I beg to move:

To reduce the allotment of Rs. 9341,56,34,000/- for Panchayat raj by Rs. 100/-

జి.పి.లకు గత ఏడు నెలల నుండి నిధులు విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9341,56,34,000/- for Panchayat raj by Rs. 100/-

రెండు నెలల నుండి ఆసరా పెన్షన్ - మే, 2024 జూను, 2024 విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9341,56,34,000/- for Panchayat raj by Rs. 100/-

ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ నిధులు విడుదల చేయకపోవడం - పనిచేసిన ప్రజాప్రతినిదుల.

DEMAND No. XXXII - RURAL DEVELOPMENT

Sri Thanneeru Harish Rao:- Speaker Sri, I beg to move:

To reduce the allotment of Rs. 13179,54,57,000/- for Rural Development by Rs. 100/-

ఆసరా పెన్షన్ చెల్లింపులో జాప్యం, Egs మెటీరియల్ కాంపొనెంట్ చెల్లింపులో జాప్యానికి, గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడానికి, సర్పంచుల ఎం.పి.ఐ.సి. పెండింగ్ జీతాలను విడుదల చేయకపోవడం, గ్రామాల పెండింగ్ బిల్లులను విడుదల చేయకపోవడానికి నిరసనగా.

DEMAND No. XXVII - AGRICULTURE

Sri Thanneeru Harish Rao:- Speaker Sri, I beg to move:

To reduce the allotment of Rs. 33493,87,55,000/- for Agriculture by Rs. 100/-

రైతు ఋణమాఫీలో, రేషన్ కార్డ్, పి.ఎం.కె.ఎస్. పై రీషెడ్యూల్ లోన్స్, డిసెంబర్ 8, 2018 అనే సార్టింగ్ నిబంధన పెట్టడం, డిసెంబర్ 9, 2023 వరకు ఇంట్రెస్ట్ ఇచ్చి తరువాతది రైతులను కట్టమని బ్యాంకులు ఒత్తిడి చేయడం, బడ్జెట్ 26,000 కోట్లు మాత్రమే కేటాయించినందుకు నిరసనగా.

DEMAND No. XXXVII - TOURISM, ART AND CULTURE

Sri Thanneeru Harish Rao:- Speaker Sri, I beg to move:

To reduce the allotment of Rs. 620,16,82,000/- for Tourism Art and Culture by Rs. 100/-

సిద్దిపేట నియోజకవర్గంలో నిర్మాణంలో వున్న రంగనాయక సాగర్ టూరిజం ప్రాజెక్ట పనులు అర్థాతంరంగా నిలిపివేసినందుకు నిరసనగా.

DEMAND No. XI - ROADS AND BUILDINGS

Sri Thanneeru Harish Rao:- Speaker Sri, I beg to move:

To reduce the allotment of Rs. 5787,49,38,000/- for Roads and Buildings by Rs. 100/-

గత ప్రభుత్వ హయాంలో మంజూరు అయినా రోడ్ల వివరాలు జిల్లలవారిగా తెలపనందుకు నిరసనగా.

DEMAND No. XVIII - HOUSING

Sri Thanneeru Harish Rao:- Speaker Sri, I beg to move:

To reduce the allotment of Rs. 8424,06,97,000/- for Housing by Rs. 100/-

గత ప్రభుత్వంలో మంజూరు అయి నిర్మించిన (గృహలక్ష్మి పథకం) పేదల నివాస గృహాలకు చెలింపులు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8424,06,97,000/- for Housing by Rs. 100/-

నియోజకవర్గానికి ప్రభుత్వం మంజూరుచేసిన 3500 ఇండ్లు ఎం.ఎల్.ఏ.కు కాకుండా ఇంచార్జ్ మంత్రికి అధికారం కట్టపెట్టినందుకు నిరసనగా.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులందరినీ మా వైపున్న సభ్యులను గాని, ప్రతిపక్ష సభ్యులను గాని తమరి ద్వారా కోరుతున్నాను. డిస్కషన్‌కు సంబంధించిన ప్రధానమైన అంశాలున్నాయి. 10 నిమిషాల్లో డిమాండ్స్‌పై వారి వారి అభిప్రాయాలను తెలియజేయటానికి అవకాశమిచ్చి 10 నిమిషాల తరువాత ఇంకో సభ్యునికి అవకాశమిస్తే, చర్చ పూర్తిస్థాయిలో అర్థవంతంగా ముగిసే అవకాశం ఉంటుందని నేను స్పీకర్ గారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు (సిరిసిల్ల):- స్పీకర్ సార్, థాంక్యూ. నిన్న మీరు ఉదయం(తెల్లవారుజామున) మూడు గంటల వరకు హౌస్‌ను నడిపారు. తమరు కూడా ఉన్నారు. థాంక్యూ సార్. ఈ రోజు కూడా చాలా సుదీర్ఘంగా చర్చ ఉంది. I agree with the L.A. Minister. కాకపోతే ఒక్క రిక్వెస్ట్, రేపు అప్రాప్రియేషన్ బిల్లు కూడా ఉంది. ఈ సెషన్ అయిపోతోంది. కొత్త సభ్యులు 57 మంది ఉన్నారు. దయచేసి మావాళ్ళందరూ కూడా చర్చలో పాల్గొనాలని కోరుకుంటున్నారు, మీ ట్రెజరీ బెంచెస్ వైపు ఉన్న కొత్త సభ్యులు కోరుకుంటున్నారు. దయచేసి వచ్చే బడ్జెట్ సెషన్ గాని, తరువాత సెషన్ గాని డిమాండ్స్‌పై అన్ని compress చేసి 19 దయచేసి ఒకటే రోజు పెట్టకుండా రోజుకు రెండు గానీ, మూడు గానీ పెడితే, మినిస్టర్స్ కూడా బ్రహ్మాండంగా సమాధానం చెప్పవచ్చు, సభ్యులు కూడా మాట్లాడవచ్చు. సావధానంగా మాట్లాడటానికి అవకాశం ఉంటుంది. అవసరమైతే బడ్జెట్ సెషన్ 20 రోజులపాటు పెట్టండి. తప్పకుండా మా వైపు నుండి పూర్తి స్థాయిలో మీకు కో-ఆపరేట్ చేస్తాము.

శ్రీ బి. మనోహర్ రెడ్డి (తాండూరు):- అధ్యక్షా, నేను మొదటిసారిగా తాండూర్ ప్రజల ఆశీర్వాదంతో శాసన సభ్యునిగా గెలవడం జరిగింది. ఈ సభలో నాకు అత్యంత ముఖ్యమైన అంశం పౌర సరఫరాల శాఖపై మాట్లాడేందుకు అవకాశం కల్పించిన తమరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను, ఉప ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు ఆమోదించదగినదిగా, సంతృప్తి పరిచే విధంగా ఉందని తెలుపుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ ఇది. దాదాపు రూ.31 వేల కోట్లతో రూ.2 లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయడం మూలంగా రైతులకు గొప్ప మేలు చేయడమయింది.

2023 డిసెంబర్ 1 ఒకటవ వారం నుండి తెలంగాణలో కొత్త ప్రభుత్వం రాగానే కొత్త పంపిణీ ద్వారా పౌర సరఫరాల శాఖలో గుర్తించదగిన మార్పు వచ్చిందని, మునుపెన్నడు లేని విధంగా ఆశావాదం మరియు నిబద్ధతతో సానుకూలంగా కల్పించే మార్పును తీసుకురావడానికి డిపార్ట్‌మెంట్‌లో ప్రధానంగా నిర్లక్ష్యం చేయబడుతున్న అంశాలను త్వరగా గుర్తించడం జరిగింది. అంతకు ముందుపూర్తిగా పట్టాలు తప్పి స్తంభించి పోయిందని భావించిన స్థాయి నుండి త్వరగా స్పందించే చురుకైన శాఖగా మార్చబడి, ఆశించిన ఫలితాలను సాధించడానికి ఉత్సాహంతో పని చేస్తోంది.

10.20 ఉ.

నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి గరిష్టంగా కృషి చేసినందుకు అన్ని స్థాయిల్లోని సిబ్బందికి అవగాహన కల్పించడానికి 2024-25వ సంవత్సరానికి పౌరసరఫరాల శాఖకు సంబంధించి బడ్జెట్‌లో 3,835.66 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. గతంలో 3,190 కోట్ల రూపాయలను కేటాయిస్తే ఈసారి ఎక్కువగా కేటాయించడం జరిగింది. ఈ శాఖ రుణం కూడా వడ్డీభారాన్ని తగ్గించడానికి గౌరవ మంత్రివర్యులు కానివ్వండి, గౌరవ ముఖ్యమంత్రి గారి సహకారంతో రూ.7,633 కోట్లు ఎంతో కాలంగా కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఐ దగ్గర పెండింగ్‌లో ఉన్న బకాయిలను..., 35వేల 61కోట్ల రూపాయలు తీసుకోవడం

జరిగింది. దానిలో అధికారులందరూ కూడా దాదాపు ఒక 315 కోట్ల రూపాయల రుణ భారం కూడా తగ్గించడం జరిగింది. 01.01.2024 నాటికి ఉన్న రుణం మొత్తం 58,623కోట్ల రూపాయలుంటే 31.03.2024 నాటికి రూ.52,276.78 కోట్లకు తగ్గింది. ఈ రుణ భారం దాదాపు 6వేల 346కోట్ల రూపాయలు తగ్గించడం జరిగింది. అదే కాకుండా మన అధికారులు గౌరవ సివిల్ సప్లైస్ మినిస్టర్ గారి సహకారంతో ఒక మంచి రూట్ ఆప్టిమైజేషన్ అనే విధానం ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కు రూ.5.66 కోట్ల ఆదాయం వచ్చింది. గతంలో ఉదాహరణకు తాండురూలో మన దగ్గర ఒక రైస్ మిల్లు ఉందంటే అక్కడ నుంచి డైరెక్ట్‌గా చర్లపల్లి గోడౌన్‌లో స్టాక్ పాయింట్ ఉండేది. మళ్ళీ గోడౌన్ నుంచి ఎంఎల్ పాయింట్‌కు రావాలి, ఎంఎల్ పాయింట్ నుంచి మళ్ళీ పిడిఎస్‌కు పోయే విధంగా ఉండేది. దాన్ని అధికారులు గౌరవ మంత్రి గారు ఒక చక్కటి ఆలోచనతో ఎంఎల్ పాయింట్‌కు దగ్గరనే రైస్ మిలర్ల దగ్గర నుంచి ఎక్కడైతే రైస్ ఇస్తారో దాని సంబంధిత ఏరియాలో దగ్గరగా పెట్టినందుకు ఈ రోజు భారతదేశంలో ఎవరూ చేయని విధంగా మన కార్పోరేషన్ చేసి దానిలో తెలంగాణను నెం.1గా చేసినందుకు వాళ్ళు అధికారులను ప్రశంసించడం కూడా జరిగింది. మన తెలంగాణకు వాళ్ళు గొప్పగా చేసినందుకు కార్పోరేషన్‌కు లాభం జరిగినందుకు కూడా అధికారుల నుండి గౌరవ మంత్రి గారి వరకు కేంద్ర ప్రభుత్వం అభినందించడం కూడా జరిగింది.

అదే విధంగా మహాలక్ష్మీ పథకానికి సంబంధించి మన ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి రూ.500లకే ఒక సిలిండర్ ఇస్తామని చెప్పిన విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఫిబ్రవరి 27, 2024న ప్రారంభించడం దాని సంబంధిత మంత్రి గారి మరియు అధికారుల యొక్క చక్కటి సమన్వయంతో ఆ అయిల్ కంపెనీలతో మరియు సంబంధిత కార్పోరేషన్ వారితో మాట్లాడి అతి తక్కువ కాలంలోనే 40లక్షల మంది లబ్దిదారులతో మొదలు పెట్టి ఈ రోజు 42లక్షల 90వేల మందికి రేషన్ కార్డు ద్వారా రూ.500లకు సిలిండర్ ఇస్తున్నాము. దాదాపు వాళ్ళందరూ కూడా ఇప్పటికే గత మూడు సంవత్సరాల నుంచి లబ్దిదారుల ఏ విధంగా రేషన్ తీసుకుంటున్నారో దాన్ని బేస్ చేసుకొని ఆ లబ్దిదారులకు, హౌస్ హోల్డర్స్‌కు కానివ్వండి, రేషన్ కార్డు ఉన్న వారికి రూ.500లకు సిలెండర్ ఇవ్వడం జరుగుతోంది. ఒక వేళ ఎక్కువగా అంటే దాదాపు రూ.1000 కట్టి సిలిండర్ తీసుకున్నా, మిగతా అవమౌంట్‌ను కూడా వెంటనే రెండుమూడు రోజుల్లోనే డైరెక్ట్‌గా వారి అకౌంట్‌కు పంపి ఎస్ఎంఎస్ ద్వారా వారికి తెలపడం జరుగుతోంది. అదే కాకుండా దీనిలో దాదాపు ఈ 42లక్షల 90వేల మందికి గ్యాస్ సిలెండర్స్ ఇస్తున్నామో వారికి ఇప్పటి వరకు దాదాపు 321 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. అదే కాకుండా గత పది సంవత్సరాల నుంచి రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇప్పుడు మనం ఏ గ్రామానికి వెళ్ళినా రేషన్ కార్డు అడుగుతున్నారు. దయచేసి మీ ద్వారా రేషన్ కార్డులు కూడా త్వరగా ఇవ్వాలని చెప్పి నేను కోరుకుంటున్నాను. ఎందుకంటే, మనం ఇస్తామని చెప్పడంతో ప్రజలు కూడా చాలా ఆశలు పెట్టుకున్నారు. వారందరికీ కూడా రేషన్ కార్డులు ఇవ్వాలని చెప్పి తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల విషయానికి వస్తే, వాస్తవంగా కరోనా టైం నుంచి కూడా గత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు మొదలు పెట్టడం జరిగింది. అప్పుడు దాదాపు 7వేల కొనుగోలు కేంద్రాలను గ్రామీణ ప్రాంతాల్లో మొదలు పెట్టడం జరిగింది. ఆ రోజుకు ఈ రోజుకు ఏ విధంగా ఎదుగుతుందనేది చూడాలి. ఆ రోజు ఆఖరి గింజ వరకు కొనాలని చెప్పి కొనుగోలు కేంద్రాలు పెట్టారు కానీ వాటికి సరైన టైంలో గన్నీలు ఇచ్చే వారు కాదు. గన్నీలు ఇచ్చినా కానీ టైంకి లారీలు కూడా కల్లాల దగ్గరకు వచ్చేవి కాదు. ఈ రెండు వచ్చినా కానీ రైస్ మిల్లుల వద్దకు వస్తే రైస్ మిల్లర్లు కూడా టైమ్‌కి అన్‌లోడ్ చేసుకునే పరిస్థితి లేదు. ఈ రబీ సీజన్‌లో గౌరవ మంత్రి గారు కానీ, అధికారులందరూ కూడా ఒక చక్కటి ప్రణాళిక తయారు చేసుకొని వారి పర్యవేక్షణలో ఈ రోజు ఎక్కడైనా పి.పి.సి.(ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్) లో జరుగుతుందంటే కమిషనర్, కలెక్టర్ దగ్గర నుండి పర్యవేక్షణ జరుగుతుంది. రబీ సీజన్‌కు సంబంధించి గతంలో మనం ఏప్రిల్ మొదటి వారమో లేదా

రెండో వారమో మొదలు పెట్టేవాళ్ళము. ఈసారి ఆ విధంగా కాకుండా మార్చి 3వ వారంలోనే సీజన్‌కు పదిహేను రోజుల ముందే మొదలు పెట్టి బ్రహ్మాండంగా రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నాము. వర్షాలు పడ్డా తడిసినధాన్యాన్ని కూడా మనం సేకరించడం జరిగింది. గతంలో గన్నీ బ్యాగులు లేక చాలా ఇబ్బంది పడేవారు. ఈసారి ఈ రబీ సీజన్‌లో ఎక్కడా కూడా ఏ రైతుకు గన్నీ బ్యాగులు ఇబ్బంది లేకుండా వారికి ట్రాన్స్‌పోర్టింగ్ కూడా ఆ కల్లాల్లో వడ్లు వేయిమెంట్ అయిన వెంటనే వాళ్ళకు లారీ సౌకర్యం కూడా కల్పించడం జరిగింది. లారీలో కాకుండా కూడా రైస్ మిల్లుల దగ్గర ఒక చక్కటి ప్రణాళికతో అధికారుల సమన్వయంతో గౌరవ మంత్రి గారు ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ రైతులకు ఇబ్బంది కాకుండా ఆ మిల్లర్లకు కూడా ఇబ్బంది లేకుండా ఈసారి చాలా చక్కగా రబీ సీజన్‌లో ప్రొక్యూర్‌మెంట్ చేయడం జరిగింది. గతంలో రైతులకు డబ్బులు కూడా సరైన సమయానికి వచ్చేవి కాదు. నెలకో, 45రోజులకో వాళ్ళకు డబ్బులు వచ్చేవి. ఎందుకంటే అప్పుడు నేను కూడా పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్‌గా ఉన్నాను. మా మండలంలో దాదాపు 15 ప్రొక్యూర్‌మెంట్ సెంటర్స్ ఉండేవి. టైంకు డబ్బులు వచ్చేవి కాదు. అధికారుల సమన్వయం లేక నెల నుంచి 45 రోజులకు డబ్బులు వచ్చే విధంగా ఉండేది. ఈ సారి ఈ రబీ సీజన్‌లో రైతులకు రెండు మూడు రోజుల్లోనే డబ్బులు రావడం జరిగింది. గతంలో వీళ్ళకు అవగాహన రాహిత్యమో ఏమో తెలియదు, మా దగ్గర కుల్కచర్లలో ఒక పిపిసి సెంటర్ ఉండేది. అక్కడ లోడింగ్ చేసుకొని వాళ్ళు కరీంనగర్ రైస్ మిల్లుకు రాసిచ్చేవారు. కరీంనగర్‌కు పోయి డంపింగ్ చేసుకోవాల్సి వచ్చేది. వాళ్ళు ఇక్కడ లోడింగ్ చేసిన తరువాత కరీంనగర్ వద్ద మూడు రోజులు లారీలు పెట్టుకొని అన్‌లోడ్ చేసుకోమ్మని చెబితే దానిలో తాల్ ఉన్నది, వడ్లు పచ్చిగా ఉన్నాయి, నాకు క్వింటాల్‌కు 5కిలోలు కట్ చేస్తావా, నాకు క్వింటాల్‌కు 10కిలోలు కట్ చేస్తావా, అని చెప్పేవారు. రైతుకు మంచి జరగాలని మనం కొనుగోలు కేంద్రాలు పెట్టడం జరిగింది. గత ప్రభుత్వంలో రైతులు ఇబ్బందిపడ్డారు. గతంలో దళారుల కంటే కూడా మిల్లర్లు ఎక్కువ మోసం చేస్తుండేవారు.

అధ్యక్షా, రైతుకు ఇబ్బంది లేకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు కానివ్వండి, గౌరవ మంత్రి గారు కానివ్వండి, అధికారుల యొక్క సమన్వయంతో ఈ రోజు చక్కగా పని చేశారు. లాస్ట్ టైం ఏదైతే 40లక్షలు ప్రొక్యూర్‌మెంట్ చేశారో ఎక్కడా కొంచెం కూడా కంప్లెయింట్లు లేవు. గతంలో ఒక లారీ రావాలంటే మీకు కూడా తెలుసు అధ్యక్షా, రోడ్ల మీద ధర్నాలు చేసే పరిస్థితి ఉండేది. పోలీసు వాళ్ళను పెట్టి లారీలను తీసుకురావాల్సి వచ్చింది. అలా కాకుండా ఒక చక్కని ట్రాన్స్‌పరెన్సీతో ఈ రోజు దాదాపు ఒక 75లక్షల టన్నులకు అధికారులు ప్లాన్ చేసుకుంటే బయట మార్కెట్‌లో కూడా రేటు బాగా ఉన్నందుకు దాదాపు 45లక్షల పైన టన్నుల రైతులకు ఎక్కడా కూడా ఇబ్బంది లేకుండా ట్రాన్స్‌పరెంట్‌గా ఈ సారి పిపిసి కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొన్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి గౌరవ మంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

10.30 ఉ. గతంలో రైస్ మిల్లర్లకు ఏ విధంగా ఇచ్చారు. ఒక వస్తువును ప్రభుత్వం నుంచి మిల్లర్‌కు ఇచ్చినప్పుడు ఎన్నో జాగ్రత్తలు పాటిస్తాము. ఈ రోజు ఆంధ్రలో ఉన్నది. వాళ్లు ఒక బ్యాంకు గ్యారెంటీ తీసుకొని ఇచ్చారు. గతంలో ఇలాంటిది లేదు, కరెక్ట్‌గా వడ్లు ఇక్కడ ఇచ్చారు, వాళ్లకు నచ్చిన మిల్లులకు ఇష్టమొచ్చినట్లు డంపింగ్ చేశారు. నేను గౌరవ మంత్రిగారికి, అధికారులకు ఈ సభ ద్వారా కోరుతున్నాను. ఒక మంచి సిస్టమ్ పెట్టండి. మనం ఏదైతే ఇస్తున్నామో దానికి మిల్లర్ల దగ్గర నుంచి ఒక బ్యాంకు గ్యారెంటీని పెట్టుకోండి. దానిలో కొద్దిగ ఇబ్బందికర పరిస్థితి కూడా ఉన్నది. ఒక మిల్లర్‌కు కెపాసిటీ .. అందులో రెండు రకాల మిల్లింగ్స్ ఉంటాయి. ఒకటి para boiled rice mill, మరొకటి raw rice mill. ఎందుకంటే నాకు కూడా రైస్ మిల్స్ ఉన్నాయి కాబట్టి నాకు తెలుసు. అందులో para boiled rice mill దాదాపు ఒక రోజులో గంటకు ఎనిమిది టన్నుల కెపాసిటీ ఉంటుంది. Raw rice mill రెండు టన్నులు ఉంటుంది, నాలుగు టన్నులు, ఆరు టన్నులు కూడా ఉంటుంది. ఎక్కువ కెపాసిటీని కొంతమందికి మాత్రమే ఇవ్వడం జరిగింది. అదీ

కూడా ఇప్పుడు ఇబ్బందికరంగా ఉన్నది. నాకు తెలిసినంతవరకు లాస్ట్ టైము గన్నీ బస్తాలు ఎన్ని ఇచ్చారో తెలియదు. ఇప్పటికీ గత ప్రభుత్వంలో సివిల్ సప్లైస్లో జరిగిన ఏదైతే ప్యాడీ విధానం ఉన్నదో దాంట్లో ఇప్పటికీ నాకు తెలిసి కచ్చితమైన అకౌంట్లు లేవనుకుంటున్నాను. గన్నీ బ్యాగులు ఎన్ని కొనుగోలు చేశాము, ఏ మిల్లర్కు ఎంత ఇచ్చాం, కొనుగోలు కేంద్రానికి ఎంత ఇచ్చామనే లెక్క ఇప్పటికీ తెలియని పరిస్థితి ఉన్నది. దయచేసి ఇప్పుడు మనం ఒక సంక్లిష్టమైన విధి, విధానాలను రూపొందించి కచ్చితంగా చేయాలని కోరుతున్నాను.

నాకు మొదటిసారి సభలో మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. రైస్ మిల్లర్స్ సివిల్ సప్లైస్ మంచి.. చాలావరకు మిల్లర్స్ దగ్గర ప్యాడీ కూడా ఉంది. అది చూస్తూనే ఉన్నారు, ప్రభుత్వం దగ్గర ఆ లెక్కలు ఉన్నాయి. వాటిని కచ్చితంగా తీయాలని కోరుతున్నాను. మంత్రిగారికి సివిల్ సప్లైస్పైన మంచి నాలెడ్జ్ ఉన్నది. ఎందుకంటే, వారు సెంట్రల్ గవర్నమెంటు నుండి ఇటీవల 315కోట్ల రూపాయలు అక్కడున్న డ్యూస్ను తీసుకొని రావడం జరిగింది. సెంట్రల్ గవర్నమెంట్తో ఒక మంచి సమన్వయం పెట్టుకొని చేస్తున్నారు. ఎందుకంటే మనకు ప్రొక్యూర్మెంట్ కూడా ఇంతమందికి Raw rice, para boiled rice ప్రొక్యూర్మెంట్ కావాలంటే కొద్దిగ ఇబ్బందికరంగా ఉండేది. ఈ సీజన్లో గత నాలుగైదు నెలల నుంచి అలాంటి ఇబ్బంది లేకుండా మిల్లర్స్ కానీ ప్రొక్యూర్మెంట్ వాళ్లకు Raw rice లో కానీ బయల్డ్ కానీ ఇబ్బంది లేకుండా చాలా త్వరగా జరుగుతున్నది. ఇందులో కస్టమ్ మిల్లింగ్ ఇవ్వనివాళ్లపై ఇప్పటికే 160 మిల్లులపై యాక్షన్ తీసుకున్నారు. ఎంతటివారైనా గవర్నమెంటును లూటీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది కనుక కచ్చితంగా చర్యలు తీసుకుంటారని తెలియజేయడంతోబాటు విధివిధానాలను కచ్చితంగా ఇవ్వాలి.

దయచేసి నాకు అవకాశమిస్తే నా తాండూరు నియోజకవర్గంపైన రెండు మాటలు మాట్లాడుతాను. మొన్న ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కగారు ఒక మంచి మాట మాట్లాడారు. ఈ రోజు తెలంగాణ తలసరి ఆదాయం, రంగారెడ్డి తలసరి ఆదాయం సుమారు 9లక్షల46వేల రూపాయల ఆదాయమని చెప్పారు. అందులో వికారాబాద్ జిల్లా చూసినట్లయితే తలసరి ఆదాయం ఒక లక్షా 80వేల రూపాయలుగా ఉన్నది. హైదరాబాద్కు కూతవేటు దూరంలో మనం ఉన్నాము. మన వికారాబాద్ జిల్లా కోకాపేటకు 40కిలోమీటర్ల ఉంటుంది. కోకాపేటలో వందకోట్ల రూపాయలకు ఎకరం భూమి అమ్ముడుపోతే మన తలసరి ఆదాయం లక్షా 80వేల రూపాయలు అంటే చెప్పుకోవడానికి కొంత ఇబ్బందవుతున్నది. దాంట్లో భాగంగా అంటే దక్షిణ తెలంగాణ గత పది సంవత్సరాల నుంచి ఎంత వివక్షతకు గురికాబడ్డదో దీన్ని చూస్తే అర్థమవుతున్నది.

అధ్యక్షా, నా తాండూరు నియోజకవర్గం మీకు కూడా తెలుసు. మీకు జన్మనిచ్చిన నియోజకవర్గమే అది. కోటిపల్లి ప్రాజెక్టును 1964లో గౌరవ మర్రి చెన్నారెడ్డిగారు నిర్మిస్తే, దాదాపు 9,400 ఎకరాలకు పారేది. మన నీళ్లు , నిధులు, నియామకాలు మనకు రావాలని మనం తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి తెచ్చుకున్నాము. అందులోంచి గత పది సంవత్సరాల్లో తట్టెడు మట్టిని తీసిన పాపాన పోలేదు. 9,400 ఎకరాలకు పారుదల గల కోటిపల్లి ప్రాజెక్టు నేడు మూడు వేల ఎకరాల నుంచి నాలుగు వేల ఎకరాలకు కూడా పారడం లేదు. ఇటీవల మేము గెలిచిన తర్వాత మీరు చొరవ చూపిస్తే మీరే దాని మీద ఇంట్రస్ట్ తీసుకుని ముందుపడితే.. కోటిపల్లి ప్రాజెక్టు ద్వారా మీ వికారాబాద్ నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలు, మా తాండూరు నియోజకవర్గంలో కొన్ని గ్రామాలకు పారుతాయి. రెండు నియోజకవర్గాలకు కలిపి ఆ ప్రాజెక్టు ఉన్నది. గతంలో దాన్నుంచి పట్టెడు మట్టి తీసిన పాపానపోలేదు. మీరు దాని మీద స్పెషల్ ఇంట్రస్ట్ తీసుకుని గౌరవ ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పడం జరిగింది. గౌరవమంత్రిగారికి కూడా మీరు ప్రత్యేకంగా కలిసి, అధికారులందరిని పంపినందుకు ఈ సభ ద్వారా మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఆ అధికారులను పంపించడమే కాకుండా దాదాపు రూ.120కోట్లతో డిపిఆర్ తయారయింది. దయచేసి

ఇప్పుడున్న నాలుగు వేల ఎకరాల పారుదల కాకుండా 9400 ఎకరాలకు పారుదల అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని గౌరవ ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను. ఇరిగేషన్ మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు తప్పకుండా వారు స్పందించి సభ ద్వారా అందుకు కావాల్సిన నిధులను మంజూరు చేయాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

మా దగ్గర జూంటుపల్లి ప్రాజెక్టు ఉన్నది. ఇది మీకు వస్తుంది. అదేమో గౌరవ ముఖ్యమంత్రిగారి నియోజవర్గానికి ఆనుకొని వస్తుంది. ఇది కూడా దాదాపు 5,400ఎకరాలు పారేది. నేడు అది కూడా రెండు వేల ఎకరాలు కూడా పారుదల కావడం లేదు. దానికి కూడా మీరు ఇఎన్‌సి గారిని మరికొంతమంది అధికారులను పంపించారు. దానికి సంబంధించిన లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ మొత్తం పాడయిపోయాయి. వాటి లైనింగ్ కొరకు అవసరమయ్యే నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను. దాదాపు పది కోట్ల రూపాయలు నుంచి పదిహేను కోట్ల రూపాయలు కావాల్సి ఉన్నందున మంత్రిగారు దయచేసి ఈ విషయాన్ని నోట్ చేసుకోవాలని కోరుతున్నాను.

మా దగ్గర శివసాగర్ ప్రాజెక్టు యాలాలలో ఉన్నది. గౌరవస్వర్గీయ రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దానిని శంకుస్థాపన చేశారు. అప్పుడు మీరు కూడా ఉన్నారు. అది అప్పుడు చేసిన అంశం కానీ ఇప్పటివరకు అందులో నుంచి తట్టెడు మట్టి మళ్లీ తీసిన పాపాన పోలేదు. అది కూడా మీ ద్వారా పూర్తి చేసుకోవాల్సిందిగా నేను కోరుకుంటున్నాను. మా బషీరాబాద్ మండలంలో మూడు లిఫ్ట్ ఇరిగేషన్లు ఉన్నాయి. అవి పేరుకే ఉన్నాయి కానీ గత పది,పదిహేను సంవత్సరాల నుంచి దానిని పట్టించుకునే నాథుడే లేడు. దయచేసి ఆ మూడు లిఫ్ట్ ఇరిగేషన్లకు కావాల్సిన నిధులను మంజూరు చేసి ఆ ఆయకట్టుపారే విధంగా చూడాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మన ప్రభుత్వం. తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణను కోటి రతనాల వీణ చేద్దామనుకున్నాము. ఎక్కడైనా మన దగ్గర పది ఎకరాలు తగ్గుతున్నది కానీ పెంచుకోవడం మన దక్షిణ తెలంగాణలో లేదు. దయచేసి సభ ద్వారా నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి, గౌరవమంత్రిగారికి, మీకు తెలియజేస్తున్నాను. వెనుకబడ్డ ప్రాంతాలకు పెద్దమొత్తంలో నిధులు ఇచ్చి మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకందరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మనోహర్‌రెడ్డిగారూ, ఇన్‌టైమ్‌లో మీ ప్రసంగాన్ని పూర్తి చేసినందుకు మీకు కూడా ధన్యవాదాలు.

శ్రీ వేముల వీరేశం (నకిరేకల్):- అధ్యక్షా, వ్యవసాయశాఖ పద్దులమీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, వ్యవసాయశాఖ మంత్రిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భారతదేశానికి రైతే వెన్నెముక. భారతదేశంలో రైతు అనే పదం వాడని రాజకీయ పార్టీ లేదు. రైతుల గురించి మాట్లాడని విశ్లేషకులు లేరు. రైతు పదం ఎత్తని ఏ వ్యక్తి కూడా లేరు. గతంలో జరిగిన ఏ ఎన్నికలైనా, గతంలో జరిగిన ఏ పార్టీ ఉపన్యాసాలైనా,రైతు చుట్టే నడిచేవి. కానీ అలాంటి రైతు గడిచిన పది సంవత్సరాలలో అనేక అవస్థలు పడుతున్న పరిస్థితి మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

10.40 ఉ. ఆనాడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు రైతు సంక్షేమం కోసం, రైతుల అభివృద్ధి కోసం చేసిన ప్రయత్నాలే తప్ప, గడచిన పది సంవత్సరాల్లో రైతుల గురించి, రైతుల సంక్షేమం గురించి పట్టించుకున్నటువంటి దాఖలాలు లేవు. తెలంగాణలో అత్యంత ఆధునిక యంత్రాలు ఉన్నప్పటికీ తెలంగాణ రైతాంగం ఎడ్ల, నాగండ్ల వ్యవసాయం మీద ఆధారపడినటువంటి రైతాంగం ఎక్కువగా ఉన్నది. తెలంగాణ రైతులకు మట్టి సోపతిగాళ్లు, జోడెడ్ల జతగాళ్లు అనేటువంటి పేరు కూడా ఉంది. అట్లాంటి వ్యవసాయ రంగాన్ని గడచిన పది సంవత్సరాల్లో నిర్లక్ష్యం చేసి వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకపోవడంవల్ల దాదాపుగా 4,439 మంది చనిపోయారు, ఆ తరువాత 2,230 మంది చనిపోవడం జరిగింది. ఇది నేను చెబుతున్నటువంటి రిపోర్ట్ కాదు,

National Crime Record Bureau(NCRB) చెబుతున్న లెక్కలు. ఇవన్నీ బిఆర్ఎస్ పాలనలోని రైతుల ఆత్మహత్యలు.

వ్యవసాయ శాఖ మంత్రివర్యులు స్వయంగా రైతు కాబట్టి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులకు రైతు కష్టాలు, కడగండ్లు, కన్నీళ్లు తెలుసు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రైతుకు వ్యవసాయ శాఖను అప్పగిస్తే, ఆ వ్యవసాయ శాఖను అభివృద్ధి పథంలో తీసుకుపోవడానికి, వ్యవసాయ శాఖను చక్కబెట్టడానికి ఎలాంటి ప్రణాళికలు, ఎట్లాంటి పద్ధతులు తీసుకువస్తుందనే దానికి ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి వ్యవసాయ శాఖ బడ్జెట్ రూ75,000కోట్లు అంటే, ఇంతకంటే సంతోషం మరొకటి ఉండదని తెలియజేస్తున్నాను. ఈ దేశంలో వ్యవసాయ రంగానికి ఇంత పెద్దఎత్తున బడ్జెట్ కేటాయించిన రాష్ట్రం, మొట్టమొదటి రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రమని సగర్వంగా తెలియజేస్తున్నాను. గతంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజు చేస్తామన్నారు, రైతు ఆదాయం రెండింతలు పెంచుతామని అన్నారు. రైతును రాజు చేసిన సంగతి దేవుడు ఎరుగు గానీ, రైతులని అప్పులపాలు చేసిందనే సత్యం మొత్తం తెలంగాణ సమాజానికి తెలుసు.

ఒక రైతు వ్యవసాయం చేసుకోవాలంటే, రైతు ఒక ఎకరా పొలం దున్నడానికి ఆరువేల నుండి ఎనిమిది వేల వరకు ఖర్చు వస్తుంది. నాటువేయడానికి రూ.5,000/- ఖర్చు వస్తుంది, ఎరువులకు దాదాపుగా మూడువేల చిల్లర ఖర్చు వస్తుంది. ఇంత ఖర్చు అవుతున్నా, వారు రూ.5,000/- ఇచ్చి ఏదో అద్భుతాలు చేస్తున్నట్లు, రైతును ఏదో రాజును చేస్తున్నట్లు ఒట్టి డబ్బా కొట్టుకున్నారు తప్ప, రైతుకు జరిగింది, రైతుకు ఒనగూరింది, రైతుకు మేలు జరిగిందనేది మాత్రం శూన్యం, శుద్ధ తప్పు అనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

బీఆర్ఎస్ పాలనలో మొదట దొడ్డు వడ్లు వేయకండి, సన్న వడ్లు వేస్తే మంచి లాభాలు వస్తాయని చెప్పారు. వీళ్లను నమ్మి రైతులంతా సన్న వడ్లు వేస్తే ఈ వడ్లను కొనే నాథుడు లేక రైతులు అన్నమో రామచంద్రా అని బాధపడ్డటువంటి సందర్భాలను మనం పత్రికల ద్వారా చూశాం, వారికి కూడా స్వయంగా తెలుసు అనే విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. పత్తి వేయవద్దు అని వారు మరో సంవత్సరం చెప్పడం జరిగింది. రైతులు వాళ్ల మాటలు నమ్మి పత్తి వేయకుండా కందులు, పెసల్లు వేసినటువంటి రైతుల పంటను కొనే నాథుడు లేక, మార్కెట్ లేక నానా యాతన పడ్డటువంటి పరిస్థితుల్లో ఆ సంవత్సరం పత్తికి విపరీతమైన రేటు మార్కెట్‌లో పెరిగిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. గడచిన ప్రభుత్వం అశాస్త్రీయమైన ఆలోచనతోని, అశాస్త్రీయమైన నిర్ణయాలతో రైతుల వెన్నువిరిచింది. వారి నడ్డి విరిచింది, రైతులను నట్టేట ముంచిందని తెలియజేస్తున్నాను.

రైతు ఏ కారణం చేతనైనా చనిపోతే ఐదు లక్షల రైతుబీమా అందజేయడం జరిగిందనే మాట చెబుతున్నారు. ఏ రైతైనా ఆత్మహత్య చేసుకుంటే ఐదు లక్షలు ఇస్తామని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒక జి.ఓ. తీయడం జరిగింది. దాని ప్రకారంగానే వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఉన్నంత వరకు ఇవ్వడం జరిగింది. వీళ్లు దానిని ఏదో కొత్త పథకంగా తీసుకువచ్చి అనేక పేర్లు, అనేక పద్ధతుల్లో మసిబూసి మారేడు కాయ చేసి ఏదో ప్రగల్భాలు పలికారు తప్ప, అందులో సత్యం లేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ దేశం వ్యవసాయ రంగంలో వెనుకబడ్డ దేశం. అదేవిధంగా ఈ దేశం వ్యవసాయం రంగంపై ఆధారపడ్డ దేశం. అట్లాంటి విలువైనటువంటి వ్యవసాయ రంగాన్ని, వ్యవసాయ శాఖను సర్వ నాశనం చేసి రైతాంగాన్ని వీధులపాలు చేశారని తెలియజేస్తున్నాను.

గతంలో వారు క్రాప్ కాలనీలని చెప్పడం జరిగింది. క్రాప్ కాలనీల మాట అటకెక్కింది. క్రాప్ కాలనీలు లేవు. క్రాప్ కాలనీలు ఏర్పాటు చేసినటువంటి దాఖలాలు లేవు. చిన్న, చిన్న సన్నకారు రైతులు అర ఎకురం, ఒక్క ఎకురం, రెండు ఎకరాలు ఉన్నటువంటి వారు ఎలా వ్యవసాయం చేసుకుంటారని చెప్పి కమతాల ఏకీకరణ చేసి, కమతాల ఏకీకరణ ద్వారా 20 ఎకరాలు, 30 ఎకరాలు ఒకచోట వేసి వారికి పెట్టుబడి, యంత్రాలు ఇచ్చి, రైతును రాజును చేస్తామని

చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుల యొక్క వ్యవసాయ యంత్రాల మీద సబ్సిడీ ఉండేది. కానీ, బిఆర్ఎస్ ప్రభుత్వం గడచిన పది సంవత్సరాల్లో ఒక్కసారి ట్రాక్టర్లు ఇచ్చారు తప్ప, ఆ తరువాత ట్రాక్టర్లు ఇచ్చిన దాఖలాలు లేవు. తైవాన్ పంపుల మీద సబ్సిడీ ఉండేది, వాటిని ఎగ్గొట్టారు. రైతులకు సంబంధించిన యంత్రాల మీద సబ్సిడీ ఉండేది, అవి ఎగిరిపోయాయి. రైతులకు సంబంధించిన అన్ని సబ్సిడీలను కూడా తుంగలో తొక్కి, సబ్సిడీలన్నింటినీ ఎగ్గొట్టి రైతును రాజు చేస్తామని చెప్పినటువంటి మాటలు పేపర్లకే మిగిలాయి తప్ప, రైతును రాజు చేసినటువంటి సందర్భాలు ఎక్కడా లేవు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో. రైతాంగానికి సంబంధించి ఏ ఒక్క ఆలోచన కూడా శాస్త్రీయంగా చేసినటువంటి దాఖలాలు లేవు. అశాస్త్రీయమైన నిర్ణయాలు, అనాలోచితమైన నిర్ణయాలతోని తెలంగాణ రైతాంగాన్ని నట్టేట ముంచారనే విషయాన్ని ఈ సందర్భంగా మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణలో రైతాంగాన్ని కాపాడాలని, రైతాంగాన్ని రక్షించుకోవాలని, రైతాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం, బాధ్యత మనందరిపై ఉందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని చెప్పి వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో రూ.75,000కోట్లు పెట్టి వ్యవసాయ రంగం దండగా అన్న పరిస్థితి నుండి ఈరోజు రైతులు ఒక పండగలాగా వ్యవసాయం చేసుకునేటువంటి గొప్ప అవకాశాన్ని ఈ బడ్జెట్ ద్వారా కల్పించారని సగర్వంగా తెలియజేస్తున్నాను. గడచిన పది సంవత్సరాల్లో ఋణ మాఫీ అన్నారు. ఋణ మాఫీ పేరు చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగు విడతలుగా ఋణ మాఫీ చేశారు. ఇలా ఋణమాఫీ సరైన సమయంలో జరగకపోవడం వల్ల, రైతులు వడ్లు అమ్ముకోగా వచ్చిన డబ్బులను, రైతుల ఖాతాల్లోంచి బ్యాంకుల వాళ్లు వెంటనే వడ్డీ కింద కట్ చేసుకున్న దాఖలాలు చాలా ఉన్నాయి.

అధ్యక్షా, వాళ్లు అందజేసిన రైతుబంధు డబ్బులను కూడా బ్యాంకులు వడ్డీ కింద జమ చేసుకున్న పరిస్థితులున్నాయి. అందుకే మా ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం ప్రకారం రెండు లక్షల రుణ మాఫీల్లో ఇప్పటికే లక్ష రూపాల రుణాలు మాఫీ అయ్యాయి. మరో కొన్ని గంటల్లో, కొన్ని నిమిషాల్లో లక్షన్నర రూపాయల రుణాలు మాఫీ అవబోతున్నాయి. నిజంగా వాళ్లు రుణ మాఫీ చేసి ఉంటే, వాళ్లు ఇచ్చినటువంటి రైతుబంధుతో రైతాంగం గనుక గొప్పగా ఉండి ఉంటే, వాళ్లు ఇచ్చినటువంటి రుణ మాఫీతో రుణాలే మాఫీ అయిఉంటే, ఇన్ని లక్షల కోట్లు మా ప్రభుత్వం మాఫీ చేయాల్సిన అవసరం ఏమి వచ్చునో ఒక్కసారి వాళ్లు ఆలోచన చేసుకోవాలని మీద్వారా తెలియజేస్తున్నాను.

10.50 ఉ. అధ్యక్షా, రైతు ప్రభుత్వం అంటే ఎట్లా ఉంటుందో ఆనాడు రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వాన్ని చూశాం, ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ప్రభుత్వాన్ని చూస్తున్నాం. ఇదీ.. ప్రజాపాలనంటే, ఇదీ.. రైతురాజ్యమంటే, ఇదీ.. రైతుసంక్షేమ ప్రభుత్వమంటే, అని చాలా గర్వంగా చెప్తున్నాను.

అధ్యక్షా, వీళ్ళు(ప్రతిపక్ష బీఆర్ఎస్) రైతులను అనేక రకాల ఇబ్బందులకు గురిచేశారు. రైతులు వడ్లు అమ్ముకుంటే హమాలీ ఛార్జెస్ కూడా ఇవ్వని పరిస్థితి గడచిన 8 సంవత్సరాలలో ఉంది. గడచిన 8 సంవత్సరాలలో హమాలీలకు కూడా డబ్బులివ్వకపోవడంతో, వాటిని కూడా రైతులే భరించిన పరిస్థితి ఇంత వరకు తెలంగాణలో ఉంది. దానికి తోడు, రైతులకు సంబంధించిన మాయిశ్చర్ చూసేటువంటి మిషన్లు.., మ్యాన్యువల్ మిషన్లిచ్చారు. మిల్లర్స్ దగ్గర హైక్లాస్ మిషన్లు ఉండడం వల్ల ఇక్కడికీ, అక్కడికీ మాయిశ్చర్‌లో గ్యాప్ రావడంతో రైతులకు, ఐ.కె.పి. సెంటర్లకు తీవ్ర ఇబ్బందులు ఎదురైవారు చాలా బాధలు పడ్డటువంటి పరిస్థితి ఉండింది.

అధ్యక్షా, ఈ పరిస్థితులన్నీ కూడా మారాలని, ఈ పరిస్థితులన్నీ కూడా పోవాలని ఈ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కొరకు ఈ బడ్జెట్‌లో రూ.75 వేల కోట్లను పెట్టి, రైతులను అభివృద్ధి పథంలో తీసుకుపోయేందుకు కృషిచేస్తోంది. ఈరోజు మనం చూస్తూనే ఉన్నాం. కమ్యూనిస్టు సోదరులు తప్ప రైతుకూలీల గురించి ఎవ్వరూ మాట్లాడడం లేదు. మా

ముఖ్యమంత్రిగారు ఈ బడ్జెట్‌లో రైతులతో పాటుగా రుణమాఫీ చేయడమేకాకుండా, రైతుకూలీలకు రూ.12 వేలు ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడానికి ఈ బడ్జెట్‌లో వారికి కూడా నిధులు కేటాయించడం ఎంతో సంతోషదాయకం.

అధ్యక్షా, ఈరోజు మా ప్రభుత్వం, ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండేటువంటి ప్రభుత్వం. ఇచ్చిన మాటని తప్పనటువంటి ప్రభుత్వం. మాట తప్పని, మడమ తిప్పని ప్రభుత్వంగా మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి ప్రభుత్వం ముందుకుపోతోందని సగర్వంగా చెప్తున్నాను. ఈరోజు వ్యవసాయ శాఖామంత్రిగా ఒకరైతుని పెట్టారు. కాబట్టే, ఈరోజు రైతులందరూ ఒక ఆశతో ఉన్నారు. వాళ్ళ ఎదురుచూపులకు తగ్గట్లుగానే ఈరోజు బడ్జెట్‌లో కేటాయింపులు కూడా ఉన్నందుకు వాళ్ళంతా చాలా సంతోషంతో ఉన్నారని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ బడ్జెట్ ద్వారా తెలంగాణలోని రైతాంగానికి ఒక విశ్వాసం వచ్చింది. మేము సగర్వంగా వ్యవసాయం చేసుకోవచ్చు, ఈరోజు దేశమే గర్వపడే విధంగా ఈ ప్రభుత్వం మమ్మల్ని ప్రోత్సహిస్తుంది అనే ఒక విశ్వాసం రైతుల్లో వచ్చింది. ఆనాడు డాక్టర్ మన్మోహన్‌సింగ్‌గారి కాంగ్రెస్ ప్రభుత్వంలో దేశం మొత్తం ఒకేసారి రూ.70,000 కోట్ల రైతు రుణాలను మాఫీ చేయగా, ఈనాడు మన తెలంగాణలో రేవంత్‌రెడ్డిగారి ప్రభుత్వం రూ.31,000 కోట్ల రుణమాఫీ చేసిందనే గర్వంతో మనరైతాంగం ఉన్నదని తెలియజేస్తున్నాను.

చేనేతరంగం - అధ్యక్షా, మా నియోజకవర్గంలో ఎల్లంకి, సిరిపురం, బోగారం, అలాగే మా రాజగోపాలన్న నియోజకవర్గంలో మునుగోడు, మా అనీల్ అన్న నియోజకవర్గంలో పోచంపల్లి గ్రామాలు చేనేతరంగంలో ఉన్నాయి. అగ్గిపెట్టెలో పట్టేటువంటి చీరను నేసిన సిరిసిల్ల, ఆనాడు ఉరిశాలయ్యింది. దాన్ని మార్చాలంటూ అనేక పద్ధతుల్లో ఆనాడు.. ఉపన్యాసాలకే పరిమితమైనారు తప్ప, చేనేతరంగానికి వాళ్ళు చేసింది శూన్యమని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను. రాజశేఖరరెడ్డిగారు ఉన్నప్పుడు పోచంపల్లిలో టెక్స్‌టైల్స్ పార్క్‌ను ఓపెన్ చేశారు. ఆ టెక్స్‌టైల్స్ పార్క్‌లో మా ఎల్లంకి, సిరిపురం, బోగారం ప్రాంతాల నుండి బస్సులలో దాదాపు రెండు వేలమంది రోజూ అక్కడికి వెళ్ళి పని చేసుకునేటువంటి పరిస్థితి ఆనాటి రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వంలో దాదాపు పదేళ్ళపాటు ఉండింది. ఇప్పుడు అదంతా కూడా కనుమరుగై పోయింది. పోచంపల్లికి సంబంధించి ఆర్భాటానికే పరిమితమై పోయింది తప్ప, వాళ్ళు చేసింది మాత్రం శూన్యం. అధ్యక్షా, వాళ్ళు త్రిఫ్ట్ ఫండ్ అనే స్కీముని తీసుకొచ్చారు. దానిలో జియోట్యాగ్ ద్వారా చేసే ప్రాసెసింగ్‌లో దాదాపు 8 నుంచి 10 మంది ఉంటారు. ఈ 8 నుంచి 10 మందిలో చేనేతలకు సంబంధించిన ఒక్కరికే అది వర్తిస్తుంది. దానివల్ల వందలో ఎనభైమందికి అన్యాయమవుతుంది, కేవలం వందలో ఇరవైమందికి మాత్రమే అది వర్తించేది.

అధ్యక్షా, చేనేతరంగానికి సంబంధించి, ప్రతి సోమవారం అసెంబ్లీలో డ్రెస్‌లు వేసుకునేందుకే పరిమితం చేశారు తప్ప, దీనిని విస్తరించడానికి వాళ్ళు చేసినటువంటి ప్రయత్నం లేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో టెస్కో ద్వారా అక్కడ తయారవుతున్నటువంటి సరుకుని మొత్తం కూడా కొనేవారు. ఎంత సరుకు కొంటామనేది కూడా ముందుగా విల్లింగ్ ఇచ్చేవారు. ఈనాడు దాన్ని రద్దు చేశారు. సొసైటీల ఎన్నికలను రద్దు చేశారు. సొసైటీలకు పర్సనల్ అధికారులను పెట్టారు. మొత్తం వ్యవస్థని ధ్వంసం చేశారు. దాంతో ఒక్కమా ఎల్లంకిలోనే ఈనాటికీ రూ.10 కోట్ల విలువచేసే సరుకుంది. ఒక్క సిరిపురంలోనే రూ.8 కోట్ల విలువైన సరుకుంది. ఒక్క బోగారంలోనే రూ.6 కోట్ల విలువచేసే సరుకుంది. అలాగే పోచంపల్లిలో దాదాపు రూ.20 కోట్ల నుండి రూ.30 కోట్ల విలువచేసే సరుకుంది. కనీసం ఈ సరుకుని తీసుకొని, హాస్టల్ పిల్లలకు దుప్పట్ల రూపంలో ఇచ్చినా కూడా వారికి ఉపయోగముండేది. ఆ కార్మికులు బాగుపడే అవకాశముండేది. కానీ, ఆ పని మాత్రం చేయలేదు.

అధ్యక్షా, ఈరోజు పోచంపల్లి చేనేతను మనం ప్రపంచానికి చూపించాం. అదే పోచంపల్లి పట్టుచీరకు

సంబంధించి పేటెంట్ హక్కు కూడా మనకుంది. పేటెంట్ ఉన్నప్పటికీ కూడా జ్యోతి కాటన్ అని గుజరాత్‌కు సంబంధించినటువంటి ఒక కంపెనీ, సేమ్ డిజైన్‌ను ప్రింట్ చేస్తూ, రూ.300ల నుండి రూ.1500ల విలువతో అదే డిజైన్ చీర్లను మార్కెట్‌కు తీసుకురావడంతో, అక్కడ చేనేత పట్టు చీరలను తయారుచేస్తున్న చేనేతరంగం కుదేలైపోయింది. వాళ్ళకు ఆత్మహత్యలు తప్ప మరొకమార్గం లేనటువంటి స్థితికి వారి పరిస్థితి పోయిందని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. కాబట్టి, ఈ చేనేత రంగాన్ని మనం కాపాడవలసిన అవసరముందనీ, మనం రక్షించవలసిన అవసరముందనీ మీద్వారా మన గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేకాకుండా పోచంపల్లి పట్టుచీరకు సంబంధించి పేటెంట్ ఉన్నప్పటికీ కూడా గుజరాత్‌కు సంబంధించినటువంటి జ్యోతి కాటన్ అనే ఒక కంపెనీ, సేమ్ డిజైన్‌ను కాపీకొట్టి ప్రింట్ చేస్తున్నందుకు ఆ కంపెనీపై చర్య తీసుకునే దిశగా కూడా దృష్టిని సారించాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. ఈరోజు రైతులకు రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేసినట్లుగానే, చేనేతరంగానికి కూడా రూ.50 వేల కోట్లు మాఫీ చేస్తే, ఆ చేనేతరంగం కూడా బాగుపడుతుంది. కాబట్టి, ఆ రూ.50 వేల కోట్లను చేనేతరంగానికి మాఫీ చేయమని కోరుతున్నాను. దానితోపాటుగా చేనేతరంగంలో ఉన్నటువంటి సహకారసంఘాలకు ఎన్నికలు నిర్వహించి, వాటిని కూడా బలోపేతం చేయండని కోరుతున్నాను. రద్దయినటువంటి టెస్కో స్థానంలో మరొకదానిని తీసుకువచ్చి, ప్రభుత్వమే చేనేత కార్మికులు తయారుచేసిన దుప్పట్లతోపాటు ఇతర మెటీరియల్‌ను కొని హాస్టల్ విద్యార్థులకి ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని, గౌరవ మంత్రిగారిని కోరుతూ, నాకు ఈ అవకాశమిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ముగిస్తున్నాను అధ్యక్షా.

11.00 ఉ.

శ్రీ అనిల్ జాదవ్ (బోథ్):- సభకు నమస్కారం. నాకు మొదటిసారి శాసన సభలో అడుగుపెట్టే అవకాశం కల్పించిన మా అధినేత కేసీఆర్‌గారికి, నన్ను గెలిపించి పంపించిన నా నియోజకవర్గ ప్రజలందరికీ మరియు మొదటిసారి మాట్లాడే అవకాశం కల్పించిన గౌరవ స్పీకర్ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, దశాబ్ద తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసి, బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మా ప్రభుత్వం అమలు చేసింది. కానీ, అధికార దాహంతో, మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మా సమస్యలు చెప్పుకోవడానికి ఎవరి దగ్గరకు పోవాలో కూడా అర్థం కాని పరిస్థితి అధ్యక్షా. ఎందుకంటే, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖలకు మంత్రులు లేకపోవడం మా వెనుకబడిన కులాలపై ఈ కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి ఎంత ఉందో రాష్ట్రప్రజలకు అర్థమవుతుంది. చేవెళ్ళ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలను ప్రకటించింది. కానీ, ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయింపులు చూసినట్లయితే ఏ ఒక్క హామీ కూడా అమలయ్యే పరిస్థితి కనపడడం లేదు. మేము దళిత బంధు పేరుతో రాష్ట్రంలోని 40 వేల మంది దళిత కుటుంబాలకు పది లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తే, కాంగ్రెస్ పార్టీ దానినే అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళిత గిరిజనులకు 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి బడ్జెట్‌లో మాత్రం కేటాయింపులు చేయకుండా మోసం చేసింది.

విద్యా జ్యోతి అనే పథకం పేరుతో 10వ తరగతి పాసైన విద్యార్థులకు 10 వేల రూపాయలు, ఇంటర్ పాసైన విద్యార్థులకు 15 వేల రూపాయలు, డిగ్రీ పాసైన విద్యార్థులకు 25 వేల రూపాయలు, పి.జి. పాసైన విద్యార్థులకు లక్ష రూపాయలు, పి.హెచ్.డి. పాసైన విద్యార్థులకు 5 లక్షల రూపాయలు అందిస్తామని చెప్పి, కేటాయింపులు మాత్రం చేయలేదు. ఈ పథకాలను ఎప్పుడు, ఏ విధంగా అమలు చేస్తారో చెప్పవలసిందిగా ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాము.

అదే విధంగా, మా అక్క, చెల్లెళ్ళకు 18 సంవత్సరాలకుపైబడి చదువుతున్న వాళ్ళకు ఎన్నికల్లో చెప్పిన

విధంగా electrical scooters ను ఎప్పుడిస్తారో ఈ సభ ద్వారా తెలియజేయాలని చెప్పి కోరుతున్నాను.

సంత్ సేవాలాల్ లంబాడా కార్పొరేషన్, తుకారాం ఆదివాసీ కార్పొరేషన్, ఎరుకుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏటా 500 కోట్ల రూపాయల నిధులిస్తామని చెప్పి ఇవ్వలేదు. సమ్మక్క, సారక్క గిరిజన గ్రామీణాభివృద్ధి పథకం పేరుతో గుడాలకు, తండాలకు ఏటా ప్రతి గ్రామ పంచాయతీకి రూ.25 లక్షల చొప్పున ఇస్తామని చెప్పి నిధులు మాత్రం కేటాయించ లేదు.

మైదాన ప్రాంత ఎస్టీల కోసం నల్గొండ, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్ , మహబూబ్‌నగర్ జిల్లాల్లో కొత్తగా ITDAలు ఏర్పాటు చేస్తామన్నారు. వాటితోబాటు ప్రతి జిల్లాలో కొత్త జిల్లాలేవైతే అయినాయో, అక్కడ ITDAలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. అన్ని ITDA కేంద్రాల్లో Super Speciality Hospitals ఏర్పాటు చేస్తామన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎప్పటిలోపు చేస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాము.

అదే విధంగా, ఆడపిల్ల పెళ్ళి చేయాలంటే ఎంతో భారమయ్యే గిరిజన, ఆదివాసీ సోదరులు కళ్యాణ లక్ష్మి పథకం పేరుతో లక్ష రూపాయల సహాయమందించి మేనమామలాగా ఆదుకున్నారు మా నాయకుడు కేసీఆర్‌గారు. కానీ, ఈ పథకానికి అదనంగా తులం బంగారమిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత 8 నెలలైనా ఇంకా అమలు చేయలేదు. కాబట్టి ఎప్పుడిస్తారని మా గిరిజన అక్కాచెల్లెళ్ళు ఎదురుచూస్తా ఉన్నారు.

ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇండ్ల స్థలాలతోబాటు ఇళ్ళు మంజూరు చేస్తామని చెప్పినా, ఇళ్ళ స్థలాల పంపిణీ విషయంలో కూడా ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. ఎస్సీ రిజర్వేషన్‌ను 18 శాతం పెంచుతామన్న హామీని అమలు చేయాలని కోరుతున్నాను. ఎస్సీ, మాల మాదిగలతోబాటు ఇతర కులాలకు మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం తోబాటు ఏడాదికొక కార్పొరేషన్‌కి 750 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తామని చెప్పిన వాగ్దానాన్ని బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం చూస్తుంటే ప్రభుత్వానికి హామీలపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతోంది.

మైనారిటీ డిక్లరేషన్ విషయంలో చూసినట్లయితే అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపూ కులగణన చేసి దాని ఆధారంగా అన్ని వెనుకబడిన కులాలతోబాటు మైనారిటీలకు కూడా విద్య, ఉద్యోగాలతోబాటు సంక్షేమ పథకాలలో రిజర్వేషన్ అమలు చేస్తామన్న హామీకి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా అతీగతీ లేదు.

మైనారిటీ బడ్జెట్ 4 వేల కోట్ల రూపాయలకు పెంచి సబ్ ప్లాన్ అమలు చేస్తామని చెప్పి 2,258 కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్‌లో ప్రతిపాదించింది.

నిరుద్యోగ యువతీ, యువకులకు సబ్సిడీపై ఋణాలందించేందుకు వెయ్యి కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి బడ్జెటులో మాత్రం ప్రస్తావించలేదు.

అబుల్ కలాం తోఫా-ఇ-తాలీమ్ పథకం పేరుతో మైనారిటీ సోదరులకు కూడా 10వ తరగతి పాసైన విద్యార్థులకు 10 వేల రూపాయలు, ఇంటర్ పాసైన విద్యార్థులకు 15 వేల రూపాయలు, డిగ్రీ పాసైన విద్యార్థులకు 25 వేల రూపాయలు, పి.జి. పాసైన విద్యార్థులకు లక్ష రూపాయలు, పి.హెచ్.డి. పాసైన విద్యార్థులకు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. కానీ, వీరి తీరు చూస్తుంటే ప్రభుత్వానికి మైనారిటీలపై ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతోంది.

Youth and Sports విషయంలో రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల ఖాళీలను ఎడాదిలోగా భర్తీ చేసేందుకు జూన్ 2న రాష్ట్రావతరణ దినోత్సవం రోజున జాబ్ క్యాలెండరు విడుదల చేస్తామని చెప్పి, సెప్టెంబరు 17, హైదరాబాదు విమోచనదినోత్సవం రోజున నియామక పత్రాలిస్తామని చెప్పిన హామీకి అతీ లేదు గతీ లేదు.

నిరుద్యోగుల భృతి క్రింద నెలకు 4 వేల రూపాయలిస్తామన్న హామీ ప్రస్తావన లేకపోవడం బాధాకరం. అదే విధంగా గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాలకు సంబంధించి అభ్యర్థులను 1:100 నిష్పత్తిలో పిలుస్తామన్నారు. గ్రూప్ 2లో 2,000 పోస్టులు పెంచుతామన్నారు. గ్రూప్ 3లో 3,000 పోస్టులు పెంచుతామన్నారు. కేసీఆర్ సార్ 95 శాతం లోకల్ రిజర్వేషన్ తెచ్చినారు, అంతేకాకుండా ఆరు నుండి పది శాతం రిజర్వేషన్ పెంచినారు. గిరిజనులకిచ్చిన మాట నిలబెట్టుకున్నటువంటి మహానుభావుడు కేసీఆర్‌గారికి ప్రత్యేక ధన్యవాదాలు అధ్యక్షా.

అదే విధంగా, క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లో ఆటలను తప్పనిసరిగా చేస్తూ, సౌకర్యాలుండే విధంగా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో స్పోర్ట్స్ స్కూల్స్‌లో స్టాఫ్ మరియు కోచ్‌ల కొరత వలన విద్యార్థులు చాలా నష్టపోతున్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో స్టేడియం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా, రాష్ట్రంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్‌లలో అదనపు గదులను నిర్మాణం చేసి, విద్యార్థుల సంఖ్య పెంచి అక్కడి విద్యార్థులను ఆదుకోవాలని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అధ్యక్షా.

,పోడు పట్టాల పంపిణీలు చేయాలి. ఈ ప్రభుత్వం కొత్తగా చేసింది ఏమీ లేదు.

(ఈ దశలో బీఆర్ఎస్ పార్టీ పదేండ్ల పరిపాలనపై కూడా మాట్లాడాలని అధికార పార్టీ సభ్యులు అన్నారు)

నేనిప్పుడు మొదటిసారి వచ్చినాను, పదేండ్లపరిపాలన గురించి అడిగితే ఎలా చెప్పాలి? అధ్యక్షా, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ముందు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు కేసీఆర్ గారి నాయకత్వంలో పదేండ్ల పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుతో వారికి బాసటగా నిలిచింది. రాష్ట్రంలో 1,047 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలను ఏర్పాటు చేశారు. 6 లక్షల 70 వేల ఎకరాల పోడు భూముల పట్టాలు పంపిణీ చేసి, వాటితోబాటు బ్యాంకుల ఋణాన్ని పొందే అవకాశాన్ని కల్పించారు. రైతు బంధు పథకాన్ని అమలు చేశారు. రైతు బీమా పథకం, ఋణాల మాఫీ కూడా చేసిన మహానాయకుడు కేసీఆర్‌గారు అధ్యక్షా.

గతంలో 6 లక్షల 70 వేల పోడు భూముల పట్టాలు కేసీఆర్‌గారిచ్చారు. మిగిలిన పోడు భూముల పట్టాలు ఎప్పటిలోగా ఇస్తారో ఈ సభ ద్వారా తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

రాష్ట్రంలో దాదాపు 4,380 గిరిజన తాండాలు, గూడేలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసి పక్కా గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మింపజేసి ఇచ్చినటువంటి మహా నాయకుడు కేసీఆర్ గారు. కాబట్టి, గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడేలా, హైదరాబాదు నడిబొడ్డున బంజారాహిల్స్‌లో బంజారా భవన్ ఆదివాసీ భవనాలను కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేయించిన వ్యక్తి కేసీఆర్‌గారు.

అదే విధంగా, గిరి వికాస్ పథకం ద్వారా ప్రతి గిరిజన కుటుంబానికి 2 లక్షల రూపాయలు కేటాయించి వ్యవసాయానికి బోరు బావితోబాటు 3 ఫేజ్ కరెంటు అందించిన మహానాయకుడు మా కేసీఆర్‌గారు.

11.10 ఉ. అంతేకాకుండా నియోజకవర్గ కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో రెండు కోట్ల రూపాయలతో గిరిజన భవనాలను మంజూరు చేసి నిర్మించారు. విదేశీ విద్యా పథకం ద్వారా అర్హులైన పేద విద్యార్థులకు 20 లక్షల రూపాయలు సహాయం అందించారు. కళ్యాణలక్ష్మి షాదీముబారక్ పథకాలతో లక్ష రూపాయల సహాయం అందించి నిరుపేద కుటుంబాలకు, చెల్లెమ్మలకు ఆసరా ఇచ్చినటువంటి వ్యక్తి కేసీఆర్ గారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా దళితబంధు పథకాన్ని తెచ్చారు. వీటితోపాటూ నా నియోజకవర్గంలోని.. (మైక్ కట్)

మిస్టర్ స్పీకర్:- సీతక్క గారూ.

శ్రీమతి దనసరి అనసూయ (ములుగు):- అధ్యక్షా, అన్న ఎట్లా మాట్లాడుతున్నాడంటే అప్పుడూ, ఇప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదు, మొత్తం మేమే చేశామని చెప్తున్నాడు. ఆ సోదరుడు మొన్నమొన్ననే టిఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటిదాకా కాంగ్రెస్‌లోనే ఉన్నారు. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం కార్యక్రమాలు నచ్చే కదా మొన్నటిదాకా ఇక్కడ ఉన్నది. ఈరోజు ఈ రాజ్యాంగం ద్వారా ఎస్.టి., ఎస్.సి స్టేటస్ ఇచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం. అదేవిధంగా ఆ సోదరుడు ఆనాడు 1976వ సంవత్సరంలో ఇందిరమ్మ గారు తీసుకొచ్చిన రిజర్వేషన్‌తోనే ఈరోజు ఎం.ఎల్.ఏగా ఇక్కడకు రావడం జరిగింది.

కాంగ్రెస్ ప్రభుత్వం లోకల్ రిజర్వేషన్‌ని తీసేసింది అనే విధంగా మాట్లాడారు. గతంలో జి.ఓ.నెం.3ని తీసుకొచ్చి ఏజెన్సీ ప్రాంతాలలో ఐటిడిఏల ద్వారా వేలాదిమందికి ఉద్యోగాలిచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. కానీ మీరు కోర్టులో సరిగ్గా వాదించక అది డ్రాప్ అయింది. ఇచ్చిన పది శాతం రిజర్వేషన్ కూడా ఎలక్షన్ల ముందు ఇచ్చారు. అది కూడా ఈరోజు కోర్టులోనే పెండింగు ఉంది సార్. కాబట్టి మాట్లాడేటప్పుడు కూడా కొంచెం ఆలోచించి మాట్లాడాలి.

అదేవిధంగా పోడు భూముల చట్టం- వందల సంవత్సరాలుగా అడవులలో బ్రతుకుతున్నటువంటి అణగారిన ఆదివాసీ గిరిజన వర్గాలకు పోడుభూముల చట్టం 2006 ద్వారా హక్కు కల్పించిన ఘనత శ్రీమతి సోనియా గాంధీ గారు, యుపిఏ ఛైర్ పర్సన్ మరియు ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారిది.

మైనారిటీల గురించి సభ్యులు మాట్లాడారు. మేము అధికారంలోకి వచ్చి పది నెలలు అయింది. మీరు పది సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామన్నారు, మరి పది సంవత్సరాలైనా ఇవ్వలేదు. అది మీరు మాట్లాడాల్సిన అవసరం ఉంది.

అదే కాకుండా దళితబంధు పేరుతో మేము మోసం చేశాము అన్నారు. ఇందులో ఇప్పటికే రెండువేల కోట్ల రూపాయలను ఈ సంవత్సరానికి బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. కాబట్టి మేము ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్‌ను కూడా చూసుకుని మాట్లాడితే బాగుంటుంది. మేము బడ్జెట్‌లో పెట్టిన వాటిని కూడా మీరు పెట్టలేదు. మీరు మమ్మల్ని చేయలేదు, చేయలేదు అనడం కాకుండా, మంచిని మంచి అనండి, చెడుని చెడు అనండి. పాలకు పాలు, నీళ్ళకు నీళ్ళు. అంతేగానీ అన్నిటికీ ఏమీలేదు ఏమీలేదు అంటే అదికూడా కరెక్టు కాదు. అదిలాబాద్ జిల్లాలోనే గత పది సంవత్సరాలల్లో మీరు ఎన్నివేల మంది గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారో మా సోదరుడిని చెప్పమనండి. ఎంత మంది ఎస్.సి., ఎస్.టిలకు ఇళ్ళు ఇచ్చారో చెప్పండి, ఎన్నివేల మందికి వ్యవసాయానికి నీటి వసతి కల్పించారో చెప్పండి.

మైనారిటీలకు రిజర్వేషన్లు, ఉద్యోగాలు, ఇళ్ళు ఏమిచ్చారో చెప్పండి. మేము పది నెలలలో, పది నెలలు కూడా కాలేదు ఎనిమిది నెలలు., ఇప్పుడు మా బడ్జెట్‌లో అన్నీ పెట్టడం జరిగింది. కాబట్టి ఇవన్నీ ఆలోచించి మాట్లాడాల్సిందిగా మా సోదరుడిని కోరుతున్నాను.

శ్రీ అనిల్ జాదవ్:- అధ్యక్షా, మంత్రిగారికి ధన్యవాదాలు. ఇపుడు మాట్లాడిన మంత్రిగారు కాంగ్రెస్‌లో ఉన్నారు. నేను అంతకుముందు కాంగ్రెస్ పార్టీలో ఉన్నా కానీ నేను ఎం.ఎల్.ఏ కాక ముందు జెడ్.పి.టి.సి మెంబరుగా ఉన్నాను. నన్ను జెడ్.పి.టి.సిగా గెలిపించింది కూడా బిఆర్ఎస్ పార్టీ అని వారు గుర్తుంచుకోవాలని కోరుకుంటున్నాను. ఇప్పుడు మాట్లాడినటువంటి మంత్రిగారి తల్లిదండ్రులకు కూడా ఆర్.ఎఫ్.ఓ.ఆర్ పట్టాలిచ్చింది కేసీఆర్ గారేనని గుర్తుంచుకోవాలని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. అదేవిధంగా ..

శ్రీమతి దనసరి అనసూయ:- మాట మాట్లాడితే నా తల్లిదండ్రులు అంటున్నారు. నా తల్లి,తండ్రి 2006వ సంవత్సరం అటవీ హక్కుల చట్టానికి అర్హులు, సోనియమ్మ పెట్టినటువంటి చట్టం అది. వాళ్ళు ఆదివాసీ బిడ్డలుగా పోడు కొట్టుకుంటూ ఉన్నారు. దాని ప్రకారంగా వాళ్ళకు వచ్చింది

అది. ఏదీ దానంగా రాలేదు. నా తండ్రి రెక్కలు ముక్కలు చేసుకొని అడవిని కొట్టుకుని బ్రతికే తండ్రి. ఈరోజు కూడా మా నాన్న రోజా గుట్టకే పోతాడు సార్. నేను మంత్రిని అయినా, ఎం.ఎల్.ఏ అయినా.. మా ఊర్లోకి వెళ్ళి ఎంక్వయిరీ చేయండి. కాబట్టి ఏదీ ఉత్తగా రాలేదు. చట్టప్రకారం వచ్చిన హక్కు, కాబట్టి దానం ఇచ్చినం, దానం ఇచ్చినం అని మాట్లాడకండి. అది మా హక్కు. ఆదివాసీ బిడ్డగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టినటువంటి హక్కు, హక్కుప్రకారం నా తండ్రికి పోడు భూముల పట్టా హక్కు వచ్చింది. అది కూడా మీ ప్రభుత్వం వచ్చిన పదేళ్ళ తరువాత ఎన్నికల ముందు మీరు నిర్ణయం తీసుకున్నారు. అప్పటిదాకా చాలా మంది గిరిజనులకు పట్టాలు రాక ఇబ్బంది పడిన మాట వాస్తవం.

ఈరోజు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుబంధు తీసుకునే ఎం.ఎల్.ఏలు మంత్రులు ఉన్నారు. ఇంకా రకరకాలు పథకాలు తీసుకునేవాళ్ళు ఉన్నారు. అంటే ఒక ఆదివాసీని అయినందుకేనా సార్, పదే పదే ఈ ఎం.ఎల్.ఏ తల్లిదండ్రులకు ఇచ్చామని చెప్తున్నారు. అది నా హక్కు. నేను ఎం.ఎల్.ఎ కాక ముందు నుంచీ కూడా నా తండ్రి, నా తల్లి అడవిని ఆధారంగా చేసుకుని బ్రతికే కుటుంబాలు మావి. ఆ క్రమంలో వచ్చిన పట్టా అది. పుణ్యానికి దానంగా రాలేదు.

ఇక్కడ ఉన్నటువంటి ఎం.ఎల్.ఎలు, మాజీమంత్రులు ఈ రాష్ట్రంలో రైతుబంధు నిధులను ఎందుకు తీసుకున్నారు? అది ఇంకా ప్రజలకి సంబంధించిన పథకం. నా తండ్రి రెక్కలు ముక్కలు చేసుకుంటూ గుట్టలు, పుట్టలు కొట్టుకుంటూ చేసుకున్నది సార్ ఇది. ఆదివాసీ బిడ్డలుగా అడవిని కొట్టుకున్నారు. మాకు వచ్చినటువంటి సాంప్రదాయపు హక్కు అది.

శ్రీ అనిల్ జాదవ్:- అధ్యక్షా, నేనేమీ దీన్ని తప్పుపట్టలేదు. గతంలో కేసీఆర్‌గారు చిన్నవారైనా పెద్దవారైనా సమాన న్యాయం చేశారని చెప్పాను. అప్పుడున్నటువంటి పత్రికలలో మంత్రిగారి తల్లిదండ్రులకు కూడా వచ్చిందని పత్రికలలో వచ్చినవార్తలనే నేను చెప్పాను తప్ప.. సారీ అమ్మా, నేను మీ దిక్కుఏమీ తప్పు పట్టట్లేదు. అది మన జన్మ హక్కు, ప్రతి ఒక్కగిరిజనుడి హక్కు, పట్టాలు పొందడం మన హక్కు, మీకు ఇచ్చారని నేను అనడం లేదు. కాకపోతే కేసీఆర్ గారు ప్రతి ఒక్కడికీ హక్కు కల్పించారని చెప్పారే తప్ప మిమ్మల్ని నేను తప్పు పట్టడం లేదని తెలియజేస్తున్నాను.

చాలా గ్రామాలలో మొన్ననే ముఖ్యమంత్రిగారు చెప్పారు. ప్రతి తండాకు, ప్రతి గూడేనికీ, ప్రతి వాడలో బిటి రోడ్డు నిర్మాణం చేసి ఇస్తామన్నారు. నేను ఈ సభ ద్వారా ఒకటే కోరుతున్నాను. గతంలో మంజూరైన ఎస్‌టిఎఫ్ రోడ్లు ఏవైతే ఉన్నాయో అవన్నీ ఎందుకు క్యాన్సిల్ చేస్తున్నారని అడుగుతున్నాను. టెండర్లు, అగ్రిమెంట్లు అన్నీ క్యాన్సిల్ చేయాలని చెప్పి ఈ ప్రభుత్వం ఒక కక్ష్యపూరితమైన చర్యలు చేస్తున్నదని తెలియజేస్తున్నాను.

గతంలో ప్రతి ఒక్కతండాకు, నేను ఈ సభలో కొత్తగా వచ్చిన సభ్యుడిని కాబట్టి మొదటి నుంచి వింటున్నాను. చాలామంది సీనియర్ సభ్యులు కూడా మాట్లాడారు. వారు ఏమని చెప్పారు, కేసీఆర్‌గారు తండాలను, గూడేలను గ్రామపంచాయితీలుగా చేశారు కానీ భవనాలను నిర్మించలేదు అన్నారు. ఎక్కడ నిర్మించలేదు? వెళ్ళి చూద్దామా? నా నియోజకవర్గానికే రండి. నేను మీకు ప్రతి ఒక్క దగ్గర చూపిస్తాను. ఎక్కడ గ్రామపంచాయితీలను నిర్మించలేదో, ఎక్కడ భవనాలు లేవో మీకు చూపిస్తాను. ప్రతి దగ్గర కొత్త గ్రామపంచాయితీలో భవనాలను కట్టించి ఇచ్చారు. ప్రతి ఒక్క గిరివికాస్ పథకంలో కులం, మతం అనే తేడా లేకుండా ప్రతి గిరిజన కుటుంబానికీ, ప్రతి ఒక్క కుటుంబానికీ రెండు లక్షల రూపాయలు మంజూరు చేసి బోరుబావి నిర్మాణం చేసి ఇచ్చారు. త్రీఫేజ్ కరెంటు అంటే ఏంటో మా గూడేలకు తెలియదు. అట్లాంటిది త్రీఫేజ్ కరెంటు ఇచ్చి రెండు పంటలకు సౌలత్ కల్పించారు కేసీఆర్ గారు. గతంలో ఆర్.ఎఫ్.ఒ.ఆర్ పట్టాలు ఇచ్చారు, కానీ బ్యాంకులల్లో రుణాలు ఇవ్వకపోతుండేది..

11.20 ఉ. అధ్యక్షా, ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రతి ఒక్కరికీ ఉద్యోగం ఇస్తామని ప్రతి గూడెంలో, తండాలో ముఖ్యమంత్రిగారు చెప్పినారు. మా విద్యార్థులు మిమ్మల్ని నమ్మినను. మా యువకులు మిమ్మల్ని నమ్మినను. మరి ఆ జాబ్ కేలండర్ ఎప్పుడిస్తారు, ఎన్ని ఉద్యోగాలిస్తారు, ఎప్పుడిస్తారు అనేది ఈ సభ ద్వారా ఖచ్చితంగా తెలియజేయాలని కోరుతున్నాను. అలాగే మా గిరిజనులకు చాలా మందికి తెల్ల రేషన్ కార్డులు లేవు. మా గిరిజన సోదరులందరికీ తెల్ల రేషన్ కార్డులివ్వాలి. అదే విధంగా వారికి పింఛన్లు ఇవ్వాలి. ప్రభుత్వ పథకాలను వారికి కూడా అందివ్వాలి. ముఖ్యంగా నా నియోజక వర్గ ప్రజలు నా మీద ఎంతో భారం మోపి, తమ సమస్యల గురించి మాట్లాడమని నన్ను ఇక్కడికి పంపించడం జరిగింది. కాబట్టి నా నియోజక వర్గ సమస్యలు కొన్నిటిని ఇక్కడ చెబుతాను.

బోథ్ నియోజక వర్గం గురించి ముఖ్యమంత్రిగారే మా దగ్గరకు వచ్చినప్పుడు చెప్పారు అధ్యక్షా. ఏమని- గుర్రప్ప ప్రాజెక్టు నిర్మాణం చేస్తామని. రెండవది .. బోథ్ మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తామని చెప్పారు. అదే విధంగా బోథ్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా బోథ్‌లో ఫైర్ స్టేషన్ మంజూరు చేస్తామన్నారు. బరంపూర్ నుండి బోర్కండి వరకు ఫారెస్ట్ క్లియరెన్సు రోడ్ ఇస్తామన్నారు. చిచ్చల్‌మర్ నుండి పెంబి వరకు ఫారెస్టు క్లియరెన్సు ఇస్తామని చెప్పారు. ఇచ్చోడ నుండి చిచ్చల్‌మర్ వరకు డబుల్ రోడ్ నిర్మాణం చేస్తామన్నారు. అదే విధంగా ఇచ్చోడ మండల కేంద్రాన్ని సబ్ డివిజన్ చేస్తామని, అదే విధంగా జుంకుడికి మార్కెట్ యార్డు మంజూరు చేస్తామన్నారు. అలాగే బోథ్ నియోజకవర్గంలో పురాతన శివాలయం ఉంది. అక్కడ మల్లిఖార్జున స్వామి ఉంటారు. అలాగే బరంపురం వెంకటేశ్వర స్వామి దేవాలయానికి అప్పుడు కేసీఆర్‌గారు రూ.50 లక్షలు మంజూరు చేశారు. మిగిలిన పనులు కొన్ని ఉన్నాయి కాబట్టి, తక్షణమే మిగతా పనులు మంజూరు చేయాలని ఈ సభ ద్వారా కోరుకుంటున్నాను. అదే విధంగా బోథ్‌లో నూతనంగా నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆసుపత్రికి గతంలో కేసీఆర్‌గారు జీ. ఓ. ఇచ్చారు. కాబట్టి ఈ జీ.ఓ.ను అమలుచేయాలి. మా బోథ్ నియోజక వర్గానికి ఉన్న ఒకే ఒక్క ఆసుపత్రి అది. అది నిర్మాణ దశలో ఉంది. ఎక్కడా కూడా బెడ్స్ లేవు, ఏమీ లేవు. ఖచ్చితంగా ఈ ఆసుపత్రి నిర్మాణం చేసి, వంద పడకల ఆసుపత్రికి నిధులు కేటాయించి, వర్షాకాలం నాటికి ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తిచేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. బోథ్‌లో కొత్తగా మూడు మండలాలు ఏర్పడినాయి. అవి సొనాలా, సిర్‌కొండ, బీర్‌పూర్ మండలాలు. వీటికి ప్రభుత్వ భవనాలు లేవు. కాబట్టి వాటికి ప్రభుత్వ భవనాలు మంజూరు చేయాలని కోరుతున్నాను. గత ప్రభుత్వంలో మిషన్ కాకతీయ పథకం ఫేజ్-4 ద్వారా మంజూరైన 16 చెరువులకి ఇప్పటికే మంజూరైన రూ.16 కోట్లు విడుదల చేస్తే, దాంతో అక్కడున్న 8 వేల ఎకరాలకు సాగునీరు అందించిన వారం అవుతాము. కాబట్టి మరొక రూ.37 కోట్లు అదనంగా మంజూరు చేయాలని కోరుతున్నాను. వీటితోపాటు 42 చెరువులను నిర్మాణం చేశాము. అలాగే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల భూ నిర్వాసితులను ఆదుకోవాలని ఈ సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను సార్. నేను పైన ప్రస్తావించిన అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను. నన్ను కొత్తగా ఎన్నుకున్న ప్రజలు ఎంతో ఆశపెట్టుకున్నారు కాబట్టి, ఆ పార్టీ, ఈ పార్టీ అని చూడకుండా, ఇక్కడ గెలిచిన సభ్యులందరమూ శాసన సభ్యులమే కాబట్టి, మమ్మల్ని కూడా అదే విధంగా ఆదరించి, నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను అధ్యక్షా, ధన్యవాదాలు.

డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు (సిర్పూర్):- నేను ఇవ్వాళ మాట్లాడాలనుకున్న పద్దులు ఒకటి సివిల్ సప్లైస్, తరువాత ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్. రెండూ కూడా మంత్రిగారు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారి వద్దనే ఉన్నాయి. ముందుగా సివిల్ సప్లైస్ విషయంలో నేను ఎక్కువ టైం తీసుకోను. ఒకటే క్లారిఫికేషన్ కోసం నేను మాట్లాడతా.

గతంలో ఇదే శాసన సభలో, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా ఆరోజు మంత్రిగారు మాట్లాడుతూ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఏదైతే ఉందో దానికి రైస్ మిల్లర్స్ రూ.53 వేల కోట్లు బకాయి పడ్డారని చెప్పడం జరిగింది. ఇప్పుడు బడ్జెట్ ప్రసంగంలో మంత్రిగారు మాట్లాడుతూ రూ.3 వేల కోట్ల రూపాయల రికవరీ కోసం ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. నాకు ఈ అంకెల గారడి ఏందో అర్థం కాలేదు. అప్పుడేమో రూ.53 వేల కోట్లు ఎట్ల అయితయ్, ఇప్పుడు మూడు వేల కోట్లు ఎట్ల అయితయ్? మధ్యలో జరిగిన మతలబు ఏందనేది కూడా అందరికి తెలవవలసిన అవసరం ఉంది. కాబట్టి మంత్రిగారు రిప్లై ఇచ్చేటప్పుడు దీనికి క్లారిఫికేషన్ ఇవ్వవలసిందిగా కోరుతూ, డైరెక్టుగా ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియా పద్దు మీద మాట్లాడదలచుకున్నాను.

Sir, We all know water is always indispensible for life, be it for Irrigation, be it for drinking water. మానవ పరిణామ క్రమమే నీటి నుండి పుట్టింది. కాబట్టి నీటిని మనిషికి, లేదా మిగతా ప్రాణులకు దూరంగా ఉంచే ప్రయత్నం ఎవరూ చేయలేరు. గవర్నమెంటు ప్రయారిటీ కూడా వాటర్ మీద ఉంటుంది. గత ప్రభుత్వం కూడా చేసిందని చాలా చెప్పుకున్నారు. కాని ఏమి జరిగింది, ఏమి జరగలేదని ఒక్కసారి మనం బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు కొత్తగా బడ్జెట్ పద్దుల సందర్భంగా వచ్చిన సమాచారం మేరకు, Government plans to create 36 lakh acres of irrigation potential in the next five years. దాని కోసం capital investment ఈ వార్షిక బడ్జెట్‌లో ఎంత పెడుతున్నారు అంటే రూ.10,830 కోట్లు. మంత్రిగారు చెప్పిందేంటంటే near completion Projects, అంటే పూర్తి కావడానికి దగ్గరగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తాము అని ఆయన చెప్పడం చాలా prudent idea కూడా. దానిని మనందరం సమర్థించాల్సిన అవసరం ఉన్నది. అయితే ఈ గోదావరి బేసిన్‌లో ఆరు ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ఒకటి చిన్న కాళేశ్వరం, మోదుకుంట వాగు, లోయర్ పెన్‌గంగ, including చనాకా-కొరాట, ఎల్లంపల్లి, దేవాదుల మరియు సీతారామ. Total investment on these six Projects is Rs.3,040 crores. దీని ద్వారా 3.32 లక్షల ఎకరాల ఆయకట్టు will be created in Godavari basin. కృష్ణా బేసిన్‌కి వచ్చేసరికి they have plans to complete the pendinfg works in కోయిల్ సాగర్, బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, డిండి, ఏఎంఆర్‌పి ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు with an investment of Rs. 4,367 crores to create a new ayacut of 2.53 lakh acres. అంటే టోటల్‌గా ఆరు లక్షల ఎకరాల ఆయకట్టు ఈ సంవత్సరం స్థిరీకరిస్తాం లేదా నీళ్లిస్తాం అని వారు చెప్పడం జరిగింది. అయిదు సంవత్సరాల లెక్క వేసుకుంటే 30 నుండి 35 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఇది జరిగితే ప్రభుత్వాన్ని మనందరం అభినందించాల్సిన అవసరం ఉన్నది.

గతంలో లక్ష ఎకరాలకు నీళ్లిచ్చినామన్నారు. ఎవరు? గత ప్రభుత్వం పదేళ్లలో లక్ష ఎకరాలకు సాగునీళ్లిచ్చామని అన్నారు. అయితే మినిస్టర్‌గారు మాట్లాడుతూ కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మీద ఖర్చుపెట్టింది రూ.93,872 కోట్లు, అంటే దాదాపు రూ.94 వేల కోట్లు ఖర్చుతో, ఆయకట్టు ఎంత వచ్చిందంటే 98,590 ఎకరాలు. అంటే దాదాపు కోటి రూపాయలు ఒక ఎకరానికి నీళ్లివ్వడానికి ఖర్చు పెట్టిన్రు అనేది గణాంకాలు.

నేను చెప్పేది ఏందంటే గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు పెద్ద కాళేశ్వరం, ఇప్పుడు కొత్తగా చిన్న కాళేశ్వరం అంటే, ముక్తేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం గురించి వింటున్నాం. అంటే ఎవరు అధికారంలోకి వచ్చినా ఆ కాళేశ్వరం పదం నుండి మనం ఇంకా దూరం జరగలేకపోతున్నాం. దానికి కారణం ఏందో కూడా మనం తెలుసుకోవాలి. ఎప్పుడు ముఖ్యమంత్రిగారి ఆఫీసుకి పోయినా నల్గొండ, ఖమ్మం నాయకులే కనిపిస్తారు మాకు. మాకు ఒక్కటే రంధి. ఉత్తర తెలంగాణలో రంధి అంటాం. భయం అన్నమాట. మొత్తం నిధులు నల్గొండ, ఖమ్మంకే పోతే మరి మా వెనుకబడిన ప్రాంతాల పరిస్థితి ఏంటి? అనేది మాకు అప్పుడప్పుడు భయం

వేస్తుంది. అయితే ఇవ్వాళ ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన పథకం క్రింద కేంద్రం నిన్ననే ఒక సమాచారం ఇచ్చింది..

Union Minister for Jal Sakthi Sri Gajendra Singh Shekavat Ji in a written statement on Monday, told Rajya Sabha that 4.1 lakh of hectares of irrigation potential was created so far under 11 on-going Major and Medium Irrigation Projects in Telangana under Pradhan Mantri Krishi Sinchai Yojana Accelerated Irrigation benefit Programme.

11.30 ఉ. దీనిలో రెండు మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులైన చిన్న కాళేశ్వరం, కడెం-గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, మూడు ఇరిగేషన్ ప్రాజెక్టులు చనాక- కొరాట, చౌటుపల్లి హనుంత రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, మేడికుంట వాగుకు టెక్నికల్ అడ్వైజరీ కమిటీ అనుమతిచ్చింది. ఈ 5 ప్రాజెక్టుల ఇరిగేషన్ పొటెన్షియల్ 45 వేల హెక్టార్లు అని చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదని తీర్మానాన్నే ప్రవేశపెట్టాము. ఈరోజు రాజ్యసభలో లిఖిత పూర్వకంగా వారు ఈ విషయాలను మన దృష్టికి తీసుకురావడం జరిగింది. నేను చెప్పేదేమంటే దక్షిణ తెలంగాణ ప్రాజెక్టుల మీద ఉన్న శ్రద్ధ ఉత్తర తెలంగాణ ప్రాజెక్టుల మీద ఉండాలని ప్రధానంగా మేము కోరుకుంటున్నాము.

చాలా వెనుకబడ్డాము. గతంలో మెదక్, సిద్ధిపేటకు, గజ్వేల్, సిరిసిల్ల ప్రాంతాలకు నీళ్లు వచ్చాయి. అన్ని మా కండ్ల ముందు కనపడే మా ప్రాణహిత నీళ్లే అధ్యక్షా. గోదావరిలో నీళ్లు లేవని అందరికీ అర్థం అయ్యే విషయమే. కొత్తగా ఈ ప్రాంతాలకు నీళ్లు వచ్చాయంటే మా కళ్ల ముందు కనపడే నీళ్లను మాకు కాకుండా దక్షిణ తెలంగాణకు ప్రత్యేకించి ఈ ప్రాంతాలకు తరలించి మాకు తీరని అన్యాయం చేశారు. మా నోటికాడి ముద్దను ఎత్తుకుపోయి మా కడుపు కొట్టి మాకు తీరని అన్యాయం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఇంత అన్యాయం జరుగుతుందని అనుకుంటే మా సోదరులెవరు ఈ ఉద్యమంలో పాలు పంచుకునేవారు కాదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను నరకయాతనకు గురిచేసి నోటికాడి ముద్దను ఎత్తుకు పోయింది గత ప్రభుత్వం. ఈ ప్రాంతం చాలా వివక్షకు గురైంది. వెనుకబడిన కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మా జిల్లాలోని ప్రాజెక్టుల విషయానికి వస్తే చనాక-కొరట ప్రాజెక్టును పూర్తి చేయడానికి రూ.350 కోట్లు కేటాయించాలనే డిమాండ్ ఉండగా గతంలో దాదాపు రూ.1400 కోట్లను ఖర్చు పెట్టినందుకు నేను అప్రిషియేట్ చేస్తున్నాను. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో మా ప్రాంతంలోని అడా ప్రాజెక్ట్ పూర్తిగా మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్. తుమ్మల నాగేశ్వర రావు గారు ఇదే సభలో ఉన్నారు. వారు ఆరోజు మా జిల్లాకి ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌గా పని చేశారు. చంద్రబాబు నాయుడుగారు, రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడే మా ప్రాంతంలో కొన్ని మిడియం ఇరిగేషన్ ప్రాజెక్టులను కట్టుకోవడం జరిగినందున అవే మాకు ఇప్పుడు జీవనాధారమైనాయి. అడా, వట్టివాగు, పి.పి.రావు ప్రాజెక్ట్ మా ఫాదర్ పేరు మీదనే, పి.పి.రావు ప్రాజెక్ట్ 11 వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వవలసిన ప్రాజెక్టు ఈరోజు 1100 ఎకరాల ఆయకట్టుకు కూడా నీళ్లు అందించడం లేదు. అది మొత్తం సిల్ట్‌తో నిండిపోయినందున పూడిక తీయాలి, దాని కెనాల్స్ రిపేర్ చేయాలి. 20 సంవత్సరాల్లో ఏ ప్రభుత్వం 20 రూపాయల కూడా ఖర్చు పెట్టనందున, గతంలో ఏ విధంగా ఉందో ఇప్పుడూ అట్లే ఉంది. దానిలో మా ఊరు, మా ఇండ్లు అన్ని మునిగిపోయాయి. క్రింది ప్రాంత రైతులకు కూడా న్యాయం జరగలేదు. ఈరోజు దాదాపు రూ.16 కోట్లతో పి.పి.రావు ప్రాజెక్ట్ దెహెగాం మండలంలోని ఎర్రవాగు మీద కట్టడం జరిగింది. దీనిని కూడా రిపేరు, డీసిల్టింగ్, కెనాల్ రెనొవేషన్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. కాళేశ్వరం నీళ్లు ఎక్కడ వచ్చాయో, ఎక్కడ రాలేదో తెలియదు కానీ, రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఉపద్రవం బ్యాక్ వాటర్ వల్ల మంచిర్యాల, చెన్నూరు మొత్తం మునిగిపోయింది. మంథనిలోకి మొత్తం నీళ్లు వచ్చాయి. మా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో కాళేశ్వరం బ్యాక్‌వాటర్ వల్ల తీరని పంట నష్టం జరుగుతున్నప్పటికీ 5 సంవత్సరాల్లో ఒక్కసారి కూడా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయలేదు, పంట నష్టపరిహారం

కూడా ఇవ్వలేదు కాబట్టి, మాకన్ని విధాల నష్టం జరిగింది. గౌరవనీయ ఇరిగేషన్ మంత్రిగారికి ఈ ప్రాంతం గురించి పూర్తి అవగాహన ఉంది. వారు గతంలో తుమ్మిడి హట్టి ప్రాంతానికి వచ్చి సారెలు కూడా సమర్పించారు. తుమ్మిడి హట్టి వద్ద నీళ్లు లేవని చెబితే అంతకన్నా అన్యాయం ఇంకోటి ఉండదు. ఈ సంవత్సరం ఇప్పటికే 300 టి.ఎం.సి.లు తుమ్మిడి హట్టి నుండి క్రింద కాళేశ్వరం వరకు వెళ్లాయి. 7 సంవత్సరాల క్రితం ఒక సంవత్సరంలో విపరీతంగా వరదలు వస్తే 3000 టి.ఎం.సి.లు అక్కడ ఉన్నాయి. తుమ్మిడి హట్టి వద్ద నీళ్లు లేవని చెబితే అది కేవలం మోసపూరితమైన ఆలోచన తప్ప నిజాయితీ లేదు.

తుమ్మిడి హట్టి ప్రాజెక్టు కోసం, ప్రాణ హిత ప్రాజెక్టు కోసం డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి పేరు పెట్టుకున్న ప్రాజెక్టు గతంలో రూ.150 కోట్ల బడ్జెట్‌ను గత ప్రభుత్వం కేటాయించి 150 రూపాయలు కూడా ఇవ్వలేదు. ఈసారి దాదాపు రూ.250 కోట్లు కేటాయించిన దానిని తప్పకుండా ఖర్చు పెట్టాలని, దీనితో ఏ పని కాదని, మాకు కొంత ఎగువ ప్రాంతాన వార్ధా నది మీద ప్రాజెక్టు అయినా కట్టవచ్చు, తుమ్మిడి హట్టి రెండింటి ప్రత్యామ్నాయాల గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. వార్ధా ప్రాజెక్ట్ రూ. 4500 కోట్ల ఖర్చు అవుతుంది. కేంద్ర ప్రభుత్వానికి డిపిఆర్ సబ్‌మిట్ చేస్తే తప్పకుండా మేము 8 మంది శాసన సభ్యులము వస్తాము. ప్రధానమంత్రి కిసాన్ సించాయ్ యోజన క్రింద 60 శాతం నిధులు ఇప్పించే ఏర్పాటు చేస్తాము. మాది మారుమూల ప్రాంతం కాబట్టి, కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తుందని, వారిని ఒప్పించే ప్రయత్నం కూడా చేస్తుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

వెనుకబడిన కొమరం భీమ్, ఆసిఫాబాద్ జిల్లాలు వివక్ష, వెనుకబాటుతనం, అన్యాయం, మోసపూరిత ఆలోచనలు వంటి వాటిలోకి మేము వెళ్లదలుచుకోలేదు కానీ, ఈ వివక్ష ఈ విధంగానే కొనసాగితే మాత్రం........, గతంలో మహరాష్ట్ర వెనుకబడి ఉండేదని అనుకునేవాళ్లం. ఈరోజు మహరాష్ట్రలో మా ప్రక్కనే చంద్రపురి జిల్లా, అటు గడ్చిరౌల్ జిల్లాలో రోడ్డు కనెక్టివిటీ బాగా ఇంప్రూవ్ అయ్యింది. వారి లివింగ్ స్టాండర్డ్స్ కూడా చాలా వరకు ఇంప్రూవ్ అయ్యాయి. ఒక వేళ మా ప్రాంతానికి న్యాయం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేకపోతే మా జిల్లాను వెనుకబడిన జిల్లా, దళితుల జిల్లా, బడుగు, బలహీన వర్గాల జిల్లా అని, మీరు మాకు నిధులు కేటాయించలేని పక్షంలో మమ్మల్ని మహారాష్ట్రలో కలిపినా మాకెటువంటి అభ్యంతరం లేదు. లక్ష, రెండు లక్షల మంది ఓటర్లము ఉన్నప్పటికీ లక్షా ఇరవై వేల మంది మరాఠి మాట్లాడుతారు కాబట్టి, 30 రోజుల్లో మరాఠి భాష నేర్చుకునే పుస్తకం కొనుక్కొని వారితో కలిసిపోవడానికి సిద్ధంగా ఉన్నాము. ఎందుకంటే గతంలో ఈ వివక్ష ఉండేది కాదు. ప్రత్యేక రాష్ట్రంలోనే మా మీద తీవ్రమైన వివక్ష ఉంది. ఎందుకు మా మీద వివక్ష చూపుతున్నారో నాకర్థం కావడం లేదు. ఈ వివక్షను విడనాడాలని, రోడ్డు కనెక్టివిటి గురించి మాట్లాడే అవకాశం తరువాత వస్తుంది కానీ....., ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద ఒక రెవ్యూ మీటింగ్‌ను పెట్టాలని దానికి మేమందరం హాజరవుతామని, సానుకూలంగా చర్చిద్దామని కోరుతున్నాను. ఒక అడుగు ముందుకేసి ప్రభుత్వాన్ని కోరేదేమంటే ప్రాణహిత పరివాహక ప్రాంతం నుండి మొదలుపెడితే గోదావరి పరివాహక ప్రాంతం వరకు, ఖమ్మం, మహబూబాబాద్‌లోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, అధ్యయనాల కోసం, పరిష్కార మార్గాలను సూచించడానికి ఒక హౌజ్ కమిటీ వెయ్యాలనే మా విజ్ఞప్తిని తప్పకుండా పరిశీలించాలని కోరుతున్నాను. మా ఫారెస్ట్ మినిస్టర్ గారు ఇంతకు ముందు ఇక్కడే ఉన్నారు. ఫారెస్ట్ క్లియరెన్స్‌లు కూడా చాలా జటిలమయ్యాయి. వీటి మెజర్స్ కోసం రోడ్లకు రూ.12 కోట్లు ప్రభుత్వం డిపాజిట్ చేయాల్సి ఉంటుంది, కానీ డిపాజిట్ చేయక మా జిల్లా మొత్తం అటవీ ప్రాంతం కాబట్టి, అన్నింటికీ క్లియరెన్స్‌లు కావాలి. ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు ఇక్కడే ఉన్నారు కాబట్టి, దయచేసి ఈ రూ.12 కోట్ల నిధులు కూడా సర్దుబాటు చేయాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ కూనంనేని సాంబశివరావు (కొత్తగూడెం):- అధ్యక్షా, ఈరోజు ముఖ్యమైనటువంటి వ్యవసాయరంగం గురించి చర్చ జరుగుతోంది. మన దేశం వ్యవసాయాధారిత దేశమని మనందరికీ తెలుసు. రైతును పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిన దేశం. భూమిని, మట్టిని నమ్ముకున్న రైతు ఆ మట్టి నుండే సర్వ ప్రపంచం నడుస్తుంది. కానీ ఆ మట్టిలో పుట్టి, మట్టి పనిచేసేటటువంటి రైతులు పండించే పంటల ద్వారా అందరం, దేశ ప్రధాని అయినా, రాష్ట్రపతి అయినా భోజనాలు చేయాలి. పత్తి ద్వారా తయారయ్యే వస్త్రాలు ధరించాలి. కానీ రైతు పరిస్థితి ఎందుకు ఇంత దీనంగా ఉందనే అంశం గురించి చర్చలు జరుగుతున్నాయి. ఉత్తర భారతంలో పెద్ద ఎత్తున రైతుల ఆందోళలు జరుగుతున్నాయి. రైతులు వారి హక్కుల కోసం స్వాతంత్ర్య పోరాట కాలంలో రోడ్లమీదకు ఏ విధంగా రావడం జరిగిందో ఆ విధంగా వస్తున్నారు. అక్కడి సమస్యలు కూడా అలానే ఉన్నాయి. వ్యవసాయ రంగంలో మన రాష్ట్రరైతులు చాలా వరకు ఒక స్థాయి వరకు వచ్చారు.

11.40 ఉ. ఈనాడు ఒక రైతు కొడుక్కి పెళ్ళి సంబంధం కుదరాలంటే, భారతదేశంలోనే కాదు అభివృద్ధి చెందుతున్న మన తెలంగాణలో కూడా ఆడపిల్లలను రైతు కుటుంబానికి ఇచ్చే పరిస్థితి లేదు. ఆ రైతుకు 25, 30 ఎకరాల భూమి ఉండి పిల్లవాడు వ్యవసాయం చేస్తూ, చదువుకున్న వాడైనా సరే బిడ్డను ఇచ్చే పరిస్థితి లేదు. దీనికి మార్పు ఏమిటి? మార్పు ఎలా రావాలి? ఇది తీవ్రంగా చర్చించవలసిన అంశముని తమ ద్వారా తెలుపుతున్నాను.

అమెరికా వంటి ఇతర దేశాల్లో బాగా చదువుకున్న వారందరూ కూడా ఉద్యోగాలకు వెళ్ళకుండా వ్యవసాయ క్షేత్రాలపైన ఆధారపడి గౌరవంగా బ్రతుకుతున్నారు. బయట గుమస్తా ఉద్యోగం చేసే వారిని లేకపోతే ఇతర దేశాలకు వెళ్ళి హోటల్స్‌లో పనులు చేసుకునే వారిని గౌరవిస్తున్నారు కానీ, వ్యవసాయం చేసుకునే వారికి మన దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ గౌరవించుకునే పరిస్థితి లేదు.'రైతే రాజు', 'జై జవాన్ జై కిసాన్', రైతు లేనిదే రాజ్యం లేదు, గ్రామ సీమలే స్వర్గ సీమలు, గ్రామాలు బాగుంటే రామరాజ్యం అనేటువంటి అనేక నినాదాలను ఒకనాడు విన్న మనము ఇప్పుడు ఎక్కడ ఈ లోపం జరుగుతుందో తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇప్పటికీ కూడా ఎంత అభివృద్ధి జరుగుతున్నా సరే రైతులు ఇంకా మరణిస్తూనే ఉన్నారు. వారు మరణించడానికి కారణం మానసికమైన వైఫల్యమా, వారి బలహీనతనా? లేకపోతే సామాజికంగా వాళ్ళకు జరుగుతున్న నిరాదరణో అర్థం కాని పరిస్థితులున్నాయి. అనేక మంది రైతులు మరణిస్తున్నారు. భారతదేశంలో దాదాపు 2014 నుండి 2020 వరకు 11 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రోజుకు సగటున 30 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంటే, ప్రకృతి వైపరీత్యం, ఎండలు, వర్షాలు వంటివి ఏం వచ్చిన కూడా మొదటి దెబ్బ రైతుల మీదే పడుతుంది. వ్యవసాయం చేసిన తరువాత పంట పండకపోయిన రైతు దెబ్బ తింటాడు. కానీ, ఉద్యోగస్తులకు మాత్రం ఎటువంటి వైపరీత్యం జరిగినా కూడా నెల నెల జీతభత్యాలు వస్తునే ఉంటాయి. ఇదొక విచిత్రమైన సంఘర్షణ. సమాజంలో రెండు భాగాలుగా విడిపోయినటువంటి పరిస్థితి ఏర్పడింది. రైతాంగం అంతా ఒక భాగం. రైతులపై ఆధారపడిన వ్యవసాయ కూలీలు ఇంకొక భాగం. మరొక భాగం ఏమిటంటే, సమాజం. దీని నుండి ఎలా బయట పడాలనేది సీరియస్‌గా ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వ్యవసాయ రంగాన్ని ఒక పరిశ్రమగా భావించాలని నేను తమ ద్వారా కోరుతున్నాను. పరిశ్రమలకు ఏ విధంగా రాయితీలు ఇస్తున్నారో, ఆ రాయితీలన్నీ వ్యవసాయ రంగానికి ఇవ్వాలి. అలాగే వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టి వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. అలాగే, తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ మొదలు పెట్టినా రైతు బంధు, రుణమాఫీ, పంటల రైతు బీమా వంటి 3 పథకాల వలన కొంతమేరకు మేలు జరిగినప్పటికీ, మరింత పరిపుష్టి చేసే విధంగా ఇప్పటి ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతుందని, ఇంకా అడ్వాన్స్డ్‌గా ముందుకు తీసుకెళ్ళడానికి మన ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. మంచి ఎవరు చేసిన కూడా మంచి అనవలిసిందేనని ఈ సందర్భంగా

తెలుపుతున్నాను. వాటిని జాగ్రత్తగా అందరికీ అందేవిధంగా అసంతృప్తి లేకుండా చేయడం ఒక భాగుమని తెలుపుతున్నాను.

ప్రధానంగా స్వామినాథన్ కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వమే అమలు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వామినాథన్ కమిషన్‌కు అవార్డులు, రివార్డులు అన్ని ఇస్తారు. కానీ, ఆయన చేసిన రికమండేషన్లు మాత్రం పాటించరు. వారు ఏం చెప్పారంటే, పండిన పంటకు ఎకరానికి రైతు పెట్టిన పెట్టుబడికి ఒకటిన్నర శాతం కలిపివ్వండి. అదనంగా మనం ఒక పదివేలు పెడితే, ఇంకొక ఐదు వేలు కలిపి ఇవ్వమంటే అది ఇవ్వడానికి కూడా ఒప్పుకోలేదు. ఇక్కడ అదే పెద్ద ఉద్యమానికి దారి తీసింది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఇరిగేషన్, హార్టీ కల్చర్, ఇతర అగ్రికల్చర్ ఎలైడ్ సెక్టార్స్ వంటి రంగాలకు బడ్జెట్‌లో దాదాపు 4వ వంతు అంటే రూ.72 వేల కోట్లు పెట్టినందుకు చాలా సంతోషిస్తున్నాను. దీనిని ఇంకా మరింత ఎఫెక్టీవ్‌గా చేయాలని కోరుతున్నాను. తుమ్మల గారికి వ్యవసాయం అంటే పంచ ప్రాణాలు. ఆయన ఊరు వెళితే, వ్యవసాయ తోటలోనే ఎక్కువగా ఉంటారు. వారికి మంచి శాఖనే కేటాయించారు. రైతులకు సేవ చేయటానికి వ్యవసాయ శాఖ మంత్రి పదవి అవకాశం వచ్చినందుకు అదృష్టవంతుడు. అలాగే, ఫామాయిల్, హార్టీకల్చర్ వంటి వాటితోపాటు అంతర్లీనంగా ఇన్‌ఫ్రా కల్టివేషన్ వైపు కూడా ప్లాన్ చేయాల్సిన అవసరం ఉంది.

ఇరిగేషన్‌కు సంబంధించి మనం అనేక సంవత్సరాల నుండి అనేక వేలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నప్పటికీ, ఇరిగేషన్ అందడం లేదు. అది ఏ లెక్క ప్రకారం తీయాలంటే, ప్రతి ఎకరానికి సాగుకు వచ్చే విధంగా ప్లాన్ చేయాల్సిన అవసరం ఉంది. అనేక ప్రాజెక్టులు పెడుతున్నాము. మా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు లెక్కలు తీశాము. మా జిల్లాలో అతి తక్కువ సాగు, అది కూడా స్థిరీకరణే. కొత్త సాగు లేదు. మన మిత్రుడు మాట్లాడినట్లుగా, వివక్షత అని మేము అనలేము. ఎందుకంటే, గతంలో మాది ఉమ్మడి ఖమ్మం జిల్లా. ఇప్పుడు రెండుగా విడిపోయాయి. వివక్షత అని అనలేము. కానీ, ప్లాన్‌లోనే నిర్ధారణ చేసిన సమయంలోనే ఒక ఇంటిగ్రేటెడ్ కాన్సెప్ట్ లేకపోవుట వలన మొత్తాన్ని అందరికీ ఎలా న్యాయం చేయాలనే కాన్సెప్ట్ లేకపోవుట వలన జరిగిన లోపం అని నేను భావిస్తున్నాను. ఆ విధంగా ప్రతి ఎకరాకు కూడా నీళ్ళిచ్చే విధంగా శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ఈ కాలంలో గ్రామాల్లో ఉండడానికి ఎవరు ఇష్టపడట్లేదు. గ్రామాలను నిజమైన స్వర్గసీమలుగా మార్చాలంటే, ఖచ్చితంగా ప్రతి నియోజకవర్గంలో కార్పొరేట్ స్థాయి స్కూల్స్, వైద్యశాలలు, ఏర్పాటు చేయాలి. ప్రతి నియోజకవర్గంలో అగ్రిబేస్డ్ ఇండస్ట్రీకి, అగ్రిబేస్డ్ అంటే పంట ఉత్పత్తులకు సంబంధించి పరిశ్రమలకు అవకాశం ఉంటే ఏర్పాటు చేయాలి. ఆ విధంగా చేస్తే, ముందు గ్రామాల ఆకర్షణ అంటే, రోడ్లు వంటివి.., ఒక నగరం సెమీ నగరాల క్రింద ప్రతి నియోజకవర్గాన్ని, మండలాన్ని తయారుచేయాల్సిన అవసరం ఉంది.

అదేవిధంగా మన రాష్ట్రంలో మా జిల్లాలో గానీ, ఆదిలాబాద్ జిల్లాలో గానీ గిరిజన ప్రాంతాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. సీతక్క గారు చెప్పినట్లుగా It is the right of tribal people to have certain land, to have certain parts of land వారికి అదనంగా ఇచ్చినదేమి లేదు. నాకు తెలిసి చెప్పాలంటే, బిఆర్ఎస్ మిత్రులు తప్పు పట్టవద్దు. అధికారంలో ఉన్న మా జిల్లాలోనే ఎమ్మెల్యేలుగా చేసిన వాళ్ళు వందల, వందల ఎకరాలు ట్రైబల్ పేరుతో ఆక్రమణ చేసుకున్నారు. దానికి పేరు చెప్పి I don't want to name any person personally అసలు ఈ ట్రైబల్ ఏరియాలో మొత్తం చేయాలి. ఎందుకంటే, ప్రమాణ స్వీకారానికి సీతక్క గారిని పిలిస్తే, రేవంత్ రెడ్డి గారి తరువాత అంత అప్లాసెస్ వచ్చింది ఆమెకే. అడవిలో కష్టపడి పనిచేసింది. ఈ తమ్ముడికి.., వేరే ఉద్దేశంతో కాదు కాని, ఇష్యూ వచ్చింది కాబట్టి నేను చెబుతున్నాను. ఆ విధంగా అసలు దీనిని అడ్డం పెట్టుకొని చేసిన వాళ్ళు చాలామంది ఉన్నారు. అయినా నేను తమ ద్వారా మనవి చేసేదేమంటే, గిరిజన ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆ పోడు భూములకు ఇంకా చాలా సమస్యలున్నాయి. వాటిని పరిష్కరించి గిరిజనులను కూడా నేను చెప్పిన పద్ధతుల్లో మంచి

స్కూల్స్.., మంచి ఆలోచన చేస్తున్నారు. మంచి వైద్యశాలలను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. మన తెలంగాణలో ఇప్పుడే లెక్కలు వచ్చాయి. గత పదేళ్ళ కాలంలో దాదాపు7,380 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇక్కడ కూడా ఈ 8 నెలల్లో కూడా 158 మంది అంటే, ఇక్కడ వారు వీరు అని కాకుండా రైతాంగం మనస్థత్వం ఈ 8 నెలల్లో కూడా మన రాష్ట్రంలో 158 మంది ఆ విధంగా ఆత్మహత్య చేసుకున్నారు. అందువలన దీనిని ఎక్కడో ఒకచోట పరిష్కరించలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. రైతు బిడ్డలకు ఉద్యోగాల్లో కూడా ఏదైనా రిజర్వేషన్ లాంటి అవకాశాలుంటే మంచిదనేది నా అభిప్రాయంగా మీకు తెలియజేస్తున్నాను. అల్టిమేట్‌గా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం రెండు కూడా సమన్వయం చేసుకోవాలి. ఖచ్చితంగా కేంద్రం వేరు, రాష్ట్రం వేరు అనే అంశాలు వచ్చినప్పుడు ఫైట్ చెద్దాము. ఫసల్ బీమా గానీ, ఇతర అంశాలు గానీ కేంద్ర నిధులను కూడా మన నిధులు జోడించి ఆ విధంగా చేయాలి. ఎందుకంటే రైతు బీమా చూస్తున్నాము. నేను మొన్న కూడా చెప్పాను. పేరుకే రైతు బీమా.

11.50 ఉ. అధ్యక్షా, పంటల బీమా వల్ల బెనిఫిట్ పొందిన ఒక్కరిని కూడా నేను మా ప్రాంతంలో చూడలేదు. మా ప్రాంతంలోని ఒక్క రైతు కూడా ఈ దుర్భిక్షం వల్ల నేను పంట నష్టపోతే ఒక్క రూపాయి వచ్చిందని చెప్పిన వారు కానీ, వరదల వల్ల నష్టపోతే ఒక్క రూపాయి వచ్చిందని చెప్పిన వారిని నేను ఇప్పటికీ ఒక్కరిని కూడా చూడలేదు. అందువల్ల దాన్ని కూడా సరిచేయాల్సిన అవసరమున్నదని తెలియజేస్తున్నాను. హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం వంటివి చాలా వచ్చాయి అధ్యక్షా. వీటన్నిటిని సింక్రనైజ్ చేసి రైతుకి కాన్ఫిడెన్స్ కల్పించాలి. రైతు దగ్గరకే వేరే వాళ్ళు వచ్చి ఉద్యోగాలు చేసే పరిస్థితి కల్పించాలి. అప్పుడు రైతు గౌరవంగా ఉండే విధంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా స్వామినాధన్ కమిషన్ సూచించినటు వంటి పంటలు పండించే విధంగా చూడాలి. మనమెన్ని రైతు బీమాలిచ్చిన, రైతు బంధు పథకాలు చేసినా, వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఉంటే రైతే పది మందికి అన్నం పెడతాడు. అదే విధంగా రైతు మీద ఆధారపడిన వ్యవసాయ కూలీలకు కూడా ఒక ప్రత్యామ్నాయంగా 12,000 రూపాయలు ఇస్తామన్నారు. దాంతోపాటు అంతకు ముందు మూడు ఎకరాలు దళిత బంధు ఇస్తామన్నారు. మరి అది ఇవ్వలేదు. వీరు కూడా చెప్పినవి ఇవ్వలేరు, సాధ్యం కాదు. కానీ వ్యవసాయ కూలీలను కూడా గౌరవప్రదంగా బ్రతికే విధంగా ప్లాన్ చేయాలి. అల్టిమేట్‌గా మన భారతదేశం 70 శాతం వ్యవసాయం మీద ఆధారపడిన దేశం. తెలంగాణలోని బడ్జెట్ లెక్కల్లో 47 శాతం వ్యవసాయం మీద ఆధారపడినట్టుగా చూపించారు. అందువలన రైతే రాజుగా, రైతు లేనిదే దేశం లేదనే పరిస్థితుల్లోకి తీసుకొచ్చే విధంగా ఎలా ప్లాన్ చేస్తారో, పాలకులు ఏమి చేస్తారో దీన్ని కృత్రిమంగా ప్రతి సంవత్సరం పెట్టె బడ్జెట్‌లా పెట్టి కొన్ని అంశాలకే పరిమితం కాకుండా వ్యవసాయ రంగానికి సమగ్రమైన బడ్జెట్‌గా ప్రతి రైతుకు, రైతు కూలీలకు ఏ రూపాయైనా వారికి కూడా సమన్యాయంగా అందే పద్ధతుల్లో, పెట్టిన కేటాయింపులు 100 శాతం ఖర్చయ్యే విధంగా, పేపర్ మీదే కాకుండా చివరి వరకు రిజిస్టర్‌లోకి వెళ్లే విధంగా చక్కటి ప్లాన్ చేయాలని నేను కోరుతూ నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు వాయిదా ప్రతిపాదనలు..

వాయిదా ప్రతిపాదనలు

1. డా. పాల్వాయి హరీష్ బాబు గారు.. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో విస్తరిస్తున్న డెంగ్యూ, చికెన్‌గున్యా మరియు దోమల బెడద గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

2. శ్రీ కూనంనేని సాంబశివ రావు గారు.. గత మూడు విద్యా సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయలేక పోవడం ద్వారా విద్యార్థులు మరియు కళాశాలల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

ప్రకటన

గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదగా ఈ రోజు అసెంబ్లీ ప్రాంగణంలో మధ్యాహ్నం 12.00 గంటలకు రెండవ విడత రైతు రుణమాఫీ బృహత్తరమైన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులంతా పాల్గొనవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ సభ్యులు ఈ బృహత్తర రైతు రుణమాఫీ రెండవ విడత కార్యక్రమంలో పాల్గొనడానికి వీలుగా సభను ముప్పై నిమిషాలు వాయిదా వేస్తున్నాను.

(The House, then adjourned for half-an-hour at 11.54 a.m.)

****

1.50 మ.

(తేనీటి విరామం అనంతరం సభ 1.55గంటలకు తిరిగి ప్రారంభమైంది.)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

2024-2025 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక(బడ్జెట్) - 2024-2025 సంవత్సరానికి గాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై రెండవ మరియు చివరి రోజు ఓటింగ్ (కొనసాగింపు).

శ్రీ చింతకుంట విజయరమణారావు (పెద్దపల్లి):- స్పీకర్ గారికి ధన్యవాదాలు, ఈరోజు బడ్జెటు సందర్భంగా మాట్లాడే అవకాశం కల్పించిన స్పీకర్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రైతుల రుణ మాఫీకి సంబంధించి ఇప్పుడే గంట క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు లక్షా యాభైవేల రూపాయలను రైతుల ఖాతాలో వేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు రాజ్యం, మాది రైతు ప్రభుత్వం, రైతును రాజును చేయాలన్నదే మా సంకల్పం. రైతులకు సంబంధించి 72 వేల 659 కోట్ల రూపాయలను బడ్జెటులో పెట్టడం జరిగింది. దానికి సంబంధించి రైతులకు ఏకకాలంలో 31 వేల కోట్ల రూపాయల రుణ మాఫీని చేయడం కోసం గట్టి సంకల్పంతో ఈ కార్యకవూన్ని తీసుకున్న గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఆర్థిక మంత్రి గౌరవ శ్రీ భట్టి విక్రమార్క గారికి, వ్యవసాయ మంత్రి గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారికి ఈ సందర్భంగా కృతజ్ఞలు తెలియజేస్తున్నాను. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల కోసం కేవలం 2500 కోట్ల రూపాయలను మాత్రమే 2022-23 వ సంవత్సర బడ్జెటులో కేటాయించడం జరిగింది. ఇవ్వాళ దాదాపు 2లక్షల 90కోట్లరూపాయల బడ్జెటులో దాదాపు 25శాతం పైచిలుకు బడ్జెటును రైతులకు కేటాయించడమనేది ఒక చరిత్ర. దేశంలోనే ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోను రైతులకు సంబంధించి ఇంత పెద్ద ఎత్తున రుణ మాఫీ చేసిన దాఖలాలు లేవు.

2.00 మ.

రైతులకు సంబంధించి ఇప్పటివరకు దేశంలోనే ఇంత పెద్దఎత్తున రుణ మాఫీ చేసినటువంటి దాఖలాలు లేవు. ఏక కాలంలో రైతులకు రుణ మాఫీ చేయడం కోసం, ఆనాడు రైతు డిక్లరేషన్‌లో ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ గారు మాట ఇచ్చిన రోజు ఈ రాష్ట్రంలో పిసిసి అధ్యక్షులుగా రేవంత్‌రెడ్డి గారు ఉండడం జరిగింది. రైతులకు మాట ఇచ్చి మాట తప్పవద్దని చెప్పి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఏడు మాసాల్లోనే ఈ కార్యక్రమానికి స్వీకారం చుట్టి ఈరోజు రెండవ విడత కూడా రైతులకు రుణ మాఫీ చేసి రాబోయే ఆగష్టు మాసంలో మిగతా మూడవ విడతగా రెండు లక్షల రుణమాఫీ తోని రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పినటువంటి గొప్ప ప్రభుత్వం ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం.

అదేకాకుండా ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం 2014లో అప్పుడు టిఆర్ఎస్ పార్టీగా ఉన్నప్పుడు ఎన్నికల ముందు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి ఆనాడు ఐదు విడతల్లో రైతులకు రుణమాఫీ చేసింది. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసినటువంటి బుణమాఫీతోని రైతులకు ఎక్కడా కూడా కనీసం వడ్డీ కూడా మాఫీ అయినటువంటి దాఖలాలు లేవు. మళ్లీ మాకు అధికారం ఇవ్వండి, మళ్లీ మా ప్రభుత్వం వస్తే పెద్దఎత్తున ఏకకాలంలో రైతుల రుణ మాఫీ చేస్తామని చెప్పి 2018లో చెప్పడం జరిగింది. 2018లో అధికారంలోకి వచ్చిన తరువాత 2018 నుండి 2023 ఎన్నికల

వరకు కాలయాపన చేసి రైతులకు ఏకకాలంలో రుణ మాఫీ చేయకపోనూ ఎన్నికలకు మూడు, నాలుగు నెలల ముందు రైతులకు రుణమాఫీ చేస్తే కనీసం వడ్డీకి కూడా సరిపోనటువంటి పరిస్థితి. అటువంటి పరిస్థితుల నుండి ఈరోజు ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పడంతో, అక్కడ వడ్డీ మాఫీ చేయాలి, ఇక్కడ వడ్డీ మాఫీ చేయాలని బిఆర్ఎస్ సభ్యులు అంటున్నారు. అధ్యక్షా, వడ్డీ మాఫీ అయింది. వారు సభను తప్పుదోవ పట్టించి, రైతులను ఏదో అయోమయానికి గురిచేసి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకంటే, మాదగ్గర ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పుడు మా నియోజక వర్గంలోని మండలం మరియు గ్రామం శ్రీరాంపూర్‌లో ఆరెల్లి లింగయ్య అనే రైతుకు రూ.35,000/- లోన్ ఉండేది. 2014-2018 మధ్యన ఐదు విడతల్లో రుణమాఫీ జరిగింది కేవలం రూ.35,001/-. అది పోనూ, ఆ రైతుకు రూ.26,224/-లు మళ్లీ ఆ రైతుకు బ్యాంకులో అట్లాగే ఉంది. అంటే, బిఆర్ఎస్ ప్రభుత్వంలో 2014 నుండి 2018 మధ్య రైతుకు రుణమాఫీ అయింది కేవలం రూ.8,770/- మాత్రమే. 2018-2023 మధ్యన అసలు ఏ రైతుకు రుణమాఫీ జరగలేదు. అదొక ఫేక్, అదొక మోసపూరితమైనటువంటి రైతు రుణమాఫీ తప్ప, ఏ రైతుకు కూడా ఎక్కడా కూడా రుణమాఫీ జరగలేదు.

కానీ, ఈరోజు రైతు గల్ల ఎగిరేసుకొని, ధైర్యంగా, రైతు రుణ మాఫీ చేసిన ఈ ప్రభుత్వానికి అండగా ఉండేటువంటి పరిస్థితి ఉంది. రైతులకు ఇంత మోసం జరిగిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానికంటే ముందు గతంలో ఎన్నడూ లేదు. రైతులకు పంట బీమాకు సంబంధించి 2019 సంవత్సరంలో పంటబీమా బంద్ చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం. ఆనాటి నుండి 2023 సంవత్సరం వరకు ఎక్కడా రైతుబీమా ఊసే ఎత్తలేదు బిఆర్ఎస్ ప్రభుత్వం. అకాల వర్షం వచ్చినా, వివిధ కారణాలతో పంట పాడై రైతు నష్టపోతే రైతుకు పంట నష్టం పరిహారం రాలేదు. ఆనాడు 2004 నుండి 2009 వరకు గానీ, 2009-2014 వరకు గానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అకాల వర్షం వచ్చినా, ఇతరత్రా కారణాలతోని పంట నష్టపోతే పెద్దఎత్తున రైతులకు నష్టపరిహారం ఇచ్చినటువంటి చరిత్ర ఆనాటి కాంగ్రెస్ పార్టీది. పెద్దపల్లి జిల్లాలో మొన్నటికి మొన్నా, ఎన్నికలు సంవత్సరం, ఆరు మాసాలు ఉన్నాయనంగా అప్పుడున్నటువంటి ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ఎకరానికి పదివేల రూపాయలు ఇస్తాం, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇస్తామని చెప్పడం జరిగింది. కానీ, పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి గానీ, రామగుండం గానీ, మంథని లాంటి ప్రాంతాల్లో నష్టపోయిన రైతులు 21,000 మంది ఉంటే, కేవలం 6,000 మంది రైతులు మాత్రమే నష్ట పరిహారం పొందడం జరిగింది. రైతులకు గిట్టుబాటు ధర విషయంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2004-09, 2009-14 మధ్యలో ఆనాడు రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐకెపి కేంద్రాలు, సింగిల్ విండో కేంద్రాలు తీసుకువచ్చి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించాలని, దళారుల చేతిలో మోసపోవద్దని చెప్పి ఐకెపి కొనుగోలు కేంద్రాలు, సింగిల్ విండో కొనుగోలు కేంద్రాల ద్వారా ఆనాడు ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ చేయడం జరిగింది.

2014లో కెసిఆర్ గారు ప్రమాణ స్వీకారం చేయకముందు మా పెద్దపల్లి నియోజకవర్గం చూసుకున్నా, పెద్దపలి జిల్లా చూసుకున్నా, ఈ రాష్ట్రంలో చూసుకున్నా ఒక్క గింజ కటింగ్ లేకుండా రైతుల దగ్గర ప్యాడీ కొనుగోలు చేయడం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 2017-18లో ప్రారంభమై 2023 వరకు దాదాపు 6 సంవత్సరాలు యధేచ్ఛగా, ఈ రాష్ట్రంలో ఇష్టానుసారంగా, మా ప్రాంతంలో వడ్లు 5కిలోల నుండి కటింగ్ ప్రారంభమై 10కిలోలు, 12కిలోలు, 15 కిలోల వరకు ఒక రైతు దగ్గర వడ్లు కటింగ్ చేశారు. రైతుబంధే సర్వరోగ నివారిణి, రైతులకు ఇది ఇస్తే చాలూ అని చెప్పి ఆనాడు బిఆర్ఎస్ పార్టీలో ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు గానీ, అప్పుడు ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలు గానీ పాలాభిషేకం చేసుకొని, ఉత్సవాలు చేసుకొని రైతుల పొట్టగొట్టారు. ఆనాడు రాష్ట్రమంతా

చూసుకుంటే, ముఖ్యంగా మా ప్రాంతంలో చూసుకుంటే, రైతులకు సంబంధించి మూడున్నర ఎకరాలల్లో 100 క్వింటాళ్ల వడ్లు పండుతాయి. మూడున్నర ఎకరాలకు వంద క్వింటాళ్లు అంటే యావరేజ్‌గా దాదాపు 10 నుండి 12 కిలోలు కటింగ్ పెట్టారు. 10 కిలోలు కటింగ్ అయినా ఒక రైతుకు వంద క్వింటాళ్లకు పది క్వింటాళ్ల వడ్లు. పది క్వింటాళ్లు అంటే, 10 X Rs.2,000 = Rs.20,000/-. అలా మూడున్నర ఎకరాల్లో ఒక్క రైతు రూ.20,000/-లు నష్టపోయారు అంటే, రైతుబంధు పడ్డా కూడా ఆ రైతుకు ఉపయోగం ఏమీ లేదు. అదేవిధంగా పంట నష్టపోయినా కూడా ప్రభుత్వం నుండి రైతుకు ఎలాంటి సహకారం లేదు. ఈ రకంగా రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టి, ఎన్నో రకాల ఇబ్బందులకు గురి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం.

మొన్న బీఆర్ఎస్ పార్టీ సభ్యులు మాట్లాడుతూ, రైతులకు వడ్డీ పడడం లేదు, రైతులకు ఇట్లా ఉంది, రైతులకు అట్లా ఉందని చెబుతున్నారు. రైతుల పక్షాన బిఆర్ఎస్ నాయకులు ఏ మొసలి కన్నీరు కార్చినా, ఏ విషయం చెప్పినా రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం నమ్మేటువంటి పరిస్థితి లేదు. వారి ఆలోచన అంతా ఏమిటంటే, ఎంతసేపూ కాంగ్రెస్ ప్రభుత్వం మీద గానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మీద గానీ ఏదోరకంగా నెపం పెట్టి, ఏదో రకంగా బురదజల్లి రైతులకు ఏమీ జరగడం లేదు, ప్రభుత్వ పనితీరు బాగాలేదు, రైతులపట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి కరెక్ట్‌గా లేదనేటువంటిది చెప్పే ప్రయత్నం చేస్తున్నారు తప్ప, రైతులకు ఆనాడు ఏమి ఒరిగిందో ఒక్కసారి వారు ఆలోచన చేసుకోవాలని మీద్వారా కోరుతున్నాను. అందుకే ఈరోజు రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో, మా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర్‌రావు గారి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు పోతోంది. శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు గొప్ప రైతు. గత నలభై, యాభైసంవత్సరాల నుండి ఈ రాష్ట్రంలో ఎవ్వరూ వేయనప్పుడు వారి వ్యవసాయ భూమిలో పంటలు వేసుకొని, మంచి పంటలు తీసినటువంటి ఒక గొప్ప రైతు తుమ్మల నాగేశ్వర రావు గారు. వారు వ్యవసాయ శాఖ మంత్రిగా రావడం ఈ రాష్ట్రరైతుల అదృష్టం.

2.10 మ. అధ్యక్షా, ఈరోజు మనం విదేశాల నుంచి పామాయిల్‌ను దిగుమతి చేసుకుంటున్నాం. అటువంటిది ఇవ్వాళ కాదు, 30 సంవత్సరాలకు పూర్వమే, మన తుమ్మల నాగేశ్వరరావు గారు ఒక దూరదృష్టితో, ఖమ్మం జిల్లాలో వారి ప్రాంతంలో పామాయిల్ తోటలను పెంచడం జరిగింది. మొన్న మా దగ్గరికి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుగారు, మంత్రివర్యులు శ్రీధర్‌బాబుగారు వచ్చినప్పుడు, మీ దగ్గర కూడా పామాయిల్ ఉత్పత్తి కావాలంటూ, మా దగ్గర కూడా పామాయిల్‌ను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీని నెలకొల్పడం జరిగింది.

అదేకాకుండా, ఇవాళ చాలా విషయాలున్నాయి. అధ్యక్షా, రైతులకు సంబంధించి ఒక చిన్న సూచన. ఎందుకంటే, కొంతమంది సభ్యులు అవగాహన ఉండి మాట్లాడుతున్నారో, అవగాహన లేక మాట్లాడుతున్నారో, తెల్వదు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న రైతు రుణమాఫీ కార్యక్రమంలో, రుణమాఫీ జరిగే ప్రతి రైతుకు వడ్డీతో సహా రుణమాఫీ చేయడం జరుగుతోంది. అందులో ఎవ్వరికీ ఎలాంటి సందేహమూ లేదు. కావాలంటే, మీరు ఏ బ్యాంకుకెళ్ళయినా కూర్చొని లెక్కలు చూసుకోవచ్చు. ఏదైతే, 2023 డిసెంబరు కటాఫ్ డేట్ ఉందో, ఆ తరువాత జరిగినటువంటి ఈ నాలుగైదు మాసాలకే వడ్డీ తీసుకొని రుణమాఫీ చేసి, మళ్ళీ ఆ రైతులకు ఇంతకుముందు వారు తీసుకున్నట్లుగా... లక్ష ఉన్న వాళ్ళకు లక్ష, యాభైవేలున్న వాళ్ళకు యాభైవేలు, లక్షన్నర ఉన్నవాళ్ళకు లక్షన్నర, రెండు లక్షలున్న వాళ్ళకు రెండు లక్షల రుణాలను ఇవ్వడం జరుగుతోంది.

కానీ, వీళ్ళు (ప్రతిపక్షం) చెప్తోంది ఎలా ఉందంటే, మొత్తం మిత్తి అంతా కూడా రైతులే కట్టుకుంటున్నారన్నట్లుగా చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాదు, గతంలో అప్పుడున్నటువంటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు, ఇప్పుడు ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్నటువంటి నాయకులు(బీజేపీ), ఇద్దరూ ఇప్పుడు పక్కపక్కనే కూర్చొని ఉన్నారు. ఈ రెండు పార్టీల నాయకులు ఆనాడు వరి

పెట్టొద్దన్నారు. వరి పెడితె ఉరి అన్నరు. సన్నవి పెట్టొద్దన్నరు. మరొకసారి దొడ్డువి వద్దు, సన్నవే లాభదాయకంగా ఉంటుందన్నారు. ఇంకొకసారి పత్తి పెట్టొద్దు, పరేషాన్ కావొద్దన్నరు. అసలు పత్తి బయటకు పోయే పరిస్థితి లేదన్నారు. మళ్ళీ ఒకసారి అప్పుడున్నటువంటి ముఖ్యమంత్రిగారు మన పత్తికి మొత్తం ఏసియా ఖండంలోనే మంచి ధర ఉంది, మన ఏసియా ఖండంలోనే మనది నాణ్యమైన పత్తి, కాబట్టి, పత్తి పంట పెట్టాలని చెప్పారు. ఇట్ల రకరకాలుగా రైతులను కన్‌ఫ్యూజ్ చేసిను.

అధ్యక్షా, పంట కొనుగోలు విషయంలోనైతే, ఆనాడు ఎఫ్.సి.ఐ.కి సంబంధించి... మా బి.జె.పి. సోదరులు ఇక్కడే ఉన్నారు. వాళ్ళు మాట్లాడితే రాష్ట్రప్రభుత్వాన్ని విమర్శిస్తారు. ఇవాళ కేంద్రంలో వాళ్ళ ప్రభుత్వమే ఉంది. మరి కేంద్రం ద్వారా రాష్ట్ర రైతులకు ఏ ఒరిగింది? కేంద్రం నుండి రైతులకు ఏమొస్తోంది? అనేటువంటి విషయాలు ఆలోచన చేయకుండా... ఆనాడు ఆ రెండు పార్టీల నాయకులు ప్రభుత్వంలో ఉన్నప్పుడు రోడ్లమీద పడి రైతులను కన్‌ఫ్యూజ్ చేశారు. రైతులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారు. ఒక సమయంలో మీరు పంటే వేయొద్దని చెప్పా, మీ పంటను, మీ ప్యాడీని మేము కొనలేమంటూ..., మాతోని కాదు మేము తీసుకోలేమని వీళ్ళు, మేము కొనలేమని వాళ్ళు... దాంతో చాలామంది రైతులు పంట పెట్టకుండా జాప్యం జరగడంతో, దాదాపు 30% నుండి 40 శాతం రైతులు ఆనాడు పంట పెట్టలేకపోయారు. ఇటువంటివి జరిగాయి. ఈ దేశంలో ఎన్నడూ లేని విధంగా, మన దేశంలోని 29వ రాష్ట్రమైన మన తెలంగాణ రాష్ట్రంలో ఎన్నడూ లేనంత గొప్పగా ఇవాళ రైతులకు రుణమాఫీ జరిగిందంటే, మీరు (ప్రతిపక్షాలు) హర్షించాలి. ప్రభుత్వానికి అభినందనలు తెలపాలి. ఎందుకంటే, ఇవాళ రైతు లేనిదే రాజ్యం లేదు. రైతు మంచిగుంటేనే మన ప్రాంతాలు బాగుంటాయి. రైతుకు మంచి పంట పండితేనే మన ప్రాంతంలో అన్ని వ్యాపారాలు కూడా బ్రహ్మాండంగా నడుస్తాయి. అటువంటి రైతుల విషయంలో రాజకీయం చేయడం తగదు. రైతుల విషయం వచ్చేసరికి ఏ పార్టీ ప్రభుత్వంలో ఉన్నా కూడా, వారికి సంపూర్ణంగా సహకరించాలి. ఇంతకుమునుపే మన మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుగారు చెప్పారు. లక్ష రూపాయల రుణమాఫీ జరిగినప్పుడు, కొంతమందికి ఆధార్ నెంబర్ తప్పుపడడం, మరికొంత మందికి అకౌంట్ నెంబర్ తప్పుపడడం వంటి వివిధ కారణాలతో దాదాపు 17 వేల మంది రైతులు రుణమాఫీ జరగకుండా ఉండిపోయారని చెప్పారు. తదుపరి 8 వేలమందికి రుణమాఫీ జరగ్గా, మిగిలిన 9 వేలమందికి ఇంకా రుణమాఫీ జరగాలని వారు చెప్పారు.

అధ్యక్షా, ఇప్పుడు లక్షా యాభైవేల వరకు రుణాలున్న రైతుల రుణమాఫీ కూడా జరిగింది. వీరిలో కూడా ఎక్కడైనా రుణమాఫీ జరగని రైతులుంటే, అది మీ దృష్టికి వస్తే, ఆ విషయాన్ని మీరు తప్పకుండా సంబంధిత అధికారులకు చెప్పండి, జిల్లా కలెక్టర్లకు చెప్పండి, అవసరమైతే మా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి చెప్పండి, ప్రభుత్వ దృష్టికి తీసుకురండి. ఎందుకంటే, ఇంత బ్రహ్మాండంగా ఏరోజూ, ఎవ్వరూ, ఎక్కడా కూడా రైతు రుణమాఫీ చేసిన దాఖలాలు లేవు. కానీ, ఇవాళ వడ్డీతో సహా రైతుల రుణమాఫీ చేసినటువంటి గొప్ప ప్రభుత్వం ఈ రాష్ట్రంలోని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి కాంగ్రెస్ ప్రభుత్వం. కాబట్టి, దాన్ని దృష్టిలో పెట్టుకునే మీరు ప్రభుత్వానికి సూచనలు చేయండి. ధన్యవాదాలు.

శ్రీ గండ్ర సత్యనారాయణ రావు (భూపాలపల్లి):- అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశమిచ్చినందుకు ముందుగా తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ముఖ్యంగా ఈ దేశానికి గానీ, ఈ రాష్ట్రానికి గానీ, రైతే రాజు, రైతే వెన్నెముక. ఇంతకు ముందు గౌరవసభ్యులు విజయ రమణారావుగారు చెప్పిన విషయాల్లోకి నేను వెళ్ళను. రైతులు పండించే ధ్యానం విషయం గురించి ఒకసారి చూస్తే, గత పది సంవత్సరాలలో రైతులు మన రాష్ట్రంలో 18 పంటలు వేయడం జరిగింది. క్వింటాల్‌కు పది కిలోలు కట్ చేస్తున్నారంటూ రైతులు రోడ్లెక్కి ధర్నాలు చేసినా, ఒక్క రైస్

మిల్లుపై కూడా విజిలెన్స్ దాడులు కూడా లేకుండా, గత ప్రభుత్వం ఏనాడూ కూడా రైతుల పక్షాన నిలబడలేదనే విషయాన్ని నేనీ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఆనాడు అకాలవర్షాలతో తడిసిన ధాన్యాన్ని కొనేవారు లేక, రైతులు గతపది సంవత్సరాలుగా చాలా అవస్థలు పడ్డారు. గత పది సంవత్సరాలుగా వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు లక్షరూపాయల రుణమాఫీ అన్నారు. రుణమాఫీ జరిగేలోగా మిత్తీకి మిత్తి కలిసి, తీసుకున్న రుణమంత భారం అదనంగా రైతుల మీద మళ్ళీ పడడంతో ఆ రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పిన ప్రకారంగా, ఇప్పటి వరకు గడచిన 7 నెలల 15 రోజుల్లో దాదాపు 3 నెలలు ఎన్నికల కోడ్‌లో పోయినప్పటికీ, మహిళా సోదరీమణులకు ఉచిత బస్సు ప్రయాణం గానీ, ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడంలోగానీ, 200ల యూనిట్ల వరకు కరెంటు బిల్లు మాఫీ గానీ, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్‌ను ఇచ్చింది. అదేవిధంగా, ఈ పంట పెట్టుబడి సీజన్‌లో, పంట రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతూ, డబ్బులు లేకపోతే అప్పు కాగితాలు రాసుకునే పరిస్థితిలో ఉన్న రైతులకు ఇచ్చిన మాట ప్రకారంగా 7 నెలల కాలంలోనే లక్షా యాభైవేల రూపాయల వరకు ఉన్న రుణాలను ఈరోజు మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం, ఈ దేశంలోనే మన కాంగ్రెస్ ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వాస్తవాలు మాట్లాడుకోవాలి. ఈరోజు మనం మాట్లాడే మాటలని రైతులందరూ గమనిస్తున్నారు. ఈ ఆగస్టు నెల చివరికంతా రూ.2 లక్షల వరకు రైతులు తీసుకున్న రుణాలను రూ.31 వేల కోట్లతో మన కాంగ్రెస్ పార్టీ, మన కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేయడం జరుగుతుంది. రాహుల్‌గాంధీ గారు చెప్పిన మాటను అమలు చేయడమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు మనమొక విషయంలో ఆలోచన చేయాలి. మనం రేషన్ షాపులలో బియ్యమిస్తున్నాం. అది రూపాయికి కిలో బియ్యమా, లేదా ఉత్తగా ఇచ్చే బియ్యమా అని కాదు కానీ, ఆ బియ్యమంతా కూడా లారీలకు లారీలకు 6 రూపాయల చొప్పున మహారాష్ట్రహద్దు దాటి.., ఆ బియ్యాన్ని కిలో రూ.30 ల చొప్పున అమ్ముకుంటున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన ఈ 7 నెలల్లో సుమారు రూ.27 కోట్లు విలువ కలిగిన బియ్యాన్ని పట్టుకొని, దళారుల మీద కేసులు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా, రేషన్ షాపులకిచ్చే బియ్యం సన్నబియ్యమైతే బాగుంటుందని ప్రభుత్వానికి నా సూచన. దానివల్ల రాష్ట్రప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యాన్ని రాష్ట్ర ప్రజానీకం వినియోగించుకుంటుందని నా వ్యక్తిగత అభిప్రాయంగా తెలియజేస్తున్నాను.

2.20 మ. సోదరులారా, మనమొకటే ఆలోచన చేయాలి. ఈ రాష్ట్రంలో ఋణ మాఫీ కానీ, రైతు బీమాపై గత ప్రభుత్వపు ఆలోచనలు ఎక్కడా కూడా పుట్టనే పుట్టలేదు. అమెరికాలో ఉన్న వాళ్ళ పేరు మీద వచ్చే భూములకు కూడా, రియల్ ఎస్టేటర్స్‌కు కూడా రైతు బంధు ఇవ్వడం జరిగింది. వాస్తవంగా కబ్జాలు చేసుకున్న వారికి, ఫామ్ హౌజ్‌లకు ఇచ్చారు.

కష్టపడి దున్నుకునే రైతుకు రైతు భరోసా పేరు మీద ఇవ్వాలని, ఈ ప్రభుత్వం నిశ్చయించుకోవడం జరిగింది. రైతుల సూచనల మేరకు సబ్ కమిటీ వేసి, నిజమైన రైతులకే రైతు భరోసా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

అదే విధంగా, గత పది సంవత్సరాలలో అకాల వర్షాలతో, అధిక వర్షాలతో పంటలు నష్టపోయిన రైతు రోడ్డెక్కి, తెచ్చిన అప్పు తీరక ఈరోజు వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, గత ప్రభుత్వం వారు ఒక్కసారైనా వెళ్ళి రైతులను ఆదుకున్న సందర్భం లేదు. కనుక, పంట బీమా కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో, భట్టి గారి నాయకత్వంలో, అధిక వర్షాలతో, అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పంట బీమా ఇచ్చే విధంగా ఇన్సూరెన్స్ కార్యక్రమాన్ని పెట్టబోతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అధ్యక్షా.

రైతు భరోసా కూడా నిజంగా దున్నుకునే రైతులకే ఇచ్చి, ఈరోజు ఎకరానికి రూ.7,500/- చొప్పున ఇవ్వాలి. గత పది సంవత్సరాలలో ఈ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా, వాళ్ళు చెప్పింది మూడెకరాల భూమి కానీ, ఇంటికొక ఉద్యోగం కానీ, కేజీ టు పీజీ చదువుగానీ, అదే విధంగా ఏక కాలంలో లక్ష రూపాయల ఋణ మాఫీ గానీ ఏమీ చేయలేదు, తగిన సూచనలివ్వండి అని కూడా అడగలేదు. మేము చెప్పిన మాటను బైబిల్‌గా తప్పకుండా అమలు చేసి తీరుతామని మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

సోదరులారా ఒకసారి ఆలోచన చేయండి. గత సంవత్సరం ఇదే నెలలో 27వ తేదీ నాడు 63 సె.మీ.ల వర్షం వచ్చి మా భూపాలపల్లి నియోజకవర్గంలో ఆరుగురు మనుషులు ఆ వరదల్లో కొట్టుకుపోయారు. 10 వేల మూగ జీవాలు చనిపోయాయి, 10 వేల కరెంటు పోల్స్ కొట్టుకుపోయాయి, 40 వేల ఎకరాలల్లో ఇసుకమేటలు పెడితే అప్పటి రాష్ట్రప్రభుత్వం కనీసం ఒక్కరూపాయి అయినా ఇచ్చి ఆదుకున్న సందర్భం లేదు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిగారు కూడా అక్కడికి వచ్చారు. కేసీఆర్ దగ్గర 900 కోట్ల రూపాయలు విపత్తు ఫైసలున్నాయి, మేమిస్తామని చెప్పి ప్రగల్భాలు పలికారు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. 124 చెరువులు నిండినాయి. పంచాయతీ రాజ్ రోడ్లన్నీ కూడా గండి పడి భూపాలపల్లి మొత్తం అస్తవ్యస్థమైపోయింది. ములుగు నియోజకవర్గంలో కూడా చెరువులు తెగినాయి. కానీ, అధ్యక్షా, మన ప్రభుత్వం వచ్చిన తరువాత డిసెంబరు 7వ తేదీనాడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారికి, ఉత్తమ్ కుమార్ రెడ్డిగారికి రిప్రజెంటేషన్ ఇచ్చి, వంద చెరువులను రిస్టోర్ చేసి, ఈరోజు వానా కాలంలో నీళ్ళు ఆగి పంటలు పండించగలిగే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతా ఉంది. ఇంకా నాలుగు లిఫ్టులున్నాయి. ఇందిరా సాగర్ ప్రాజెక్టు, గోర్లవీడు, మోరంచపల్లి లిఫ్ట్ ఇరిగేషన్, వెంకట్రావ్ పల్లి లిఫ్ట్ ఇరిగేషన్, నాయింపగ లిఫ్ట్ ఇరిగేషన్ ఆ ఫ్లడ్‌లో కొట్టుకుపోయినవి, అదే విధంగా రోడ్లు కొట్టుకుపోయినాయి, వాటి మరమ్మతులకు మంజూరు ఇచ్చి ఆదుకోవాలని మీ ద్వారా పంచాయతీ రాజ్ శాఖా మంత్రిగారికి మరియు ఇరిగేషన్ శాఖా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాం.

అధ్యక్షా, ఈరోజు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఇరిగేషన్ జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతా ఉంది. ఎన్.టి.రామారావు గారు ఉన్నప్పుడు DBM - 38 కెనాల్ కట్టి పూర్తి చేశారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా ఒక్క చుక్క నీరొస్తలేదు. 4 మండలాల్లో 44,700 ఎకరాలుండగా, గత ప్రభుత్వం సిల్ట్ కొరకు రూ.200 కోట్లు పెట్టారు. అవి దుర్వినియోగమైపోయాయి. ఇదే రూ.250 కోట్లు పెడితే రామప్ప నుండి DBM - 38కు లింక్ కలిపితే, ఈరోజు నాలుగు మండలాలు గోరికొత్తపల్లి, రేగొండ, చిట్యాల, టేకుమట్ల మండలాలకు 44,700 ఎకరాలకు నీరు పారే పరిస్థితి ఉంటది. అది మంజూరు ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాం. అంతేకాకుండా, గ్యాప్ ఆయకట్టు ఉంది మూడు నియోజకవర్గాలు...అదే విధంగా ములుగు నియోజకవర్గం వెంకటాపురం మండలానికి పది వేల ఎకరాలు, భూపాలపల్లి ఘనపూర్‌కు 15 వేల ఎకరాలు, మంచిర్యాల నియోజకవర్గం తాడిచర్ల గ్రామాలు మా పక్కనున్నవి, 750 ఎకరాలకు గ్యాప్ ఆయకట్టు ఉంటది, దానికి మీరు మంజూరిస్తే, ఈ 37 వేల ఎకరాలు సాగయ్యే అవకాశముంటుంది అధ్యక్షా. భూపాలపల్లి నియోజకవర్గంలో దాదాపు 2 కి.మీ. పొడవున ఎద్దైతే సారంగం ఉందో, ఆ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా చేయగలిగే అవకాశముంది. పాండవుల గుట్ట ఉంది, ఆ పాండవుల గుట్టను టూరిజంగా కొంత వరకు అభివృద్ధి చేశారు, ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరముంది అధ్యక్షా.

కాకతీయులు నిర్మించిన దలిత సముద్రం, పంబాపూర్, బీం ఘనపూర్ చెరువుల అభివృద్ధికి గనుక నిధులిస్తే టూరిజం ప్లేస్‌లుగా మారే అవకాశముంటుంది. మా దగ్గర 1100 మెగా వాట్ల కరెంటు ఉత్పత్తి అవుతున్నది. మరో 1100 మెగా వాట్ల ఉత్పత్తి తలపెట్టినా, దానికి సరిపడా భూమి ఉంది, నీళ్ళ పైప్‌లైన్ ఉంది, బొగ్గు ఉంది, కాబట్టి ఇంకొక 800 మెగా వాట్ల విద్యుదుత్పత్తి కేంద్రానికి అవకాశముంటే

అక్కడ ఏర్పాటు చేసేందుకు మంజూరు ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

గత ప్రభుత్వంలో మా దగ్గర మెడికల్ కాలేజీలు ఇచ్చారు. వాటికి బంగ్లాలు లేవు, తలుపులు లేవు, కిటికీలు లేవు, ప్లాస్టరింగ్ లేదు, ప్లే గ్రౌండ్ లేదు, లైబ్రరీ లేదు, లైటింగ్ లేదు. మెడికల్ కాలేజి నుండి ఆసుపత్రికి రావడానికి బస్సులు లేవు. కనుక, అక్కడి సింగరేణి అధికార్లతో మాట్లాడి, హాస్టల్ పిల్లలను ఆ సింగరేణి క్వార్టర్లలో పెట్టడం జరిగింది. కనుక, ఈరోజు ఆ మెడికల్ కాలేజీ కొరకు ప్రభుత్వం నిధులిస్తే పూర్తి చేయవచ్చు. అది వెనుబడిన ప్రాంతం. కనుక మెడికల్ కాలేజిని అభివృద్ధి చేయవలసిన అవసరముందని మీకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

పోడు భూములు పట్టాలు గతంలో కొంత మందికి.., ఇచ్చిన వాళ్ళకే మళ్ళీ ఇచ్చారు. కానీ, అర్హులైన లంబాడ, గిరిజన, కోయలకు కూడా పట్టాలు ఇచ్చి, వారిని ఆదుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ అవకాశం కల్పించిన స్పీకర్ గారికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

శ్రీమతి కోవా లక్ష్మి (ఆసిఫాబాద్):- నమస్కారం అధ్యక్షా. ఈరోజు ఈ సభలో మాట్లాడడానికి నాకు అవకాశమిచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కేసీఆర్‌గారు నాకు బీఆర్ఎస్ పార్టీలో టికెట్ ఇచ్చి, నా నియోజకవర్గంలో ప్రజలందరూ కూడా నన్ను గెలిపించి, ఈరోజు ఈ సభకు పంపించినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు, వారికి పాదాభివందనాలు.

మీ ద్వారా ప్రభుత్వానికి మహిళా సాధికారత గత ప్రభుత్వంలో చేపట్టిన పథకాలు, అమ్మాయిల చదువుల కోసం ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం పెద్ద పీట వేసింది. ప్రత్యేకంగా అమ్మాయిలకు 600 గురుకులాలు చేపట్టడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ అమ్మాయిలకు 53 డిగ్రీ కాలేజీలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్సీ, ఎస్టీలకు రెండు పి.జి.కాలేజీలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా యూనివర్శిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో అగ్రికల్చర్ బీఎస్సీ కాలేజి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. 5 పాలిటెక్నిక్ కాలేజీలు కూడా అమ్మాయిల కోసం గత ప్రభుత్వంలో కేసీఆర్‌గారు ఏర్పాటు చేశారు.

2.30 మ. ఎస్.సి, ఎస్.టి మహిళలకు 53 డిగ్రీ కాలేజీలను, రెండు పి.జి కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో కేసీఆర్ గారు రెండు అగ్రికల్చర్ బి.ఎస్.సి కాలేజీలను, ఐదు పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగింది.

మహిళలకు షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాల పేరిట పేదింటి ఆడపడుచులకి, బిడ్డలకి ఒక తండ్రిగా ఆరోజు కేసీఆర్ గారు ఒక లక్షా వంద పదహారు రూపాయలు ఇస్తూ ఆ పథకాన్ని కొనసాగించారు. గర్భిణీలకు న్యూట్రీషియన్ కిట్ ఇవ్వడం జరిగింది. ప్రసవం అయిన వారికి కేసీఆర్‌కిట్ ఇవ్వడం జరిగింది. ఆరోగ్య లక్ష్మి పథకం కూడా ఇవ్వడం జరిగింది.

శ్రీమతి కొండా సురేఖ:- ఆన్సర్ చెప్పమనండి అధ్యక్షా.

శ్రీమతి కోవా లక్ష్మి:- అక్కా, ఆన్సర్ అంటే గత ప్రభుత్వం చేసినవి చెపుతున్నాను. ఇప్పుడు మీ ప్రభుత్వంలో మీరు చెప్పిన ఆరు గ్యారెంటీలు కళ్యాణలక్ష్మితోపాటూ ఒక లక్ష వంద రూపాయలతో పాటూ, ఒక తులం బంగారం కూడా ఇస్తామని చెప్పారు. మరి ఎప్పుడు ఇస్తారు? ఎప్పుడు ఇస్తారని మేము అడుగుతున్నాము. మేము గ్రామాలకు వెళ్ళినప్పుడు కళ్యాణలక్ష్మి చెక్కులు తీసుకునే వాళ్ళందరూ అడుగుతున్నారు.

ఇంకొకటి అధ్యక్షా, మహిళలకు ప్రతి నెలా రూ.2500/- ఇస్తామన్నారు. మీ మేనిఫెస్టోలో పెట్టారు. మీరు మహిళలకు పెద్దపీట వేస్తామన్నారు. ఆరోజు కేసీఆర్ గారు మహిళలకు పెద్దపీట వేశారు, మీరు ఇంకా దానికన్నా రెట్టింపు చేస్తామన్నారు కాబట్టి మీరు ఎప్పటిలోగా రూ.2500/- మహిళలకు ఇస్తారని మీద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. బడ్జెట్‌లో రూ.2500/-లకు

సంబంధించిన కేటాయింపులు జరగలేదని భావిస్తున్నాను. మా సోదరులు కూడా చెప్తున్నారు. ఇక్కడ ఉన్న సభ్యులలో మా కన్నా చాలా సీనియర్లు మా సీతక్క కావచ్చు, సురేఖక్క కావచ్చు, మేమైతే రెండవ సారి ఎన్నికై శాసనసభకు వచ్చాము. ఏదిఏమైనా మేము ఆదివాసీ మహిళలం కాబట్టి మేము చదువులో, లేకుంటే తెలివిలో కొంచెం వెనుకబడి ఉంటాం కాబట్టి కొంచెం తప్పుగా ఏదైనా మాట్లాడినాకూడా మీరందరూ మమ్మల్ని క్షమించాలి. అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

మీరు మేనిఫెస్టోలో పెట్టినవే మేము అడుగుతున్నాము. కేసీఆర్ కిట్ అధ్యక్షా. ఇది అందరికీ కూడా అవసరం. ఆరోజు ఈ కిట్‌ని ఎందుకు పెట్టారు అంటే ప్రభుత్వ ఆసుపత్రులలోనే మహిళలందరూ ప్రసవం చేసుకోవాలి. అవసరం లేకున్నా కానీ ప్రైవేటు ఆసుపత్రుల్లో సీజెరిన్ ఆపరేషన్లు చేస్తున్నారు కాబట్టి ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళొద్దు, ప్రభుత్వ ఆసుపత్రులకు రావాలనే ఉద్ధేశ్యంతో ఒక మంచి పథకం పెట్టారు. డెలివరీ అయ్యాక వారికి 12 వేలు, 13 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. కేసీఆర్ కిట్ కానీ, న్యూట్రీషియన్ కిట్ కానీ మీరు పేరు మార్చుకుంటే మార్చుకోండి. కానీ ఆ పథకాలని కొనసాగించాలని మేము ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాము.

అధ్యక్షా, మా కొమరంభీం జిల్లా ఆదివాసీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా. మా జిల్లాలలో ఉన్న దేవస్థానాలలో ఉత్సవాలు జరుపుకొనడానికి గతంలో పది లక్షల రూపాయలను కేటాయించేవారు. నాగోబా జాతరకు, సమ్మక్క సారక్క జాతరకు, దండారీలకు కానీ మా సంస్కృతి సాంప్రదాయం ప్రకారంగా గత ప్రభుత్వం మా ఆదివాసీలకు నిధులు కేటాయించింది. మీరు కూడా ఇప్పుడు మా దండారీలకు, ఇస్లాంపూర్ జాతరకు, సమ్మక్క సారక్క జాతరకు నిధులు కేటాయించాలని కోరుతున్నాము.

జల్, జంగల్, జమీన్ కోసం పోరాటం చేసినటువంటి మానాయకుడు కొమరంభీం. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఆయన పేరుమీదనే కొమరంభీం జిల్లాని ఏర్పాటు చేశారు. ప్రతీసంవత్సరం జోడేఘాట్ దర్బార్ నిర్వహిస్తున్నారు. ఇప్పుడు కూడా మీరు ఖచ్చితంగా ఈ దర్బార్‌కి నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది.

గత ప్రభుత్వంలో దండారీలకు, ఒక్కొక్క దండారీకి పదివేల రూపాయలు ఇచ్చారు. ఆ పదివేల రూపాయలకి ఇంకొక పదివేలు కలిపి ఇరవైవేల రూపాయలు ఇస్తారని మేము ఆశిస్తున్నాము అధ్యక్షా. ఈ బడ్జెట్‌లోనే మీరు దానిని పెట్టాలని కోరుకుంటున్నాము.

గ్యాస్ సిలిండర్‌పై రాయితీ గురించి అధ్యక్షా. మహిళల గురించి చాలా మంది మా సోదరులు ఇక్కడ మాట్లాడుతున్నారు. నేను కూడా ఒక మహిళగా ఇంట్లో వంట చేస్తాను. నేను గ్యాస్ సిలిండర్ డీలర్ దగ్గరకు వెళ్ళాను. వెళ్ళి, మా సోదరులు ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండరు ఇస్తామని చెపుతున్నారు, ఐదువందలకు సిలిండరు ఇస్తున్నారా అని అడిగితే, లేదమ్మా వెయ్యి రూపాయలకే ఇస్తున్నామని చెప్పారు. ఇక్కడేమో ఐదువందలకి ఇస్తున్నామని మా సభ్యులందరూ, మంత్రులు కూడా చెపుతున్నారు. మీరు ఎక్కడైనా కానీ మీ నియోజకవర్గాల్లో ఉన్న మహిళలని అడగండి. సిలిండరు సబ్సిడీ కూడా అకౌంట్‌లల్లో పడట్లేదని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఐదువందలకు సిలిండరుని ఎప్పటి నుంచి ఇస్తారని అడుగుతున్నాను అధ్యక్షా.

మిడ్ డే మీల్స్ అధ్యక్షా. మీ మేనిఫెస్టోలో మిడ్ డే మీల్స్ వండేవారికి గౌరవ వేతనం పదివేల రూపాయలు ఇస్తామని చెప్పారు. ఎప్పటి వరకు ఇస్తారో తెలియజేయాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాము. అంగన్‌వాడీ టీచర్లకు సంబంధించి రిటైర్ అయిన అంగన్‌వాడీ టీచర్లకు రెండు లక్షల రూపాయలు., ఆయాలకు లక్ష రూపాయలు ఇస్తామన్నారు. వీటికి సంబంధించిన జి.ఓలను ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాల్సిందిగా మేము కోరుకుంటున్నాము. అంగన్‌వాడీ టీచర్ల జీతాన్ని కూడా 18 వేలు చేస్తామని చెప్పడం జరిగింది. మరి ఎప్పటి వరకు పెంచుతారని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

ఆశావర్కర్లకు కూడా నెలకు 18 వేలు జీతం ఇస్తామని చెప్పారు. కానీ ఈ బడ్జెట్‌లో నిధులను కేటాయించలేదు. ఆశా వర్కర్లకు కూడా ప్రతి నెలా 18 వేల రూపాయలు ఇస్తామని మీ మ్యానిఫెస్టోలో పెట్టారు. వీటన్నిటికీ సమాధానం చెప్పాల్సిందిగా మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ధూప, దీప, నైవేద్యం పథకం - గత ప్రభుత్వంలో కేసీఆర్ గారు యాదాద్రి దేవాలయాన్ని చాలా మంచిగా నిర్మించారు. బ్రాహ్మణ పరిషత్ లేదా బ్రాహ్మణులకు బ్రాహ్మణ నిధి క్రింద బడ్జెట్‌లో నిధులు కేటాయించి ప్రతి నెలా రూ.6000ల చొప్పున ఇవ్వడం జరిగింది. మైనారిటీలలో ఉన్న మౌజంలకు, ఇమాంలకు కూడా ఇవ్వడం జరిగింది. వీటన్నిటినీ గత ప్రభుత్వం ఇచ్చింది, మీరు కూడా వీటికి అదనంగా కొంత నిధులను పెంచి ఇవ్వాలని కోరుకుంటున్నాము అధ్యక్షా.

ఆసీఫాబాద్ కొమరంభీం ప్రాజెక్టు అధ్యక్షా. అది మొత్తం డ్యామేజీ అయి నీళ్ళన్నీ వదిలేస్తున్నారు. దాని కింద దాదాపు 47 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. ఆరోజు మీ ప్రభుత్వంలో దానిని కట్టారు. ఆరోజు కిరణ్‌కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దాని ఇనాగురేషన్‌కి కూడా వచ్చారు.

2.40 మ. ఆ ప్రాజెక్టు నేడు పూర్తిగా డ్యామేజీ అయిపోయి, నీళ్లు వదిలేస్తున్నారు. దానిని తొందరలో రిపేర్ చేస్తే బాగుంటుంది అధ్యక్షా. అలాగే వట్టివాగు ప్రాజెక్టు క్రింద కెనాల్స్ లేవు. వాటిని పూర్తి చేస్తే, రైతులు రెండు పంటలు పండించుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సాహం కల్పించినట్లవుతుంది. అలాగే, కొమురం భీం ప్రాజెక్టు కింద కెనాల్స్ లేవు. వాటిని కూడా ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మా జిల్లా మంత్రి సీతక్కగారు మా నియోజకవర్గానికి ఇప్పటికి పది సార్లు రావడం జరిగింది. గౌరవ మంత్రిగారికి మా సమస్యల పట్ల అవగాహన ఉన్నది. వారు కూడా ఆదివాసీ బిడ్డ. నేను కూడా ఆదివాసీ బిడ్డనే కాబట్టి మా ఆదివాసి ప్రాంతంలో, ఆదివాసీ గూడేల్లో, ఆదివాసీ గ్రామాల్లో తండాల్లో రోడ్లు లేవు, బ్రిడ్జిలు లేవు. గత ప్రభుత్వంలో కూడా మేము చేశాము, కాని ఇంకా కూడా కావాలి అధ్యక్షా.

గుండి బ్రిడ్జి చాలా ఇంపార్టెంటు. అసిఫాబాద్ జిల్లా కేంద్రం నుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. కొమురం భీం ప్రాజెక్టు క్రింద ఎప్పుడూ కూడా గేట్లు తెరిచే ఉంటాయి. దాదాపు అటు గుండి కాని, ఇటు చోర్‌పల్లిగాని, సదర్‌గాం గాని దాదాపు మూడు, నాలుగు గ్రామ పంచాయతీలుంటాయి. మంత్రిగారు అక్కడికి విజిట్‌కి వచ్చారు. చూశారు. దానికి గతంలో 2014లో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పంచాయతీరాజ్ నిధుల నుండి రూ.8.40 కోట్లు మంజూరు చేయడం జరిగింది. పనులు పిల్లర్ లెవల్ వరకే జరిగాయి. దానిని మరల రీ-ఎస్టిమేట్ చేయించి, రూ.14.40 కోట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, కలెక్టర్‌గారికి ఇవ్వడం జరిగింది. త్వరలో నిధులు మంజూరు చేసి, ఆ బ్రిడ్జి పనులు ప్రారంభిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా తమరి ద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, సేవాలాల్ జయంతి సందర్భంగా చాలామంది ఆ ప్రాంతానికి చేరుకుంటూ ఉంటారు. అది సేవాలాల్ మహారాజ్ తపస్సు చేసిన పుణ్యభూమి. అక్కడ గోండు గూడేలు, తాండాలు చాలా ఉన్నాయి. అక్కడ ఒక పెద్ద వాగు ఉంది. దాని మీద బ్రిడ్జి నిర్మాణం చాలా కాలం క్రితమే శాంక్షన్ అయింది. టెండర్లు కూడ పిలిచారు. కాని అది అలాగే పెండింగ్‌లో ఉండిపోయింది. అలాగే లక్మాపూర్ బ్రిడ్జి కానివ్వండి. వాటిని పూర్తి చేయవలసిన అవసరం ఉంది. ఆ చుట్టుపక్కల ఆదివాసీ ఊళ్లు చాలా ఉన్నాయి. మా అసిఫాబాద్ నక్సలైట్ ప్రభావిత ప్రాంతం. ఇప్పటివరకు సరైన రోడ్లు లేవు. ఆ గ్రామాలకు పోవాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. రోడ్లకి ఫారెస్ట్ పర్మిషన్ లేకపోవడం వలన ఇప్పటివరకు ఆ రోడ్ల నిర్మాణం పెండింగ్‌లోనే ఉంది. మన సురేఖ అక్కగారు ఫారెస్టు మినిస్టర్‌గా ఉన్నారు. మేము కూడా ఒక అభ్యర్థనను వారికి పంపిస్తాము.

ఆ పనులను కొంచెం తొందరగా ప్రారంభిస్తే బాగుంటుంది అధ్యక్షా. ఎందుకంటే ఇవ్వాళ కుంటాలగాని, మంగిగాని గత ప్రభుత్వంలో మేము వాటికి శాంక్షన్ చేసి, ఏడు, ఎనిమిది సంవత్సరాలు అవుతున్నది. ఇప్పటివరకు అవి పెండింగ్‌లో ఉన్నాయి. కాబట్టి వాటికి ఫారెస్టు క్లియరెన్సులు లేకపోవడంతో పనులు ఆగిపోయాయి.

వివిఎల్ఆర్ వర్కర్లు చాలా తక్కువ వేతనాలకు పని చేస్తున్నారు అధ్యక్షా. వారికి కనీసం రూ.18 వేలు ఇవ్వాలని మేము ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాము. వారికి కనీస వేతనాలు చెల్లించాలని కోరుతున్నాను. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి, వారికి ఆరోగ్యపరంగా హెల్త్ కార్డులుగాని, వారి కుటుంబానికి బీమా సౌకర్యం ఐదు లక్షల రూపాయలకు కల్పిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఏది ఏమైనా కూడా మారుమూల ప్రాంతమైన మా అసిఫాబాద్-కొమురం భీం జిల్లా గురించి నిజం చెప్పాలంటే, 119 నియోజకవర్గాలతో పోల్చితే, చాలా వెనుకబడి ఉంది. అధ్యక్షా, మీరెప్పుడన్నా రావచ్చు, మా ప్రాంతాన్ని చూడొచ్చు, చాలా వెనుకబడిన ప్రాంతం అధ్యక్షా. బీసీ కులాల్లో బాగా వెనుకబడిన అనేక మంది ప్రజలు, ఉప కులాల వాళ్లు ఉన్నారు. వాళ్లకు ఉండటానికి ఇళ్లు లేవు. అలాగే రోడ్లు లేవు, కరెంటు గాని, త్రీ ఫేజ్ లైన్లు గాని లేవు. మా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొంచెం చిన్న చూపు చూడకుండా మా సమస్యలను పట్టించుకోవాలని కోరుతున్నాను. మా సీతక్కగారికైతే తెలుసు. వారు కూడా చాలా కష్టపడి వచ్చారు. ఆ విషయం మేము కూడా ఒప్పుకుంటాం. వారి గురించి మాకు తెలుసు, మా గురించి కూడా వారికి తెలుసు. మా తండ్రిగారు ఆ రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు. మాజీ మంత్రి బీం రావుగారి గురించి భట్టన్నగారికి, ఇతర పెద్దలందరికీ తెలుసు. మరి వారి కూతురే నేను. ఏది ఏమయినా కూడా వారి ఆశీర్వాదాలతో పాటు, అలాగే మాజీముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆశీర్వాదంతో పాటు మా ప్రజల ఆశీర్వాదంతో మేము గెలిచి, ఇక్కడికి రావడం జరిగింది.

అధ్యక్షా, ఏది ఏమైనా కూడా మా మీద చిన్న చూపు చూడకుండా మా అసిఫాబాద్ నియోజక వర్గానికి ఇన్‌ఛార్జి మంత్రిగా మా సీతక్క గారున్నారు. అభివృద్ధి విషయంలో మమ్మల్ని కూడా ముందుకు తీసుకుపోయి, అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోరుకుంటూ చివరగా మరొక విషయం చెప్పదలుచుకున్నాను. మా సీతక్కగారికి తెలుసు. కేరామేరి ఘాట్ ఉంది మా దగ్గర. అక్కడ సింగిల్ రోడ్డు ఉండడం వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆదిలాబాద్ మెయిన్ రోడ్ మీద ఉంటుంది అది. గత ప్రభుత్వంలో అక్కడ డబుల్ రోడ్డుకి శాంక్షన్ చేశాము. పూర్తయిపోయింది కాని, ఏదైతే ఘాట్ సెక్షన్ ఉందో అక్కడ ఫారెస్ట్ పర్మిషన్ లేకపోవడం వలన ఆరు కిలోమీటర్ల మేరకు పనులు నిలిచిపోయాయి. మొన్న సీతక్కగారు మా దగ్గరకు ఒక కార్యక్రమం కొరకు వచ్చారు. అక్కడ రోడ్డు మొత్తం జాం అయిపోయింది. వారానికి ఒక సారి అక్కడ లారీలు బోల్తా పడుతుంటాయి. ప్రమాదాలు కూడా జరుగుతుంటాయి. మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను అధ్యక్షా, ఆ ఘాట్ సెక్షన్‌లో ఆరు కిలోమీటర్ల రోడ్డు పనులు పూర్తి చేయాలి. అక్కడ ఫారెస్టు ఏమీ లేదు, ఐదు మీటర్ల వెడల్పు చేసినట్లయితే సమస్య పరిష్కారం అవుతుంది అధ్యక్షా. కాని ఘాట్ సెక్షన్ కాబట్టి, ఫారెస్ట్ ఏరియా కావడం వలన పనులు చేయక, చాలా ఇబ్బంది పెడుతున్నారు. కాబట్టి ఒక ఆరు కిలోమీటర్ల రోడ్ శాంక్షన్ చేయవలసిందిగా ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను. ఫారెస్టు క్లియరెన్సు విషయంలో కూడా మా సురేఖ అక్కగారు పరిశీలించి త్వరగా ఈ పనులను పూర్తి చేయిస్తే, ప్రజలందరూ మన వాళ్లు అధ్యక్షా. ప్రజలు అందరి వాళ్లు. కాబట్టి వారి మీద వివక్ష చూపించకుండా, అలాగే గౌరవ ముఖ్యమంత్రిగారు మా ఎమ్మెల్యేల విషయం కూడా చూడాలి. మేము గెలిచి ఎనిమిద నెలలు అవుతున్నది. మా డెవలప్‌మెంట్ ఫండ్ కూడా త్వరగా ఇస్తే బాగుంటుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే మేము ఏ గ్రామానికి వెళ్లినా, చిన్నచిన్న పనులు చేయాలంటే ఒక్క రూపాయి కూడా మాకు నిధులు లేవు అధ్యక్షా. కాబట్టి డెవలప్‌మెంట్ ఫండ్

క్రింద రూ. 10 కోట్లు ఇస్తామన్నారు కదా. మాకు ఆ డబ్బులు ఇప్పిస్తే, గ్రామాల్లో రోడ్లలాంటి చిన్నచిన్న పనులు చేయడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అధ్యక్షా.

2.50 మ. **శ్రీమతి దనసరి అనసూయ:** గౌరవనీయులైన సోదరీమణి కోవాలక్ష్మిగారు మాట్లాడినట్లుగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా మహిళా ఓరియంటెడ్ పార్టీ సార్. ఇందిరా గాంధీ గారి దగ్గర నుండి సోనియమ్మ వరకు మహిళలను ప్రోత్సహించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాజ్యాంగం ద్వారా గాని, లేదా ఇతరత్రా ప్రత్యేకమైన చట్టాలు, పథకాలు, జీఓలు తీసుకొచ్చిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీ అని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్స్‌ను కల్పించడం వల్ల, ఈనాడు నాలాంటి వారు ఈ చట్ట సభల్లోకి మూడు సార్లు ఎన్నికయ్యే అవకాశం రావడం జరిగింది. ముఖ్యంగా మహిళా విద్యాభివృద్ధికి సంబంధించి, మేమందరం కూడా ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్టీ హాస్టల్స్‌లో చదువుకొని వచ్చిన వారమే. ఎస్టీ హాస్టల్స్‌తోపాటు ముఖ్యంగా ట్రైబల్ ఏరియాలలో ఐటిడిఏ లను తీసుకురావడం మూలంగా విద్యాభివృద్ధి జరిగింది. ఇవే కాకుండా ఐటిడిఏ ల ద్వారా లోకల్‌లో ఉన్న విద్యార్థులకు కూడా పెద్దలు స్వర్గీయ భీమ్‌రావు గారు మంత్రిగా ఉన్న సమయంలో కూడా 7,10 మరియు inter చదివిన వారికి కూడా ఉద్యోగావకాశాలు కల్పించారు. ఎందుకంటే గిరిజన పిల్లలు చదువుకోవాలంటే దానిలో ఎవరో ఒకరు చదువుకోవాలని, చదువుకుంటే ఉద్యోగాలొస్తాయని, చదువుకుంటే మన సమాజం బాగుంటుందని, ఎక్కడికక్కడ పాఠశాలలను ఏర్పాటు చేయడం, వాటిలో లోకల్స్‌కే అవకాశం ఇవ్వడం జరిగింది. ఇప్పుడు గత 5,6 సంవత్సరాల నుండి ఒక్క ఉద్యోగం కూడా రాలేదన్న విషయం లక్ష్మక్క గారికి కూడా తెలుసు.

అదే విధంగా కేసీఆర్ కిట్ విషయంలో జరిగిన అవకతవకల గురించి సిఎం గారు చెప్పడం జరిగింది. మంచి ఎక్కడున్నా, ప్రజలకు ఉపయోగపడేది ఏదున్నా తీసుకుంటామని తెలియజేస్తున్నాను. ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని ఒకటొకటి చేసుకుంటూ, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాము. ఉన్నటువంటి ఆర్థిక వ్యవస్థలో నేడు ప్రయారిటీగా రైతు రుణమాఫీకే దాదాపు రూ.31 వేల కోట్లను కేటాయించడం జరుగుతోంది. వీలైనంత తొందరగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే సిఎం రేవంత్ రెడ్డిగారి సర్కారు యొక్క లక్ష్యం. దీనిలో భాగంగా వడ్డీలేని రుణాలు, మహిళలకు రూ. 10 లక్షల జీవిత బీమా సౌకర్యం, రుణాలు తీసుకొని చనిపోయినట్లైతే రూ.2 లక్షల వరకు మాఫీ చేసే పథకాలను తీసుకురావడం జరుగుతోంది. వీటితోపాటు అమ్మ ఆదర్శ పాఠశాలలను, 17 రకాల వ్యాపారాలను రాష్ట్రం అంతటా చేసుకునే విధంగా గుర్తించడం జరిగింది. విద్యార్థుల యూనిఫామ్స్‌ను కుట్టడానికి మహిళలకే ఇచ్చి గతంలో ఒక జత కుడితే రూ.50/- లుగా ఉన్నదానిని రూ. 75/-లకు పెంచి వారికే ఇవ్వడం జరిగింది. మా సోదరీమణి లక్ష్మక్క చెప్పినట్లుగా, వాస్తవానికి ఆదిలాబాద్, అసిఫాబాద్ ప్రాంతాలు వాగులు, వంకలతో నిండి గోదావరి పరివాహక ప్రాంతాలుగా ఉండడం వల్ల, ఆ ప్రాంత బిడ్డలుగా మేము ఇప్పటికీ బాధపడుతున్నాము. ఇప్పటికే సిఎం, డెప్యూటి సిఎం గార్లకు అటవీ ప్రాంతాలైన ఆదిలాబాదు ప్రాంతాలంటే వారికి ప్రత్యేక అభిమానము. అందుకే ఎస్సీ, ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ క్రింద ఎస్సీలకు రూ.33 కోట్లు, ఎస్టీలకు రూ.17 వేల కోట్లను కేటాయించడం జరిగింది. అసిఫాబాద్ జిల్లా అభివృద్ధికి మేమందరం కట్టుబడి ఉంటామని తెలియజేస్తున్నాము.

అదే విధంగా మరొక విషయానికి సంబంధించి అక్క చెప్పినట్లుగా ట్రైబల్స్ జాతరల దండారు జరిగిన సమయంలో గతంలో ఎన్నికలు అప్పుడు మీ ప్రభుత్వమే అధికారంలో ఉన్నప్పటికీ ఇవ్వలేదు. కానీ మొన్న జరిగిన కేశ్లాపురం, సమ్మక్క, సారలమ్మ జాతర్లకు సిఎం, డెప్యూటీ సిఎం గార్లు వచ్చారు.

ఖచ్చితంగా వివిధ జాతుల, కులాల సాంప్రదాయాలను, ఆచారాలను గౌరవించడం మా ప్రభుత్వం యొక్క ఉద్దేశం. తప్పకుండా వాటిని కూడా ఇస్తామని తెలియజేస్తున్నాము. మొన్నటి వరకు వారి ప్రభుత్వమైనా అక్క అంగన్‌వాడీల గురించి బాగా మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు రిటైర్ అయితే రూ.1 లక్ష, ఆయాలు రిటైర్ అయితే రూ.50 వేలు ఇచ్చే విధంగా ఒక జీఓ తీసుకొచ్చారు. కానీ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దీనికి సంబంధించిన ఫైల్ ఆర్థిక శాఖ మంత్రిగారి దగ్గర ఉంది. వారు దాదాపు 62 సంవత్సరాలు పని చేసి రిటైర్ అవుతున్నందున టీచర్లకు రూ. 2 లక్షలు, ఆయాలకు రూ.1 లక్ష ఇచ్చే విధంగా జీఓను తీసుకురాబోతున్నాము. అదేవిధంగా ఆశా వర్కర్లకు, అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని తెలియజేస్తున్నాము.

ధూప, దీప, నైవేద్యం క్రింద మరియు మైనార్టీ సోదరులకు ఇచ్చే ఇమామ్ మరియు మౌజామ్‌లను క్రమం తప్పకుండా మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఇవ్వడం జరుగుతోంది. కొమరం భీమ్ ప్రాజెక్టును కాంగ్రెస్ హయాంలోని కిరణ్ కుమార్ గారి ప్రభుత్వంలో కట్టడం జరిగింది. అక్క అన్నట్లుగా 10 సంవత్సరాల నుండి మీరే అధికారంలో ఉన్నారు. అధికారంలో ఉంటే అన్ని వస్తాయని మా ఎమ్మెల్యేలు కొందరు అటు వెళ్లారు కానీ దానిని ఇంతవరకు ముట్టుకోనప్పటికీ దీనిపై ప్రత్యేక దృష్టి పెడతామని డెప్యూటీ సిఎం గారు బడ్జెట్‌లో చెప్పడం జరిగింది. పార్టీలకు అతీతంగా చేస్తామని తెలియజేస్తూ, నేను ఒక ఆదివాసి బిడ్డగా గత 5 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ, నాకు ఒక్క రూపాయి కూడా సిడిఎఫ్‌ను ఇవ్వలేదు. నాకు మస్తు బాధ వేసి కోర్టులో కేసు వేసి కోర్టు మెట్లను ఎక్కడం జరిగింది. నేను ఎప్పుడు కూడా అసెంబ్లీలో మిమ్మల్ని దూషించకుండా ఏ సబ్జెక్ట్ ఉంటే దాని గురించే మాట్లాడేదానిని. ఈరోజు కూడా నా తండ్రికి సంబంధించిన స్థలం గురించి పదే పదే....., ఆ రోజు మా ఇంటికి వెళ్లి ఎకరం 17 గుంటల స్థలాన్ని ఇవ్వడం జరిగింది. నా చిన్నతనంలో ఆయన పోడు భూముల కోసం కమ్యూనిస్ట్ పోరాటంలో పోరాడి జైలుకు కూడా వెళ్లిన పోరాటాలను చూసి సోనియా గాంధీగారు ఒక ఎకరం 17 గుంటల స్థలాన్ని ఇచ్చేవిధంగా ఒక చట్టాన్ని తీసుకొచ్చారు. దీని కన్నా ఎక్కువ తీసుకుంటే చట్టానికి అతీతంగా వారిని శిక్షించాలి. నేను ఎమ్మెల్యే కాకముందు నుండే మా తండ్రిగారు దానిని పోడు కొట్టుకొని సాగుచేసుంటూ ఉండేవారు. పోడు భూములకు సంబంధించి చట్టానికి విరుద్ధంగా వందల ఎకరాలు ఎవరి దగ్గర ఉన్నా వాటిని ఖచ్చితంగా తీసుకోవాలని సభ ద్వారా తెలియజేస్తున్నాను. గత పది సంవత్సరాలలో ఫారెస్ట్ క్రింద మొక్కలను నాటాలని ఎకరం కూడా లేకుండా భూములు కోల్పోయిన వారు చాలా మంది ఉన్నారు. అలాంటి వారికి పంచడానికి మేము సిద్ధంగా ఉన్నందున వాటి మీద విచారణ చేపట్టాలని కోరుతున్నాను. లక్ష్మక్క గారు చెప్పిన విషయాల్లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలియజేస్తున్నాను. నేను కూడా ఎప్పుడు వారిని ప్రతిపక్షం అనే విధంగా చూడలేదు. సి.సి. రోడ్లు వచ్చినప్పుడు కూడా వారివి వారికి మావి మాకు అని అన్నట్లుగా, నాకు సిడిఎఫ్ డబ్బులను ఒక్క రూపాయి కూడా ఇవ్వనందున నాకు చాలా బాధ వేసింది అధ్యక్షా.

శ్రీ కాటిపల్లి వెంకట రమణారెడ్డి (కామారెడ్డి):- అధ్యక్షా, ఈరోజు వ్యవసాయ రంగానికి సంబంధించి ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్‌లో ప్రభుత్వం 35 లక్షల మెట్రిక్ టన్నులకు టెండర్లను పిలవడం జరిగింది. 35 లక్షల మెట్రిక్ టన్నులలో లిఫ్ట్ ఎంత చేశారు, ఇంక రైస్ మిల్లర్లకు ఎంత మిగిలిందన్న విషయాలను సభ ద్వారా తెలుసుకోవాలనుకుంటున్నాను. ఈ రంగానికి సంబంధించి నేటి వరకు చేసిన లక్షన్నర రూపాయల రుణ మాఫీ పథకం రైతులకు శుభసూచకమే. ప్రతిపక్షములో ఉన్నా వారు చేసిన మంచి పనికి రైతుల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తూ, మిగతా వాటిని కూడా త్వరలోనే చేయాలని కోరుకుంటున్నాను. ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ చేయాలనుకున్నప్పుడు ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం, కల్లాలలో ఉన్న దానిని మార్క్‌ఫెడ్ వారు తీసుకునేటప్పుడు, డ్వాక్రా గ్రూపుల ద్వారా, సి.ఓ.ప్యాక్స్ వంటి విషయాలతోపాటు, ట్రాన్స్‌పోర్టు

లారీలు, ఎత్తడానికి లేబర్, అందరిని సమకూర్చాల్సిన అవసరం ఉంది. ఎప్పటి నుండో కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఏ ప్రభుత్వం ఉన్నా సెంట్రల్ గవర్నమెంట్ ఈ ప్యాడీని కొనుగోలు చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది. కానీ మధ్యలో ఉన్న రాష్ట్రాలు కమిషన్ మీదనే సర్వీస్ చేస్తూ, లిఫ్ట్ చేయడం జరుగుతోంది. మన్మోహన్‌గారు, వాజ్‌పేయి గారు, మోడీగార్ల హయాంలలో కూడా తీసుకోవడం జరిగింది. వీటన్నింటిని FCI, మార్క్‌ఫెడ్, రెవెన్యూకి సంబంధించినవారు అక్కడున్న సి.ఓ.ప్యాక్స్ వారు ఎక్కడ నుండి అయితే పంట కల్లాలకు రావడం జరుగుతోందో ఆ కల్లం నుండి ఎత్తే ప్రయత్నంలో ఒకరోజు లారీలు వెయిట్ చేసేలా చూసి అక్కడ నుండి తీసుకురావలసిన అవసరం ఉంది.

3.00 సా. అధ్యక్షా, రైస్ మిల్లర్లను అడిగితే, పెట్టెలో నింపి ఉన్నది, గోడౌన్ నిండింది, మా కల్లెంలో కూడా పడింది, వర్షం కురిస్తే మాకు ఇబ్బంది అవుతుంది, అక్కడి నుండి లారీ లిఫ్ట్ కావట్లేదు, ప్యాడీ లిఫ్ట్ చేస్తే తప్ప, మేము తీసుకోలేమని వారు అంటున్నారు. కల్లంలో అడిగితే, లేబర్లు లేరని అంటారు. రెవెన్యూ వారిని అడిగితే, ట్రాన్స్‌పోర్టు దొరకలేదని అంటారు. గత ప్రభుత్వంలో ఇదే జరిగింది. మొన్నటికి మొన్న వచ్చిన యాసంగి పంటలో జరిగిన సమస్య కూడా ఇదే. సరే, అప్పుడు అందరు ఎలక్షన్‌లో బిజీగా ఉండడం వల్ల రైతులకు ఇన్‌కన్వీనియంట్ జరిగింది. కాబట్టి, తిరిగి ఇంకోసారి ఈ పరిస్థితి రాకుడదని ఆలోచించి, దయచేసి అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వారు నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటున్నాను.

రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఇప్పటి వరకు వీఆర్వోలు, వీఆర్ఏలు లేకపోవడంతో గ్రామీణ పరిస్థితి చాలా దరిద్రంగా తయారైంది. ధరణి వచ్చిన తరువాత ఎప్పటి నుండో ఉన్న భూములను మ్యుటేషన్ చేసుకోకసాదా బైనామాల మీద గానీ, పాస్‌బుక్‌ల ద్వారా తీసుకున్న ఆర్ఓఆర్ మ్యుటేషన్ చేసుకోకుండ ఉండడం వల్ల తాతలు అమ్మిన భూమిని తిరిగి వారి పేర్ల మీదనే ధరణిలో రావడం వల్ల అక్కడున్న తప్పుల వల్ల భూములు గంధరగోళం అయ్యి ఒకరి పేరు మీదున్న భూమి ఇంకొకరి పేరు మీద మారింది. మాడ్యుల్ 33 ఉన్న తెలంగాణ ధరణిలో టిపి మాడ్యుల్ 33 ఉన్నా గాని, అందులో నుండి మార్పులు, చేర్పులకు కనీసం ఎమ్మార్వోలకు గానీ, మిగతా ఎవరికి అధికారం లేదని తెలుపుతున్నాను. డైరెక్ట్ కలెక్టర్‌కి, కలెక్టర్ నుండి చీఫ్ సెక్రటరీ, చీఫ్ సెక్రటరీ నుండి సిఎంఓ ఇది తప్ప, ధరణిలో ఎవరికి మార్పులు చేర్పులు చేసే పరిస్థితి లేదు. ధరణి మీద కమిటీ వేశామని చెబుతున్నారు. ఇప్పటికీ కూడా ప్రజలకు ఉన్న ఆస్తులు మొత్తం రెవెన్యూ ఆధీనంలో ఉంది. రైతులకు సంబంధించిన ఆస్తులు భూముల రూపకంగా ఉంటాయి. ఈ రూపంలో ఉన్న భూములు ధరణి ద్వారా ప్రతి ఒక్కరికి ఇబ్బంది అవుతున్నది. త్వరలోనే దీనిని చేసి పెట్టాలనేది నా ఆలోచన.

ఇకపోతే పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్‌లో కొత్తగా మండలాలను ఏర్పాటు చేశారు. ఈ మండలాల్లో కనీసం అక్కడున్న ఎండిఓ తప్ప, వేరే స్టాఫ్ లేదు, ఫర్నిచర్లు, బిల్డింగులు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేవు. కానీ, మండలం అయితే ఏర్పడింది. వారికి కనీసం పాత కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఇవ్వాలన్నా కూడా ఆ లాగిన్ ఇప్పటివరకు ఇవ్వలేదు. ఇదివరకే రావలసిన పాత గవర్నమెంట్ చెక్కులు కూడా ఈ ప్రభుత్వంలో కూడా అవి ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. కాబట్టి, కొత్తగా ఏర్పడిన మండలాలకు లాగిన్ ఇవ్వాలని ఎండిఓ గారిని నేను కోరుకుంటున్నాను.

అలాగే వీఆర్ఏలు, వీఆర్వోలు గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ ఫైనాన్స్ మినిస్టర్ గారు, రెవెన్యూ మినిస్టర్ గారు, శ్రీధర్ బాబు గారిని, ఎమ్మెల్యేలను, విప్‌లను కలిశారు. 55-61 సంవత్సరాలు రిటైర్‌మెంట్‌కు దగ్గర ఉన్నటువంటి వీఆర్ఏ వ్యవస్థలో ఉన్న వ్యక్తులకు, వారి కుటుంబ వ్యక్తులకు ఉద్యోగాలివ్వాలని గత ప్రభుత్వంలో చెప్పారు. ఈసారి ఎన్నికలప్పుడు ఇప్పటి ప్రభుత్వం కూడా వారికి మాటిచ్చింది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా వారికి మాటివ్వడం జరిగింది. వారు మంత్రులందరినీ కూడా కలవడం

జరిగింది. వారందరూ దళితులే. వారందరికీ ఇబ్బందికరమైన వ్యవస్థ ఉంది. పాపం వారందరూ కూడా ఉద్యోగం లేక రోడ్డున పడే పరిస్థితి వచ్చింది కాబట్టి, ఇది ఇలాగే నాన్చితే, సమయం దూరమవుతుంటే, వారికి, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇచ్చే పరిస్థితి చేయిదాటుతుందనే బాధతో తిరుగుతున్నారు. కాబట్టి, ఆ వీఆర్ఏలను ఏ డిపార్ట్‌మెంట్‌లో అబ్జార్బ్ చేశారో, 55-61 సంవత్సరాలు రిటైర్‌మెంట్‌కు దగ్గర ఉన్నటువంటి వారి కుటుంబ సభ్యులకు మీరు ఉద్యోగాలు కల్పించాలి. మీరు మాట ఇచ్చిన ఫోటోలు, మీకు కలిసి ఇచ్చిన రిప్రజెంటేషన్లు అన్నీ ఇస్తున్నారు. నాకే కాదు అసెంబ్లీకి వస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీ వారందరికీ ఇస్తున్నారు. ఎవరైనా ఒకరు మీ విషయం గురించి మాట్లాడితే బాగుంటుందని ఇస్తున్నారు. దయచేసి వారి కుటుంబ సభ్యులందరికీ ఉద్యోగమివ్వాలని కోరుకుంటున్నాను. అలాగే, వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ గ్రామీణ ప్రాంతాల్లో అడుగున ఉన్న ఉద్యోగస్తులెవరైతే ఉంటారో, వారు ఉన్నప్పుడు పరిపాలన సౌలభ్యంగా ఉంటుంది. జిల్లాకొక కలెక్టర్లు ఉండవచ్చు, 33 జిల్లాలు చేయవచ్చు. జిల్లాకొక ఎస్పీ కావచ్చు, ఒక నియోజకవర్గానికి ఒక జిల్లా చేయవచ్చు కాదని నేను అనడం లేదు. కానీ, ఏది చేసినా ప్రజలకు అనుకూల వాతావరణం చేయడానికి మాత్రం క్రింది స్థాయి ఉద్యోగులు ఉండవలసిందే. పంచాయతీ సెక్రటరీ, కారోబార్, శానిటరీ లేబర్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్ వాడీ సూపర్‌వైజర్, వాటర్‌మెన్, విఆర్ఏ, వీఆర్వో, మస్కూరి, వంటివారు గ్రామీణ స్థాయిలో అన్ని డిపార్ట్‌మెంట్‌లకు ఉన్నప్పుడే అవుతుంది. ఇప్పుడు కొత్తగా అన్ని ఆన్‌లైన్ అంటున్నారు. ఆన్‌లైన్ అంటే ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి ఉంది. ఉన్న వారందరూ కూడా గ్రామంలో దోతి కట్టుకొని, పాత చెప్పులు వేసుకొని కాగితాలు పట్టుకొని తిరుగుతుంటే, ఇది మా చేతిలో లేదని, కలెక్టర్ గారిని కలవమని చెబుతున్నారు. కలెక్టర్‌ను కలిస్తే ఇప్పటి వరకు కూడా ఏ మార్పులైన సందర్భం లేదు. ప్రజలకు ప్రభుత్వంపై విసిగి బేజారైపోయే పరిస్థితి ఏర్పడింది. మీరు కూడా ఏళ్ళ నుండి మీ నియోజకవర్గంలో మీరు కూడా ఆ బాధ చూసి ఉంటారు. కాబట్టి గౌరవ మంత్రివర్యులు త్వరగా క్రియేట్ చేసి గ్రామీణ వాతావరణంలో క్రింది స్థాయి ఉద్యోగులను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను. ఐఏఎస్, ఐపీఎస్‌లు చేయాల్సిన పనిని కూడా క్రింది స్థాయి ఉద్యోగులు ఇచ్చే రిపోర్టు ఆధారంగానే జాబితాను పంపిస్తారు. నేరుగా కలెక్టర్లే ఊర్లలోకి వెళ్ళి పనిచేసే వ్యవస్థను తీసుకొస్తే, రాజు మంత్రి అంతా ఒక్కడై కూర్చుంటే కష్టం అవుతుందని నా అభిప్రాయం. కాబట్టి పాత పద్ధతిలో గ్రామీణ స్థాయిలో ఉన్న ఉద్యోగస్తులను ఇవ్వాలని నేను కోరుకుంటున్నాను.

అలాగే, ఇప్పటివరకు పాఠశాలల్లో మిడ్-డే-మీల్స్ గానీ, బాత్‌రూమ్స్ గానీ, కంటిన్యూయస్ రన్నింగ్ వాటర్ గానీ, అక్కడున్న స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గానీ, ట్యూబు లైట్లు, ఫ్యాన్లు, బెంచీలు వంటివన్నీ ఉండాల్సిన అవసరం ఉంది. కొత్త బిల్డింగులు కట్టాల్సిన అవసరం ఉంది. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఈ పాఠశాలలు నడవాలని కోరుకుంటున్నాను. నాకు కూడా ప్రైవేట్ పాఠశాలలున్నాయి కానీ, అవసరమైతే ప్రభుత్వ పాఠశాలలన్నీ ఆ స్టాండర్డ్‌కు వస్తే, నా ప్రైవేట్ పాఠశాలలను మూసివేయడానికి సిద్ధంగా ఉన్నానని తమ ద్వారా ప్రభుత్వానికి తెలుపుతున్నాను. ఖచ్చితంగా ఆ పాఠశాలలను ఉచిత విద్య క్రింద గవర్నమెంట్ సెక్టార్‌లో ఉన్న అన్ని పాఠశాలలను స్ట్రెంగ్త్ పెంచుతూ, వారికి కావలసిన అవకాశాలను ఇస్తూ టీచర్లను మెగా డీఎస్సీ ద్వారా తీసుకుంటు అక్కడ ఇది లేదు అన్ని అక్కడున్నాయి. అక్కడున్న టింకరింగ్ ల్యాబ్ గానీ, సైన్స్ ల్యాబ్, మ్యాథమెటిక్ ల్యాబ్, స్పోర్ట్స్ మెటీరియల్ వంటివి అన్ని ఉన్నాయి. కంప్యూటర్ ల్యాబ్ కూడా ఉంది. ఈ ప్రభుత్వ పాఠశాలలో లేనిదంటూ ఏమి లేదు. ముఖ్యమంత్రి కుమారుడైనా, బంట్రోతు కుమారుడైనా, వ్యవసాయం చేస్తున్న వ్యవసాయ కూలీ అయిన గానీ ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలనే రూపకల్పన చేయాలని కోరుకుంటున్నాను.

అలాగే, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి పోడు భూముల క్రింద ఆర్వో పట్టాలిచ్చారు. దివంగత రాజశేఖర్ రెడ్డి గారు 2009లో ఆర్వో పట్టాలిచ్చినప్పుడు డైరెక్ట్‌గా అక్కడున్న ఫారెస్ట్ వారితో మాట్లాడి, వారికి ఆ పట్టాలిచ్చి పొజిషన్

ఇవ్వడం జరిగింది. ఆ పట్టాలకు మాత్రం ఎప్పుడు ఫారెస్ట్ వారు రాలేదు. కానీ గౌరవ కేసీఆర్ గారు ఇచ్చిన తరువాత ఆర్వో పట్టాలు ఎలక్షన్ కంటే ముందు ఇచ్చినప్పుడు దాని డాటా మొత్తం ఎక్కడెక్కడ ఎంత ఎన్క్రోచ్‌మెంట్ అయ్యింది. ఎక్కడ ఎన్ని ఎకరాలు ఎన్క్రోచ్ చేశారు, ఎన్ని పట్టాలిచ్చారు, ఆ పట్టాలలో ఏండ్ల నుండి పోడు భూములు కొట్టుకుంటూ, తాత, ముత్తాతల నుండి అక్కడున్న వారికి అంటే, 2005 తరువాత ఎవరైతే నిజంగా అక్కడే గత 60 సంవత్సరాల నుండి పోడు భూములు చేసుకుంటున్న వ్యక్తులకు ఇవ్వాల్సింది పోయి, అక్కడ స్థానికంగా కార్యకర్తలుగా ఉన్న వ్యక్తులకు కూడా ఆ పట్టాలివ్వడం జరిగింది. వాటన్నింటికి కూడా 33 జిల్లాలకు సంబంధించిన ఆధారాలున్నాయి. ఖచ్చితంగా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ సిసిఎఫ్ ఎవరైతే ఉన్నారో వారిని మీరు ఒకసారి పిలిచినట్లైతే, మంత్రి గారికి అన్ని తెలుస్తాయని చెప్తున్నాను.

ఇకపోతే పోలీస్ శాఖకు సంబంధించి అన్న, మీకు, మాకు మరియు గ్రామీణ స్థాయిలో ఉన్న వారికి రక్షణగా ఉండాల్సింది పోలీసు శాఖ. ఎవరికైనా ఎటువంటి ఆపద వచ్చిందంటే మనం ముందుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్తాము. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఐఏఎస్‌లు ఎవరు వచ్చినా కూడా మనకు సెక్యూరిటీగా ఉండే ఈ పోలీసులకు గత ప్రభుత్వం గానీ, ఇప్పుడే అధికారంలోకి వచ్చినా ప్రభుత్వం గానీ ఎవరు కూడా వారికి సరెండర్ లీవ్స్ ఇవ్వడం లేదు. అలాగే వారికి డిఏలు, టిఏలు కూడా ఇవ్వడం లేదు. ఈనాడు అసెంబ్లీ భద్రతకు వచ్చిన పోలీసులకు కూడా ఇవ్వాల్సిన డిఏలు, టిఏలు ఇవ్వకుండా ఇప్పుడు మనము వారి జేబునుండి ఖర్చు పెట్టించి, తిరిగి ఎప్పుడో ఇస్తే తీసుకోవలసిన అవసరం లేదు. పోలీసులకు దాచుకున్నది ఏమైనా ఉన్నదంటే, ఆపత్కాలంలో పనిచేస్తున్నారనుకుంటే ఆ కానిస్టేబుళ్ళకి గాని, ఎస్.ఐ.లందరికీ..., వారికి ఇబ్బంది అవుతుంది కాబట్టి, పోలీసు శాఖకు దయచేసి ముఖ్యమంత్రి గారికి శాసన సభ వ్యవహారాల శాఖామంత్రి శ్రీధర్ బాబు గారిని నేనుకోరేదేమంటే, అన్నా వారందరు మనకు రక్షణగా ఉన్నారు.

3.10 సా. మనందరికీ వాళ్ళు రక్షణగా ఉన్నారు. వాళ్ళు ఒక్క రోజు స్ట్రైక్ చేస్తే మనం ఏమి చేయలేని పరిస్థితి ఉన్నది. వారు ఒక్క రోజు మానేసి అందరూ ముదురుకొని కూర్చొంటే మనం ఎక్కడికో పరుగుపెట్టాల్సిన పరిస్థితి వస్తుంది. ఆ పరిస్థితి రాకుండా చూడాలి, వారికి తొందరగా ఇవ్వండి, ఖచ్చితంగా ఇంకేమైనా ఆపైనా సరే పోలీసులకు మాత్రం అది ఇచ్చేయాలని నేను కోరుకుంటున్నాను. పోలీసులంటే నాకు ప్రేమ ఉన్నదని కాదు, కానీ పోలీసులు ఇస్తున్న భద్రత వల్ల వారు ఆర్థికంగా అభద్రతా భావంతో ఉండకూడదని అధ్యక్షుల ద్వారా నేను మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అలాగే ఇప్పటి వరకు జోనల్ ప్రమోషన్స్ ద్వారా ఏవైతే జోన్స్ పెట్టారో ఇంతకు ముందు అదిలాబాద్ నుంచి ఇటు మెదక్ వరకు ఉండేది (అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ అనుకుందాం) అలాగే ఇప్పుడు కామారెడ్డి నుండి అటు కరీంగనర్, రాజన్న సిరిసిల్ల జోన్ చేశారు. ఈ జోన్ చేయడం వల్ల పోలీసులకు ఏవైతే ప్రమోషన్లు రావాలో అవన్నీ తేడా అయిపోయి రావాల్సిన వాళ్ళకు రాలేదు. ఒక్కసారి జోనల్ విధానాన్ని కూడా రీసెటిల్ చేయాలని కోరుకుంటూ, జి.ఓ నెం. 317, జి.ఓ నెం. 46 వంటి వాటి ద్వారా ఉద్యోగస్తులకు చాలా ఇబ్బంది ఉంది. చదువుకున్న యువతకు కూడా ఇబ్బంది ఉంది. కాబట్టి జి.ఓ నెం. 317ని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు రీసెటిల్ చేస్తామని చెప్పారు. తిరిగి పునరాలోచించి అది కూడా చేయాలని అనుకుంటున్నాము.

అలాగే ఎక్స్ ఎమ్మెల్యేలు, ఎక్స్ ఎంపీలు అంటే ఒకటి, రెండు, మూడు టెర్మ్‌లు చేసిన వాళ్ళు ఉన్నారు. వారందరూ కూడా భద్రాచలం, కొత్తగూడెం, అదిలాబాద్, ఆసీఫాబాద్ వంటి అటవీ ప్రాంతాలను సందర్శిస్తుంటారు. వాళ్ళందరికి గన్‌మెన్‌లను తీసివేయడం జరిగింది. వారిందరికీ గన్‌మెన్ ఉండే విధంగా చూడాలని కోరుతున్నాను. రేపు మనం కూడా మాజీలం అవుతుండచ్చు, మనకు కూడా అటువంటి పరిస్థితి వచ్చిన నాడు ఇబ్బందిగా ఫీల్ అయ్యే పరిస్థితి వస్తుంది కాబట్టి మీరు ఖచ్చితంగా ..., (ఈ సందర్భంలో అందరికీ తీసివేశామని

శ్రీ డి.శ్రీధర్ బాబు గారు అన్నారు) అన్నా, నేను పార్టీల పరంగా చెప్పడం లేదు, నేను శాసనసభ్యుల గురించి చెబుతున్నాను. అలాగే ఇది ఇవ్వాలని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. అక్కడ ప్రాంతాల్లో చాలా ఇబ్బంది ఉంటుంది, కాబట్టి వారందిరికి తిరిగి గన్‌మెన్స్‌ను ఇవ్వాలి. ఉద్యమకారులు, ఉద్యమం చేసిన వ్యక్తులు. కోదండరామ్ గారు కావచ్చు, పిడమర్తి రవి గారు కావచ్చు వీరందరూ నాకు ముఖాముఖిగా పరిచయం లేదు కానీ, ఏండ్ల తరబడి దాదాపు 20 సంవత్సరాలుగా తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తులు, రాజకీయ లబ్ధి కోసమని కాకుండా తిరిగినటువంటి వ్యక్తులకు కూడా రేపు ఇబ్బంది అయ్యే పరిస్థితి ఉన్నది కాబట్టి నేను ఉద్యమకారులకు కూడా ఇవ్వమనే చెబుతున్నా తప్ప వారికున్నటువంటి పరిస్థితుల్ని బట్టి ప్రభుత్వం ఒక్కసారి పునరాలోచించాలని నేను కోరుకుంటున్నాను. అలాగే అధ్యక్షుల వారి అనుమతితో ఒక రెండు నిమిషాలు మాట్లాడుతాను.

అధ్యక్షా, అలాగే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో ఇప్పటి వరకు జిటాన్ ట్రేడింగ్ కార్పోరేషన్ అని చెప్పి తెలంగాణ కంపెనీ ఉంది. ఈ తెలంగాణ కంపెనీకి సంబంధించి వచ్చిన కోర్టు ఆర్డరును.. ఫారెస్ట్ అధికారులు, ఫారెస్టు శాఖా మంత్రి ఖచ్చితంగా కోర్టు ఆర్డరును obey చేయాలని కోరుకుంటున్నాను.

(మైక్ కట్ చేయబడింది)

(సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణా రెడ్డి గారి అభ్యర్థన మేరకు మరలా మైక్ కనెక్ట్ చేయబడింది)

అధ్యక్షా, తమరి అనుమతితో ఒక రెండు నిమిషాలు అందరికీ సంబంధించిన విషయం మాట్లాడదలచుకున్నాను. అన్నా, కొత్తగా నేను ఈ సభలోకి వచ్చాను. నేను నిన్న కూడా చెప్పాను. సభ ద్వారా ఎన్నో మాట్లాడాలి, ప్రజలకు పనికివచ్చే మాటలు మాట్లాడాలని నేను కూడా అనుకున్నాను. దీని గురించి మాట్లాడటానికి ఒక రెండు మూడు నిమిషాలివ్వండి. అన్నా నేను రాత్రి, పగలు కూర్చొని కొత్తగా స్కూల్‌కు పోయిన వాడు రాసుకున్నట్లుగా రాసుకున్నాను. (ఈ సందర్భంలో సభకు కొన్ని పేపర్స్ చూపించారు) ఈ సబ్జెక్టులన్నీ కొత్తగా స్కూల్‌కు వెళ్ళినవాడు కొత్తగా బ్యాగ్ వేసుకొని ఎట్లా పోతాడో అట్లా వచ్చాము. ఇక్కడికి వచ్చి చూస్తే ర్యాగింగ్ లాగా ఉన్నది. అన్నా, నేను ఎవరిని ఉద్దేశించి మాట్లాడడం లేదు. దయచేసి 50 మంది కొత్త వాళ్ళు, 60 మంది పాత వాళ్ళు ఉన్నారు, చాలా సీనియర్లు ఉన్నారు. అన్నా, మార్గదర్శకంగా ఉండాలనేది నా ఆలోచన. సభ నడుస్తుంది, సభ్యుడు మాట్లాడుతుంటాడు, ఒక నలుగురు అక్కడ నిలబడి మాట్లాడుతారు, ఒక ముగ్గురు ఇక్కడ నిలబడి మాట్లాడుతారు. సభా నడిచేటప్పుడు కనీసం సభా సంస్కారం ఉండాలి. మనం మాట్లాడకూడదు. సభాధ్యక్షుడు చూస్తాడనే ఆలోచనైనా ఉండాలి. శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి గారిని నేను కోరేదేమంటే, అన్నా, రేపటికి మనం మార్గదర్శకంగా ఉండాలని కోరుకుంటున్నాను. కొత్తగా వచ్చినవురా భాయ్, రేపు నువ్వు మారక పోతవా, నేను చూడకపోతానా అని మనస్సులో అనుకుంటూ ఉండవచ్చు. నేను మారే వ్యక్తిని కాదు. రాజకీయాల్లోకి నేను కొత్తగా రాలేదు. నేను జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా చేశాను. నిజాయితీగా గెలవాలని చెప్పి నాకు ఇన్ని సంవత్సరాలు పట్టింది తప్ప ఏదో వంకర తోవలో రావాలంటే ఎన్నడో వచ్చేవాడిని. కానీ ఈ రోజు కూడా అందరూ కష్టపడే వచ్చినా, ఇక్కడకు వచ్చిన తరువాత మారుతున్నారా, లేకపోతే ప్రజల్లో మాట్లాడే మాటకు అక్కడున్న సీరియస్‌నెస్ ఇక్కడ ఉండదా అనేది నాకు అర్థం కావడంలేదు. అన్నా, ఒక సభ్యుడు మాట్లాడుతా ఉంటారు, మొన్న ఒక పెద్దాయన అన్నారు. నేను మాట్లాడేటప్పుడు ఎవరూ ఉండరు, అందరూ పోతారు, అయినా రికార్డులో ఉంటుందని నేను మాట్లాడుతున్నాను అని చెప్పారు. అన్నా సభలో ఉన్న సభ్యులందరూ కూడా వింటే మాట్లాడే వ్యక్తికి ఉత్సాహం ఉంటుంది. మాట్లాడిన మాటకు విలువ ఉంటుంది. నోటైన మాట మీ ద్వారా ఇక్కడ సభలో ఉన్న 119 మంది ద్వారా అన్ని నియోజకవర్గాలకు వెళ్ళే పరిస్థితి ఉంటుంది. అది చేయాల్సింది పోయి అందరం ఇష్టం ఉన్నట్లే

వెళ్ళి వస్తున్నాము. సరే ఉదయం 10.00 గం.లకు సభ మొదలైన తరువాత 12.00 గం.లకు టీ బ్రేక్ ఇస్తే అందరూ ఒకేసారి వెళ్ళి ఒకేసారి వస్తారు. ఇది నడుస్తుంటుంది, పోయే వాళ్ళు పోతారు, వచ్చే వాళ్ళు వస్తారు. కాలేజీలో ఇంటర్మీడియేట్ పిల్లలను చూసినట్లు అవుతుందే తప్ప, టీచర్ అటు చూసే సరికి ఒక పీరియడ్ అటెండ్ అయి, వెనక డోరు నుండి వెళ్ళిపోయినట్లు ఉన్నది. ఇది పరిస్థితి అన్నా. అన్నా నేను ఎవరిని అవమానించడం లేదు, ఈ సభంటేనాకు గౌరవమే, ఇది చట్టసభ. చట్టసభలో అందరం ఖచ్చితంగా గౌరవంగా ఉండాలి. రేపు పొద్దున రాజకీయాలు కక్ష, ద్వేషాలతో ఉండాలనీ నేను కోరుకోవడం లేదు. అందరితో మంచిగా ఉండాలి. కానీ మంచిని మంచి అనాలి, చెడును చెడు అనాలి. అన్నా ఈ రోజు రుణమాఫీ ఉన్నది. నాకు అవసరం లేదు, నేను రావద్దని అనుకోవచ్చు. కానీ అది కాదు, చేస్తుంది మంచి పని. ఏ పార్టీ అనేది అనవసరం. ప్రభుత్వంలో ఒక సభ్యుడిగా ఉన్నాము. ఆ ప్రభుత్వం నాది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వమని మీరు అనుకుంటున్నారేమో కానీ ఇది తెలంగాణ రాష్ట్రప్రభుత్వమని నేను అనుకుంటున్నాను. ఈ రాష్ట్రప్రభుత్వంలో 119 మంది సభ్యులమున్నాం. ఈ ప్రభుత్వం మనందరిది. ఈ ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు పోవాలి, కూర్చోవాలి. అక్కడ సోనియా గాంధీ గారిదో, రాజీవ్ గాంధీ గారిదో, రాహుల్ గాంధీ గారిదో ఫోటో పెడితే మేము వెళ్ళి వస్తున్నాము. కానీ, అక్కడ ముఖ్యమంత్రి గారిది, వ్యవసాయ శాఖామంత్రి గారిది, ఫైనాన్స్ మినిస్టర్ ఉంది, కానీ ఇంకా ఏది లేదు. అంటే రాష్ట్రప్రభుత్వం అని అనుకుంటున్నావు. మీరు కూడా అలాగే ఆలోచించమని చెబుతున్నాను తప్ప నేను వేరే దాని గురించి మాట్లాడడం లేదు. తిట్టుకోవడం ఎంత సేపు అన్నా. నేను కూడా వంద సెటైర్లు వేస్తాను. బయట నా అంత సెటర్లు ఎవరూ వేయనే వేయరు. కానీ నేను అట్లా వేయను. ఎందుకంటే మాట మాట్లాడడం, అరవడం, ఎదుటివాళ్ళ మీద కామెంట్ చేయడం, అక్కడ మాట్లాడుతుంటే ఇక్కడ అరవడం, ఇక్కడ మాట్లాడుతుంటే అక్కడ అరవడం వంటివి నడుస్తున్నన్ని రోజులు ఏమి లాభం, ఏమి అవుతుందనేది నా ఉద్దేశం.

ఇకపోతే అన్నా, నేను సభ గురించి తప్పుగా మాట్లాడడం లేదు. నేను ఇక్కడ మాట్లాడే పరిస్థితి లేక అలవాటు కావాలని మీడియా పాయింట్ దగ్గర మాట్లాడాను. ఒకసారి ఇక్కడ మాట్లాడితే రెండవ సారి నాకు స్టార్టింగ్ ట్రబుల్ ఉండదు. సరే అక్కడ మాట్లాడినప్పుడు కనీసం మార్పు వస్తుందని అనుకున్నాను. పేపర్లో వచ్చింది. నన్ను నేను ఏదో గొప్పగా అనుకుంటున్నాడని మీరందరు అపార్థం చేసుకుంటారేమోనని నేను ఇందులో మళ్ళీ చెప్పాను తప్ప వేరే ఉద్దేశం లేదు. ఎక్కడైనా ఏదైనా సరే ఇది ఒక్కసారి గౌరవ శాసన సభ సభ్యులందరూ కూడా..., అన్నా రేపు మనం ఉంటాం, పోతాం. రేపొద్దున ఎంతోమంది వస్తారు, ఇప్పటికి ఎంతోమంది రాజకీయ నాయకులు వచ్చారు. టక్కున చెప్పమంటే ఐదారుగురి పేర్లకంటే ఎక్కువ చెప్పలేము. ఆ ఐదారుగురిలో మనం ఉందామనేది మన ఆలోచన. ఐదో నెంబరులోనో, పదో నెంబరులోనో మనం ఉండాలనే ఆలోచన తప్ప వేరే ఏమి లేదు. ఈ 2024వ సంవత్సరం నుంచి ఈ శాసన సభలో ఈ మూడవ శాసన సభ ఎల్లకాలం తెలంగాణ ఉన్నన్ని రోజులు, తెలంగాణలో జనం ఉన్నన్ని రోజులు , ఈ 119 మంది సభ్యుల గురించి గొప్పగా చెప్పుకోవాలనేది నా కోరిక. ధన్యవాదాలు.

శ్రీమతి (డా.) చిట్టెం పర్ణికారెడ్డి (నారాయణ్‌పేట్):- అధ్యక్షా, అసలు మాట్లాడనేమో అనుకున్నాను, కానీ ముందుగా నాకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు నేను స్పోర్ట్స్ గురించి మాట్లాడదలచుకున్నాను. ఇది నా ఫేవరెట్ డిపార్టుమెంట్, సబ్జెక్ట్ అని చెప్పవచ్చు. నేను కూడా ఒక క్రీడాకారిణిని. స్పోర్ట్స్ అనేది ఎలా ఉపయోగపడుతుంది, చిన్నప్పటి నుంచి పిల్లలకు స్పోర్ట్స్‌లో వేస్తే వాళ్ళు ఎలా ప్రయోజకులు అవుతారు. చిన్నప్పటి నుంచి స్పోర్ట్స్‌లో ఉంటే వారి కన్సంట్రేషన్ కావచ్చు, వాళ్ళ మెంటల్ హెల్త్ కానివ్వండి, అదే విధంగా వాళ్ళ ఓవరాల్ డెవలప్‌మెంట్ అనేవి ఈ స్పోర్ట్స్ ద్వారా పిల్లలకు ఉంటాయి. కానీ అధ్యక్షా, గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ డిపార్టుమెంట్‌ను చాలా నిర్లక్ష్యం

చేస్తూ వస్తునారు అధ్యక్షా. మనం ఇంతకు ముందు స్పోర్ట్స్ అంటే ఈ రోజు ఈ టోర్నమెంట్ ఉంది, ఇక్కడికి వెళ్ళాలి, ఆ టోర్నవెంట్ ఉంది, అక్కడికి వెళ్ళాలి అని చాలా అనుకునేవాళ్ళం..

3.20 సా. కానీ, కొన్ని సంవత్సరాల నుంచి అసలు టోర్నమెంట్లు అవుతున్నాయా లేదా అన్నట్లు ఉన్న పరిస్థితిని చూస్తే మాత్రం చాలా బాధాకరంగా ఉంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చాలా స్పోర్ట్స్ నిర్వహించేది. పైకా (పి.వై.కె.కె.ఏ.- పంచాయత్ యువ క్రీడా ఔర్ ఖేల్ అభియాన్), అథ్లెటిక్స్ వంటి క్రీడలు బాగా ఆడేవారు. మన రాష్ట్రంలో మీరు చూసినట్లయితే 2014వ సంవత్సరంలో 115 ఇంటర్నేషనల్ మెడల్స్ సాధించారు, 1,644 నేషనల్ మెడల్స్ మన రాష్ట్రానికి వచ్చాయి. అదే విధంగా మన క్రీడాకారులు 126 ఛాంపియన్ షిప్స్‌లో పార్టిసిపేట్ చేయడం జరిగింది. కానీ గత పది సంవత్సరాలుగా చూస్తే ఈ సంఖ్య బాగా తగ్గుతూ వచ్చింది. గత పది సంవత్సరాలుగా చూస్తే 64 మెడల్స్ మాత్రమే సాధించారు ఇంకా నేషనల్ మెడల్స్ విషయానికి వస్తే ఆ ఫిగర్ చాలా తగ్గిందని చెప్పవచ్చు. అంతకు ముందు 1,644 మెడల్స్ సాధిస్తే గత పది సంవత్సరాలలో 684 మెడల్స్ మాత్రమే నేషనల్ లెవల్‌లో సాధించాము. దీన్ని బట్టి స్పోర్ట్స్ అనేవి ఏరకంగా నిర్లక్ష్యానికి గురైనవో అర్థం అవుతుంది. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2004వ సంవత్సరం నుండి 2014సంవత్సరం వరకు 10 ఇంటర్నేషనల్ టోర్నమెంట్స్, 9 నేషనల్ ఛాంపియన్‌షిప్స్ అనేవి హైదరాబాద్‌లో జరిగినవి అధ్యక్షా. స్పెషల్‌గా మెన్షన్ చేస్తే మాత్రం ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ టోర్నమెంట్ 2004, ఏషియన్ రోయింగ్ ఛాంపియన్‌షిప్స్ 2005, ఏషియన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2005, రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్ 2005, వరల్డ్ టెన్నిస్ అసోసియేషన్ ఓపెన్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్2005, వరల్డ్ మిలటరీ గేమ్ 2006... ఇంకా చెప్పుకుంటూ పోతే పెద్ద లిస్ట్ ఉన్నది కానీ గడచిన పది సంవత్సరాల నుండి చాలా తక్కువ క్రీడలు పార్టిసిపేట్ చేశారన్నట్లుగా ఉంది. ఇంకా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. క్రికెట్, చెస్, ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్, పెద్ద పెద్ద స్పోర్ట్స్‌లో చాలా మంది వచ్చి మెడల్స్ సాధిస్తున్నారు. నేను బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అనడం లేదు, నేను ఇక్కడ మాట్లాడదల్చుకున్నది ఏదైతే మనం స్పోర్ట్స్ నిర్లక్ష్యం చేస్తున్నామో వాటి గురించి ... స్పెసిఫిక్‌గా చూస్తే చాలా ఉన్నాయి. ఇంటర్నేషనల్ లెవల్‌లో ఫేమస్, అవి అందరూ చూస్తారు కానీ ఆ స్పోర్ట్స్ మన దగ్గర చాలా తక్కువ ఆడుతారు. నేను కూడా ఒక రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పార్టిసిపేట్ అయి నేషనల్ లెవల్ వెళ్లిన దాన్ని అసలు స్కేటింగ్ గురించి మాట్లాడాలంటే పదమే ఉండదు. అసలు రోలర్ స్కేటింగ్ అంటే కూడా చాలా మందికి తెలియదు.అందుకే అలాంటి స్పోర్ట్స్‌ను మనం ఎంకరేజ్ చేయాలి. ఎందుకంటే చాలా మంది స్పోర్ట్స్‌మెన్‌లు ఉన్నారు కాబట్టి అలాంటి వారిని ఎంకరేజ్ చేసుకుంటూ ముందుకు పోవాలనేదే నా ఉద్దేశ్యం.

అదే విధంగా రూరల్ ట్యాలెంట్‌కు ఎంకరేజ్‌మెంట్ అనేది చాలా ముఖ్యం.ఎందుకంటే మన గౌరవ ముఖ్యమంత్రిగారు స్పోర్ట్స్ మీద ఎక్కువ దృష్టి పెట్టినందుకు చాలా ధన్యవాదాలు. గతంలో ఎప్పుడు లేనంతగా బడ్జెట్ కేటాయింపు ఈ సారి కేటాయించారు. ప్రతి నియోజకవర్గానికి స్టేడియంలు ఏర్పాటు చేస్తామన్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు. It is necesssary to have sports stadiums in the rural belts. ఎందుకంటే మా నియోజకవర్గం చూసినట్లయితే చాలా వరకు ఖోఖో కానీ, రెజ్లింగ్ గానీ చూస్తే మీరు ఆశ్చర్యపోతారు. మాదగ్గర అమ్మాయిలు ఎక్కువ ఉన్నారు కాబట్టి వారి ఎంకరేజ్‌మెంట్ అనేది అవసరం గనుక అది మనం ఇవ్వగలిగితే వారు మన దేశానికి పేరు తేగల్గుతారు. అదే విధంగా ఇంటర్నేషనల్ లెవల్‌లో పార్టిసిపేట్ చేయగల్గుతారు.

మా నారాయణపేట నియోజకవర్గానికి సంబంధించి రెజ్లింగ్ గురించి చెప్పాలంటే 100 మందికిపైగా అమ్మాయిలు రెజ్లింగ్‌లో ఉన్నారు, అబ్బాయిలు కూడా ఉన్నారు కాని తక్కువ సంఖ్యలో ఉన్నారు. నేను కొత్తగా పాలిటిక్స్‌లోకి వచ్చాను. నేను

ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు నాకు ఒక అమ్మాయి కలిసింది, ఆ అమ్మాయి పేరు రజిత, ఆ అమ్మాయి నేను నేషనల్ మెడల్ విన్నర్‌ను అని చెప్పడం జరిగింది. ఆ నేషనల్ మెడల్ రావడానికి కారణం మీ మామగారని చెప్పారు. మాకు డబ్బులు లేనప్పుడు కూడా మీ మామ గారు మాకు సహాయం చేసి నన్ను ఫ్లైట్‌లో పంపించి నాకు మెడల్ తీసుకొని రమ్మని చెప్పారు. నేను మీమామ గారు చెప్పినట్లు మెడల్ తీసుకొని వచ్చాను కానీ ఇప్పుడు మా తల్లిదండ్రులు నన్ను ఆడనివ్వడం లేదు అని చెప్పడం జరిగింది. నేను వెంటనే ఆ తల్లిదండ్రులను పిలిపించి వారితో ఈ అమ్మాయికి ఏ అవసరం ఉన్నా నేను అండగా ఉంటాను, మీరు మీ అమ్మాయిని ఆడిపించండి అని చెప్పాను. ఒక క్రీడాకారిణిగా నేను ఇంకో క్రీడాకారిణికి ఎంకరేజ్ చేయడమనేది బేసిక్ థింగ్. ఆ స్పిరిట్ అనేది రూరల్ ఏరియాలోని అమ్మాయిలలో ఎక్కువగా ఉంది. స్పోర్ట్స్‌లో ఆడాలనే ఎంకరేజ్‌మెంట్, ఎఫర్ట్ పెడితే మాత్రం తప్పకుండా మనం రూరల్ ఏరియాల నుండి గొప్ప క్రీడాకారులను తయారు చేయవచ్చు. అదేవిధంగా ఈ ప్రభుత్వం అన్నింటికంటే ఎక్కువగా నిధులు స్పోర్ట్స్‌కు కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు.

మన గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఇప్పుడు It is determined to conduct Annual Sports Competititions, that is going to be benefited for the sports people and encourage them.

ఇదే విధంగా ముందుకు వెళ్లాలని కోరుకుంటూ, దానితో పాటు మనం స్పోర్ట్స్ గురించి మాట్లాడుతున్నాము మరి కోచెస్ గురించి కూడా మాట్లాడితే మన దగ్గర కోచెస్ డెఫిషియన్సీ చాలా ఉంది. కోచెస్ లేకమన దగ్గర చాలా ఇబ్బంది పడుతున్నారు. వీలైనంత వరకు మనం కోచెస్‌ను రిక్రూట్ చేయగలిగితే చాలా బాగుంటుంది. మన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణలో ఉంది ఇందులో స్టాఫ్, కోచెస్‌కు సంబంధించి 2004 నుండి 2014 వరకు రిక్రూట్ అయిన వారే ఉన్నారు తప్ప దాని తరువాత రిక్రూట్‌మెంట్ అనేది జరుగలేదు. తప్పకుండా దీని పైన కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఏ విధంగా అయితే మన ముఖ్యమంత్రిగారు స్పోర్ట్స్‌ని ఎంకరేజ్‌మెంట్ చేస్తున్నారో దాన్ని ఇలానే ఇక్కడ ఉన్న ప్రతి శాసనసభ్యులం ఈ పార్టీ కాదు, ఆ పార్టీ అని లేకుండా ప్రతి ఒక్కరం పిల్లల కోసం ఎంకరేజ్ చేస్తూ ముందుకు పోవాలని కోరుతున్నాను. ఇంకొక విషయం మొన్న మనుబకర్ రెండు పతకాలు సాధించినందుకు అతనికి ఈ సభ ద్వారా అభినందనలు తెలియజేస్తున్నాను. అదే విధంగా మన ముఖ్యమంత్రిగారు వారికి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వడం జరిగింది. నికత్‌జరీన్‌కు రెండు కోట్ల రూపాయలను ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ఇవ్వడం వల్ల క్రీడాకారులు సంతోషపడి ఇంకా ఎంకరేజ్ అవుతారని నేను నమ్ముకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

3.30 సా. **శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి** (పాలకుర్తి):- ధన్యవాదాలు అధ్యక్షా, మొదటగా మీకు మరియు నన్ను గెలిపించి శాసనసభకు పంపించిన మా పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు. గత తొమ్మిది సంవత్సరాల నుండి విద్యారంగం ఎంతో దారుణంగా తయారయింది. పల్లెబాటలో భాగంగా నా నియోజకవర్గాల్లోని పాఠశాలలను చూస్తుంటే ఎంతో బాధ వేస్తుంది. ఎందుకంటే చాలా పాఠశాలల్లో విద్యార్థులు కింద కూర్చొని చదువుకుంటున్న పరిస్థితులను నేను గమనించడం జరిగింది. కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవు అధ్యక్షా. టాయిలెట్స్ అయితే వాటిని పిల్లలు ఎలా ఉపయోగిస్తున్నారు అని వాటిని చూస్తున్నప్పుడు చాలా బాధ వేస్తుంటుంది. కొన్నిచోట్ల అసలు టాయిలెట్సే లేవు. ఉన్నచోట మెయింటనెన్స్ లేదు. మరికొన్ని చోట్ల అనేకమైన మరమ్మత్తులతో కూడి ఉన్నాయి. గత పది సంవత్సరాల్లో వాటిని పట్టించుకున్న నాథుడే లేడు. ఇవే కాకుండా సిబ్బంది సమస్యలు కూడా చాలా ఉన్నాయి. ఇలా గత సంవత్సరాల్లో విద్యను అంత వెనుకబాటు తనానికి ఎందుకు తీసుకువెళ్లారో

అర్థం కావడం లేదు. వేర్లు మంచిగా ఉంటే, చెట్లు మంచిగా ఉంటాయి. అసలు ఆ వేర్లేమంచిగా లేనప్పుడు పిల్లల భవిష్యత్తు ఎలాగుంటుందో అర్థం చేసుకోవచ్చు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలు ఎంతో మంచిగా ఉంటుండేవి. ఇప్పుడు ఆ ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించాలంటే ఎంత లేని వారు కూడా ఒకసారి ఆలోచించుకుంటున్నారు. అంటేవారికి ఆర్థికంగా ఎంత భారమైనా గానీ ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు. ఎందుకంటే, ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి వసతులు లేవు కాబట్టి. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక విద్యారంగం క్రమంగా మెరుగుపడుతోంది. అలాగే నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. అందుకు ఎంతో సంతోషిస్తున్నాను. అందులో సామాన్యుల పిల్లలు కూడా అంతర్జాతీయ పాఠశాలల్లో చదువుకుంటున్నారనే విధంగా పిల్లలు విద్యను అభ్యసిస్తారు. అలానైనా విద్యారంగం కొద్దిగా బాగుపడుతుందని ఆశిస్తున్నాను. టాయ్‌లెట్స్ అనేది చాలా పెద్ద సమస్య. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని పనిని మన ప్రభుత్వం చేసి చూపిస్తుందనే నమ్మకం నాకు ఉంది.

బడ్జెట్‌లో ఈ సంవత్సరం ప్రాథమిక విద్యకు రూ.17,931కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,859కోట్లు, సాంకేతిక విద్యకు రూ.490కోట్లుగా మొత్తంగా దాదాపు రూ.21,000కోట్లుగా కేటాయించడం జరిగింది. దీనిని బట్టి, మన ప్రభుత్వం ఈ శాఖకు ఎంత ప్రాధాన్యతనిస్తుందో తెలుస్తుంది. ఎందుకంటే, మన దగ్గర ఆస్తి ఉన్నా, లేకున్నా ఆ విద్యే మనకు ఆస్తిగా మన ప్రభుత్వం పరిగణిస్తుంది కాబట్టి, ఈ విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగింది.

పాలకుర్తి నియోజకవర్గంలో దేవాదుల ప్రాజెక్టు కింద ప్యాకేజి-6 అని ఉంటుంది. మిగతా ప్యాకేజీలు అన్ని పూర్తి చేసినప్పటికీ మా ప్యాకేజి-6 మాత్రం పది సంవత్సరాలుగా నిర్లక్ష్యానికిగురైంది. ఈ ప్యాకేజీ కింద దాదాపు 78వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. దీనికింద దాదాపు 30, 35శాతం పనులు కూడా పూర్తి చేయలేదు. గత ప్రభుత్వానికి రైతులంటే అంత చిన్న చూపు. రైతును రాజు చేసే ప్రభుత్వం మన ప్రభుత్వం కాబట్టి, మన ప్రభుత్వంలో ఈ ప్యాకేజి-6 పనులు పూర్తి చేయాలని కోరుతున్నాను. గత ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు కనిపించేట్లుగా ఉండేందుకు పాత కాంట్రాక్టర్‌ను రద్దు చేసి, కొత్త కాంట్రాక్టర్‌ను పిలిపించి ఎన్నో తప్పులతో ఎస్టిమేట్ వేయించి 30, 35శాతం పనులు పూర్తి చేయడం జరిగింది. అప్పుడు జిఎస్‌టి 12శాతం మాత్రమే ఉండేది. ప్రస్తుతం అది 18శాతానికి చేరింది. కాబట్టి, పాత ఎస్టిమేట్స్‌ని సవరించి కొత్త ఎస్టిమేట్స్‌తో పనులను పునః ప్రారంభించాలని మీద్వారా సాగునీటి శాఖా మాత్యులను కోరుతున్నాను.

అలాగే నా నియోజకవర్గంలోని సాగునీటి కాలువల్లో చాలా చెట్లు మొలిచాయి. అధికారులెవ్వరూ వాటిని తొలగించలేదు. గత ప్రభుత్వం వాటిని తొలగించకపోగా, ఎందుకు తొలగించలేదని ఇప్పుడు వారే మన ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. అందుకు నవ్వాలో, ఏడువాలో తెలియడం లేదు. అలాంటి పరిస్థితుల్లో దాదాపు 30 కిలోమీటర్ల మేర మా స్వంత డబ్బులతో ఆ కాలువలను తవ్వించడం జరిగింది. ఇలాంటి ఇబ్బందులు లేకుండా నా నియోజకవర్గంలోని కాలువలన్నింటికీ లైనింగ్ చేయాలని కోరుతున్నాను.

అలాగే, గతంలో పూర్తిస్థాయిలో ఋణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే, ఇప్పుడు చేయబోయేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఇక్కడున్న శాసనసభ్యులం అందరం కూడా ఎంతో నమ్మకంతో చెప్పడం జరిగింది. అది మాటలకే పరిమితం కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం అన్న విధంగా తప్పకుండా చేసి చూపిస్తుందని ఈరోజు మనం రుజువు చేయడం జరిగింది. ఈ అంశం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకి మరియు రైతులకు గర్వించదగిన విషయం. గౌరవ వ్యవసాయ శాఖామాత్యులకు, ఉప ముఖ్యమంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి నా నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ, సభాపతి గారికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి (దుబ్బాక):- ఈరోజు పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ పద్దుల మీద

మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు. గత ప్రభుత్వంలో 2014 నుండి తెలంగాణ రాకముందు, వచ్చిన తరువాత గ్రామీణ వ్యవస్థ మీద అప్పటి మా నాయకుడు అప్పటి ముఖ్యమంత్రి గారు దేశంలోని 28 రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి గ్రామాలను ఎలా చేశారో తెలియజేస్తాను. ఒకప్పుడు గ్రామాలకు వెళితే పాత గోడలు, నిజాం కాలం నాడు త్రవ్వినటువంటి బావులు, మట్టి రోడ్లు. ఇలా వివిధ బాధలతో రక, రకాలుగా ఇబ్బందులు పడేవారు. కేరళ లాంటి రాష్ట్రం మూడు దశాబ్దాలు కష్టపడి ఒక స్థాయికి వస్తే, మన దగ్గర ఏ గ్రామాల్లోకి పోయినా మురికి గుంతలు, గ్రామాల్లో ఉన్నటువంటి పశువుల కొట్టాలు, గొర్లకొట్టాల్లో చాలా ఇబ్బందుల్లో ఉన్నటువంటి పరిస్థితుల నుండి కేరళ లాంటి స్థాయిల్లో కేవలం మూడు సంవత్సరాల్లో అభివృద్ధి చేపించిన ఘనత అప్పటి మా నాయకుడు కెసిఆర్ గారిది. ఇది జగమెరిగిన సత్యం. గతంలో ఉన్నటువంటి గ్రామీణ రోడ్లు గానీ, చెత్తా చెదారం గానీ, రకరకాలుగా ఉండేది. కానీ, మా ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి బంగారు పళ్లెంలో పెట్టి వారికి అప్పగించడం జరిగింది.

(అధికార సభ్యుల నుండి అంతరాయం)

ఇది వాస్తవం అధ్యక్షా, ఇది మీకు కూడా తెలుసు. మనందరం కూడా గ్రామాల్లోనుండే వచ్చాం. వాళ్లు పక్క రాష్ట్రాల్లోకి వెళ్లి చూడలేదు. మన పక్కకు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా ఉన్నది. ఆయా రాష్ట్రాల్లోని గ్రామాలు ఎలా ఉన్నాయి? మన రాష్ట్రంలోని గ్రామాలు ఎలా ఉన్నాయనేది ఒకసారి పరిశీలించాలని కోరుతున్నాను. 2014 కంటే ముందు మన గ్రామీణ వ్యవస్థ ఏవిధంగా ఉండేది, ఇప్పుడు ఏవిధంగా ఉన్నది గమనించాలని కోరుతున్నాను. వారు ఎన్నికలప్పుడు వాగ్దానాలు చేశారు చాలా సంతోషం.

(సిద్ధిపేట ఒకటే కాదు, మిగతా ప్రాంతాలు కూడా చూడాలి అని పాలక పక్ష సభ్యులు వ్యాఖ్యానించారు)

సిద్ధిపేట ఒకటే కాదు అధ్యక్షా, సిద్ధిపేటను, సిరిసిల్లను గజ్వేల్‌ను బద్నాం చేశారు నిధులు పోతున్నాయని. అధ్యక్షా, ఈరోజు నిధులు ఎక్కడికి పోతున్నాయి. కొడంగల్‌కి వెళ్లడం లేదా? మధిరకు వెళ్లడం లేదా, ఖమ్మంకు వెళ్లడం లేదా నల్గొండకు వెళ్లడం లేదా? వేల కోట్ల రూపాయలు తీసుకొని పోయి వారి, వారి నియోజకవర్గాల్లో ఖర్చు పెట్టుకుంటున్నారు కదా అధ్యక్షా. మరి మేము చేసిన పనినే, వారు కూడా చేస్తున్నారు కదా. వారికి అడిగే హక్కు గానీ, అధికారం గానీ లేదు అధ్యక్షా. ఖచ్చితంగా వారు కూడ అదే పని చేస్తున్నారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీకి 64 నియోజకవర్గాలే తెలుసు, మొత్తం 119 నియోజకవర్గాలు ఉంటాయనే విషయమే మరచిపోయారని నేను తెలియజేస్తున్నాను. 119 నియోజకవర్గాలకు ఉన్న నిధులను ఈరోజు ఐదారు నియోజకవర్గాలకే తీసుకుపోతున్నారు కదా అధ్యక్షా.

3.40 సా. అధ్యక్షా, మేము 2014 నుండి 2023 వరకు ప్రతి సంవత్సరం కూడా రూ.2 వేల కోట్లో, రూ.3 వేల కోట్లో, రూ.4 వేల కోట్లో పెంచుకుంటూ, పెంచుకుంటూ వచ్చాం. కానీ, ఇప్పుడు మీరు చేసిందేమిటి? 1600 కోట్ల రూపాయల లో-బడ్జెట్‌ను మీరు ఈరోజు పంచాయతీరాజ్‌కు ఇచ్చారు. మరి మీరంతా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చినవాళ్ళే. ప్రతి సంవత్సరం బడ్జెట్‌ను పెంచుకుంటూ పోవాలిగానీ, తగ్గించుకుంటూ రావడమేమిటి? చరిత్రలో, మా ప్రభుత్వంలో ఎప్పుడైనా, ఏ సంవత్సరమైనా బడ్జెట్‌ను పెంచుకుంటూ పోయామే తప్ప, తగ్గియ్యలేదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అభ్యంతరాలు)

మీరు సి.ఆర్.ఆర్. రోడ్లకు రూ.720 కోట్లు కేటాయించారు. కానీ, కాంట్రాక్టర్లకు చెల్లించవలసిన పాత బకాయిలే రూ.1100కోట్లు ఉన్నాయి. మీరు రూ.720 కోట్లే రోడ్లకు కేటాయిస్తే, పాత బకాయిలు రూ.1100కోట్లు యాడకెళ్లి పోతాయి? కనీసం మీకు తెలవాలి కదా! మీరు రూ.720 కోట్లే రోడ్లకు కేటాయిస్తే, కాంట్రాక్టర్లకు పాత

డబ్బులియ్యగలుగుతారా? భవిష్యత్తులో పనులెలా చేస్తారు? ఇయాల ఏ గ్రామానికి పోయినా, ఆ పల్లెలు ఏడుస్తున్నాయి. ఏ ఊరికి పోయినా కుక్కల బెడద, పిచ్చిమొక్కలు, గడ్డికి మందు కొట్టడానికి గడ్డిమందు లేదు, పందులు... పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. గ్రామ సర్పంచులకు పేమెంట్లు లేవు. కార్యదర్శులు వాళ్ళ జేబుల్లో డబ్బులు ఖర్చుపెడుతూ పనులు చేస్తున్రు. ఒక్క నయా పైసా రాలేదు. నేను ఎమ్మెల్యే అయ్యి ఇయ్యాల్టికి 8 నెలలు. ఈరోజుకీ ప్రభుత్వం నుంచి ఏ చిన్న రూపాయి కూడా రాలేదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అభ్యంతరాలు)

నేను రెండుసార్లు ఎం.పీ.గా పనిచేశాను. అప్పుడిచ్చిన నిధులతో నేను అన్ని గ్రామాలు తిరిగాను. గ్రామాల సమస్యలు మాకు తెలుసు. మేం ప్రతి గ్రామం తిరిగినాం. కానీ, ఈ 8 మాసాల నుంచి, ఒక్క కొబ్బరి కాయ కొట్టింది లేదు, ఒక్క పలక పెట్టింది లేదు. మేము గతంలో సీఆర్ఆర్ రోడ్లు గానీ, నియోజకవర్గ అభివృద్ధి నిధులు గానీ... ఇచ్చినయే ఇయాల క్యాన్సిల్ చేసిన్రు.

(గౌరవ ప్యానెల్ స్పీకర్, శ్రీ కౌసర్ మొహియుద్దీన్‌గారు సభాపతి స్థానంలో ఆసీనులైనారు)

సీఆర్ఆర్ రోడ్ల కింద, పీఎంజీఎస్‌వై కింద దాదాపు రూ.70 కోట్లు, రూ.80 కోట్లు వరకు ఇచ్చినయి ఇయాల మీ ప్రభుత్వం వచ్చినంక క్యాన్సిల్ చేసిన్రు. ఇయాల వీళ్ళ ప్రభుత్వం వచ్చినంక టెండర్లు వేసెటందుకు కూడా భయపడుతుండ్రు. డబ్బులిస్తలేరు. మధ్యల్నే గుంజకపోయిన్రు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అభ్యంతరాలు)

అరే, మీరు కూడా ఇస్తే కదా! గతంలో 2014 కంటే ముందున్న కాంగ్రెస్ వాళ్ళు చేసిన వాటికి మేము డబ్బులిచ్చినం. ఉమ్మడి రాష్ట్రంలో చేసిన వాటికి కూడా మేమిచ్చినం. కనీసం మీరెప్పుడిస్తరో చెప్పండి మరి. మీరు రాహుల్‌గాంధీని తెచ్చి, ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన్రు కదా! ఏం మాట్లాడిచ్చిన్రు? గ్రామీణ వ్యవస్థ మీద బ్రహ్మాండంగా వాగ్దానాలు చేసిచ్చిన్రు. ఖాళీ ఎలక్షన్ల కోసం.... అసెంబ్లీ అప్పుడొకసారి, పార్లమెంటప్పుడు ఒకసారి. రూ.4 వేల పింఛను ఇస్తమన్నరు కదా! ఏమైంది? సీసీ రోడ్లకు పైసలిస్తలేరు కదా! సీసీ రోడ్లు చేసిన కాంట్రాక్టర్లకు, గ్రామ పంచాయతీలకు కూడా ఇస్తలేరు కదా! కనీసం, గ్రామ పంచాయతీలు కాదు కదా, 'మన ఊరు మన బడి' కింద కాంపౌండ్ వాల్ కట్టిన దానిక్కూడా ఈరోజు డబ్బులు రాలేదు. ఒక్క పైసా కూడా కాంట్రాక్టర్లకు ఇస్తలేదు. పంచాయతీ సెక్రటరీలను పర్మనెంట్ చేస్తమన్నారు. రూ.4500లు వికలాంగులకిచ్చే పింఛనును రూ.6000లు చేస్తమన్నారు. మేము గ్రామాల్లోకెళ్తే అధ్యక్షా, ప్రజలు మా కారు చుట్టూ చుడుతుండ్రు. గ్రామాల్లో మహిళలు ఇంతకు ముందు ఇళ్ళలోకెళ్లే రాకపోదురు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అభ్యంతరాలు)

మా పింఛన్లు రూ.4000లు ఎక్కడికి పాయె అని అడుగుతుండ్రు. రూ.4000లు దేవుడెరుగు, కనీసం రూ.2000లు కూడా గతిలేవు కదా! మహిళలకు రూ.2500లు అన్నరు కదా! కనీసం ఇప్పటివరకు రూ.20 వేలు వచ్చుండేవి కదా!

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- వన్ మినిట్..., మంత్రిగారు మాట్లాడతారు. మంత్రిగారూ...

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ప్రభాకర్ రెడ్డిగారికి పార్లమెంటులో గొప్ప అనుభవముంది. వారు చాలా ఆవేశంతో చెప్తున్నారు. తప్పకుండా మేము గౌరవిస్తాం. కానీ, Sir, I want to set the record. వారి ప్రభుత్వ హయాంలో సర్పంచులకు బిల్లులు రాక..., ప్రతి ఒక్కరు రూ.3 లక్షలు, రూ.5 లక్షలు, రూ.10 లక్షలు, రూ.15 లక్షలు, రూ.20 లక్షలు, రూ.50 లక్షలు అప్పులు చేసి, ఆఖరికి కొంతమంది ఆత్మహత్యదాకా కూడా దారి తీసిన్రు. ఈరోజు మేము అవన్నింటినీ కూడా సవరణ చేయడానికి.. గవర్నమెంట్ అంటే... మీరు చేసిన పాపం కూడా మేము మోయాల్సివస్తోంది. మోస్తాం. కానీ, ప్రభాకర్ రెడ్డిగారికి పార్లమెంటులో ఉన్న అనుభవం గురించి, ఈరోజు మేము చెప్తున్నాం. ఈరోజు వారు

ప్రతి సందర్భంలో కూడా బిల్లులియ్యలేదు, బిల్లులియ్యలే దంటున్నారు.

అధ్యక్షా, ప్రతి ఒక్క అంశంలో, అన్ని డిపార్ట్‌మెంట్లకు సంబంధించి, ఆఖరికి అక్కడ కట్టిన సెక్రటేరియట్ లోపలున్న కమ్యూనికేషన్‌కు సంబంధించిన నెట్‌వర్కింగ్‌కు కూడా..., దేనికీ కూడా డబ్బులియ్యకుండా వదిలిపెట్టి పోయారు. మేమెక్కడికీ పోతలేం. మేము కట్టే కార్యక్రమం చేస్తాం. ఒక విధానం తీసు కోవాల్సిన అవసరముంటుంది. ఈరోజు ప్రభాకర్ రెడ్డిగారిని సూచనలు, సలహాలివ్వండని మేము కోరుతున్నాం. ఇప్పటికి 7 నెలలు కావస్తోంది. ఒకటి తరువాత మరొకటి, బిల్లుల న్నింటినీ కూడా మీరు చేసిన పుణ్యానికి సంబంధించి, ఒకటి తరువాతొకటి, అందరికీ కూడా ధైర్యం చెప్పేవిధంగా బిల్లులు అన్నింటినీ పూర్తిస్థాయిలో ఇచ్చే కార్యక్రమం చేస్తాం. ఆందో ళన పడవద్దు. సక్రమంగా ఉన్నవి, సరియైన విధానంలో చేసి నవి అన్నీ ఇచ్చే కార్యక్రమం చేస్తాం. ఈరోజు గ్రామీణ వ్యవ స్థకు సంబంధించి గానీ, పట్టణ వ్యవస్థకు సంబంధించిన అంశాల విషయంలో గానీ, ఆ ప్రాంతాల్లో ఉంటున్న ప్రజ లందరికి సంబంధించిన.... ఇందాకవారు మాట్లాడుతూ మేని ఫెస్టోలో పెట్టారు, అది పెట్టారు, ఇది పెట్టారని చెప్పారు. మా మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశంపై ఒకటి తరువాత మరొకటి చేస్తాం.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

ఇవాళే చెప్పారు. రైతు రుణమాఫీ రెండవ దఫా కార్యక్రమం ఈరోజు మా వ్యవసాయ శాఖామంత్రి గారు, ముఖ్యమంత్రి గారు..., మిమ్మల్నందరినీ కూడా పిలవడం జరిగింది. మా మేనిఫెస్టోలో ప్రతి అంశాన్ని ఒకటి తరువాత ఒకటి అమలు చేసే ప్రయత్నంలో ఉన్నాం. తప్పకుండా ఇవి కూడా అమలు చేస్తాం. మీరిచ్చిన సలహా, సూచనలు కూడా మేము పాజిటి వ్‌గా తీసుకొని ముందుకెళ్ళే కార్యక్రమం చేస్తామని ప్రభాకర్ రెడ్డి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ:- అధ్యక్షా, నేను సంబంధిత మంత్రిని. పింఛన్లు ఈయడం లేదని పదే పదే చెప్తున్నారు. నేను ఒక్కటే తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రతి నెలా, కొద్దిగా మంత్ ఎండింగ్ వరకైనా మేము ఇచ్చుకుంటూ వచ్చాం. మీరియ్యక పోవడం మూలంగా..., 2020లో మీరు జూలై నెలలో ఇవ్వా ల్సిన పింఛన్లను ఆగస్టు నెలలో ఇచ్చారు. ఆ నెల కంటిన్యూ అవుతూవచ్చింది.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

అంటే, వీళ్ళు అసత్యాలను కూడా ఎంత అద్భుతంగా ఆవిష్క రిస్తారంటే, మేము వాళ్ళని చూసి నేర్చుకోవాలి. వాస్తవానికి మాకు ఉన్నదున్నట్లు కూడా చెప్పొస్తలేదు. నేను రికార్డులు పెడతా. అప్పుడున్న అధికారులే కదా. మేమేమీ కొత్తగా తెచ్చిన అధికా రులు కాదు కదా! ఎందుకు పదే పదే మేము ఈయడం లేదని

అంటున్నారు? మేము ఏ నెలైనా ఇయ్యకుండా తప్పించినమా? మేము వచ్చినకాడ్నుంచి ప్రతి నెలా, కొద్దిగా వెనకా ముందూ అయినా ఇస్తున్నాము. కానీ, నెలను మొత్తం మిస్ చేసి, మీ లెక్క ఒక నెల, రెండు నెలలు ఎగ్గొట్టలేదు. మీరు ఎగ్గొట్టిన్రు అని చెప్పడానికి నా దగ్గర ఆధారాలున్నాయి. మేము ఎగ్గొట్టిన మని చెప్పడానికి మీ దగ్గర ఏమైనా ఆధారాలున్నాయా? గ్రామ పంచాయతీలకు కూడా రూ.378.88 కోట్లు రిలీజ్ చేశాం. Multi-purpose workers కోసం కావచ్చు, లేదా, sanitation కోసం కావచ్చు. ఇంకా కొన్ని పెండింగ్ ఉన్నాయి. మీరు పోయేటప్పుడే దాదాపుగా రూ.1500 కోట్లు పెండింగ్ పెట్టారు. సర్పంచుల బిల్లులు పెండింగులుంచారు, ఆత్మహ త్యలు చేసుకున్నరు. ఇప్పుడు వాస్తవానికి గ్రామాలలో ఎన్ని కలు జరగలేదు కాబట్టి, సర్పంచెస్ లేరు కాబట్టి, ప్రజాప్రతిని ధులుండేటప్పుడు కనబడేటువంటి హడావిడి ఈరోజు కనబ డడం లేదు. కాబట్టి, మీ అందరికీ ఈ సభద్వారా అప్పీల్ చేస్తున్నాం. ఆగస్టు 5 నుండి 13వ తారీఖు వరకు మేము 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని చేపట్టబోతున్నాం. దయచేసి, అందరూ పాల్గొని, మన ఊర్లను మంచి స్వచ్ఛ దనంతోటి, పచ్చదనంతోటి నిలబెట్టడానికి ముందుకు రండి. తప్పకుండా మా గవర్నమెంట్ పెండిగున్నవన్నీ ఇస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి:- .. మీరు అభయహస్తంలో ఏదైతే ప్రవేశపెట్టారో, రాహుల్ గాంధీని తెచ్చి, హైదరాబాద్ నడి బొడ్డున నిలబెట్టి, ఆయనతోటి కూడా అబద్ధాలాడించారు. ఇది ఎంతవరకు సమంజసం?

(ట్రెజరీ బెంచెస్ నుండి అభ్యంతరాలు)

అధ్యక్షా, ఏముున్నది? (బెల్)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- ప్లీజ్... కంప్లీట్ కరియే సాబ్.

శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి:- అధ్యక్షా, మాజీ సర్పంచులకు, మాజీ ఎంపీటీసీలకు, మాజీ జడ్పీటీసీ సభ్యులకు, గౌరవ పింఛన్‌ను అందిస్తామన్నారు. సర్పంచులకు, ఎంపీటీసీలకు, జడ్పీటీసీ సభ్యులకు మీరు శాలరీలే ఇస్తలేరు, మరి గౌరవ పింఛన్‌ను ఎంత వరకు ఇస్తారు? ఇది మీరు పెట్టిన మేనిఫెస్టోనే. మరి ఇస్తరా? ఈయరా? ఇస్తే సంతోషం, మాక్కూడా. మరి ఇస్తారా, ఈయరా కూడా చెప్పాలి. చివరికి గ్రామ పంచాయతీల్లో ఎన్నుకోబడ్డ వార్డుమెంబర్లకు కూడా పింఛన్ ఇస్తామన్నరు. మరి ఆ పింఛనిస్తరా? ఏదైతే మీరు చెప్పారో, మేము దానిగురించే మాట్లాడుతున్నాం. మరి వికలాంగులకు మేము రూ.4500ల పింఛన్‌ను ఇస్తూవచ్చాం. దేశంలో ఏ రాష్ట్రములో, ఏ ముఖ్యమంత్రి కూడా వికలాంగులకు రూ.4500ల పింఛన్ ఎక్కడా ఇవ్వడం లేదు.

3.50 సా. అప్పటి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రూ.4500/- పింఛన్ ఇచ్చారు. మీరివాళ రూ.6000/- ఇస్తామన్నారు. ఇవి మీరు చేసిన వాగ్దానాలే కదా అధ్యక్షా? కానప్పుడు కాదని చెప్పండి. ఈరోజు ఋణ మాఫీ అన్నారు, చేశారు సంతోషం. మరి రైతు బంధు కూడా చేయాలి కదా అధ్యక్షా? కొత్తగా ఏమి చెప్పడం లేదు. గ్రామీణ ప్రాంతాలల్లో ఈరోజు ఎన్నో రకాల ఇబ్బందులున్నాయి. శానిటేషన్‌కు సంబంధించిన డబ్బులు లేక నానా ఇబ్బందుల పాలవుతున్నారు. దానిని తొందరలోనే పరిగణనలోకి తీసుకోండి. ఊర్లల్లో ఊరకుక్కలు ఎక్కువైపోయినాయి. అవి చిన్న పిల్లలను కూడా కరుస్తున్నాయి. (బెల్)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- పంద్రా మినిట్స్ హోగయా సాబ్...

శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి:- ఇక్కడ గ్రామీణ ప్రాంతాల నుండే ఎమ్మెల్యేలుగా గెలిచి వచ్చినవారున్నారు. రూ.1,600 కోట్లు ఏదైతే బడ్జెట్‌లో తగ్గించారో అదెంతవరకు సాధ్యమవుతుంది? ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా దాని మీద అభ్యంతరం తెలుపడం లేదు అధ్యక్షా. మేము పది సంవత్సరాల నుంచి ప్రతి బడ్జెట్‌లో కూడా ఆర్థిక సంవత్సరంలో ఒకొక్కటిగా రూ.1000, 2000, 3000 కోట్ల రూపాయలు పెంచుకుంటూ వస్తే, ఇవాళ బడ్జెట్‌లో తగ్గించుకుంటూ వచ్చారు. మరి ఏ గ్రామం పోయినా ఈరోజు ప్రజలు భయపడుతున్నారు, ఇంత బాగా గ్రామాలను మనం అభివృద్ధి చేసుకున్నాం, అన్ని గ్రామ పంచాయతీలు కూడా ఇవాళ ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఆదర్శ గ్రామ పంచాయతీలని కూడా ఎన్నో అవార్డులు వచ్చినాయి. ఢిల్లీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రశంసల జల్లులు కురిపించింది ఈరోజు. గ్రామీణ ప్రాంతాలల్లో అభివృద్ధి కోసం ఎన్నో అవార్డులు, రివార్డులు వచ్చినాయి. నీతి ఆయోగ్‌లో కూడా... తెలంగాణ రాష్ట్రంలో చేసిన పథకం ఇంటింటికీ నల్లాలు ఇచ్చే కార్యక్రమమైన 'హర్ ఘర్ జల్', మా కేసీఆర్‌గారు చేసిన పథకాన్ని కాపీ కొట్టి, కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలో 'హర్ ఘర్ జల్' అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఇంత మంచి కార్యక్రమాన్ని మేమిస్తే, ఇవాళ మీ మ్యానిఫెస్టోలో అన్ని గ్రామాలకు ఇప్పటివరకు మంచినీరు సౌకర్యాలు బాగానే ఉన్నాయి అని ఒక దానిలో చెబుతారు, బడ్జెటులోనేమో కేసీఆర్‌గారు ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ utterly flop అయిందని మళ్ళీ చెబుతారు. అంటే, రెండు రకాలుగా మీరే మాట్లాడుతారు. కేంద్రంలో నేమో భగీరథకు మాకు అవార్డులు వస్తాయి, ఇవన్నీ కూడా దేని కోసం చేస్తున్నారు? పబ్లిసిటీ కోసమా? లేకుంటే గత ప్రభుత్వంలో చేసిన వారిని తప్పు పట్టడం కోసమా అనేది ప్రజలందరూ గమనిస్తున్నారు. ఖచ్చితంగా ఈరోజు ఎలక్షన్ కోసం ఏదైతే మ్యానిఫెస్టో పెట్టారో, అసెంబ్లీలో ఏదైతే రోజు మాట్లాడుతున్నారో ఇవన్నీ కూడా ప్రజలు గమనిస్తున్నారు. దయచేసి ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతాలల్లో సర్పంచులు, ఎం.పి.టి.సి.లు లేరు, వారి

కాలపరిమితి ముగిసింది కాబట్టి మళ్ళీ ఎన్నికలు వచ్చే లోపు అన్ని గ్రామ పంచాయతీలకు పాత బకాయిలు చెల్లించి, జేబుల్లో నుంచి అప్పులు చేసి ఖర్చు పెట్టుకున్న సర్పంచులు, ఇప్పటికే 8 మాసాలవుతోంది, వారు ఇబ్బందుల్లో ఉన్నారు, ఖచ్చితంగా అన్ని గ్రామ పంచాయతీలకు మీరిప్పటివరకూ ఇస్తామన్న కంపౌండ్ వాల్స్, సిసి రోడ్లు, అంగన్‌వాడీ స్కూల్స్ గానీ, ఇతరత్రా మీద పెండింగ్ ఉన్న బిల్స్, వాటిని తక్షణం రిలీజ్ చేయాలని చెప్పి నేను కోరుతున్నాను. సఫాయి కర్మచారులకు కూడా వేతనాలు సరిగా అందడంలేదని వారంటున్నారు. కరోనా టైంలో కూడా మేము సఫాయి కర్మచారులను సన్మానం చేసుకున్నాం. వారిని కూడా గౌరవించవలసిన బాధ్యత ఉంది అధ్యక్షా.(బెల్)

(మైక్ కట్‌చేయబడింది)

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి (నిర్మల్):- ఈరోజు డిమాండ్స్‌లో భాగంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు వ్యవసాయనికి సంబంధించి పంట ఋణాలు మాఫీ చేయడం, కౌలు రైతులకు పెట్టుబడి సాయంగా ఎకరానికి రూ.15,000/- ఇచ్చే రైతు భరోసా, రైతు కూలీలకు ఏటా రూ.12,000/- ఇచ్చే పథకం, వరితోబాటు ఇతర పంటలకు ఇచ్చే రూ.500/- బోనస్, ధాన్యం కొనుగోలులో రైతులకు వచ్చే ఇబ్బందులు, కరువు, అకాల వర్షాల వల్ల జరిగిన నష్టం, ఇన్‌పుట్ సబ్సిడీ అంశంలోనైతేనేమి, అదే మాదిరిగా పంట నష్టపరిహారం అందేలా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో చేరడం, రైతుల ఆత్మహత్యల అంశంలో, ధరణీ అంశం, దయచేసి మీరిచ్చిన హామీలు ఖచ్చితంగా నెరవేర్చే విధంగా ముందుకు వెళ్ళాల్సిందిగా నేనీ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

2014లో బీఆర్ఎస్ సర్కార్ లక్ష రూపాయలలోపు ఋణాలు ఉన్న 35 లక్షల మంది ఋణ మాఫీకోసం రూ.16,144 కోట్లు ఇచ్చింది. 2018లో అదే లక్ష రూపాయలలోపు ఋణ మాఫీకి రూ.19,198 కోట్ల అంచనా కాగా మొత్తం లబ్ధిదార్ల సంఖ్య సుమారు 32 లక్షలు. ఇందులో అందరికీ ఇవ్వకుండా గులాబీ సర్కార్ మోసం చేసింది కాబట్టి గులాబీ సర్కారు ఓడిపోయి అపోజిషన్‌లో కూర్చున్నది. దయచేసి అదే బాటలో మీరు నడవద్దని ఈ ప్రభుత్వాన్ని నేను సూచిస్తున్నాను. పంట ఋణ మాఫీ కోసం 40 వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుందని గాంధీ భవన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఆరోజు చెప్పడం జరిగింది. అదే మాదిరిగా అధికార్లతో సమీక్షించిన సందర్భంగా కసరత్తు జరిగిన తరువాత, 31 వేల కోట్ల రూపాయలుగా వారు అంచనాకు వచ్చారు. ఈరోజు తీరా బడ్జెటులో మాత్రం ఋణ మాఫీ కోసం కేవలం 26 వేల కోట్ల రూపాయలుగానే చూపిస్తున్నారు. అంటే రైతులకు ఋణమాఫీ పూర్తి స్థాయిలో చేయకుండా కొంతవరకు మాత్రమే ఋణమాఫీ చేసే ఉద్దేశ్యమేమైనా ఈ ప్రభుత్వానికి ఉన్నాదా? దయచేసి చెప్పాల్సిందిగా నేను కోరుతున్నాను. ఈరోజు రైతులకు ఋణమాఫీ రివ్యూ మీటింగ్‌లో ముఖ్యమంత్రిగారు చెప్పిన ప్రకారం 70 లక్షల మంది రైతులకు ఋణ ఖాతాలున్నాయని, అంటే వీరందరూ ఎంతో కొంత ఋణ మాఫీ కావాలని కోరారు, కానీ, ప్రభుత్వం కేవలం 44 లక్షల మందికి ఋణమాఫీ చేస్తున్నట్లుగా తెలిసింది. ఇందుకోసం ప్రభుత్వం అత్యంత కఠిన నిబంధనలు అమలు చేసి, అంటే దాదాపు అర్హులైన 26 లక్షల మంది రైతులకు ఋణ మాఫీ జరగకుండా ఒక ఎత్తుగడ చేసినట్లుగా మేము భావిస్తున్నాం.

అంతేకాదు, ఋణాలు మాఫీ కాలేదనే మీడియా కథనాలు వాస్తవాలా అనే అనుమానాలు వస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మం డి.సి.సి.బి. పరిధిలో లక్ష మంది రైతులకు లక్షలోపు ఋణాలు మాఫీ కాలేదని మీడియాలో వచ్చింది. ఉమ్మడి మెదక్ డి.సి.సి.బి. పరిధిలో 23,000 మందికి, ఉమ్మడి పాలమూరు మహబూబ్‌నగర్ జిల్లాలో 31,000 మందికి, ఉమ్మడి నల్గొండలో 38,000 మందికి ఋణ మాఫీ కాలేదని పత్రికల్లో వార్తలొచ్చాయి. ఇందులో వాస్తవమెంత ఉందో దయచేసి వ్యవసాయ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు తక్షణమే స్పష్టత ఇవ్వాల్సిందిగా మేము కోరుతున్నాం. ఏ ప్రతిపాదికన లబ్ధిదారులను ఎంపిక చేశారు? ఏ ప్రతిపాదికన అర్హులైన రైతులను మీరు ఎంపిక చేశారో ఒకసారి సభకు తెలియజేయాల్సిన అవసరముంది.

ఈరోజు రాహుల్ గాంధీగారు వరంగల్ సభలోగానీ, లేక ఖమ్మం సభలో గానీ ఖచ్చితంగా ఋణ మాఫీ చేస్తామని వారు ఒప్పుకున్నారు. మరి రైతులందరు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. మీరిచ్చిన నిబంధనలు తీసి, మీరు చేసినట్లు ఒప్పుకున్నట్లుగా, మ్యానిఫెస్టోలో పెట్టినట్లుగా ఋణ మాఫీ చేయాల్సిందిగా మేము కోరుతున్నాం.

రైతులు కాంగ్రెస్ పార్టీకి భరోసా ఇచ్చారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి భరోసా ఇవ్వవలసిందిగా నేను కోరుతున్నాను. అదే మాదిరిగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరానికి పది వేల రూపాయల చొప్పున ఇచ్చే రైతు బంధు పథకాన్ని మీరు పేరు మార్చి రూ.15,000/– ఇస్తామని చెప్పి మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు రబీ సీజన్‌కి రైతు బంధు పథకంలో ఎలక్షన్ కమిషన్ అప్పుడు అనుమతినిచ్చి, తరువాత కేసీఆర్ సర్కారు ఇచ్చినది తీసుకోండి, దాని తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చేది ఇస్తుందని ఆరోజు ముఖ్యమంత్రిగారు చెప్పారు. మరి అదే మాదిరి అప్పుడు ఇవ్వాల్సిన రైతు బంధు మొన్నటి వరకు మరి ఇచ్చారు, దాని తరువాత ఈ ఏడాది వచ్చే రైతు బంధు ఇంకా రాలేదు. ఈ సీజన్‌లో ఇవ్వాల్సిన రైతు బంధు వెంటనే ఇచ్చి మళ్ళీ డిసెంబరు లోపల మరొక రైతు బంధుకు కూడా వెంటనే నిధులివ్వాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం.

4.00 సా. అధ్యక్షా, రైతు భరోసా నిధులు రుణమాఫీలో ఏమైనా చేరుస్తున్నారా? ఎందుకంటే మీరు ప్రవేశ పెట్టిన బడ్జెట్ చూస్తే అట్లే కనిపిస్తున్నది. రైతుబంధుకు, రైతు భరోసాకు నిధులను వేరు వేరుగా కేటాయించవలసిందిగా కోరుతున్నాను. రైతు భరోసాకు అవసరమున్నటువంటి నిధులను బడ్జెట్‌లో పెట్టినట్టు ఎక్కడా కనిపిస్తలేదు. రైతు భరోసా మార్గదర్శకాలపై అసెంబ్లీ సమావేశాలలో చర్చ పెడతామని గతంలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ చర్చ ఎప్పుడు పెడతారు? మరి ఆ చర్చ విషయంలో ఏ రకమైన నిబంధనలు పెట్టబోతున్నారో ఒకసారి సభకు చెపితే బాగుంటుంది.

గతంలో ఇచ్చినట్లుగా చెట్లకు, పుట్టలకు, గుట్టలకు అని కాదు, వ్యవసాయం చేసే ప్రతి రైతుకీ ఖచ్చితంగా రుణాలు ఇవ్వాలి, నిధులు కేటాయించాలని డిమాండు చేస్తున్నాము. రైతుభరోసా ఎప్పుడు వస్తుందో అని సన్నకారు, చిన్నకారు రైతులు పెట్టుబడి సహాయం కోసం ఎదురుచూస్తున్నారు, వారికి సమయానికి ఇవ్వవలసినటువంటి రైతుభరోసా ఖచ్చితంగా అందించాలని కోరుతున్నాను అధ్యక్షా.

ఈరోజు కౌలు రైతుల పరిస్థితి కూడా దీనంగా ఉన్నది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కౌలు రైతులకు రైతుబంధు పథకాన్ని వర్తింపచేయలేదు. కౌలు రైతులే అసలైన సాగు చేసేటువంటి రైతులు. వారికి రైతుబంధు ఇవ్వకపోతే వ్యవసాయం దెబ్బతినే పరిస్థితి వస్తుందని నిపుణులు చెపుతున్నారు. ఈరోజు కౌలు రైతుల ఘోషను పట్టించుకునే నాథుడే లేడు. తెలంగాణలో దాదాపు 15 లక్షల మంది కౌలు రైతులకు, సాదా బైనామాల క్రింద భూములు కొన్నటువంటి 11 లక్షల మంది రైతులకు, అటవీ భూమిని సాగుచేస్తున్న పోడు రైతులకు గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడి సహాయం అందలేదు. దాంతో వారంతా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాదన్నారు. కౌలు రైతులు కూడా పెట్టుబడి సహాయం కోసం కాంగ్రెసు పార్టీని నమ్మి వారిని గెలిపించిన వారిలో భాగంగా ఉన్నారు కాబట్టి దయచేసి వారిని ఆదుకోవలసిందిగా మీద్వారా నేను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

గత ప్రభుత్వం ఒక కోటి నలభైతొమ్మిదివేల ఎకరాలకు సుమారు 69 లక్షల మంది రైతులకు రైతుబంధు నిధులను ఇచ్చింది. మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత మందికి కోతను విధిస్తుందో తెలియదు కానీ కనీసం న్యాయమైన వ్యవసాయ రైతులను ఆదుకోవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అన్నిటికన్నా ముఖ్యమైనది రైతుభరోసా. గ్యారెంటీలలో ఉన్న మూడు హామీలకు నిధుల సంగతి అధ్యక్షా. రైతులు, కౌలు రైతులకు పెట్టుబడి సహాయంగా ఏటా 15 వేలు ఇవ్వాల్సిన రైతుభరోసా పథకానికి రూ.20 వేల కోట్లు కావాలి

అధ్యక్షా. వ్యవసాయ కూలీలకు ఏటా 12 వేల రూపాయలు ఇస్తామని కాంగ్రెసు ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా హామీ ఇచ్చింది.

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఒక కోటి ఐదు లక్షల మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారు. వీరంతా రైతు కూలీలు. వీరికి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చేందుకు దాదాపు 12,600 కోట్ల రూపాయలు అవసరమవుతాయి. వరి పంటకి క్వింటాలుకి రూ.500 బోనస్‌గా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ గతంలో చెప్పింది. మన రాష్ట్రంలో ఏటా ఖరీఫ్, రబీ సీజన్‌లో మొత్తం కోటి ఎకరాలకు వరిసాగు అవుతుంది. మనకున్న గణాంకాల ప్రకారం సగటున ఎకరానికి 23 క్వింటాళ్ళ పైగా దిగుబడి వచ్చినా, దాని ప్రకారం 23 కోట్ల క్వింటాళ్ళ వరి ధాన్యానికి క్వింటానికి రూ.500 చొప్పున దాదాపు రూ.12,000 కోట్ల రూపాయలు అవసరం ఉంటుంది. ఈ రకంగా అవసరమైన నిధులు బడ్జెట్‌లో పెట్టినట్లు కనపడటంలేదు.

ఈరోజు గొప్పలకు పోయినటువంటి ఈ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన ఎన్నికల హామీలు బారెడు, బడ్జెట్‌లో నిధులు మాత్రం బెత్తెడులా ఉన్నాయి. బడ్జెట్ ప్రసంగంలో వ్యవసాయ అనుబంధ రంగాలకు కేటాయింపులు రూ.72 వేల కోట్లు అని, ఇప్పుడు మంత్రిగారు ప్రవేశపెట్టే డిమాండులో ఉన్నది మాత్రం కేవలం రూ.33, 473 కోట్లు మాత్రమే అధ్యక్షా. ఏంటోమరి ఈ అంకెల గారడి. దేనికోసం ఈ రకంగా మాయచేస్తున్నారో తెలియడంలేదు.

ఆర్థిక మంత్రిగారు ఇచ్చిన బడ్జెట్ ప్రసంగం కాపీలో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72,659 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అయితే ఇందులో నీటిపారుదల శాఖ ప్రగతి పద్దులో కేటాయించినటువంటి రూ.10,829 కోట్లు కానీ, విద్యుత్ సబ్సిడీ క్రింద ఇచ్చే రూ.11,500 కోట్లు కానీ వ్యవసాయ అనుబంధ రంగాలకు కేటాయించిన నిధులలోనే కలిపారు. అంటే వ్యవసాయానికి రూ.49,000 కోట్ల కంటే ఎక్కువ నిధులు ఉండవు అధ్యక్షా.

ఈ రకంగా రూ.31,000 కోట్ల రూపాయలు కేవలం రుణమాఫీకే పోతే రైతుబంధుకు, రైతు భరోసాకు, రైతు కూలీలకు, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి నిధులు మిగిలి ఉండవు అధ్యక్షా. ఈ రకంగా కేవలం మాయలు చేసే బడ్జెట్ పెట్టారు, నిధులు మాత్రం ఎక్కడా కనపడట్లేదు. గతంలో రైతు భరోసాకు గతంలో చట్టబద్ధత కల్పిస్తామని అన్నారు. నిజంగా రైతు భరోసాకు చట్టబద్ధత కల్పిస్తే దానికి రూ.45,000 కోట్లు అవసరం పడతాయి. నిజంగా అది జరిగి ఉంటే ఈరోజు ఖచ్చితంగా ఈ రకంగా తప్పించుకునేవారు కాదు అధ్యక్షా. ఖచ్చితంగా బడ్జెట్లో ఈ రూ.45,000 కోట్లు కనపడేవి. ఇది ఒక రకంగా రైతులని మోసం చేసినట్లుగానే మేము భావిస్తున్నాము.

పంటలకు బోనస్ లేదు. సన్న వడ్లకి రూ.500/- బోనస్ ఇస్తామని చెప్పి రైతాంగాన్ని మోసం చేయడం కూడా చాలా బాధాకరం. ఇక్కడసాగుచేసేటువంటి దొడ్డు వడ్లే కాబట్టి, ఆ దొడ్డు వడ్లకి బోనస్ ఇవ్వకుండా సన్న వడ్లని గతంలో కేసీఆర్ చేసినట్లుగా మీరు మోసం చేసే ప్రయత్నం చేయడం చాలా బాధాకరం అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రంలో ఏటా రెండు పంటలకు కలిపి 1 కోటి 30 లక్షల టన్నుల దొడ్డురకం వరి దిగుబడి వస్తుంది అధ్యక్షా. అటువంటి దొడ్డు బియ్యాలకి మీరు రూ.500/- బోనస్ ఇవ్వకపోతే ఇది కేవలం మోసపూరితమైన హామీగానే మిగిలిపోతది.

కరువు, అకాల వర్షాలకు పంటనష్టం జరిగితే పరిహారం కోసం ఇన్‌పుట్ సబ్సిడీ ఎప్పటివరకు మీరు ఇస్తారో రైతాంగానికి ఎప్పుడు భరోసా ఇస్తారో చెప్పాల్సిందిగా నేను కోరుతున్నాను. ఇటీవల ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాలకు ఇప్పటివరకు పంట నష్ట పరిహారం గురించి ఎవాల్యుయేషన్ చేయలేని పరిస్థితిలో ఉన్నాము అధ్యక్షా.

ఎప్పుడైనా ఎద్దేడ్చిన వ్యవసాయం కానీ, రైతు ఏడ్చిన రాజ్యం కానీ బాగుండవని చెప్తుంటారు. ఎక్కడపడితే అక్కడ ఆత్మహత్యలు కనపడుతున్నాయి. దాదాపు 150 మందికి పైగా ఆత్మహత్యలు ఈ ఏడు నెలల్లో జరిగాయంటే, ఈరాష్ట్రంలో

ఎలాంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయో గ్రామీణ ప్రాంతాలనుంచి ఇక్కడకు వచ్చిన ప్రతి ఎం.ఎల్.ఏకు తెలుసు. నేను అందుకే చెపుతున్నాను. దయచేసి రైతులు ఆత్మహత్యలకు పాల్పడకుండా నివారించాల్సిన బాధ్యత, ఖచ్చితంగా ఆ అంశంవైపు అడుగులేయాల్సిందిగా నేను కోరుతున్నాను అధ్యక్షా.

తెలంగాణలో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 150 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారు, కానీ వారి కుటుంబాలకు రైతు బీమా అందలేదు. రైతు ఆత్మహత్యలు నిర్ధారించే మండల స్థాయి త్రిసభ్య కమిటీ ఎం.ఆర్.ఒ, ఏ.ఒ, ఎస్.ఐ, మండల్ అగ్రికల్చర్ ఆఫీసర్గానీ క్షేత్ర స్థాయిలో ఆ ప్రాంతానికి వెళ్ళి పర్యటించకపోవడం చాలా బాధాకరంగా ఉంది అధ్యక్షా.

2014వసంవత్సరంలో ప్రత్యేక తెలంగాణా ఏర్పడినప్పటి నుంచి బిఆర్ఎస్ సర్కారు అధికారంలోనుంచి దిగిపోయేంతవరకు ఏడు వేల మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటే, వారిలో 1400 మందికి మాత్రమే ఐదు లక్షల రూపాయల చొప్పున పరిహారం అందింది. దాదాపు మిగిలిన 5600 మంది రైతులకు బీమా అందలేదంటే, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ఎంత విస్మరించిందో, దానికేవారు ఈరకంగా ప్రతిపక్షంలో కూర్చునే పరిస్థితి ఏర్పడింది అధ్యక్షా. ఆ బాటలో నడవద్దని మీ అందరినీ నేను కోరుతున్నాను.

ఈరోజు అవకతవకల, అక్రమాల ధరణి పోర్టల్ దిద్దుబాటు ఏమైంది అధ్యక్షా? భూమాతపోర్టల్ వచ్చేదెప్పుడు? కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టోలో పేర్కొన్న ఎనిమిదవ రంగం భూపరిపాలన, ధరణి స్థానంలో భూమాత పోర్టల్ ప్రవేశ పెడతామన్నారు. అది ఏమైంది? అసలు ధరణి పోర్టల్ నిర్వాహకులు ప్రభుత్వానికి సహకరిస్తున్నారా లేదా అనే అనుమానం మాకు వస్తున్నది.

సమగ్ర భూకమతాల సర్వే ఆధారంగా భూహక్కులు కోల్పోయినటువంటి రైతులందరికీ న్యాయం చేస్తామని ఇప్పటివరకు ఎంత మందికి న్యాయం చేశారు? భూ సర్వే వల్ల నష్టపోయిన రైతుల వివరాలు ప్రభుత్వమేమైనా సేకరించిందా అని మీద్వారా నేను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను అధ్యక్షా.

ల్యాండ్ కమిషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను పరిరక్షించి, పౌరుల భూహక్కులను కాపాడేందుకు రెవెన్యూ ట్రిబ్యునల్ని ఏర్పాటు చేస్తామన్నారు కదా, మరి ఈ దిశలో కనీసం కసరత్తైనా మొదలైందా అని మీద్వారా అడుగుతున్నాను అధ్యక్షా.

నిషేధిత జాబితాలో చేర్చిన భూములను కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంద రోజుల్లో తొలగిస్తామన్నారు కదా! 2023వ సంవత్సరం డిసెంబరు నెలలో మరి ధరణి పోర్టల్కై ఐదుగురు సభ్యుల కమిటీని వేశారు కదా, మరి ఏడున్నర నెలలైనా నిషేధిత జాబితాలో 13 లక్షల ఎకరాలు ఉన్నట్టుగా సమాచారం ఉంది. వాటిలో కనీసం కొన్నైనా తొలగించగలిగినారా, దానిగురించి ఏమైనా అడుగులు వేశారా అని అడుగుతున్నాను.

ధరణి పోర్టల్ను తీసుకొచ్చిన కేసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ లీడర్లు పేదల భూములను వారి పేర్ల మీద రాయించుకున్నారని, దానితో దాదాపు 20 లక్షల మంది నష్టపోయినారని, కేసిఆర్ దోచుకున్న సొమ్మును కక్కిస్తామని, ఆ సొమ్ముతోని ఆరు గ్యారెంటీ స్కీములు అమలు చేస్తామని 2023వ సంవత్సరం, నవంబరు 17తేదీన వరంగల్, ఖమ్మంలలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ మాట్లాడారు కదా, మరి దాని సంగతి ఏమైంది అధ్యక్షా?

ధరణిపోర్టల్ 2020వ సంవత్సరం నవంబరు నుంచి ఉంది. ఈ మూడేళ్ళ కాలంలో అంటే 2023 నవంబరు నెల వరకు లక్షల ఎకరాలు బిఆర్ఎస్ లీడర్లు పేద రైతులను బెదిరించి వారి భూములను ఆ లీడర్ల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. ఆ లెక్కలేంటో, ఆ భూములను కోల్పోయిన రైతులెవరో, లాభపడిన గులాబి నేతలెవరో కాంగ్రెసు సర్కారు ఇప్పటికైనా దాని మీద

ఏమైనా ఎంక్వయిరీ చేసిందా? దాని గురించి ఏమైనా సమాచారం సేకరించిందా అని నేను అడుగుతున్నాను అధ్యక్షా.

4.10 సా. అంతేకాదు అధ్యక్షా, తెలంగాణ ఏర్పడింది 2014లో. అప్పటికి రాష్ట్రంలో 24 లక్షల అసైన్డ్ భూములున్నాయి. మరి ఇప్పుడా భూములు 5 లక్షలకు ఎలా తగ్గాయి? అసైన్డ్ భూములను, బిఆర్ఎస్ లీడర్లు పేదలను బెదిరించి, వారి నుండి కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేసుకున్న వివరాలేమిటి, వాటిని ఈ సర్కారు ఎందుకని బయటపెట్టడం లేదని చెప్పి నేను అడుగుతా ఉన్నాను అధ్యక్షా. అంతేకాదు అధ్యక్షా, అన్నిటి కన్నా ముఖ్యమైన అంశాలు ఏన్నో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, దేవాదాయ భూములు, వక్ఫ్‌బోర్డు భూములు, అటవీ భూములు, భూదాన్ భూములు లక్షల ఎకరాలు కేసీఆర్ సర్కారు ఐదేళ్ల కాలంలో అన్యాక్రాంతమయినాయని, వాటి విలువ రెండు లక్షల కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా అధ్యక్షా. మరి కేసీఆర్ సర్కారు పదేళ్లకాలంలో అన్యాక్రాంతమయిన భూములు లక్షల కోట్ల రూపాయల విలువ భూములు అలా అన్యాక్రాంతమైతే, వాటి మీద ఎంక్వైరీ వేశారా, మరి దాని మీద సిబిఐ ఎంక్వైరీకి మీరేమన్నా సిద్ధంగా ఉన్నారా అని మేము అడుగుతా ఉన్నాము.

కేసీఆర్ హయాంలో జరిగిన రెండు లక్షల కోట్ల భూ కుంభకోణం దేశ చరిత్రలోనే అత్యంత భారీ స్కాం అధ్యక్షా. ధరణి పోర్టల్ నిర్మాణం కొరకు విదేశీ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు అప్పటి రాష్ట్రఐటి శాఖ మంత్రి కేటీఆర్.. రెవెన్యూ శాఖ మంత్రి స్వయంగా అప్పటి సి.ఎం. కేసీఆరే కదా. మరి ఇలా కేసీఆర్, కేటీఆర్ కుటుంబం ప్రమేయం ఉన్నటువంటి ఈ రెండు లక్షల కోట్ల భారీ స్కాంలో లోగుట్టు బయటపెట్టడానికి కాంగ్రెస్ సర్కార్ ఎందుకు వెనకాడుతోంది, ఎందుకు వెనకడుగు వేస్తా ఉంది, ఎందుకు దాని మీద ఎంక్వైరీ పెట్టడం లేదు, ఎందుకు దానిని సిబిఐకి ఇవ్వడానికి సిద్ధంగా లేదు? దీనికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉన్నది అధ్యక్షా.

సి.ఎం. గా రేవంత్‌రెడ్డిగారు బాధ్యతలు చేపట్టిన తరువాత ధరణి పోర్టల్ గురించి రెవ్యూ మీటింగ్ పెట్టారు అధ్యక్షా. ఐదుగురు సభ్యులతో కమిటీ వేసి, ఏడున్నర నెలలైనా ఇప్పటివరకు దోషులెవరో తేల్చలేదు. ధరణి పోర్టల్‌లో జరిగిన రెండు లక్షల కోట్ల స్కాంని వెలికి తీసి చర్యలు తీసుకోవాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వాకి ఉందా? అని అడుగుతున్నాను. ధరణిని అడ్డం పెట్టుకుని, భూ ఆక్రమణలకు పాల్పడిన బిఆర్ఎస్ నేతలు...

جناب کوثر محی الدین، پینل اسپیکر (JANAB KAUSAR MOHIUDDIN, PANEL SPEAKER):

Conclude کیجئے صاحب!

جناب اے۔ مہیشور ریڈی (JANAB A.MAHESHWAR REDDY): دومنٹ میں ختم کررہا ہوں صاحب۔

మరి ఈ లక్షల కోట్ల రూపాయల స్కాంని వెలికి తీసి, భూ ఆక్రమణలకు పాల్పడిన బిఆర్ఎస్ నేతలను దోషులుగా నిరూపించే చిత్తశుద్ధి మరి ఈ ప్రభుత్వానికి ఉన్నదా? ఈ స్కాంలకు సిబిఐ విచారణకు మీరు సిద్ధమా అని చెప్పి నేను అడుగుతున్నా. ఈ పోర్టల్‌ను విదేశీ కంపెనీకి

صاحب! یہ portal ایک foreign company کو دیا گیا ہے۔ ہمارے ملک کی لاکھوں کروڑوں روپے کی زمینات کا information آج ایک foreign company کے پاس ہے۔

ఈ పోర్టల్‌ను విదేశీ కంపెనీకి అప్పగించే అంశం పై ఇప్పటి వరకు అప్పటి ఐటి మంత్రిని గాని లేదా రెవెన్యూ శాఖను నిర్వహించిన కేసీఆర్‌గారిని గాని ఇప్పటివరకు ఈ ప్రభుత్వం విచారించలేదు అధ్యక్షా. అంటే దీని వెనుక ఏదో మతలబు ఉందా, మరి ఎందుకోసం విచారణకు ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదో తెలియజేయాల్సిన అవసరం ఉంది అధ్యక్షా.

తెలంగాణ ఏర్పడిన 2014 నాటికి భూముల రికార్డులతో పోలిస్తే, ధరణి పోర్టల్‌లో దేవాదాయ, వక్ఫ్ బోర్డు భూముల్లో 40 శాతం తక్కువగా, ఫారెస్ట్ ల్యాండ్ ఆరు లక్షల ఎకరాలు తక్కువగా ఉన్నట్లు తేలింది అధ్యక్షా. ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వ భూవములు, ఇన్ని లక్షల ఎకరాలు

అన్యాక్రాంతమయితే, దానిలో స్పష్టత లేకపోతే, లక్షల ఎకరాల భూములు బిఆర్ఎస్ భూ బకాసురులే మింగేశారని తెలిస్తే, మరి దాని మీద ఎందుకు ఈ సర్కార్ ఎంక్వైరీ పెట్టడం లేదు, ఎందుకు దాని మీద సిబిఐకి ఎంక్వైరీకి ఇవ్వడం లేదు, ఎందుకు విచారణ జరిపించడం లేదో తెలియజేయవలసిన అవసరం ఈ ప్రభుత్వం పైన ఉంది. ధరణి పోర్టల్ నిర్వహిస్తున్నటువంటి ఫాల్కన్ సంస్థ విదేశీ సంస్థ అధ్యక్షా. మరి ఆ కంపెనీ ప్రతినిధులతో రాష్ట్రప్రభుత్వం భూ అక్రమాలకు సంబంధించి సమాచారం తీసుకుందా, నిషేధిత జాబితాలో 2020 నవంబర్‌లో ఉన్నటువంటి భూములెన్ని, 2023 నవంబర్‌లో ఉన్న భూములెన్ని, ఎన్ని లక్షల ఎకరాల భూములు అన్యాక్రాంతమయినాయో తెలియజేయవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉన్నది అధ్యక్షా. ధరణి పోర్టల్ నిర్వహణలో ఫాల్కన్ సంస్థ నుండి తొలగించి, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినటువంటి ఎన్ఐసికి అప్పగించే ఆలోచన ఏమన్నా ఉందా చెప్పవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారిని అడుగుతా ఉన్నాను. మరి రాష్ట్ర రైతుల భూముల వివరాలను విదేశీ కంపెనీకి అప్పగించడానికి అసలు బాధ్యులెవరు అనేది ఈ ప్రభుత్వం తేల్చవలసిన అవసరం ఉంది. ధరణి పోర్టల్ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం తహసీల్దారులు, ఆర్‌డిఓలు, జిల్లా స్థాయి ఆఫీసర్ల అధికారాలను సిసిఎల్ఏ స్థాయి అధికారులకు బదలాయించింది. ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్‌ను గత మార్చి 1 నుండి రెవెన్యూ శాఖ చేపట్టింది. మండలాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించి, ధరణి పోర్టల్‌లో 17 రకాల మాడ్యూల్స్‌ను సవరించారు. 1.47 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని ఎప్పటిలోగా పరిష్కరిస్తారు అధ్యక్షా? పట్టాదారు పాస్‌బుక్‌లో కరక్షన్ కొరకు లక్షకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి , వాటిని ఎప్పటిలోగా సవరిస్తారు?

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మందుల సామేల్..

శ్రీ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి:- అయిపోయింది, ఒకటే నిమిషం అధ్యక్షా. నేను ఒకటే అడుగుతున్నాను. ఈ రోజు రైతులకు సంబంధించిన అంశాలు అయితేనేమి, మీరిచ్చినటువంటి హామీలు అయితేనేమి, వాటిని నెరవేర్చడానికి బడ్జెట్‌లో కేటాయించినటువంటి నిధులు ఎటూ సరిపోనప్పటికి కూడా మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే బహిరంగ క్షమాపణ చెప్పవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం దయచేసి రైతాంగాన్ని మోసం చేయవద్దని కోరుతున్నాను.

جناب پونم پربھاکر(JANAB PONNAM PRABHAKAR): پینل اسپیکر صاحب !ان لوگوں کی حکومت مرکز میں ہے۔ مرکز کی جانب سے دس سالوں میں کتنی نوکریاں دی گئیں،اتنی باتیں بولنے کے بعد ان پر کتنا عمل ہوا،آپ کو بھی معلوم ہے ۔مرکزی حکومت نے بجٹ میں تلنگانہ کے لئے کیا دیا ہے،آپ اس کے لئے لڑنے کی کوشش کرو،ہم کو پوچھنے سے کیا فائدہ ہے؟ہم سے پوچھنے کے لئے ابھی ساڑھے چار سال باقی ہیں۔آپ پہلے مرکزی حکومت سے کیا لاتے ہیں، یہ بتاؤ۔ہم نے حیدرآباد کے لئے پوچھا ۔آپ کے ساتھ آنے پندرہ ایم ایل ایز تیار ہیں۔حیدرآباد کے لئے مرکز سے کیا دلاتے دلاؤ۔مرکزی حکومت سے ابھی تک حیدرآباد کے لئے ایک روپیہ بھی نہیں آیا۔میں ان چارج منسٹر کی حیثیت سے اور میرے ساتھ پندرہ ایم ایل ایز آپ کی قیادت میں آنے کے لئے تیار ہیں۔سوال کوئی بھی کچھ بھی پوچھ سکتے ہیں۔ان دس سالوں میں مرکزی حکومت کی جانب سے دیگر ریاستوں کو جو کچھ ملا ہصرف وہی تلنگانہ کو بھی ملا،اس کے علاوہ ایک روپیہ بھی زیادہ نہیں دیا گیا۔آپ لوگ تلنگانہ کے خلاف کام کرتے ہیں۔آپ لوگ بی جے پی کے 8 MPs ہیں اور دوایم پیز منسٹرس ہیں۔کل کشن ریڈی صاحب نے بیان دیا کہ اگر آپ لوگ نہ آئیں تو این ٹی پی سی چلا جائے گا۔کیا تلنگانہ کو NTPC کے پاور کی ضرورت نہیں ہے؟ کیا یہ Bifurcation Act میں نہیں ہے؟ کیا اس کو لانے کی ذمہ داری آپ کی نہیں ہے ؟آپ یہ کیوں نہیں لاتے ؟صاحب !یہ سمجھنے کی بات ہے۔آپ لوگ تلنگانہ اور تلنگانہ کے عوام کے لئے کچھ کرنے کی کوشش کرو،بعد میں آپ کا جو بھی مسئلہ ہے،برابر ہم اس کو حل کریں گے۔میں ابھی ٹی وی میں دیکھ کر آرہا ہوں۔ساری ریاست میں کلکٹریٹس کے سامنے بی جے پی والے دھرنا دے رہے ہیں۔یہ کس لئے ہے صاحب؟ہم لوگ ضرور لوکل باڈی الیکشن منعقد کریں گے۔بی سی تحفظات کا مسئلہ چل رہا ہے۔

నాకు తుమ్ము వస్తే మీ ముక్కు ఊసిపోయినట్లు చెబుతారు. ఎన్నికలు ఎలాగైనా పెడతాము. బరాబర్ రిజర్వేషన్లతో పెడతాం. అన్ని రకాల కార్యక్రమాలు చేస్తాం గాని, భారతీయ జనతా పార్టీ స్ట్రాటజీ ప్రకారం పాపం వాళ్లకేం దొరకడం లేదు, పాపం మహేశ్వర్‌రెడ్డి గారు ఏదో ఒకటి చెప్పాలి కాబట్టి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు అధ్యక్షా. పొద్దున మీ గౌరవ కామారెడ్డి శాసన సభ్యుడు చెప్పినట్లుగా టీజింగ్ చేసే ప్రయత్నం కాదు, కేంద్రం నుండి నిధులు తీసుకురండి. మీరు కూడా మీ పార్లమెంటు సభ్యులకు చెప్పండి. హైదరాబాద్ నగరానికి సంబంధించి 15 మంది శాసన సభ్యులున్నారు. అందరినీ తీసుకుని మేము రావడానికి సిద్ధంగా ఉన్నామని తమరి ద్వారా గౌరవ భారతీయ జనతా పార్టీ శాసనసభపక్షనాయకునికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

جناب اے۔مہیشور ریڈی (JANAB A.MAHESHWAR REDDY): صاحب! ایسا interruption کرنے والوں کو اتنی دیر بات کرنے کی آپ کیوں اجازت دیتے ہیں؟ میں محترم منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ اس کے بارے میں دو دن پہلے یہاں پر بحث ہوئی تھی۔ اس بحث میں مرکزی حکومت نے ہمارے علاقہ کے لئے کتنا فنڈ دیا ہے اور کتنے ongoing projects ہیں، ساری چیزیں ہم بتا چکے ہیں۔ اگر اس پر آپ کو بات کرنی ہے تو ایک دن نہیں، دو دن کی بحث رکھ لو۔ ہم اس پر بات کرنے کے لئے تیار ہیں۔ آج ہم جس موضوع پر بات کر رہے ہیں، میں نے کہا کہ پچھلی حکومت کے دور میں دھرنی پورٹل کا جو scam ہوا، وہ دو لاکھ کروڑ روپے کا scam ہوا، کیا آپ اس کے بارے میں investigation کروانے کے لئے تیار ہیں؟ ہمارے یہ پوچھنے پر یہ لوگ اس سے deviate کر رہے ہیں۔ ہمیں پتہ نہیں ہے کہ ان دونوں کے درمیان کیا تعلق ہے۔

جناب کوثر محی الدین، پینل اسپیکر (JANAB KAUSAR MOHIUDDIN, PANEL SPEAKER): آپ کو کافی وقت دیا گیا ہے۔ پچیس منٹ ہو چکے ہیں۔

جناب اے۔مہیشور ریڈی (JANAB A.MAHESHWAR REDDY): صاحب! مجھے conclude کرنا ہے۔ میں نے تو ابھی ان کا جواب بھی نہیں دیا ہے۔ ان کے جواب کے لئے دو منٹ دیجئے اور conclude کرنے کے لئے دو منٹ دیجئے۔ ہمارا گلا دبانے سے کیا ہوتا ہے؟ میں صرف اتنی بات پوچھ رہا تھا کہ دھرنی میں جتنے بھی scams ہوئے، پچھلی حکومت کے دور میں یہی پونم پربھاکر صاحب اور ہمارے یہی پی سی سی صدر جو آج کے سی ایم ہیں، نے کہا تھا کہ دھرنی میں لاکھوں کروڑوں روپے کا بہت بڑا scam ہوا۔ تو میں پوچھنا چاہتا ہوں کہ آپ اس scam پر کیوں انکوائری نہیں لگاتے ہو اور کیوں ان مجرمین کا نام باہر نہیں نکالتے ہو۔ اگر آپ سی بی آئی انکوائری کے لئے تیار ہیں تو بولئے۔ 24 گھنٹے میں ہم سی బی آئی انکوائری کروانے کے لئے تیار ہیں۔

4.20 సా. (ప్యానల్ స్పీకర్ శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డిగారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

తెలంగాణ సమగ్ర భూసర్వే చివరిసారిగా 1940వ సంవత్సరంలో నిజాం హయాంలో జరిగింది. ప్రతి 30 సంవత్సరాలకు ఒకసారి జరగవలసిన భూసర్వే 80 సంవత్సరాలు దాటినా జరగలేదు. దీనితో రెవెన్యూ రికార్డుల్లో భూమి ఉన్నప్పటికీ వాస్తవానికి క్షేత్రస్థాయిలో అంత భూమి లేదని, అలాంటి మిస్‌మ్యాచ్‌ను సరిదిద్దడానికి సమగ్ర భూ సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఇలాంటి ఎన్నో అంశాలున్నప్పటికీ వీటన్నింటిని రాష్ట్రప్రభుత్వం ఎప్పటికల్లా చేస్తుందో చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో మీరు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాల్సిందిగా, మీరు సరిపోని నిధులు కేటాయించి ఈ రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తున్న విషయాన్ని తెలియజేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- సామేల్ సార్.

శ్రీ మందుల సామేల్ (తుంగతుర్తి):- అధ్యక్షా, మీరు మాకు మొదటిసారిగా ఈ హౌజ్‌లో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు, నన్ను గెలిపించి ఇక్కడికి పంపించిన నా తుంగతుర్తి నియోజక వర్గం ఊరి బిడ్డల తరఫున, నా తరఫున మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణకు ఒక చరిత్ర ఉంది. ఆ చరిత్ర 1946 నుండి 1951 వరకు తెలంగాణ సాయుధ పోరాటం నడిచింది. ఆ సాయుధ రైతాంగ పోరాటం దేశ, రాష్ట్ర విముక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం, నిమ్న జాతుల విముక్తి కోసం, భూమి కోసం, భుక్తి కోసం ఈ పోరాటాన్ని ఎంచుకొని రజాకార్లను, దోపిడీదారులను తరిమికొడితే సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రానికి విముక్తి జరిగింది.

1948వ సంవత్సరంలో ఈ విముక్తి ఎవరి కోసం జరిగిందంటే పేదల కోసం. ఈ పోరాటం జరిగి 1951లో ముగిసిన తరువాత, గౌరవనీయులు రావి నారాయణ రెడ్డిగారు మన పోరాటం ముగిసింది, మనకు స్వాతంత్ర్యం వచ్చింది, వారు ఎన్నికలకు వెళ్లిపోతున్నారు కాబట్టి, మనం సాయుధ పోరాటాన్ని ఆపుదామని వారు కమ్యూనిస్ట్ పార్టీకి సంకేతమిస్తే కమ్యూనిస్టు పార్టీ ఆగిపోయింది. అప్పటికే పది వేల ఎకరాల భూమిని పేదలకు పంచింది కమ్యూనిస్టు పార్టీ. ఆ తరువాత తెలంగాణ కోసం 1952లో ఇడ్లీ, సాంబార్ గో బ్యాక్ ఉద్యమం వచ్చింది. 1956లో ఆంధ్ర, తెలంగాణ కావాలని ఆనాడు పోరాటం జరిగింది. 1969లో మా తెలంగాణ మాకు కావాలని వందలాది మంది ఆనాడు పోరాటం చేసి కసాయి తూటాలకు నేలకొరిగిన ఎందరో అమరవీరులున్నారు. అది నిజమైన తెలంగాణ పోరాటానికి నాంది పలికింది. ఆ తరువాత పోరాటం ఆగిపోయింది అనుకున్నారు, కానీ నిప్పుల కుంపటి లాగా తెలంగాణ ఎప్పుడూ రగులుతూనే ఉంది. తెలంగాణ అన్నందుకు ఆనాడు సర్కారోళ్లు పిచ్చి కుక్కలను చంపాలంటే రాయి వేసినట్లు నక్సలైట్ల పేరు మీద వందలాది మందిని కాల్చి చంపిన చరిత్ర ఈరోజు తెలంగాణ జిల్లాలో ఉంది. ఆనాడు

ఈ పోరాటం, ఆ వ్యవస్థ ఇంకా సమూలంగా తెలంగాణ రావాలని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఈ విధమైన పోరాటాలు జరిగాయి. 1996 మరియు 1997లలో తెలంగాణ అన్నందుకే గద్దర్ మీద కాల్పులు జరిగాయి. ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన తుంగతుర్తి పోరుగడ్డ బీఎన్ గారు, స్వరాజ్యం గారు, చాకలి ఐలమ్మ, దొడ్డికొమురయ్య వీరందరూ తెలంగాణ కోసం పోరాడి, ఆ తెలంగాణ నేపథ్యమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఒక ఉద్యమం జరిగింది.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

(బీఆర్ఎస్ సభ్యులను ఉద్దేశించి)నువ్వు ఎక్కడున్నావు, అందులో ఎవరున్నారు చెప్పునాకు. 2001లో ఎక్కడున్నారో చెప్పండి. మీకు ఏం తెలుసు. మీకు కూడా ఏం తెలియదు. చెప్పేది విను. నీ కథ చెప్తాను విను. తెలంగాణలో అతివృష్టి, అనావృష్టి అని తండ్లాడుతున్న రైతాంగం కోసం ఆనాడు రైతాంగం తిరుగుబాటు చేసే క్రమంలో కేసీఆర్‌గారు, మేధావులందరూ, తెలంగాణ ఏర్పడితే బాగుండు, తెలంగాణ విముక్తి జరిగితే బాగుంటుందని ఒక సమావేశం జరిగింది. నేను దానిలో పాల్గొన్నాను. కానీ ఆనాడు అనుకున్న సిద్ధాంతం, ఆనాడు అనుకున్న ఆశయాలన్నీ మట్టిలో కలిసిపోయాయి. 2001 నుండి 2014 వరకు పోరాటం బ్రహ్మాండంగా ఉందనుకున్నాము. దళిత ముఖ్యమంత్రి అన్నారు. ఇదేందిరా దళిత ముఖ్యమంత్రి ఏమిటని అనుకున్నాము. ఆలు లేదు, చూలు లేదు దళిత ముఖ్యమంత్రి ఏమిటని అనుకున్నాము. 2001నుండి నేను అందులో ఉన్నాను కాబట్టి, ఆ విషయాన్ని నేను నమ్మలేదు. ఇదేదో గోల్ కొట్టారనుకున్నాను. కానీ మూడెకరాల భూమి, ముఖ్యమంత్రి ఈనాడు నేను చెబుతున్నాను అక్కడున్న ఎమ్మెల్యేలు , ఓడినవారు గానీ, గెలిచి కూర్చున్న వారు గానీ, 2014 తరువాత ప్రభుత్వం ఏర్పడినప్పుడు మీరు ఉన్నారు. మీకు ఆనాడు ఎంత భూమి ఉంది, ఈనాడు ఎంత భూమి ఉంది ? తెలంగాణ ప్రజానీకాన్ని నిట్టనిలువునా దోచుకున్నారు. ఆనాడు ఖాసింరజ్వీ ఏవిధంగానైతే ఉన్నాడో ఆవిధంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరవాత నియోజకవర్గానికో ఒక ఖాసింరజ్వీ తయారయ్యాడు. మాట్లాడితే జైలు, మాట్లాడితే కేసులు! ఈ విధంగా నిజమైన తెలంగాణ ఉద్యమ కారులను గెంటేసారు మీరు. గెంటివేసిన దానికి నిదర్శనమే నేను. నేను వారిని గెంటివేయలేదు. తీసి అవతల పడేసి నిటారుగా నిలబడితే కాంగ్రెస్ పార్టీ గెలిచింది. నేనే ముందుండి నిలబడుతున్నాను. కాంగ్రెస్ పార్టీకి పేదలపై ఉన్న వ్యవస్థ అది. అందుకోసం మిత్రులారా, నేను తుంగతుర్తి నియోజక వర్గానికి ఎమ్మెల్యేని అయ్యాను. నేను ఈరోజు సామాజిక న్యాయం మీద మాట్లాడుతున్నాను. దీని మీద ప్రజాస్వామ్యం ....., మిత్రులారా ఇక్కడ ఏం జరిగింది. ప్రభుత్వం ఏం చేయాలన్నది, ఈరోజు ఏ సర్కారు వచ్చినా కూడా ఏం కోరుకుంటదంటే, పేద ప్రజలు ఏం కోరుకుంటారంటే కొత్త సర్కారు వచ్చింది ఇండ్లు కట్టిస్తారని అనుకుంటారు. మీరు కట్టించినవి ఎక్కడివి? బొందల గడ్డ, స్మశాన వాటికలు, వైకుంఠధామాలు ఇవే కదా మీరు పేదలకిచ్చింది! మీరు ఈరోజుపోతే మీకు అక్కడ దెయ్యాలు దర్శనమిస్తున్నాయి. కానీ మీరు మీ ప్రభుత్వం ఆనాడు ముఖ్యమంత్రి అయిన నాడు ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది, వేలాది మంది అమర వీరుల త్యాగఫలం వచ్చింది, ఈ తెలంగాణలో అందరూ కూడా సుఖ శాంతులతో ఉంటారని అనుకున్నాను. ఎప్పుడైతే గోల్కొండ కోటలో జాతీయ జెండా ఎగరవేసాడో ఆరోజే ఆయన మనసు మారిందని అనుకున్నాను. గోల్కొండ కోటకు, తెలంగాణ సాయుధ పోరాటానికి సంబంధం ఉంది. అక్కడ ఎవరైతే పేదలు పీడించబడ్డారో వారికి నిటారుగా గోల్కొండ కోట మీద గోరి కడతాము కొడకో అని సంకేతం పంపిన ఉద్యమ కారుల చరిత్ర ఈరోజు గొల్కొండ కోట మీద ఉంది. కానీ మీరు వెళ్లి గోల్కొండ కోటలో జెండా ఎగరవేశారు. అంటే మీ మనసులో ఉన్న మాట ఏమిటంటే ఇక్కడున్న వారందరూ బానిసలు, ఆ బానిసలను ఏలే రాజులు మీరు, నేనే ఏల్తా, నాకు ఎదురులేదని విర్రవీగారు.

కేసీఆర్‌గారు 80 వేల పుస్తకాలు చదివారు. ఆ 80 వేల పుస్తకాలు చదివిన సంగతి జగదీష్ రెడ్డిగారికి ఎరుక. కానీ కేసీఆర్‌గారు తన పుస్తకం చదువుకోలేదు. తన పుస్తకం తను చదువుకోక నవంబర్ 30 తారీఖున(ఎన్నికలు జరిగిన రోజు), డిసెంబర్ 03(ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు), 2023 నాడు ఖతం అయిపోయి అక్కడ కూర్చున్నాడు.

4.30 సా. మిత్రులారా! ఈ రాజ్యంలో ఎప్పుడైనా ఒక పోరాటం జరిగిదంటే, దాని వెనక త్యాగాలు ఉంటాయి. ఆ త్యాగాలు ఫలితం రావాలని ప్రతి ఒక్కరు అనుకుంటారు. కానీ, కేంద్ర ప్రజానీకానికి ఉరకమంటే ఉరికెటోళ్ళకు, కొట్లాడమంటే కొట్లాడేవాళ్ళకు, రాళ్ళు వేయమంటే, రాళ్ళు వేసేవాళ్ళకు, నవ్వమంటే నవ్వేవాళ్ళకు, ఏడవమంటే ఏడ్చేవాళ్ళకు ఎక్కడా కూడా ఫలితం దక్కలేదు కొంతమందికే దక్కింది. ఈనాడు మీ ఆస్తులేన్నీ, పాస్తులేన్నీ? ఎక్కడ నుండి వచ్చాయి? చెప్పులు సరిగ్గా లేని వాళ్ళు ఈనాడు కోట్లాధిపతి అయ్యారు. ఎట్లా అయ్యారు? ఎవరి కోసం వచ్చింది ఈ తెలంగాణ? అందుకోసమే నీళ్ళు లేవు, నిధులు లేవు. నిధులన్నీ మీ ఇంటికి చేరాయి. నీళ్ళు మీ ఫామ్ హౌస్‌లోకి చేరాయి. ప్రజలు అల్లాడుతున్నారు. దీనికి ఎవరు సమాధానం చెప్తారు? అందుకోసం మిత్రులారా! ఇంకొక మాట. అది బిఆర్ఎస్ పార్టీనా టిఆర్ఎస్ పార్టీనా దానికి సమాధానం చెప్పాలి మీరు. బిఆర్ఎస్ పార్టీనా టిఆర్ఎస్ పార్టీనా? ఎప్పుడైతే ఉద్యమ పార్టీగా మీరు బిఆర్ఎస్‌ను పెట్టుకున్నారో బొందలగడ్డ పార్టీ బొందల పడిపోయిందని అప్పుడే అనుకున్నాను. కనుక అది చరిత్ర. చరిత్ర చెప్తున్న సత్యం. ఇంకొక మాట నేను అక్కడ సీనియర్ నాయకుణ్ని. కానీ, నేను అక్కడ ముఖ్యమంత్రి గారిని కలవడానికి రెండు సంవత్సరాలు పట్టింది. ఎప్పుడైతే, బిఆర్ఎస్ పార్టీని పెట్టారో, మహారాష్ట్రనుండి వార్డ్ మెంబర్ వస్తే అక్కడ కూర్చోపెట్టుకొని, వారికి అలాయ్ బలాయ్ చేసుకొని అట్ల చేశారు. కానీ, 2001 నుండి నీ వెంట ఉన్న వారిని అగౌరవ పరిచారు, అన్యాయం చేశారు. అందుకోసం మిత్రులారా! ఈ అనుభవం తప్పకుండా మీకు ఉంటుందని మనవి చేస్తున్నాను. డాక్టర్ సాబ్ నీకు సామాజిక న్యాయం ఏమి ఎరుక చెప్పు?

(ఈ సందర్భంగా శ్రీ గంగుల కమలాకర్ గారు, శ్రీ కె.పి. వివేకానంద్ గారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని అంటూ లేచి నిలబడ్డారు.)

ఈనాడు తుంగతుర్తి నియోజకవర్గం పోరాటాలకు వర్ధిల్లిన గడ్డ. ఏ మీకేం ఎరుక? ఎవరు ఇచ్చిండ్రయ్యా తెలంగాణ మీకు? పోరాడిన చరిత్ర మీకెక్కడిది, పోరాడిన చరిత్ర మీకెక్కడిది?

(ఈ సందర్భంగా శ్రీ కె.పి. వివేకానంద్ గారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని అంటూ, వెల్ వద్దకు వెళ్లడం జరిగింది.)

ఈనాడు మిత్రులారా! నా తుంగతుర్తి నియోజకవర్గంలో ఒక నేషనల్ పార్కు, ఒక ఇండస్ట్రీయల్ కారిడార్ పెట్టాలని అప్పీల్ చేస్తున్నాను. తుంగతుర్తి నియోజకవర్గంలో ఉండబడిన రుద్రమ చెరువును రిజర్వాయర్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తుంగతుర్తి నియోజకవర్గంలో ఉండబడిన చెన్నూరు రిజర్వాయర్ నుండి 8 గ్రామాలుంటాయి. ఆ గ్రామాలకు చెన్నూరు వాటర్ తెచ్చి ఇరిగేషన్ సాయం చేయాలని కోరుతున్నాను. మూసినదిపై నిర్మించడానికి 5 చెక్‌డ్యాంలు శాంక్షన్ చేయాలని ఇరిగేషన్ మినిస్టర్ గారిని కోరుతున్నాను. అదేవిధంగా 25 జూనియర్ కాలేజీలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈనాడు టెక్నికల్ సాంకేతికపరమైన ఇన్‌స్టిట్యూషన్లు పెట్టాలని ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించారు. తుంగతుర్తిలో, అడ్డగూడురులో ఐటిఐ కళాశాలు పెట్టాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మా బునాదిగాని కాలువ పూర్తి చేయాలని మనవి చేస్తున్నాను. తిరుమలగిరిలో....

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- ఒక్క నిమిషం, ఒక్క నిమిషం. సామేల్ గారూ, ఒక్క నిమిషం. వివేకానంద్ గారు ఒకటే మాటలో చెప్పండి.

శ్రీ కె.పి. వివేకానంద్ (కుత్బుల్లాపూర్):- అధ్యక్షా, ఒకటే మాట. నిన్న నైట్ మూడింటి వరకు మన సభ సజావుగా జరిగింది. నిన్న గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు కూడా ఒక పాయింట్ కోట్ చేయడం జరిగింది. హౌస్‌లో కొత్త సభ్యులు కూడా హౌస్ ప్రొసీజర్ నేర్చుకోవాలి. Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly. .. Rule 319 says "A Member while speaking shall not refer to any matter of fact on which a judicial decision is pending, make a personal charge against the Member; a Member while speaking shall not make a personal charge against a Member." అధ్యక్షా, వారు ఒక్క మెంబర్ మీద కాదు, అందరీ ఎమ్మెల్యేల మీద వారు ఆరోపణలు చేశారు. సభలో లేనటువంటి నాయకులపై personal'గా derogatory remarks, un-parliamentary words వాడుతున్నారు. అధ్యక్షా, నేను ఏం అంటున్నానంటే, కొత్త సభ్యుడు డీవియేట్ అవుతున్నారు. అన్‌పార్లమెంటరీ....,

మిస్టర్ ప్యానల్ స్పీకర్: ఒక్క నిమిషం మీరు వినండి. మీరు అన్నట్లు ఫస్ట్ కొత్త సభ్యుడు, నంబర్ టూ.. మీరేదైతే అన్నారో, తప్పకుండా రికార్డును సభాపతి గారు పరిశీలించిన తరువాత డిలీట్ చేయాలంటే చేస్తాము. ప్లీజ్ కూర్చోండి.

(ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సభ్యులు వారి వారి స్థానాల్లో నిలబడి వారు అన్న పదాలను తొలగించాలని అంటూ నినదించసాగారు.)

ప్లీజ్, దయచేసి కూర్చోవాలి. తప్పకుండా.. అని అన్నాను. దయచేసి కూర్చోవాలి.

శ్రీ మందుల సామేల్:- అధ్యక్షా, మా నియోజకవర్గానికి మా శ్రీధర్ బాబు గారికి, మా ఇండస్ట్రీయల్ మినిస్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మా దగ్గర 225 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. మేము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ఒక ఇండస్ట్రీయల్ పార్కు పెట్టాలని అప్పీల్ చేస్తున్నాను. అదే విధంగా రుద్రమ చెరువు ఉన్నది. గత ప్రభుత్వం వారు వచ్చారు దాని చుట్టూ తిరిగి వెళ్ళిపోయారు. కాని రుద్రమ చెరువును ఇప్పుడు 5 వేల ఎకరాలకు పారుతోంది. ఆ చెరువును రిజర్వాయర్ చేస్తే 30 వేల ఎకరాల ఆయకట్టు అవుతుంది. అదే విధంగా మాకు బునాదిగాని కాలువ ఎప్పటి నుండో పెండింగులో ఉంది. భువనగిరి, తుంగతుర్తి, ఆలేరు ఈ 3 నియోజకవర్గాలకు సంబంధించి దాదాపు 70వేల ఎకరాల ఆయకట్టు పారే సందర్భం ఉంది కనుక అది 60% శాతం పూర్తి అయ్యింది. 40% పూర్తి చేయాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మా శాలిగౌరారం మండలం అసిఫ్‌నగర్ కాలువ అది 60% శాతం పూర్తి అయ్యింది. 40% అయితే అదొక 30 ఎకరాలు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఇండస్ట్రీయల్ పార్కులు డెవలప్‌మెంట్ కావాలంటే, టెక్నికల్ ఎడ్యుకేషన్ కావాలని వారు ప్రతిపాదించారు. వారికి ధన్యవాదాలు. తుంగతుర్తిలో, అడ్డగూడూరులో ఐటిఐ కాలేజ్ పెట్టాలని మనవి చేస్తున్నాను. తిరుమలగిరిలో జూనియర్ కాలేజీ శాంక్షన్‌కి ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా గౌరవనీయులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మినిస్టర్ గారి సొంత గ్రామం తాటిపాముల ఆ ప్రాంతానికి ఇరిగేషన్ వాటర్ సోర్స్ లేదు. చెన్నూరు రిజర్వాయర్ నుండి దాదాపు 8 గ్రామాలకు వాటర్ వచ్చే రిసోర్స్ ఉంది కాబట్టి, దీనిని కూడా అమలు చేయాలని మనవిచేస్తున్నాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- సామేల్ గారూ, కన్‌క్లూడ్ చేయండి ప్లీజ్.

శ్రీ మందుల సామేల్:- అధ్యక్షా, ఒక్క 5 నిమిషాలు. నేను సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుకున్నాను. ఎందుకంటే ఈనాడు దళితులకు గరీబోళ్ళకు ఏమైనా చేసిదంటే, 1974లో ఇందిరా గాంధీ గరీబీ హఠావో నియమాలు తీసుకొని భూములు పంచిపెట్టింది. ఇండ్లు కట్టించింది. అట్రాసిటీస్ షట్ డౌన్ చేసింది. అన్ని చేసి, ఇందిరమ్మ రాజ్యంలో నిటారుగా నిలబడిన ఒక మాదిగ ఎమ్మెల్యేగా చెబుతున్నాను. ఈ అవకాశం

ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే వచ్చింది కాబట్టి, కాంగ్రెస్ పార్టీ నన్ను ఆదరించింది కాబట్టి చెబుతున్నాను. ఈనాడు కూడా ఏ ఊరికి వెళ్ళి చూసిన ఇందిరమ్మ ఇండ్లు ఉంటాయి. కాని, మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు 3,500 ఇండ్లు ప్రతి నియోజకవర్గానికి ఇవ్వాలని ప్రతిపాదన చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మా మోత్కూరులో ఆర్టీసీ డిపో పెట్టడానికి గౌరవ మంత్రివర్యులు సహకరించడం జరిగింది. గౌరవ మంత్రివర్యులు పంచాయతీ రాజ్ శాఖామాత్యులు సీతక్క గారికి అప్పీలు చేస్తున్నాను. గత ప్రభుత్వం మొత్తం కంకర రాళ్ళు ఏరుకుని ఆ రోడ్ల మీద ఉన్న కంకర కూడా అమ్ముకునే వారు. ఆ పరిస్థితి వచ్చింది. ఎందుకని చెబుతున్నానంటే, ఎన్నికలు జరుగుతున్నాయి. నా ఊరు పక్కన ఏరు ఉంది.

4.40 సా. అధ్యక్షా, ఆ ఏరులో మూడు కిలోమీటర్ల రోడ్డు వేశారు. ఇది ఏంటి అంటే ఈ భాగం కేసీఆర్‌కు, ఈ భాగం కేటీఆర్‌కు, ఈ భాగం హరీష్ రావుకి, ఈ భాగం జగదీష్ రెడ్డికి, ఈ భాగం కవితకి, మరి కొంత భాగం నాకు అని చెప్పారు. రండి, నా వెంట కారు తీసుకొని రండి, నేను రోడ్డు చూపిస్తా రండి, నేను ఎన్నికలు అయిన తెల్లారి మొత్తం తవ్వేస్తానని చెప్పాను. ఇప్పుడు వెళ్ళి చూసుకోండి మొత్తం రోడ్డు తవ్వాను. That is Mandula Samel, that is democracy. మీ ఇసుక బేరం బందు కావాలి, మీ వ్యవస్థ బందు కావాలని మా మంత్రి సీతక్క గారికి మనవి చేస్తున్నాను. మొత్తం నియోజకవర్గం వెనకబడి పోయింది. దానికి రోడ్లు మంజూరు చేయాలి. గౌరవనీయులు మా మినిస్టర్ వెంకట్ రెడ్డి గారికి నేను ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వాళ్ళు 70 కోట్ల రూపాయల రోడ్లు మంజూరు చేశారు. అందుకు ధన్యవాదాలు. మాకు రెండు మున్సిపాలిటీలు ఉన్నాయి. వాటిని గాబర గాబర చేశారు. 20కోట్ల రూపాయలు వస్తాయన్నారు. 20 కోట్లు కాదు కదా 20 రూపాయలు కూడా లేవు. మొత్తం చెత్తకుప్పలోకి పోయె చూస్తేనేమో మున్సిపాలిటీల్లో ఉన్నాయి. డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే మున్సిపాలిటీల మీద కూడా నజరేసి మా నియోజకవర్గాన్ని కాపాడాలని మనవి చేస్తున్నాను.

హైదరాబాద్‌కు సంబంధించి ఒక మాట మాట్లాడుతా. ఎందుకంటే నేను ఎస్సీని హాస్టల్లో చదువుకున్న కాబట్టి చెబుతున్నాను. 1956లో మోజంజాహీ మార్కెట్టులోని డా.బిఆర్ అంబేద్కర్ హాస్టలును ప్రారంభించడం జరిగింది. అది పోయిన పది సంవత్సరాలుగా పట్టించుకున్న నాథుడు లేడు. 1973 వ సంవత్సరంలో పి.వి. నరసింహారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాచిగూడలోని హాస్టల్‌ను ప్రారంభించడం జరిగింది. అది కూడా పోయింది. యూనివర్సిటీలో చదువుతున్న ఈ దళిత ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఈ రోజు రూ.1500 మెస్ ఛార్జీలు ఇస్తున్నారు. వాళ్లకు కనీసం రూ.5000 మెస్ ఛార్జీల క్రింద ఇవ్వాలని ప్రభుత్వానికి అప్పీలు చేస్తున్నాను. అందుకోసమనే ఇక్కడ ఇంకొకటి చెప్పదలచుకున్నాను. గత ప్రభుత్వం రెండు యూనివర్సిటీలు ఇచ్చింది. వాటిలో రిజర్వేషన్లు లేవు. ప్రైవేట్ యూనివర్సిటీల్లో మరింత ప్రజాస్వామ్యం ఉండవల్సిన అవసరముంది. మేమే పేదలను ఆదుకుంటాం అని చెప్పిన వాళ్ళు తమ కాలేజీని అప్‌గ్రేడ్ చేసి యూనివర్సిటి చేశారు. ఆ యూనివర్సిటీలు ఎందుకు, ఎవరి కోసం చేశారు? ఒక పేద వానికి, ఒక బలహీన వర్గానికి, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషను లేనప్పుడు గత ప్రభుత్వం ఎలా చేసింది? అందుకే దాన్ని రద్దు చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అందుకోసం మిత్రులారా, మా నియోజకవర్గం చాలా పేద నియోజకవర్గం. గత ప్రభుత్వం తుంగతుర్తిలో 30 పడకల ఉన్న ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రికి చేయాలని మంజూరు చేసి అవతల పడేసింది. కానీ ఇప్పుడు ఆ కాంట్రాక్టర్ మొత్తం తవ్వి కుప్ప చేసి పక్కన పెట్టారు.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- దయచేసి కంక్లూడ్ చేయండి.

శ్రీ మందుల సామేల్:- కంక్లూడ్ చేస్తాను అధ్యక్షా. అయితే దానికి ఇంతవరకు డబ్బులు లేవు. దయచేసి మా

హెల్త్ మినిస్టర్ గారు దాన్ని మంజూరు చేయాలని, మోత్కూరులో 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయాలని కోరుతున్నాను. ఇదంతా కూడా తుంగతుర్తి నియోజకవర్గం. ఇంతకు ముందు ఉమ్మడి జిల్లాలో ఒక జిల్లాగా ఉన్నది ఇప్పుడు మూడు జిల్లాలకు సంబంధించినది అయింది. ఒక మండలం ఒక జిల్లాకు, మూడు మండలాలు ఒక జిల్లాకు, ఆరు మండలాలు ఒక జిల్లాకు వెళ్ళాయి. అది మూడు ముక్కలాట అయింది. ఈ కలెక్టర్ ఇస్తే నాకు తెలియదని అంటాడు, ఆ కలెక్టర్ ఇస్తే నాకు తెలియదని అంటాడు. నేను స్వయానా కౌలు రైతును. మొన్న 15వ తేది నాడు 27 ఎకరాల్లో నాటు పెట్టాను. నేను నాటు పెడ్తున్న చోటుకే ఇసుక తీద్దామని వచ్చారు. ఇక్కడికి వస్తే బొంద పెడతా అని చెప్పాను. అక్కడికి ఎవరూ రాలేదు, ఆ రోడ్డును కూడా తవ్వాను. కనుక ఈ పేద, బీద, ఎస్సీ, ఎస్టీ రైతాంగానికి రెండో దఫా లక్షన్నర రూపాయలు రుణమాఫీ చేసిన గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారికి, మా సహచర ఎమ్మెల్యేలకు నేను నిండుగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

సీతక్క గారికి నేను ఇంకొక మాట చెబుతున్నాను. నా నియోజకవర్గంలో దాదాపు 61 తండాలున్నాయి. ఒక్క రోడ్డు లేదు. మొన్న బ్రతిమలాడితే ఎనిమిది రోడ్లు వేశారు. కనుక దయచేసి నేను మీకు అప్పీలు చేసేది ఏంటంటే అన్ని రోడ్లు వేయాలి. వీళ్ళను తీసుకుపోయి ఆ రోడ్లవెంట తిప్పాలని ఆశ ఉంది. సీతక్క నీకు దండం పెడతా. ఎందుకంటే ఆ కార్యక్రమం చేస్తే ప్రజల కోసం ఎవరైతే మంచి చేస్తారో వాళ్ళను నీ కడుపు చల్లంగుండ మంచి రోడ్లు వేశారంటారు. రాయి తగిలి కింద పడితే ఎవరురా ఈ రోడ్డు వేసింది అంటారు. ఈ పరిస్థితి ఉంటుంది. కనుక నా నియోజకవర్గాన్ని సాటి గౌరవ మంత్రులందరూ కూడా ఒక కంట కనిపెట్టి ఉండాలని కోరుతున్నాను. గొప్ప గొప్ప దేవుళ్ళున్నారు.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- దయచేసి కంక్లూడ్ చేయండి. చాలా టైం అయింది.

శ్రీ మందుల సామేల్:- గౌరవ సభలో ఇంత సమయమిచ్చినందుకు కృతజ్ఞతలు. జాతి కోసం నా నియోజకవర్గ ప్రజల కోసం బడుగు, బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కోసం , కాంగ్రెస్ పార్టీ కోసం, సోనియా గాంధీ కోసం రాహుల్ గాంధీ కోసం, ఇందిరా గాంధీ కోసం, ఈ దేశం కోసం ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ గారికి, ఇందిరా గాంధీ గారికి, తెలంగాణ రాష్ట్రపోరాటంలో ఒరిగిన వారందరి కోసం విప్లవ ఉద్యమ జోహార్లు అర్పిస్తూ, మాట్లాడటానికి అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్ (రామగుండం):- ధన్యవాదాలు అధ్యక్షా, మొట్టమొదటిసారిగా నాకు సబ్జెక్ట్ మీద మాట్లాడే అవకాశమిచ్చిన మా మినిస్టర్ గారికి, మీకు నా ధన్యవాదాలు అధ్యక్షా. మొదటిగా ప్యారిస్‌లో ఒలింపిక్ గేమ్స్ నడుస్తున్నాయి అధ్యక్షా. మనం ఈ రోజు మన దేశ పక్షాన రెండు మెడల్స్ కొట్టుకున్నాము. మను బాకర్ అనే షూటింగ్ క్రీడాకారిణికి, అలాగే నిక్కత్ జరీన్, ఇషా సింగ్, ఆకుల శ్రీజ, దీప్తి దీవాళి అనే క్రీడాకారులు తెలంగాణ నుంచి పార్టిసిపేట్ చేస్తున్నారు. వారందరూ మెడల్స్ సాధించాలని మనస్ఫూర్తిగా, రాజకీయాలకు అతీతంగా చప్పట్లతో వారందరికి శుభాకాంక్షలు తెలపాలని కోరుకుంటున్నాను.

(సభలో చప్పట్లు)

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీని తెచ్చి, గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులను వెలికి తీయడానికి ఒక టాలెంట్ హబ్‌ను ఏర్పాటు చేసి అనేక క్రీడాకారులను తీసుకొచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. ఈ విషయం నేను గర్వంగా చెబుతున్నాను. నేను 2005వ సంవత్సరంలో సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో స్పోర్ట్స్ అథారిటికి ఛైర్మన్‌గా పని చేశాను. దాని ముందు ఈ రాష్ట్రంలో ఆ రోజు ఉన్న సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఈ దేశంలోనే మొట్టమొదటి సారిగా 1992వ సంవత్సరంలో స్పోర్ట్స్ స్కూల్‌ను తీసుకొచ్చిన చరిత్ర మాజీ ముఖ్యమంత్రి గారు శ్రీ నేదురుమల్లి జనార్థన్ రెడ్డి గారిది అధ్యక్షా. దాదాపు 250 ఎకరాలతో శామీర్‌పేట్ లోని హకీంపేట్‌లో స్పోర్ట్స్

స్కూల్‌ను ప్రారంభించారు. నేను 2005వ సంవత్సరంలో స్పోర్ట్స్ అథారిటికి ఛైర్మన్ అయిన తరువాత మా నాయకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి వర్యులు, అందరికీ ఇష్టమైన వారు, అన్ని రంగాల్లో గొప్పగా చేసిన నాయకుడు డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు క్రీడలను ప్రోత్సహించడానికి ప్రధానమైన బాధ్యత కల్పిస్తూ నాకు అవకాశం కల్పించారు. నాకు పూర్తిగా సహకరించారు. అక్కడ ఒక రేకుల షెడ్డు ఉండేది. ఆ స్పోర్ట్స్ స్కూల్‌లో ఆ రోజే వందల సంఖ్యలో తర్ఫీదైె రాష్ట్రస్థాయి నుంచి జాతీయ సాయ్థికి, జాతీయ సాయ్థి నుంచి అంతర్జాతీయ స్థాయికి వెళ్లి క్రీడా పతకాలు తీసుకొచ్చిన చరిత్ర ఆ స్కూల్‌కి ఉంది. ప్రాపర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. హాస్టల్ లేదు, అకాడమీ లేదు, దానితో బాటు ఆ స్థలం అన్యాక్రాంతానికి గురైంది. అప్పటికే అది దాదాపు 206 ఎకరాలకు వచ్చింది. అప్పుడు అక్కడ రాజశేఖర్ రెడ్డి గారు చుట్టూ దానికి కంపౌండ్ కట్టి పది కోట్ల రూపాయలతో స్పోర్ట్స్ స్కూల్‌ని ఏర్పాటు చేసి జనార్ధన్ రెడ్డిగారు తీసుకొచ్చిన దాన్ని దేశానికే ఒక ఆదర్శంగా, అత్యద్భుతంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేయడం జరిగింది. అలా చేయడమే కాకుండా దానితోపాటు ఇంకా అదనంగా కూడా స్పోర్ట్స్ స్కూల్ ఉండాలనీ, రాష్ట్రం చాలా పెద్దది, ఇక్కడతో బాటు ఆ రోజు కడపలో, వైజాగ్‌లో, తెలంగాణలోని కరీంనగర్‌లో స్పోర్ట్స్ స్కూల్‌ను ఏర్పాటు చేశారు.

4.50 సా. గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైతే టాలెంట్ కలిగిన క్రీడాకారులు ఉన్నారో వాళ్లందరిని వెలికితీసి వారికి నైపుణ్యం ఇచ్చి రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పతకాలు తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలి. 2004నుంచి 2014వరకు దాదాపుగా 165అంతర్జాతీయ స్థాయి యాక్టివిటీలు ఉంటాయి. 1644 జాతీయ పతకాలు వచ్చిన చరిత్ర మనకు ఉన్నది. గత ఆ 15 సంవత్సరాల కాలంలో నాకు గుర్తుంది. దాదాపు నేను 36 అకాడమీలను నడిపిస్తుంటే అందులో 18 నుంచి 22 స్పోర్ట్స్ అకాడమి అకాడమ్స్ అయితే స్పెషల్‌గా ఎక్సలెన్సీ అకాడమీలని వాలీబాల్, ఫుట్‌బాల్, పవర్ లిఫ్టింగ్ లాంటి క్రీడలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం ద్వారా గతంలో ప్లాన్, నాన్‌ప్లాన్ బడ్జెట్‌లో 60కోట్ల రూపాయలతోపాటు ఏదైనా ఈవెంట్స్ జరిగితే ప్రత్యేకంగా దానికి బడ్జెట్ కేటాయించి గత రాష్ట్రముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు 36 అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నడిపించారు. రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి క్రీడలు మెయ్యిమిగా నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా, సి.ఎం.తో ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి, శ్రీకాకుళం నుంచి ఆదిలాబాద్ దాకా క్రీడా జ్యోతి రన్‌ను ప్రారంభించి అన్ని ప్రాంతాలలో ఉన్న చిన్న చిన్న క్రీడాకారులను గుర్తించి వారికి తగిన అకాడమిలో వాళ్లను చేర్చి తర్ఫీదును ఇచ్చి ఉన్నతస్థాయికి, అంతర్జాతీయ స్థాయికి తీసుకొచ్చాము. అందులో ముఖ్యంగా ఆదివాసులకు విలువిద్య, అదేమాదిరిగా స్విమ్మర్స్.. సముద్రంలోకి వెళ్లి చేపలు పట్టేవాళ్లు ఎవరైతే ఉంటారో అలాంటి కుటుంబాల నుంచి పిల్లలను తీసుకొచ్చి స్విమ్మింగ్‌లో వాళ్లకు తర్ఫీదును ఇవ్వడం జరిగింది. దానితోపాటు ఇతర ప్రాంతాలలో ఉన్న క్రీడలలో టాలెంట్ ఉన్న వాళ్లందరిని గుర్తించి రకరకాల క్రీడలలో అంతర్జాతీయ స్థాయికి తీసుకొని రావడానికి ప్రయత్నం చేశాము.

నేను ఈ రోజు గర్వంగా చెబుతున్నాను. సానియా మీర్జా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రోత్సాహం వల్ల ఆనాడు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణి అయిందని చెబుతున్నాను. సైనా నెహ్వాల్‌ను, గుత్తా జ్వాల, చేతన్, తేజస్విని, జెషా ప్రదీప్, గీతా, శంకర్ అనే క్రీడాకారులను తయారు చేసుకోగలిగాము. అర్జున్ అవార్డులు, పద్మశ్రీ అవార్డులు పొంది భారతదేశంలో హైదరాబాద్‌ను sports hub గా చేసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. దానితోపాటు గతంలో హాకీ క్రీడాకారులైన ముఖేష్, అప్పటికే ఇంటర్నేషనల్ ప్లేయర్ అయిన గోపీ మరియు లక్ష్మీలతో అకాడమీలను ఏర్పాటు చేసుకోగలిగాము. గోపీ మరియు ముకేష్‌అనే క్రీడాకారులకు అకాడమీలను ఏర్పాటు చేసుకోడానికి ఐదు ఎకరాల భూమి, ఇళ్ల పట్టాలు మరియు కోట్ల రూపాయల financial assistance కూడా ఇచ్చాము. కేవలం పెద్దపెద్ద క్రీడాకారులకే టెన్నిస్ వంటి క్రీడాకారులకే కాకుండా కబడ్డీ, ఖోఖో,చెస్,హ్యాండ్‌బాల్‌తోపాటు చిన్నచిన్న క్రీడలను కూడా ప్రోత్సహించడం జరిగింది. క్రీడల్లో నాలుగు

రకాలు ఉంటాయి. ఒలింపిక్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్, స్టేట్ గేమ్స్.. స్టేట్ గేమ్స్ అంటే రాష్ట్రంలో ఉన్న కబడ్డీ, క్రికెట్, ఇతర చిన్నచిన్న క్రీడలన్నీ కూడా రాష్ట్రానికి సంబంధించినవి ఉంటాయి. దీనితోపాటు అనేక గ్రామ క్రీడలను అందులో చేర్చి ఇవ్వడం జరిగింది. మార్షల్ ఆర్ట్స్, వెయిట్ లిఫ్టింగ్ అంటే పవర్ లిఫ్టింగ్ , వెయిట్ లిఫ్టింగ్ ఒలంపిగ్ గేమ్ అవుతుంది. పవర్‌లిఫ్టింగ్ కామన్‌వెల్త్ గేమ్ అవుతుంది. దీనితోపాటు టైక్వాండో, కరాటే, బాడీబిల్డింగ్ వంటి రకరకాల క్రీడలను చేర్చి క్రీడాకారులందరిని ప్రోత్సహించి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దిన చరిత్ర గత కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను.

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోజు నుంచి ఈరోజు వరకు క్రీడలను ప్రోత్సహిస్తున్నది. ఏషియన్ గేమ్స్ విషయంలో చంద్రబాబునాయుడుగారు ఈ రాష్ట్రానికి తీసుకొచ్చి అప్పుడు మంచి క్రీడా ప్రాంగణాలు కట్టారన్న విషయం నాకు గుర్తుంది. దాని తర్వాత వారు కూడా క్రీడలను మరచిపోయారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ క్రీడా ప్రాంగణంలో గచ్చిబౌలి, యూసఫ్‌గూడ, ఎల్‌బినగర్,ఎల్‌బి స్టేడియంతోపాటు విజయవాడ, వైజాగ్, కడప వంటి ఇతర ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేశాము. కరీంనగర్‌కు ప్రత్యేకంగా క్రీడలకు మంచి పేరు ఉన్నది. అక్కడ చాలా మంది క్రీడాకారులు ఉన్నారు. ఆ ప్రాంత ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌గారు ఇక్కడే ఉన్నారు వారికి కూడా ఆ విషయం తెలుసు. అక్కడ ప్రత్యేకంగా స్పోర్ట్స్ స్టేడియంను అభివృద్ధి చేశాము. వాటర్ స్పోర్ట్స్ స్కూల్ పెట్టి అభివృద్ధి చేసిన చరిత్ర గత కాంగ్రెస్ ప్రభుత్వానిది.

బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత క్రీడల పరిస్థితి ఏరకంగా ఉందంటే పూర్తిగా నిర్లక్ష్యానికి గురై కోమాలోకి తీసుకొనిపోయారు. గతంలో అయిదుగురు మంత్రులతో కమిటీ వేశారు. గౌరవ మాజీ మంత్రివర్యులు కె.టి.రామారావుగారు, సబితమ్మ, క్రీడల మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌గారు, దయాకర్‌గారితో ఒక సబ్‌కమిటీని ప్లాన్ చేశారు. ఒక పాలసీ తీసుకోవాలని ప్లాన్ చేసినప్పటికీ నాకు తెలిసి ఒకే ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కానీ కొన్ని వందల వేల సార్లు ఆ స్టేట్‌మెంట్ ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడలను తీసుకొస్తాము. తెలంగాణలో గ్రామ గ్రామానికి స్కూళ్లలలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి క్రీడాకారులను వెలికి తీస్తాం అన్నారు. ఇక్కడ పెద్దఎత్తున స్టేడియంలను ఏర్పాటు చేస్తామన్నారు. స్టేడియాల విషయం పక్కనబెడితే క్రీడలు పూర్తిగా చరిత్రలో కనబడకుండా చేసిన ఘనత కీర్తి బీఆర్ఎస్‌పార్టీ వారికే దక్కిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. క్రీడలను పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేశారు. నాకు గుర్తుంది.. స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్‌గా ఆనాడు రాజశేఖర్‌రెడ్డిగారు అపాయింట్ చేసిన కోచ్‌లు, గార్డెన్‌లో నిర్వహణ చేసే వాళ్లు అప్పుడున్నారు తప్ప ఇప్పటివరకు కొత్త అపాయింట్‌మెంట్ జరగలేదు. అప్పుడున్న కాంట్రాక్చువల్‌గా పని చేసేవాళ్లు రిటైర్ అయిపోతే ఇప్పటిలోగా చూసే నాథుడు లేదనే విషయాన్ని ఒక్కసారి గమనించాలి. గేమ్స్ రావాలంటే ఒలింపిక్ అసోసియేషన్లు ఉంటాయి. ఆ ఒలింపిక్ అసోసియేషన్‌కు కావాల్సిన బడ్జెట్ ఇచ్చి వాళ్లే సెలక్షన్స్ ఏర్పాటు చేసి ఆ క్రీడలను పెట్టగలిగితే క్రీడలు వస్తాయి. క్రీడాకారుడు అంతర్జాతీయ స్థాయికి పోవాలంటే వాళ్లు అనేక క్రీడలలో పాల్గొంటేనే ర్యాంకింగ్ పెరుగుతుంది. ఇక్కడ క్రికెట్ కళాకారులు ఇతర అనేక క్రీడలకు సంబంధించిన క్రీడా, కారులు మా వెంకన్న స్పోర్ట్స్ మంత్రిగా ఉన్నారు. ఆ రోజు చేసిన అభివృద్ధి తప్ప ఇప్పటివరకు కొత్తగా చేసింది ఏమీ లేదని తెలియజేస్తున్నాను. నేడు క్రీడలను ప్రోత్సహిస్తున్నందుకు నేను ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 301కోట్ల రూపాయలు ఇచ్చి రాష్ట్రంలో క్రీడలను పూర్తిగా సహకరించి పెద్దఎత్తున అభివృద్ధి చేయడానికి మొట్టమొదటిసారిగా ఇంత బడ్జెట్ ఇచ్చినందుకు గానూ యావత్ తెలంగాణ ప్రజల పక్షాన , క్రీడాకారుల పక్షాన ముఖ్యమంత్రిగారికి, కొండా సురేఖగారికి కూడా ధన్యవాదాలు తెలుపుతూ చప్పట్లతో వారిని అభినందించాల్సిందిగా నేను కోరుతున్నాను.

సురేఖ అక్కా.. మీరు క్రీడాశాఖకు మంత్రిగా ఉన్నారు. నా అభ్యర్థన ఏమంటే క్రీడాకారులకు గోల్డ్ మెడల్ తీసుకొస్తేనే ఫైనాన్సియల్ అసిస్టెంట్స్ కాదు, మన క్రీడాకారులు మొదలవుతుంటే ఆ క్రీడాకారులకు షూ, బట్టల దగ్గర నుంచి ఫుడ్‌కి కావాల్సిన ఫైనాన్సియల్ అసిస్టెన్స్ ఇవ్వగలిగితే ఆ క్రీడాకారుడు పైకి రాగలుగుతాడు. మనం గతంలో స్పోర్ట్స్ స్కూల్స్ పెట్టాము. నేడు ఆ స్కూళ్లు ఎక్కడికి వెళ్లాయో కనిపించడం లేదు. 11,12వ తరగతి వరకు ఒక్కొక్కరికి నెలకు రూ.10వేలు లేదా రూ.20వేలు అంచనావేసుకున్నా సుమారు రెండు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నాము. ఆ క్రీడాకారులు స్కూల్‌లోకి వచ్చి పూర్తిగా జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలను సాధించుకునే స్థాయికి వచ్చిన తర్వాత 12వ తరగతి నుంచి అతను బయటకు వెళ్లిపోయిన తర్వాత ఆ విద్యార్థికి కావాల్సిన స్పోర్ట్స్ మెటీరియల్ ఉండదు, ట్రైనింగ్ ఉండదు, కోచింగ్ ఉండదు, తినడానికి కావాల్సిన మంచి ఆరోగ్యమైన ఫుడ్ దొరకదు. చదువుకోవడానికి బయటకు వెళితే చదువుకోలేదు.

5.00 సా.

అధ్యక్షా, తినడానికి ఆరోగ్యవంతమైన ఆహారం దొరకదు. మంచి చదువులు చదువుకోలేరు. క్రీడాకారులు జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయిలో ఒలిపిక్స్‌కి వెళ్లాలంటే, డిగ్రీతోపాటు క్రీడల్లో రాణించే అవకాశం కల్పిస్తే గానీ వాళ్లు ముందుకు వెళ్లలేరనే అంశాన్ని తెలియజేస్తున్నాను. ఫుట్‌బాల్ టోర్నమెంట్స్‌తోపాటు అనేక టోర్నమెంట్స్ తీసుకురావాలనే ప్రయత్నం గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్నారు. హకీంపేటలో 206 ఎకరాల్లో ఒక స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయండి. అక్కడ చదివే వారికి డిగ్రీతోపాటు క్రీడల్లో రాణిస్తే అనేకమందిని ఒలిపిక్స్‌కి పంపించవచ్చనే అంశాన్ని తెలియజేస్తున్నాను.

అలాగే చాలా స్టేడియాలు కాలం చెల్లినవి. గచ్చిబౌలిలో ఉన్న స్టేడియానికి మళ్లీ మరమ్మత్తులు చేపట్టి అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. అదే విధంగా యూసుఫ్‌గూడ, ఎల్.బి. నగర్ స్టేడియాలున్నాయి. మన రాష్ట్రంలోని కరీంనగర్ స్టేడియం కరీంనగర్‌కు సంబంధించినటువంటి క్రీడాకారులకు అది ప్రధానమైనటువంటి ప్రాంతం. కరీంనగర్ స్టేడియాన్ని కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. మా రామగుండం Manchester of Indiaగా పేరుగాంచింది. మంచిర్యాలకు మాకు మధ్యన సింగరేణి ఉంది. ఒక అంతర్జాతీయ స్టేడియాన్ని ఆ ప్రాంతంలో గనుక కట్టగలిగితే చాలా బాగుంటుందని ముఖ్యమంత్రి గారిని వేడుకుంటున్నాను. గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను బొందల గడ్డలో, చెట్లల్లో, బురదలో, మూలలకు, శ్మశాన వాటికల్లో నిర్మించడం జరిగింది. దాంతో ప్రభుత్వ సొమ్ము నష్టపోయాం తప్ప, ఏ క్రీడాకారుడికి లాభం జరిగినట్లు ఎక్కడా కనబడలేదు.

అన్నింటికంటే ప్రఖ్యాతమైన స్టేడియం ఎల్.బి. స్టేడియం. హైదరాబాద్ షాన్ ఎట్లా ఉందో, పురానా షహర్ షాన్ ఎట్లా ఉందో ఫతే మైదాన్ క్లబ్ కూడా ప్రఖ్యాతి గాంచిన క్లబ్. ఈరోజు అది కూడా పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. కాబట్టి, ఎల్.బి. స్టేడియాన్ని కూడా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. క్రీడా పాఠశాలల్లో పిల్లలకు క్రీడలు నేర్పించడానికి ఎవ్వరు కూడా ముందుకు రావడం లేదు. అనేకమైన, వేలకొద్ది ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి మన రాష్ట్రంలో. దేనికీ ప్లేగ్రౌండ్ ఉండదు. పి.ఇ.టి ఉండరు, స్పోర్ట్స్ పీరియడ్ ఉండదు. అలాంటి పాఠశాలలపై ఖచ్చితంగా కఠినమైన చర్యలు తీసుకోవాలి. స్పోర్ట్స్ గ్రౌండ్ లేకపోతే, పి.ఇ.టి లేకపోతే, పిల్లలను స్పోర్ట్స్‌లో ఇన్‌వాల్వ్ చేయకపోతే ఆయొక్క పాఠశాలల అనుమతులను రద్దు చేసి, మూసివేసేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతర్జాతీయ పాఠశాలలైనా, మరేదైనా పాఠశాలలు అయినా ఆ మాదిరిగా చర్యలు తీసుకుంటేనే బాగుంటుందని నా అభిప్రాయం. విద్యార్థి దశ నుండే క్రీడాకారుడు తయారు అవుతాడు. రాజీవ్ ఖేల్‌రత్న మీద ఎన్నో కార్యక్రమాలు జరుగుతుండేవి. క్రీడలు లేక విద్యార్థులు మద్యానికి, గంజాయికి బానిసలై తిరుగుతున్నారు. యువత బాగుండాలంటే, వారిని అన్ని రకాలుగా క్రీడల్లో పాల్గొనేట్లుగా ప్రోత్సహించాలని యూవత్ తెలంగాణ ప్రజల పక్షాన, క్రీడాకారుల పక్షాన కోరుతున్నాను.

శ్రీ బీర్ల ఐలయ్య (ఆలేరు):- అధ్యక్షా, 2024–25 బడ్జెట్‌లో రైతులకు పెద్దఎత్తున బడ్జెట్‌ను కేటాయించినందుకు రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా ఆలేరు ప్రజల తరఫున, శ్రీ లక్ష్మీనరసింహస్వామీ ఆశీస్సులతో దేవాదాయ శాఖపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా దేవాదాయ శాఖ మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

బడ్జెట్‌లో దేవాదాయ శాఖకు రూ.237కోట్లు కేటాయించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తుకు రూ.50కోట్లు కేటాయించడం చాలా సంతోషం. గత ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమం విస్మరించడంతో విదేశాల్లో చదువుకున్నటువంటి సుమారు 300మంది బ్రాహ్మణ విద్యార్థులు ఇబ్బందుల పాలయ్యారు. ప్రస్తుత బడ్జెట్ కేటాయింపు వారికి ఎంతో ఉపయోగపడుతుంది. గతంలో వివేకానంద ఓవర్సీస్ ఎడ్యుకేషన్ పథకం అమలు ద్వారా ఎంపిక చేసినటువంటి 800మంది విద్యార్థులకు కనీసం రూ.100కోట్లు అవసరం పడుతుంది. బ్రాహ్మణ సంక్షేమంతోపాటు, బ్రాహ్మణ కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసి హిందూ ధర్మాన్ని కాపాడుతూ, గ్రామాల్లో భక్తి పరవశం అయ్యేట్లుగా దేవాదాయ శాఖకు నిధుల కేటాయించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో 2007లోనే ఆనాటి దివంగత ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఆరోజు 1805 దేవాలయాలకు గానూ ఒక్కో గుడికి రూ.2,500/–లు కేటాయించడం జరిగింది. ఈరోజు మన ప్రభుత్వం సుమారు 6,271గుళ్లకు గానూ, ఒక్కో గుడికి నెలకు రూ.10,000/–లు కేటాయిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గత ప్రభుత్వం అర్చకులకు గానీ, ఎండోమెంట్ ఉద్యోగులకు ఇచ్చే వేతనాలను ప్రభుత్వ ఉద్యోగులతో పాటు చెల్లించేందుకు తెచ్చిన జి.ఓ. నెం.577, సరిగ్గా అమలు కావడం లేదు. వేతనాల కొరకు వారు నెలల తరబడి ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలోని ఎండోమెంట్ గుడుల ఆదాయంలో రాష్ట్రానికి 28శాతం వాటా కింద, దాదాపు రూ.78కోట్ల ఆదాయం మన రాష్ట్రానికి వస్తుంది. ఆ జి.ఓ. నెం. 577 ద్వారా యాదాద్రి, భద్రాద్రి, కొత్తగూడెం, వేములవాడ దేవాలయాల ద్వారా రాష్ట్రానికి ఆదాయం వస్తున్నప్పటికీ అర్చకులకు నెల, నెల జీతాలు రావడం లేదు. సుమారు 656 ఆలయాలకు గానూ 5,625 అర్చకుల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి తెలంగాణ ఆవిర్భావం నుండి జీతాలు చెల్లించడం జరుగుతుందని గత ప్రభుత్వం చెప్పింది. కానీ, ప్రస్తుతం కేవలం 3,200 మందికి మాత్రమే ప్రభుత్వం జీతాలు చెల్లిస్తోంది. దానివల్ల రెగ్యులరైజేషన్‌లో కొంతమందికి ఇబ్బంది జరుగుతున్న విషయం వాస్తవం.

అదేవిధంగా ఈ రాష్ట్రంలో దేవాదాయ భూములు ఎన్నో ఉండేటివి. దేవాదాయ శాఖ గతంలో గుడులకు పాస్‌బుక్స్ ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తెచ్చి ఆధార్ కార్డు దానికి లింక్ పెట్టడం వలన గుడులకు సంబంధించిన భూములు అన్యాక్రాంతమయ్యాయి. గ్రామాల్లో అటువంటి భూములు ఆక్రమించుకున్న వారిమీద కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. 1958లో యాదగిరి గుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవాలయం కింద 128 సత్రాలు ఉండేవి. అప్పుడు కేవలం రెండు లక్షల బడ్జెట్ మాత్రమే ఉండేది. అప్పటి రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ గారు శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆలయాన్ని సందర్శించి ఇవి చాలా బాగున్నాయి, వీటిని అభివృద్ధి చేయాలని చెప్పడం జరిగింది.

కానీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1800కోట్లతో అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పుకొని, సంవత్సరానికి రూ.240కోట్లు బడ్జెట్‌లో కేటాయించినప్పటికీ అక్కడ ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు. 1958లోనే 128 సత్రాలుంటే, ప్రస్తుతం కొండమీదకు వస్తున్న భక్తులు పైన నివశించకుండా చేసి, గత ప్రభుత్వం వేల కోట్లు దుబారా చేసింది. కాబట్టి, యాదగిరి గుట్ట దేవాలయం కింద ఐదు ఎకరాల పాతశాల స్థలం ఉంది. ఆ స్థలంలో వేయి గదుల వసతి గృహాలు నిర్మిస్తే రాష్ట్రనలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎంతో ఉపయోగంగా

ఉంటుంది. కాబట్టి, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు ఈ దిశగా ఆలోచించాలని కోరుతున్నాను. గత ప్రభుత్వం అభివృద్ధి పేరుమీద వైటిడిఏ కింద వేల ఎకరాలు తీసుకొని ఎలాంటి వసతి గృహాలు ఏర్పాటు చేయకుండా నిర్వీర్యం చేసింది. అక్కడి దేవాలయానికి వచ్చే భక్తుల కొరకు వసతి గృహాలు నిర్మించేందుకు కొందరు దాతలు ముందుకు వస్తున్నారు కాబట్టి, మన ప్రభుత్వమైనా చొరవ తీసుకొని వసతి గృహాలు నిర్మిస్తే భక్తులకు సౌకర్యాలు కల్పించినవారం అవుతాము.

అదేవిధంగా గత ప్రభుత్వం అవసరానికి మించి అక్కడున్నటువంటి ఎస్సీ/ఎస్టీ, మైనారిటీల నుండి భూములను తీసుకొని వారికి ఈరోజు వరకు కూడా డబ్బులు ఇవ్వకుండా వారి భూములను పిఓబిలో పెట్టింది. దాంతో ఈరోజు వారు భూములు అమ్ముకుందామన్నా లేదు. లేదంటే ప్రభుత్వం నుండి సాయం పొందుదామన్నా గానీ లేదు. పిఓబిలో పెట్టడం వల్ల అక్కడ భూములు కోల్పోయిన ఎంతో మంది రైతులు అల్లాడుతున్నారు. వారు, వారి పిల్లల చదువుల కొరకు గానీ, పిల్లల పెళ్ళిళ్ళ కొరకు గానీ, ఏవైనా కార్యాలకు గానీ అక్కడి రైతులు భూములు అమ్ముకోలేని పరిస్థితి. కాబట్టి, వైటిడిఏ మీద మన ప్రభుత్వం ఖచ్చితంగా దృష్టి పెట్టి భూములు కోల్పోయిన రైతులకు వారి భూములు వారికి ఇవ్వడమా? లేదా డబ్బులు చెల్లించడానికైనా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

5.10 సా. అక్కడ ఆ గుడిని నమ్ముకుని వందల సంవత్సరాల నుంచి సేవలు చేస్తున్నటువంటి నాయీ బ్రాహ్మణులు గానీ, రజకులు గానీ ఉన్నారు. ఇవాళ వాళ్ళ కుటుంబాలు కూడా పెద్దవై, ఇప్పుడు చాలా కుటుంబాలుగా అయ్యాయి. వాళ్ళను కూడా ఈ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసి, వాళ్లకు అవకాశాలు కల్పించవలసిందిగా కోరుతున్నాను. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా మన హిందూ సాంప్రదాయాన్ని, హిందూ ధర్మాన్ని కాపాడడానికి ప్రతి ఊరిలో బడి ఉన్నట్లుగానే గుడి కూడా ఉండేట్లుగా చూడాలి.

అధ్యక్షా, గత ప్రభుత్వం అక్కడ భద్రాచలంకు గానీ, ఇక్కడ వేములవాడకు గానీ వందల కోట్లు ఇస్తామన్నారు. కానీ, ఏ ఒక్క కోటి కూడా ఈయలేదు. పేరు కోసమే వారు గుడి కట్టారు తప్ప, యాదాద్రిని కూడా వాళ్ళు అభివృద్ధి చేసింది శూన్యమే. దానితోపాటు, విదేశీ విద్య కోసం రూ.150 కోట్లు కేటాయిస్తే, ఎంతో మంది విద్యార్థులు విదేశీ విద్యను అభ్యసిస్తున్నారు. వివేకానంద ఓవర్సీస్ ఎడ్యుకేషన్‌లో విద్యార్థులు ఎక్కువమంది ఉంటారు కాబట్టి, అక్కడున్నటువంటి బ్రాహ్మణులను కూడా మనం కాపాడుకోవలసిన అవసరముంది. ప్రతి ఉమ్మడి జిల్లాలకు ఒకటి చొప్పున పది బ్రాహ్మణ భవనాలు నిర్మించాలి. పేద బ్రాహ్మణులకు తెల్ల రేషన్ కార్డులివ్వాలి. ప్రతి ఉమ్మడి జిల్లాలోని బ్రాహ్మణులకు ఉచితంగా ఇళ్ళివ్వాలని ఒక ప్రతిపాదన పెడుతున్నాను. గతంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీగా ఉన్న అర్చకుల పోస్టులను నింపింది. అలాగే, కొమరవెల్లి దేవస్థానం ఆనవాయితీగా గొల్ల కురుమలకే వస్తోంది. ఆ ఛైర్మన్ పదవిని కూడా దయచేసి గొల్ల కురుమలకే ఇవ్వాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను.

అదేవిధంగా, వై.టి.డి.ఏ. ద్వారా సేకరించిన భూములలో హైదరాబాద్ నుంచి వచ్చే భక్తులతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు కూడా గెస్ట్‌హౌస్‌లు కట్టేవిధంగా మన ప్రభుత్వం అనుమతించాలి. అదేవిధంగా యాదగిరి గుట్ట అభివృద్ధి కోసం షాపులు కోల్పోయారు, దుకాణాలు కోల్పోయారు. రోడ్ల వెడల్పులో యాదాద్రి పక్కనున్న గ్రామాలైన సైదాపురం, మల్లాపురం గ్రామాలలో సర్వే నెం.329, సర్వే నెం.314 లలోని చాలామంది భూములు కోల్పోయారు. గతంలో పీపుల్స్‌మార్చ్ పాదయాత్రగా ఇప్పుడు ఉప-ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి గౌరవనీయులు మల్లు భట్టివిక్రమార్క గారు వచ్చినప్పుడు ఆ పేదలకు హామీ ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం వాళ్ళ భూములు తీసుకున్నారు తప్ప వాళ్ళకి ఏ రకమైన పారితోషికమూ ఇవ్వలేదు. గతంలో కాంగ్రెస్ పార్టీ పంచినటువంటి పేదల భూములను కూడా గత ప్రభుత్వం ఎండోమెంట్ కింద తీసుకుని, ఏరకంగానూ వాళ్ళకు పారితోషికం ఇవ్వలేదు. ఆ విషయంలో కూడా మనం స్పందించి ఆ పేదలకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

యాదగిరి గుట్ట మీదకి బస్సులు పోతాయి. మన రాష్ట్రంలో తెలంగాణ మహిళలని గౌరవించి మన రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా వారికి ఆర్టీసీ ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాము. కానీ, కొండపైకి ఆర్టీసీలో దేవస్థానానికి మాత్రమే తీసుకుపోతారు కాబట్టి, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకి ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించినట్లుగా కొండపైకి వెళ్ళేందుకు కూడా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, తద్వారా దేవస్థాన ఆదాయం పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మా ఆలేరు నియోజకవర్గం సాగునీటికీ, త్రాగునీటికీ నోచుకోలేదు. గత ప్రభుత్వం నవాబుపేట రిజర్వాయరు..., ఇందాక యశస్విని రెడ్డిగారు చెప్పినట్లుగా దేవాదుల ఎత్తిపోతల ద్వారా, ఆర్.ఎస్. ఘన్‌పూర్ మెయిన్ కెనాల్ నుంచి నవాబ్‌పేట రిజర్వాయర్‌కు గోదావరి నీళ్ళు వస్తున్నాయి. అక్కడి నుండి గుండాలకు 30 కి.మీ. ద్వారా కేవలం 0.5 టి.ఎం.సి. ఇస్తే, 50,400 ఎకరాలకు నీరందుతోంది. కానీ, ఆర్.ఎస్. ఘన్‌పూర్ మెయిన్ కెనాల్ గతంలో వచ్చిన వరదలకు దెబ్బతినడం వల్ల నవాబుపేటకు నీళ్ళు రాని పరిస్థితి నెలకొంది. కాలువ నిర్మాణ, మరమ్మతుల కోసం రూ.160 కోట్లు మంజూరు చేస్తే, అక్కడ 50,400 ఎకరాల భూమి సస్యశ్యామలం అవుతుంది.

ఆలేరు నియోజకవర్గం రాజంపేట మండలంలోని తపాసుపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఒక ప్రాజెక్టును కట్టింది. రాజంపేటకు మా తపాసుపల్లి 30 కి.మీ.ల దూరంలో ఉంది. గతంలో ఇరిగేషన్ మంత్రిగా ఉన్నటువంటి తన్నీరు హరీష్‌రావు గారు, అధికారంతో మా తపాసుపల్లి దగ్గర 2 తాటిచెట్ల లోతునుండి నీళ్ళు తీసుకునిపోయి సిద్ధిపేటను సస్యశ్యామలం చేసుకున్నారు. మా తపాసుపల్లికి వచ్చేదున్నా గానీ, మా ఆలేరు నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, ఆయన ప్రాంతానికి నీటిని తరలించుకు పోయారు. చిన్న అమౌంట్‌తోటే మా ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుంది కాబట్టి, మా తపాసుపల్లిని కూడా సస్యశ్యామలం చేయాలని మా ఇరిగేషన్ శాఖామాత్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నగారిని మేము రిక్వెస్ట్ చేస్తున్నాను. గతంలో కాళేశ్వరం గొప్పగా చేస్తున్నాం. కాళేశ్వరం ద్వారా సస్యశ్యామలం అవుతుందని, కాళేశ్వరం 16వ ప్యాకేజీ నుండి ఇవాళ బసవాపురానికి తీసుకొచ్చారు. ఆ బసవాపురంలో మా ఎస్సీ, ఎస్టీ తాండాలకు చెందిన భూములే మునుగుతున్నాయి. కానీ, ఒక్క ఎకరం కూడా మా ఆలేరు ప్రాంతానికి అక్కరకు రాదు. అది నిండితే, సూర్యాపేట, అక్కడ వాళ్ళ జగదీశ్వర్ రెడ్డి అన్నకేపోతాయి తప్ప, మాకు అక్కరకొచ్చేది కాదు. మేము భూముల్ని నష్టపోతాం. మా తపాసుపల్లి గంధమల ప్రాజెక్టుకు కనీసం 5 కి.మీ.లు ఉంటుంది. 16వ ప్యాకేజీ కెనాల్ ద్వారా గ్రావిటీ ద్వారా బసవాపూర్‌కు పోయేందుకు గంధమల..., గౌరవ మాజీ ముఖ్యమంత్రి గారు ఒకసారి హెలికాప్టర్ వేసుకుని వచ్చి, 9 టి.ఎం.సి.లన్నడు, మళ్ళీ దాన్ని క్యాన్సిల్ చేసి 4 టి.ఎం.సి.లన్నడు, కనీసం 4 తట్టల మట్టి కూడా తీయలేదు. ఏదైతే కాళేశ్వరం 16వ ప్యాకేజీ కెనాల్ బసవాపురానికి పోయేదుందో, దానికి గ్రావిటీ ద్వారా ఒక 5 కి.మీ.లు కాలువ తీస్తే, గంధమల సస్యశ్యామలం అవుతుంది. ఒకటిన్నర టి.ఎం.సి. లేదా రెండు టి.ఎం.సి.లైనా నీళ్ళిస్తే, గంధమల చుట్టూ ఉన్న ఆలేరు నియోజకవర్గానికి చెందిన 10 మండలాలు, మోత్కూరు దాకా సస్యశ్యామలం అవుతాయి. కాబట్టి, గంధమల ప్రాజెక్టుని చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

అదే విధంగా, జనగాం, ఆలేరు, భువనగిరిలకు మిషన్ భగీరథ నీళ్ళు చుక్క కూడా రావు. లక్ష కేటాయిస్తే, అందులో 50% కూడా రావు. మా ఆర్ అండ్.బి. గౌరవ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారి సహకారంతో మిగిలిపోయిన 16 కి.మీ.ల పైపులైనుకు వెంటబడి రూ.210 కోట్లు మంజూరు చేయిస్తే, ఇవాళ పనులు ప్రారంభమవుతున్నాయి. మా జనగాం, ఆలేరు, భువనగిరి మండలాలు ఎడారులయ్యాయి.

మా ఆలేరులో 8 పెద్ద మండలాలున్నాయి. గత 20 సంవత్సరాలుగా మా ఆలేరు ప్రజలు ఆలేరు రెవిన్యూ డివిజన్ కోసం కొట్లాడుతున్నారు కాబట్టి, దయచేసి మాకు రెవిన్యూ డివిజన్‌ను మంజూరు చేయాలని రెవిన్యూ మంత్రి గారిని కోరుతున్నాను,

ఈ రాష్ట్రంలో సాగునీటికి, త్రాగునీటికి ఎద్దడి ఎక్కడుందంటే, అది మా నియోజకవర్గమైన ఆలేరులోనే ఉంది. కాబట్టి, నవాబుపేట, గంధమల, తపాసుపల్లి నుంచి నీళ్ళు అందించాల్సిందిగా కోరుతున్నాను. తక్కువ బడ్జెట్‌తోటే ఎక్కువ ఆయకట్టు సాగవుతుంది కాబట్టి, మా ఆలేరు ప్రజలయందు దయయుంచి ఖచ్చితంగా ఇస్తారని ఆశిస్తున్నాను. ముఖ్యంగా తెలంగాణలో మొదటి తిరుపతిగా పేరున్నటువంటి యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామివారి ఆశీస్సులతో, ఈ రాష్ట్రం ఇంకా సుభిక్షంగా వర్షాలు పడి, అందరికీ కూడా ఆ స్వామి వారి ఆశీస్సులతో దినదినాభివృద్ధి కలగాలని కోరుకుంటున్నాను. మీరెవరైనా మీ ఫ్యామిలీతో దర్శనానికి వస్తే ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా నేను దగ్గరుండి దర్శనం చేయించి, ఆ స్వామివారి ఆశీర్వాదం ఇప్పిస్తాను. మా ఆలేరు ప్రాంతం వెనుకబడ్డ ప్రాంతం కాబట్టి, దయచేసి మా ఆలేరు ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నాను.

మా ఎండోమెంట్ మంత్రిగారు, మా సురేఖ అక్కకు చిన్న మనవి. 14 సంవత్సరాల నుంచి అక్కడ అర్చకులు గానీ, ఉద్యోగులు గానీ ట్రాన్స్‌ఫర్‌లు లేవు. ఈమధ్య ట్రాన్స్‌ఫర్‌లు అవుతున్నాయని తెలిసి ఊరికే వచ్చి బ్రతిమలాడుతున్నారు అక్కా. ఎందుకంటే, ఈ విద్యా సంవత్సరం సగానికి వచ్చింది కాబట్టి, దయచేసి ఒక 6 నెలల వరకు వాళ్ళకు ఎలాంటి ట్రాన్స్‌ఫర్‌లు లేకుండా చూసి, వచ్చే విద్యా సంవత్సరంలో ట్రాన్స్‌ఫర్‌లు చేస్తే బాగుంటుంది. ఎవరైనా కరప్షన్ చేస్తే, వాళ్ళని తీసేసినా ఇబ్బందేమీ లేదు గానీ, అక్కడ అర్చకులు, ఉద్యోగస్తులు మంచిగా గుడిని అభివృద్ధి చేస్తున్నారు. వచ్చే భక్తులకు అన్నివిధాలా సహకారం అందిస్తున్నారు. కాబట్టి, ఈ విషయంలో గౌరవ మంత్రిగారిని స్పందించాల్సిందిగా కోరుకుంటూ, నాకీ అవకాశమిచ్చినందుకు తమరికి ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ జె. అనిరుధ్ రెడ్డి (జడ్చర్ల):- అధ్యక్షా, నాకు మాట్లాడేందుకు సమయమిచ్చినందుకు ముందుగా తమరికి ధన్యవాదాలు. ఆగస్టు నెలలోపుగానే రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చి, ఈరోజుకు లక్ష యాభైవేల వరకు ఉన్న రుణాలను మాఫీ చేసినందుకు మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి, మా ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క గారికి, మా వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు గారికి, మా మంత్రులకు, మా ఎమ్మెల్యేలకు రైతుల తరఫున ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఈరోజు నాకు పొల్యూషన్ అంశం గురించి మాట్లాడేందుకు అనుమతిచ్చారు. ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్. పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం వల్ల గాలి, నీరు, భూమి కూడా కాలుష్యమవుతున్నాయి. పొల్యూషన్ బేసిస్‌లో ఫ్యాక్టరీలను విభజిస్తే, ఆరెంజ్ కేటగిరి, గ్రీన్ కేటగిరి, రెడ్ కేటగిరి ఇండస్ట్రీలుంటాయి. రెడ్ కేటగిరిలో ఇంకా ఎక్కువ కాలుష్యాన్ని సృష్టించే ఇండస్ట్రీలను seventeenth category అంటాము.

అయితే, రెడ్ కేటగిరిలో ఉండే పరిశ్రమలు జనావాసాల మధ్య ఉండడం వల్ల ప్రజలు రోగాల బారిన పడే అవకాశముందని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, వాటిని శివారు ప్రాంతాలకు తరలించాలని 2010లో రాష్ట్రాలకు ఆదేశాలిచ్చారు. Central Pollution Control Board 2009-2010లో దేశవ్యాప్తంగా 88 కాలుష్య క్లస్టర్స్ ఉన్నాయని గుర్తించింది. దానిలో మన హైదరాబాద్‌లో 3 క్లస్టర్లున్నాయి. అవి, పటాన్‌చెరువు, బొల్లారం, కూకట్‌పల్లి, కాటేదాన్‌కు చెందిన 3 క్లస్టర్లున్నాయి. కూకట్‌పల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో మొత్తం 41 పరిశ్రమలుంటే, వాటిలో రెడ్ కేటగిరీ కిందకు వచ్చే పరిశ్రమలు 15 ఉన్నాయి. ఈ 15 పరిశ్రమల్లో అత్యంత ప్రమాదకరమైన కాలుష్యాన్ని వెదజల్లే 3 పరిశ్రమలు 17వ కేటగిరీలో ఉన్నాయి.

5.20 సా. ఇవన్నీ కూడా కూకట్‌పల్లి, బాలానగర్ లాంటి నివాసిత ప్రాంతంలోనే ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఉన్న రంగథాముని చెరువు, చిన్న మైసమ్మ చెరువు, కూకట్‌పల్లి చెరువు మొత్తం నురుగే అధ్యక్షా. నీళ్ళు కూడా ఎరుపు ఉంటాయి. పటాన్‌చెరువు, బొల్లారం పరిశ్రమల విషయానికి వస్తే పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉంది అధ్యక్షా. బొల్లారం ప్రాంతంలో 123 పరిశ్రమలు ఉండగా, వాటిలో ఏకంగా 59

పరిశ్రమలు రెడ్ క్యాటగరీలో ఉంటే, 41 పరిశ్రమలు ఆరెంజ్ క్యాటగరీలో ఉన్నాయి. పటాన్‌చెరువు ప్రాంతంలో 74 పరిశ్రమలుండగా, వాటిలో 21 రెడ్ క్యాటగరీలో, 35 ఆరెంజ్ క్యాటగిరీలో ఉన్నాయి. పటాన్‌చెరువు, బొల్లారం industrial clusterలు మొత్తం 197 పరిశ్రమలుంటే వాటిలో 80 పరిశ్రమలు రెడ్ క్యాటగరీలో ఉన్నాయి. వీటిలో 33 పరిశ్రమలు ప్రమాదకరమైన కాలుష్యాన్ని వెదజల్లే 17వ క్యాటగరీలో ఉన్నాయి. మరో 76 పరిశ్రమలు ఆరెంజ్ క్యాటగరీలో, కేవలం 41 పరిశ్రమలు మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉన్నాయి. ఈ పరిశ్రమల నుండి వెదజెల్లే కాలుష్యం కారణంగా పటాన్‌చెరువు, బొల్లారం industrial cluster చుట్టు ప్రక్కల ఉన్న 18 గ్రామాలకు తాగునీటిని అందించే నక్కవాగు పరివాహక ప్రాంతమంతా కలుషితమవుతుంది. పటాన్‌చెరువు, బొల్లారం, జీడిమెట్ల, నాచారం, పాశమైలారం ప్రాంతంలో రెండు వేల ఇండస్ట్రీస్ ఉన్నాయి. ఇవి కెమికల్ ఉండవచ్చు, థర్మల్ పవర్, బయోటెక్నాలజీ, బయోప్లెట్స్‌కు సంబంధించిన పరిశ్రమలు. హైదరాబాదు నగరంలో ఉన్న సుమారు రెండు వేల పరిశ్రమల నుండి వెదజల్లుతున్న కాలుష్యం కారణంగా ప్రతి యేటా, ఇది చాలా important 8,000 నుండి 10,000 మంది కాలుష్యం వల్ల చనిపోతున్నారు అధ్యక్షా.

(మీ కంపెనీ నుండి వస్తుంటాయంటూ బీఆర్ఎస్ సభ్యులు వ్యాఖ్యానించారు)

మాది ఆరెంజ్ క్యాటగిరి కంపెనీ, మేము ఫ్యాక్టరీలకు పోము, మేము వసూళ్ళు చేయము, నీళ్ళు వాడము, మేము కమీషన్లు తీసుకోము. ఇప్పటికీ మా ఫ్యాక్టరీలన్నీ ఆరెంజ్ క్యాటగరీలే, ఇప్పుడు పోదాం పదా...వాళ్ళు డైవర్ట్ చేస్తున్నారు. వాళ్ళిప్పుడు అపోజిషన్‌లో ఉన్నారు, ఇంకా 20 ఏండ్లు అపోజిషన్‌లోనే ఉంటారు వాళ్ళు.

నల్గొండ, సూర్యాపేట, జనగాం, కామారెడ్డి జిల్లాలో కూడా పరిశ్రమ కాలుష్యం ఉంది. ఈ కాలుష్యం వల్ల Blood cancer, Lung cancer, Miscarriages for women వంటివి వస్తాయి కాబట్టి, మనం దీనిపైన ఖచ్చితంగా దీనిపైన సమావేశం ఏర్పరచుకొని, ఒక కమిటీ పెట్టి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను అధ్యక్షా. పరిశ్రమల నుండి వెదజల్లే కాలుష్యంపై 1990 నుండి కూడా హైకోర్టులో వేలాది మంది పిటీషన్లు వేసి కేసులు నడుపుతున్నారు. ఈ కాలుష్యాలను అరికట్టాల్సిన Pollution Control Board, పరిశ్రమలకు..అధ్యక్షా నా సొంత కేసు, నేను కూడా NGT లో కేసు వేశాను, ఫ్యాక్టరీలు షిఫ్ట్ చేయాలని, దాని గురించి కూడా మాట్లాడుతాను. గత పదేండ్లలో ఆ ప్రభుత్వం ఉన్నప్పుడు వాళ్ళు ఫ్యాక్టరీల నుండి కాలుష్యం ఉందని నేను కొట్లాడితే, వాళ్ళు ఫ్యాక్టరీల అడ్వకేట్లను పెట్టకుండా, వాళ్ళ అడ్వకేట్లను పెట్టుకొని పొల్యూషన్ ఫ్యాక్టరీలను కాపాడుకున్నారు, వాళ్ళు ఫ్యాక్టరీల గురించి మాట్లాడుతున్నారు. సబ్జెక్ట్ ఉంది కాబట్టి మాట్లాడుతున్నాను. నేను ఇంజనీరింగ్ చదువుకున్నాను, సాఫ్ట్‌వేర్‌లో జాబ్ చేశాను. మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ రన్ చేశాను. అక్కడ సెటిల్ కాకుండా, అందులో కిక్ లేక ఈరోజు వచ్చి ఎమ్మెల్యేను అయ్యాను అధ్యక్షా. కిక్కు రాజకీయంలో ఉంది. పేదవానింటికి పోయినప్పుడు వాళ్ళింట్లో అన్నం తింటే కిక్కుంది, వాళ్ళ దగ్గర టీ తాగితే కిక్కుంది.

(ట్రెజరీ బెంచీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

పైసలు సంపాదించి, పెద్ద పెద్ద బంగళాలల్లో ఉండి, అక్కడ కూర్చుంటే కిక్కు లేదు అధ్యక్షా. గ్రామలలోనే కిక్కుంది. ఆ గ్రామాల కోసం పొల్యూషన్ ఉండొద్దనే దాని కోసమే నేను మాట్లాడుతున్నాను అధ్యక్షా. ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో రెడ్ క్యాటగరీ పరిశ్రమలు ORRకు అవతల వైపుకు తరలించడానికి జి.ఒ.లు జారీ చేసినా, అందులో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దీనికి సంబంధించిన ప్రయత్నాలు కూడా పెద్దగా జరగలేదు. 2019లో పొల్యూషన్ వెదజల్లే పరిశ్రమలను జనవాసాలకు దూరంగా తరలించాలని చెప్పి, MoEF Special Chief Secretary ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి, G.O.No.210-1/2019 ను జారీ చేయడం

జరిగింది. పరిశ్రమల కాలుష్యం నుండి హైదరాబాదును కాపాడడానికి ఈ కమిటీ చేసిందేమీ లేదు. పొల్యూషన్ తరువాత ఫారెస్టు గురించి కూడా మాట్లాడుతాను. నేను 2019లో O.S.No.4/2019, నా గ్రామం రంగారెడ్డిగూడ, చుట్టు ప్రక్కల స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీలున్నాయి, ఆ ఫ్యాక్టరీల పొల్యూషన్ వల్ల 5 కి.మీ.ల వరకూ వ్యవసాయం లేదు, మొత్తం ఇండ్లపైన పొగపడుతుంటే, నేనెన్నోసార్లు దుమ్ము పడుతుందని ఫిర్యాదులు చేస్తే, ఫ్యాక్టరీ వాళ్ళకి పొల్యూషన్ బోర్డు వాళ్ళు రాత్రికి ఫోన్ చేస్తారు, మూడు రోజుల తరువాత మేమొస్తున్నాము, మీరు బాగా పెండ్లికూతురులాగా ముస్తాబు చేసి పెట్టండి, మేమొచ్చిన తరువాత పొల్యూషన్ లేదని రాసుకొని పోతామంటారు. ఎన్నోసార్లు complaint ఇచ్చినాను. ఇంక సోమేష్‌కుమార్ గురించైతే మీకు తెలుసు. దాని తరువాత NGT కి పోయాను. అక్కడ కొట్లాడితే Agriculture Department పొల్యూషన్ ఉందంటారు, సోమేష్ కుమార్‌గారి Pollution Control Board వాళ్ళేమో పొల్యూషన్ లేదంటారు. ఆఖరుకు పొల్యూషన్ గురించి కాదు, 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నప్పుడు రెడ్ క్యాటగరీ ఫ్యాక్టరీస్ ఏవైతే 1 కి.మీ.ల లోపు ఉంటాయో, అవి షిఫ్ట్ చేయాలంటే, మన రాష్ట్రంలో అప్పుడు 17 రెడ్ క్యాటగిరీ ఫ్యాక్టరీలుండే అధ్యక్షా. కొట్లాడితే 2022లో గత ప్రభుత్వం మేము రెండేండ్లల్లో షిఫ్ట్ చేస్తాము, నారాయణపేటలో 1000 ఎకరాలు తీసుకున్నాము, మేము షిఫ్ట్ చేస్తామని NGT లో కేసు పిలిచినప్పుడల్లా అలా చెప్పి వాయిదాలు వేయించారు తప్ప వేరే ఏమీ లేదు అధ్యక్షా. అప్పుడు ఫ్యాక్టరీలను షిఫ్ట్ చేయాలని పేద ప్రజల కోసం సొంతంగా నా అకౌంట్ నుండి అడ్వకేట్ ఫీజే రూ.50 లక్షలు కట్టాను. వాళ్ళేమో అడ్వకేట్‌ను పెట్టి పొల్యూషన్ లేదని రాపించారు. సోమేష్‌కుమార్ ఎందుకు రాశారో అందరికీ తెలుసు పేపర్లలో కూడా చూస్తున్నాం. ఈరోజు మన ప్రభుత్వం వచ్చిన తరువాత, ఎ.ఇ.లు వస్తారు. ఫ్యాక్టరీలు చాలా ఉన్నాయి, SEZలు ఉన్నాయి, పొల్యూషన్ మీద మనీ కట్టాలంటే చిన్న ఫ్యాక్టరీలంటే ఏమైనా అనుకోవచ్చు కానీ, పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు అరబిందో, ఇంకొక ఫ్యాక్టరీ ఉంది పేరు చెబితే టీఆర్ఎస్ సభ్యులంతా దాన్నేమీ చేయొద్దు అంటూ SEZకి వచ్చేస్తారు. వాళ్ళకేమి లింక్ ఉందో తెలవదు. మళ్ళీ నేను complaint ఇచ్చినాను, Air Testing Equipments పైన కూడా డౌట్ అధ్యక్షా. ఊర్లో నా ఇంటిపైన పొల్యూషన్ పడుతోంది, నాకు తెలుసు చుట్టు ప్రక్కల 5 కి.మీ.ల వరకు పొల్యూషన్ ఉందని తెలుసు, ఎ.ఇ. వస్తుంది, చూస్తది, పోతది, నాకీ మధ్యనే తెలిసింది, ఆమె భర్త వచ్చి ఫ్యాక్టరీ వాళ్ళతో మాట్లాడుకుని వెళ్తారని తెలిసింది. ఏంది అధ్యక్షా ఇది? పొల్యూషన్ ఎవరి కోసం అరికట్టాలి? రాబోయే తరం, మన పిల్లలు బాగుండాలి, ఈరోజు పైసల కోసం గడ్డి తింటే ఎట్లా అధ్యక్షా? ఈరోజు నార్మ్స్ ప్రకారం ఫ్యాక్టరీ ఉందని నాకిచ్చారు. మా ఊర్లో వారందరూ, అప్పటి మా ఎమ్మెల్యే అయితే ఈ ఫ్యాక్టరీలు బంద్ అవుతాయి, పొల్యూషన్ బంద్ అవుతది అన్నారు. నేను గెలిచిన తరువాత corruption free చేస్తానని చెప్పాను. భూ కబ్జాలు చేయకుండా చూడాలి. Corruption free, పొల్యూషన్ ఫ్రీ, భూ కబ్జా ఫ్రీ అన్నాను. పొల్యూషన్ ఫ్రీ అని చెబితే ఇటువంటి అధికారులు పొల్యూషన్ లేదని రాస్తున్నారు.

(అంతరాయం)

వాళ్ళు చేసిన దానిపైన నేను మాట్లాడుతున్నాను అధ్యక్షా. మా మంత్రివర్యులను కూడా నేను అడగాలనుకున్నది అడుగుతాను. మొన్న కేసులో కూడా వారు పోషించిన కొంత మంది అధికార్ల గురించి నేను చెబుతున్నాను. మంత్రివర్యులు ఇదెప్పుడు షిఫ్ట్ చేస్తారో చెప్పాలి అధ్యక్షా? ఎందుకంటే, నారాయణపేటలో వేయి ఎకరాలు ఉందని సభ్యులంటున్నారు. అధ్యక్షా, పరిశ్రమలను పొల్యూషన్ నార్మ్స్ ప్రకారం చేస్తే ఎక్కడికీ షిఫ్ట్ చేయాల్సిన అవసరం లేదు. Back filters, ETPs ఉంటాయి, అవన్నీ కరెక్టుగా రన్ చేసి, కొంత మంది అధికారులు కరెక్టుగా పని చేస్తే, నిజంగా 30 శాతం పొల్యూషన్ తగ్గించవచ్చు. అరబిందో, SEZ లో పైప్‌తోని నీళ్ళు (సంబంధిత ఫొటోను చూపుతూ) మొత్తం వదులుతున్నారు, వాగు లాగా నీళ్ళు పోతున్నాయి.

5.30 సా. అరబిందో అంటే పాత గవర్నమెంటుకు ఎందుకు భయమో నాకు తెలియదు అధ్యక్షా. వారిని కాపాడుకుంటూ వచ్చారు. అధ్యక్షా, చేపలన్నీ చచ్చిపోయాయి. నీళ్ళు చేపలిస్తామంటారు, అక్కడేమో నీళ్ళు విడవంగానే చేపలన్నీ చచ్చిపోయాయి.

పబ్లిక్ హియరింగ్ మీటింగ్.. జె.ఇ. కృపానంద్ అట. పబ్లిక్ అందరూ ఫ్యాక్టరీ వద్దు అన్నారు, కానీ ఆయన మాత్రం పర్మిషన్ ఇచ్చేశారు. ఇంతకు ముందు గ్రామాలల్లో గ్రామసభలు పెట్టుకుని ఫ్యాక్టరీలు రావాలో వద్దో కలిసి నిర్ణయించేవాళ్ళు. వాళ్ళు అధికారంలోకి వచ్చాక గ్రామసభలు కూడా లేవు. సాక్షి పేపర్‌కి, అరబిందోకి మంచి సంబంధం ఉంది. అందుకే సాక్షి పేపరు తెచ్చాను. వాళ్ళ ప్రభుత్వంలో ఎట్లా జరిగిందో..

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కంక్లూడ్ చేయండి.

శ్రీ జె. అనిరుధ్ రెడ్డి:- కంక్లూడ్ చేస్తా సార్. రెండు నిమిషాలు అధ్యక్షా. హరితహారం గురించి చెప్పాలి. రాష్ట్రంలో వాతావరణ కాలుష్యానికి కారణమైన పరిశ్రమలపై చర్యలు తీసుకోవడంలో, రెడ్‌క్యాటగిరీకి చెందిన పరిశ్రమలను జనావాసాల మధ్య నుంచి శివారు ప్రాంతాలకు తరలించడంలో ఘోరంగా విఫలమైన బీఆర్ఎస్ ప్రభుత్వం. రాష్ట్రమంతటా పచ్చగా మార్చేస్తామని చెపుతూ హరితహారం పేరుతో వేల కోట్ల రూపాయలు స్వాహా చేసారు. మీరు గూగుల్‌లోకి వెళ్ళి తెలంగాణ హరితహారం ఫ్రాడ్ అని టైపు చేస్తే అంతా వస్తది బయటకి. అంతా వచ్చేస్తది.

గ్రామీణ ఉపాధి హామీ నిధులను కూడా నిబంధనలకు విరుద్ధంగా హరితహారం కోసం మళ్ళించి ఈ పథకం నుంచి 65 శాతం నిధులను మళ్ళించి ఈ ఎనిమిది సంవత్సరాలలో దాదాపు రూ.5,006 కోట్లు ఖర్చు చూపించారు అధ్యక్షా. పోనీ ఇంత చేసి వాతావరణానికి బాగుచేసే మొక్కలు మాత్రమే నాటారా అంటే అదీలేదు. ప్రమాదకరమైన మొక్కలు, ఇతర దేశాలు, గుజరాత్ వంటి రాష్ట్రం నిషేధించిన ఈ కోనాకార్పస్ చెట్లు పెట్టారు. అధ్యక్షా, నేను పొద్దున వచ్చేటపుడు చూసి భయపడ్డాను. వాళ్ళ ఆఫీసు ముందు టిఆర్ఎస్ భవనం ముందు ఇవే చెట్లు ఉన్నాయి. ఆ చెట్ల గాలి పీలిస్తే కూడా .. ఒకసారి గూగుల్‌లో సెర్చ్ చేయండి. అది హెల్త్‌కి మంచిది కాదు. ఆ చెట్ల గాలి మంచిది కాదు. గుజరాత్ నిషేధించింది. వారెవరికైతే సపోర్టు చేశారో, వాళ్ళ రాష్ట్రంలోనే నిషేధించారు. ఆ చెట్లు పెట్టుకుంటే దానినుంచి వచ్చే విషపూరితమైన గాలి వల్ల మన ఆరోగ్యం పాడవుతుంది. మంచిది కాదని చెప్తుంటే, వాళ్ళు అట్లాంటి చెట్లు నాటారు అధ్యక్షా. వాళ్ళు బాగుండాలని కోరుకుంటున్నాము. బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు ముందు అవే చెట్లు పెట్టుకున్నారు. వాళ్ళకేమైనా అయితే మళ్ళీ మా సిఎం రేవంత్ రెడ్డిగారి మీద కేసు పెడతారు. మీరు సిఎం అయ్యారు కాబట్టే మా హెల్త్ బాలేదని కేసు పెడతారు. కేసులంటారు, అదంటారు, ఇదంటారు, తప్పించుకుంటారు.

ఆ చెట్లు చూడడానికి అందంగా ఎండాకాలంలో కూడా పచ్చగా కనిపిస్తాయి. ఈ చెట్ల గాలి పీలిస్తే దవాఖానాకి పోవుడే. వాళ్ళు పార్టీ ఆఫీసుకి పోవట్లేదు అనుకుంటా. వాళ్ళు పోయి ఆ గాలి పీలిస్తే ఇంక దవాఖానాకే. కాబట్టి అధ్యక్షా, I am requesting Minister for Forest and environment, ఈ ఫ్యాక్టరీలన్నిటినీ ఎప్పటిలోగా షిఫ్ట్‌చేస్తారు.

ఇప్పుడు నా కేసు కూడా ఇంట్రడ్యూస్ చేయడం జరుగుతుంది. కేసు విత్‌డ్రా చేసుకోవాలా? ఈ ఫ్యాక్టరీలన్నీ 17 స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. వీటన్నిటినీ ఎప్పుడు తరలిస్తారు. పొల్యూషన్ బోర్డు అధికారులను పంపించి పొల్యూషన్ రాకుండా నార్మ్స్ ప్రకారం నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ ముగిస్తున్నాను. ధన్యవాదాలు.

డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి (జనగాం):- అధ్యక్షా, ముఖ్యమైన సబ్జెక్టు వ్యవసాయం మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భారతదేశంలో కానీ, తెలంగాణ రాష్ట్రంలో కానీ వ్యవసాయం మీద ఆధారపడే ప్రజానీకం దాదాపు 60 శాతం ఉంటారు. వ్యవసాయంలో ఏమొస్తుందని కాకుండా వ్యవసాయమే తప్పనిసరిగా, వ్యవసాయం తప్ప వేరేవి చేయలేని పరిస్థితుల్లో దరిదాపుగా

50 నుంచి 60 శాతం దేశ జనాభా, తెలంగాణలో ఉండే జనాభా కూడా వ్యవసాయం దాని అనుబంధ రంగాల మీదనే ఈరోజు జీవిస్తుంది.

మహాత్మాగాంధీగారు, అనేక మేధావులు కూడా ఈరోజు రుణమాఫీ జి.ఓలో కూడా ఇండియా లివ్స్ ఇన్ విలేజెస్ అని చెప్పారు. ఇది వాస్తవం. కానీ వ్యవసాయం మీద ఏదైనా ఒక పాలసీ తీసుకున్నారేమో, ఆ పాలసీ ఎట్లా ఉంటుందో అని మేము కూడా ఆత్రుత పడ్డాము.

గౌరవనీయులు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర రావుగారికి ఆ శాఖ వచ్చిందంటే వారికి 40 ఏళ్ళ సుదీర్ఘ అనుభవం ఉంది అనుకున్నాము. ఆయనకున్న అనుభవంలో 25 శాతం కూడా మాకు రాజకీయ అనుభవం లేదు. విద్యార్థి రాజకీయం ఉండొచ్చు, ఉద్యమ రాజకీయం ఉండొచ్చు కానీ ప్రత్యక్ష రాజకీయాల్లో వారి అనుభవం 40 ఏళ్ళు ఉంటే మాకొక పదేళ్ళే ఉంటది. వారిని దగ్గరగా చూసిన వాళ్ళం కాబట్టి, వ్యవసాయం మీద వారికున్న మక్కువ ఏంటో మాకు తెలుసు. వారు ఖచ్చితంగా ఈ శాఖకు కొంత న్యాయం చేస్తారు, ఆ శాఖకు ఒక పాలసీ కూడా తీసుకుంటారు అని అనుకున్నాము. కానీ మాకు మాత్రం నిరాశే ఎదురైంది.

ఒక రెండు మూడు అంశాలు ఖచ్చితంగా వారికి చెప్తాము. ఒక్క పాలసీ కూడా ఇంతవరకు ఫార్మేషన్ కాలేదు అధ్యక్షా. ఏ పాలసీ కాలేదు. వ్యవసాయం, ఐటి, ఎడ్యుకేషన్, అర్బన్, రూరల్ కావచ్చు. ఏ పాలసీ కాలేదు. ఒకవేళ ప్రభుత్వం చేసి ఉంటే నాలుగు నుండి ఆరు నెలల్లో అనేక రెవ్యూల ద్వారా ఆ పాలసీలను బయట పెడతారు. మరి వారు చేశారా? చేసినట్లయితే బయటపెట్టిన సందర్భాలు లేవు. ఇప్పటిదాకా దేనిమీద ఒక సబ్జెక్టు మీద పాలసీ ఫార్ములేషన్ లేదు. వ్యవసాయం మీద పాలసీ లేదని మేము భావిస్తున్నాము.

అగ్రికల్చర్ స్టెబిలైజేషన్ చేయాలని, అగ్రికల్చర్ సస్టైనబులిటీ వుండాలనే ఉద్దేశ్యంతోనే గతంలో ముఖ్యమంత్రిగారు 2014 సంవత్సరం నుంచి 2023 సంవత్సరం వరకు ఖచ్చితంగా ఈ దేశంలో వ్యవసాయాన్ని ఒక పండగలాగా చేశాము. అనేక రకాల అంశాలు ఇందులో.. ఊరికే మాటల్లోనో, ప్రసంగాలలోనో కాకుండా లెక్కల్లో చెప్పగలము.

ఆనాడు వ్యవసాయ పాలసీని తీసుకున్నప్పుడు దివంగతులు ఎం.ఎస్.స్వామినాథన్ గారు, లేకపోతే నీతి ఆయోగ్ మెంబరు రమేష్‌చంద్, డా. అరవింద్ సుబ్రమణ్యం, అశోక్ గులాటి అగ్రికల్చర్ ఎకానమిస్ట్ వీళ్ళందరి సలహాలు తీసుకున్న తరువాతనే అనేక పాలసీల మీద ఒక రూపం వచ్చింది అధ్యక్షా.

ఆనాడు 2014వ సంవత్సరం వరకు ఉన్న సాగునీటి తీరువా బకాయిలను రద్దు చేసుకోవడం, కొత్తగా నీటి తీరువా అసలు ఉండకూడదని నిర్ణయం తీసుకోవడం, ప్రాజెక్టుల క్రింద ఎన్ని నీళ్ళు ఇచ్చినా కూడా ఒక్క పైసా కూడా వసూలు చేయొద్దని, 24 గంటలూ నాణ్యమైన ఉచిత కరెంటును ఇవ్వాలని కానీ ఇవన్నీ అనుకోవడమే కాదు ఖచ్చితంగా అమలు కూడా చేశాము అధ్యక్షా.

దేశంలోనే మొట్టమొదటిసారి ఇన్వెస్టుమెంట్ సపోర్ట్ స్కీం తీసుకొచ్చాము. రైతుబంధు పథకం క్రింద 12 సార్లు రైతులకు డబ్బులు వేశాము. ఇవి చేస్తూనే స్వామినాథన్‌గారి గైడ్‌లైన్స్ ప్రకారం రైతులకు మినిమం సపోర్టు ప్రైస్ ఇవ్వాలని నిర్ణయించాము. వారికి కావలసిన సహాయం చేయాలని, మీకు ఎంత వీలైతే అంత చేయండి అన్నారు. నేను రైతుబంధు సమితి అధ్యక్షునిగా పనిచేశాను కాబట్టి చాల సార్లు గత ముఖ్యమంత్రిగారితో కలిసి మాట్లాడే అవకాశం దొరికింది. ప్రతి అగ్రికల్చర్ సైంటిస్ట్, అగ్రికల్చర్ మినిస్టరు గారు ఒక్కటే చెప్పారు. రైతుకి మీరేదన్నా సహాయం చేయదలుచుకుంటే నేరుగా అతనికి పంట పెట్టుబడి రూపంలో డైరెక్టుగా పైసల రూపంలో ఇవ్వండి. మీకు ఎంత చేతనయితే అంత ఇవ్వండనే వారి సూచనలు తీసుకున్నాము. మొదట నాలుగువేలు, ఆ తరువాత ఎకరానికి ఐదువేల చొప్పున గత ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని చేపట్టి, దరిదాపుగా 70 లక్షల మంది రైతులకు ఒకకోటి యాభైరెండు

లక్షల ఎకరాలకు రూ.82 వేల కోట్లు పన్నెండు సార్లు ఇచ్చింది. భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యంత డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ డిబిటి స్కీం అధ్యక్షా. ఇది ఎవరూ కాదనలేరు. రైతులందరికీ అనుభవం ఉన్నది. కాబట్టి ఆ రైతుబంధు పథకాన్ని కొనసాగిస్తాం, ఖచ్చితంగా దాని దగ్గరి రూపంలో పేరు పెడతా, ఇంతకంటే బాగా చేస్తామని చెప్పారు.

అదేవిధంగా బీమా సౌకర్యం. రైతు బీమా అధ్యక్షా, సభ్యులు కొంతమంది మాట్లాడుతూ ప్రతీసారి రికార్డులు చూపిస్తూ చాలా మంది ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి, ఇప్పుడే తగ్గిపోతున్నాయని చెప్పారు. అధ్యక్షా, 2014వ సంవత్సరం కంటే ముందు ఈ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 2000 మంది కంటే ఎక్కువ ఆత్మహత్యలు జరిగాయి. ఎన్.సి.ఆర్. రికార్డు తీసుకోండి. రైతు బంధు ద్వారా పాము కుట్టినా, తేలు కుట్టినా, బావిలోపడి చనిపోయినా, కరెంటు షాక్ కొట్టినా ఒక లక్షా నలభైవేల మంది రైతులకు ఐదు లక్షల రూపాయలు ఐదారు రోజుల్లో ఇచ్చిన చరిత్ర గత ప్రభుత్వానిది అధ్యక్షా.

5.40 సా. అధ్యక్షా, రైతు బీమా ఖచ్చితంగా ఇచ్చాము. అదే విధంగా రైతు ఆత్మహత్యలకి, దీనికి సంబంధం లేదు. రైతులకు ఇచ్చే ఇన్‌పుట్స్ అంటే సకాలానికి సాగునీరు కావచ్చు, విత్తనాలు, ఎరువులు సమయానికి ఇవ్వడం కావచ్చు. అదే విధంగా Investment Support Scheme ఇవ్వడం కావచ్చు. వీటన్నింటి ద్వారా ఒక sustainable, stabilized Agricuture Policy ద్వారా ఈ రాష్ట్రంలో ఎవ్వరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా వ్యవసాయాన్ని అందరూ ఇష్టపడే విధంగా, అందులో కష్టం ఉన్నా కూడా, ఇష్టపడే విధంగా చేశాము. మీరు కూడా రైతు బిడ్డ మీకు నేను వ్యవసాయం గురించి చెప్పవలసిన అవసరం లేదు అధ్యక్షా.

ఆనాడు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం 2014లో పదేపదే అందరూ కూడా ఆరు వేలు, ఏడు వేలు రైతుల ఆత్మహత్యలు జరిగినాయని చెబుతున్నారు అధ్యక్షా. నేను చెప్పినదాంట్లో ఒక తప్పుంటే నన్ను శిక్షించొచ్చు. 2014లో 2340, 2015లో 1400, 2016లో 245, 2017లో 851, 2018లో 908, 2019లో 499, 2020లో 471, 2021లో 359 మరియు 2022లో 173 మంది రైతుల ఆత్మహత్యలు జరిగేయి. This is the National Crimes Records Bureau. ఇదే విషయాన్ని Times of India గాని, Indian Express గాని చెప్పడం జరిగింది. భారతదేశంలో రైతుల ఆత్మహత్యలు తెలంగాణ రాష్ట్రంలో చాలా తక్కువగా ఉన్నాయని చెబుతూ ఆర్టికల్ వేయడం జరిగింది. ఇది వాస్తవ పరిస్థితి అధ్యక్షా. దీన్ని పదేపదే నివేదికలు చెబుతున్నాయని, ఇంకెవరో చెప్పారని ఆరువేల ఆత్మహత్యలు, పదివేల ఆత్మహత్యలు చేసుకున్నారని చెబుతున్నారు. గత సంవత్సరం జీరో ఆత్మహత్యలుగా నమోదు చేయడం జరిగింది. కాని దుర దృష్టవశాత్తు ఇవ్వాళ మరల ఆత్మహత్యలు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దరిదాపుగా 210 వరకు జరిగినాయి అధ్యక్షా. ఈ లిస్టు మీకు పంపిస్తాను. ఏ ఊరు, ఎక్కడ, ఏ పేరుతో సహా ఉంది. నేను మొన్న ఖమ్మం పోతే, మా రెవెన్యూ మంత్రిగారు, ఉప ముఖ్యమంత్రి భట్టిగారు పర్యటనకు వస్తున్నారని, మమ్మల్ని ఒక రెండు గంటల పాటు ఆపడం జరిగింది. ఆగి, తరువాత మేము వెళ్లాము. భట్టిగారి నియోజక వర్గం, చింతకాని మండలం, పొద్దుటూరు గ్రామం. ఆ వారంలో నలుగురైదుగురు రైతులు చనిపోయారు. అదే జిల్లాలో మా వ్యవసాయ శాఖ మంత్రిగారి ఊరు అశ్వారావుపేట దగ్గర అన్నపురెడ్డి పల్లిలో కూడా పిట్టల లక్ష్మయ్య అనే రైతు చనిపోయారు. అదే విధంగా పొద్దుటూరు గ్రామంలో ప్రభాకర్‌గారు అనే మరొక రైతు కూడా చనిపోయారు. అది భట్టిగారి నియోజకవర్గం. అశ్వారావుపేటలో శ్రీరాముల శ్రీనివాసులు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. అదే రోజు కొడంగల్ నియోజకవర్గం, బొమ్రాస్‌పేటలో బైరం నర్సింహులు అనే రైతు కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. వైరాలో ఉసిరికాయలపల్లిలో పచ్చిపాల భద్రయ్య అని మరొక రైతు ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేశాడు. అధ్యక్షా, రకరకాల కారణాల వల్ల వాళ్లు ఆత్మహత్యలు చేసుకోవచ్చు. కాని మనం మంత్రులుగా, కనీసం వారిని ఓదార్చి, వాళ్లకు ఏదన్నా ఇస్తమా,

ఇవ్వమా అది తరువాత విషయం. కాని ఓదార్పు కూడా ఏ మంత్రీ ఇవ్వలేదు అధ్యక్షా. భట్టి విక్రమార్కగారు ఒకసారి వారి నియోజకవర్గంలోని గ్రామానికి పోయి, వచ్చారు, మేము పోతున్నామని తెలిసి. కాని మిగతా వ్యవసాయ శాఖ మంత్రిగారు కాని, రెవెన్యూ శాఖ మంత్రిగారు కాని కూతవేటు దూరంలో ఆ గ్రామాలు ఉన్నా, చనిపోయిన రైతుల దగ్గరకు ఎవ్వరూ కూడా వెళ్లలేదు అధ్యక్షా. మా అభ్యర్థన ఈ ఆత్మహత్యలు తగ్గాలని చెప్పి. ఆత్మహత్యలు ఎందుకవుతున్నాయని మనం అన్ని తెలుసుకునే, investment Scheme ఇస్తున్నాము, రైతు బీమా ఇస్తున్నాం, వాళ్లకు కావలసిన inputs ఇస్తున్నాం. అయినా కూడా ఇవ్వాళ దురదృష్టవశాత్తు జరుగుతూ ఉంటే, ఇవ్వాళ మంత్రులకు బాధ్యత ఉందా, లేదా అని చెప్పి వారిని నేను దయచేసి కోరతా ఉన్నాను.

గతంలో మేము farm mechanization క్రింద రూ.13 వేలు ట్రాక్టర్ సబ్సిడీ క్రింద ఇచ్చాము. తుమ్మల గారు అప్పుడు మంత్రిగా ఉన్నారు. రూ.575 కోట్లు పెట్టి రైతు వేదికలు కట్టించాము. 2,600 మందిని AEOలుగా అందులో నియమించినాము. ఇవన్నీ చేయడం ద్వారానే ఇవ్వాళ భారతదేశంలో మన తెలంగాణ ఇవ్వాళ వరి ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ వన్ అధ్యక్షా. 2014లో మన స్థానం 14, వరి విస్తీర్ణంలో. ఇవ్వాళ నెంబర్ వన్. అంతే కాకుండా, productivity ఉత్పాదకత అని చెబుతాం అధ్యక్షా. ఎకరానికి దరిదాపుగా ఇవ్వాళ 25 నుండి 26 క్వింటాళ్లు పండుతుంది. ఒకప్పుడు 15, 18 క్వింటాళ్లు పండేది. అదే విధంగా ఉత్పాదకతలో పంజాబ్ తరువాత మనం నెంబర్ టూ గా వచ్చాము. ఇవ్వాళ వరి విస్తీర్ణము, ఉత్పాతదకతలో మూడు కోట్ల మెట్రిక్ టన్నులతో పంజాబ్‌ను, ఉత్తర ప్రదేశ్‌ని, వెస్ట్ బెంగాల్‌ని అందరినీ తలదన్ని ఇవ్వాళ నెంబర్ వన్ స్థానానికి వచ్చినం.మంత్రాలు వేస్తే రాలేదు అధ్యక్షా. ఇవ్వాళ విస్తీర్ణం పెరిగింది. ఆనాడు 131 లక్షల ఎకరాలుంటే, ఇవ్వాళ 210 లక్షల ఎకరాల్లో వానాకాలం, యాసంగి పంటలు సాగవుతున్నాయి. అదే విధంగా మనం ఇవ్వాళ ప్రొక్యూర్‌మెంట్ చేసినం. ఈ అంశం గురించి ఇవ్వాళ చాలామంది సభ్యులు మాట్లాడారు. 2014లో 24 లక్షల మెట్రిక్ టన్నులుంటే, గత సంవత్సరం దరిదాపుగా 141 లక్షల మెట్రిక్ టన్నులు కొన్నాం. మనం తీసుకుందామకుంటే, కేంద్రం ఒప్పుకోకుండా, సన్నవడ్లు, దొడ్డు వడ్లు అని వారు ఇబ్బందిపెడితే, మొత్తం యావత్తు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగాని, ఎంపీలుగాని, కేబినెట్‌గాని అక్కడికి పోతే, చాలా అవమానకరంగా మాట్లాడిన్రు. క్యా చమత్కార్ కర్‌దియా, I was there in the meeting. సన్న వడ్లు, దొడ్డు వడ్లు, ముతక వడ్లు అని రకరకాలుగా మాట్లాడి, మీ దగ్గర నూకలు పండితే, ఆ నూకలను బుక్కండి అని కేంద్ర మంత్రి చెబితే, ఆనాడు మేం నిరసించి, కొట్లాడాము. ఇవ్వాళ మన కేంద్ర ప్రభుత్వం, FCI గాని, 80 లక్షల మెట్రిక్ టన్నులు, ఖచ్చితంగా కొనమని చెబుతున్నది. కాని ఐదేళ్లలో ఏనాడూ లేనట్లు ఈ సంవత్సరం యాసంగిలో చాలా తక్కువగా వరి ధాన్యం కొనుగోలు చేశారు అధ్యక్షా. 2019 నుండి తీసుకున్నట్లయితే, ఇవ్వాళ అత్యంత తక్కువగా ప్రొక్యూర్‌మెంట్ జరిగింది. మీరు వచ్చిన తరువాత కరెంటు సరిగా ఇవ్వకపోవడం, రైతుబంధు ఇస్తామన్నది సరిగా ఇవ్వకపోవడం, మా జనగామ ప్రాంతంలో ఒక ఇన్సిడెంటు జరిగితే, వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు ఒక ట్వీట్ చేశారు. అక్కడ ధర రూ.2087 ఉంటే, జనగామ మార్కెట్‌కి వెళితే, రూ.1530 మాత్రమే ఇచ్చారు. మేము వెంటనే అప్రమత్తమై అధికారులకు చెబితే, అధికారులు వాళ్లని హెచ్చరిస్తే, చాలా మంచి పని చేశారని ముఖ్యమంత్రిగారు ట్వీట్ చేశారు. మేము అనుకున్నాము ఇకమీదట ఖచ్చితంగా, బాగా జరుగుతుందని. పొద్దునే పోయి మాట్లాడితే, చివరికి వారు ఏం చేశారంటే రూ.1530 ఉంటే, కాదు, కాదు మీకు ఎక్కువే ఇస్తామని, రూ.1560 చేశారు అధ్యక్షా. ఆనాడు ఆ మార్కెట్‌లో తీసుకున్న ఇనాం, 11 మంది రైతులది మీకు నేను పంపిస్తాను. వ్యవసాయశాఖ మంత్రిగారికి కాని, మార్కెటింగ్ శాఖ మంత్రిగారికి కాని పంపించండి. ముఖ్యమంత్రిగారు ఇన్‌వాల్వ్ అయింతరువాత MSP రాకుండా, రూ.1530 ఇచ్చినట్లయితే, అదేం బెనిఫిట్ అధ్యక్షా? కాబట్టి ఖచ్చితంగా ఇవ్వాళ సన్నవడ్లకు రూ.2203

ఉంటే దొడ్డు వడ్లకు రూ.2183 ఉంది. మీరు కూడా చెప్పారు– ఖచ్చితంగా మేము దొడ్డు వడ్లకు మాత్రమే మేము రూ.500 ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారు.

శ్రీ పొన్నం ప్రభాకర్ (హుస్నాబాద్):- అధ్యక్షా, వాళ్లు కూడా సన్న వడ్లు పండిస్తే మేము రైతులకు ప్రోత్సాహం ఇస్తామని చెప్పడంతో, రైతులు సన్న వడ్లు పండించుకుంటే, కనీసం వాళ్లకు ఒక రూపాయి కూడా ఇవ్వనటువంటి వాళ్లు, చాలా సేపటి నుండి చూస్తున్నా, గౌరవ సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు మాట్లాడుతూ, వారు కేంద్రంలో వరి ధాన్యంకి సంబంధించి కొనుగోలు విషయంలో చాలా గొప్ప ఫైటింగ్ చేశామని చెప్పారు. అధ్యక్షా, 9 సంవత్సరాలు దిల్లీలో దోస్తి చేసి, గల్లీలో కుస్తి చేసినట్లుగా చెప్పినటువంటి వీళ్లు గత ఎన్నికల సందర్భంలో ఫైటింగ్ చేసినట్లుగా చేశారు తప్ప, వీళ్లకు, వాళ్లకు ఎక్కడ తేడా ఉంది? ఇద్దరు కలిసే కదా లోపల వ్యవహారాలు నడిపింది. పార్లమెంటుకి సంబంధించి అన్ని ప్రొసీడింగ్స్‌కి సహకారం అందించారు. ఆనాడు రైతాంగానికి సంబంధించి మూడు బిల్లులు వస్తే, పార్లమెంటులో మద్దతునిచ్చి, దాని తరువాత రైతులు దేశవ్యాప్తంగా ప్రొటెస్ట్ చేస్తుంటే, వీళ్లు తరువాత కదా తమ వైఖరి మార్చుకున్నారు. నోట్ల రద్దు కావచ్చు, జీఎస్టీ కావచ్చు, గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు, ప్రతి అంశంలో సహకారం అందించారు. ఈ సభ ద్వారా వ్యవసాయ శాఖకు సంబంధించి, మళ్లీ కూడా చెబుతున్నాము. MSP కి తక్కువగా ఇచ్చినట్లు ఎక్కడైనా ఉంటే బరాబర్ చర్యలు తీసుకుంటాం,MSPని మెయిన్‌టెయిన్ చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. బోనస్ అనేది ప్రభుత్వ విధానంలో సన్న వడ్లకు ఇస్తామని చెప్పాము, దాన్ని బరాబర్‌గా రాబోయే సీజన్‌లో అమలుచేస్తాం. రైతు భరోసాకి సంబంధించి, అభిప్రాయ సేకరణ చేస్తున్నాము. దాని గురించి కేబినెట్ సబ్ కమిటీ వేయడం జరిగింది. దాని మీద నిర్ణయం జరుగుతా ఉంది. మీరు కూడా రైతుల సంక్షేమం కొరకు పాటుపడుతున్నట్లయితే మొన్న లక్ష రూపాయల లోపు రైతులకు రుణ మాఫీ చేశాము. ఇవ్వాళ లక్షా, యాభై వేల రుణ మాఫీ చేశాము. ఆగస్టు నెలలో రెండు లక్షల రూపాయల లోపు ఉన్న అందరి రుణ మాఫీ ఈ ప్రభుత్వం చేస్తుందని మరొక్కసారి రైతుల సంక్షేమం కొరకు కట్టుబడి ఉందని చెబుతున్నాము. మేమేదో రైతులకు వ్యతిరేకం అన్నట్లు చెబుతున్నారు. అసలు దేశవ్యాప్తంగా రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం తప్ప, మీరేం తీసుకున్నారో చెప్పండి. మేము పంటల బీమా కూడా చేస్తున్నాము.

5.50 సా. బరాబర్‌గా....., ప్రభుత్వాన్ని విమర్శించడానికి ఆయన మంచి సలహాలు చెబితే వ్యవసాయ శాఖా మంత్రిగారు సీనియర్ సభ్యులు తప్పకుండా సలహాలు తీసుకుంటారు కానీ, ప్రభుత్వానికి సంబంధించి పొరపాటు జరిగిపోతున్నట్లు మాట్లాడితే మాత్రం చెప్పే ప్రయత్నం చేస్తాము.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, రూ.2183 రేటున్న దొడ్డు వడ్లకు రూ.500 ఇస్తామని భట్టి విక్రమార్క గారు, ఆనాడు పిసిసి అధ్యక్షులు గారు సంతకం చేసి బయటికి రిలీజ్ చేసిన దానిలో ఉంది. రూ.2183 దొడ్డు వడ్లకు, రూ.2203 సన్న వడ్లకు రేటుంది. దీనిని ఇప్పుడే మీకు పంపిస్తాను. నాదేమన్నా తప్పు ఉన్నట్లైతే మీరు కరెక్ట్ చేసుకోవచ్చు. మీరు వరంగల్ రైతు డిక్లరేషన్‌లో చెప్పిన విధంగానే కౌలు రైతులకు కూడా రూ.15 వేలు ఇస్తామన్న దానికి సంబంధించి ప్రొసిజర్‌ను ప్రారంభించారా, ఎంత మందిని మీరు ఐడెంటిఫై చేశారు, ఏ విధమైన పద్ధతిని అడాప్ట్ చేసుకున్నారో చెప్పాలని వ్యవసాయ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. నేను రెండు విషయాల గురించే చర్చిస్తాను. ఎంఎన్ఆర్ఈజిఎ క్రింద పని చేస్తున్న జాబ్ కార్డు హోల్డర్స్ దాదాపు 60 లక్షల మంది ఉండగా, బడ్జెట్ చాలా తక్కువగా ఉన్నందున మీరు ఇస్తామన్న రూ.12 వేలు 60 లక్షల మందికి ఇస్తారా అని భట్టి విక్రమార్కగారిని, వారిని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్‌పి దొడ్డు వడ్లకు రూ. 2183, సన్న వడ్లకు రూ.2203 డిక్లేరు చేసిన విషయం కరెక్టా కాదా అని స్పీకర్‌గారి ద్వారా వారికి పంపిస్తున్నాను.

(సంబంధిత పత్రాలను ప్యానల్ స్పీకర్‌గారికి అందజేయడం జరిగింది.)

గత ప్రభుత్వం పంట బీమా ద్వారా 2016-2020 వరకు రూ.2415 కోట్లను పెట్టడం జరిగింది. కానీ మన కంపెనీలు రూ.1871 కోట్లు మాత్రం మనకు ఇచ్చాయి. అంటే దాదాపు రూ.544 కోట్లు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, రైతులు ముగ్గురు కలిసి ఫసల్ బీమా యోజన పథకంలో పెడతారు. దానిలో ఈరోజు పది మంది రైతులు కడితే ముగ్గురు రైతులకు మాత్రమే రావడం జరిగింది. ఆ ముగ్గురికి ప్రతి సంవత్సరం దాదాపు 70 లక్షల మంది రైతులు, లేకపోతే దాదాపు 50 లక్షల మంది రైతులు యాక్టీవ్ అవుతుంటే 10 లక్షల మంది రైతులకు మాత్రమే ఫసల్ బీమా యోజన పథకం వర్తిస్తుంది. అందులో మనం డబ్బులు కట్టిన తరువాత మూడు లక్షల మంది రైతులకు మాత్రమే ప్రయోజనం కల్గుతుంది. అందుకని కేంద్ర ప్రభుత్వంలో మోడీగారి నాయకత్వంలోని భాగంగా ఉన్న గుజరాత్ కూడా బయటికి వచ్చింది. కర్ణాటక, జార్ఖండ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, బీహార్, తెలంగాణ , తమిళనాడు, కేరళ రాష్ట్రాలన్నీ బయటికి వచ్చాయంటే...... అధ్యక్షా, నాకు ఐదు సబ్జెక్టులున్నాయి.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మీకు 15 నిమిషాల సమయం ఇస్తున్నాము. ఇప్పటి వరకూ 16 నిమిషాలకు మించి సమయం ఇవ్వలేదు.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, ఆయా సబ్జెక్టులను బట్టి సమయం ఇవ్వాలని సబ్జెక్ట్‌కు 15 నిమిషాల చొప్పున ఇవ్వాలని కోరుతున్నాను.

కాబట్టి, పంట బీమా యోజనను మీరు పెట్టేటప్పుడు నష్టాలు జరిగాయి కాబట్టి, రైతులకు 30 శాతం మాత్రమే ఉపయోగం జరిగింది కాబట్టి, మీరు ఇచ్చిన దానిలో దయచేసి చూసి మనకు ఒక పాలసీ తీసుకురావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. రైతు బంధుకు సంబంధించి మీరు చాలా సమావేశాలను నిర్వహిస్తున్నారు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- 5 నిమిషాలలో క్లోజ్ చేయండి.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, మనకు ఉపయోగపడే పంట బీమా గురించి మా అభిప్రాయాలను చెప్పాము. పంటకు రూ.500 లు ఇస్తామన్న కాపీని నేను పంపించడం జరిగింది తప్ప నేను డీవియేట్ కావడం లేదు. గుట్టలకు, రాళ్లకు, చెట్లకు, ఇనిస్టిట్యూషన్స్‌కు అన్నింటికి ఇస్తున్నారని భట్టి విక్రమార్కగారు ఈరోజు స్పీపింగ్ రిమార్క్స్ చేశారు. అవును అధ్యక్షా. గుట్టలకు, చెట్లకు కూడా ఇచ్చాము. మా సీతక్క గారు చెప్పారు కదా, గిరిజనులు, ఆదివాసులు కష్టపడి చేసుకుంటుంటే నాలుగున్నర లక్షల మంది పోడు రైతులకు భూములిచ్చాము. వారందరికి రైతు బంధు, రైతు బీమా ఇచ్చాము. ఒకటే పంట పండినప్పటికీ రెండు పంటలకు ఇవ్వడం జరిగింది. మీరు కూడా ఇవ్వాలని కోరుతున్నాను. అన్ని సౌకర్యాలు కూడా ఇచ్చాము. మొదటి పంటకు ఇచ్చిన తరువాత రెండవ పంట వేయకముందే ఎందుకిచ్చారని అడుగుతున్నారు. యాసంగిలో దాదాపు 15 లక్షల ఎకరాలలో పంట పండేది. 2014లో 20 లక్షలు మాత్రమే ఉండేది. వారిని మెల్లమెల్లగా ప్రోత్సహించి, పెట్టుబడి ఇచ్చాము కాబట్టి, 20 లక్షల నుండి 75 లక్షల వరకు యాసంగిని రెండవ పంటని ప్రోత్సహించాము కాబట్టే జరిగింది. కానీ ఏం అల్లాటప్పాగా ఇవ్వలేదు. దాదాపు రూ.24 వేల కోట్లు వేస్ట్ అయినట్లు వ్యవసాయ శాఖ మంత్రిగారు, భట్టి విక్రమార్కగారు మాట్లాడుతున్నారు. కేసీఆర్ గారు అన్నింటి ల్యాండ్ ఇన్వెంట్రీ చేశారు. అవి ఇనిస్టిట్యూషన్స్ , ఇరిగేషన్, పోలీస్ అన్ని శాఖల ఇనిస్టిట్యూషన్స్ లేదా ల్యాండ్స్ మొత్తం ఇన్‌వెంట్రీ చేసిన విషయాన్ని మీ అధికారులను అడగాలి. ప్రతి శాఖలో ఇన్‌వెంట్రీ చేసి 12 లక్షల ఎకరాలకు రైతు బంధు పథకాన్ని తీసివేశారు. ఎవరికైతే, ఎక్కడైతే గిరిజనలకు ఇవ్వాలని అనుకోవడం జరిగిందో వారికి ఇచ్చాము. ఎస్సీ రైతులకు ఇవ్వాలనుకున్నాము ఇచ్చాము అంతేగానీ, ఎవరికీ పడితే వారికి ఇవ్వలేదు అధ్యక్షా. 131 లక్షల విస్తీర్ణం 208 లక్షల విస్తీర్ణానికి పెరిగిందంటే రైతు బంధు పథకం ద్వారా సహాయం చేయడం వల్లే అది సాధ్యమైంది. భట్టి విక్రమార్క గారి తెలంగాణ సోషియో

ఎకనామిక్ అవుట్ లుక్ బుక్‌లో పెట్టారు. మొత్తం రైతులు ఎలా ఉన్నారు, మార్జినల్‌ఫార్మర్స్ ఎలా ఉన్నారని మీరే చెప్పారు. ఈ రాష్ట్రంలో మార్జినల్, స్మాల్ ఫార్మర్స్ 91.4 శాతం, they have 68.2 % of the land extent . అదే విధంగా స్మాల్, మీడియంలో పది ఎకరాలు ఉన్న రైతులు ఈ రాష్ట్రంలో 98.5 వారి యొక్క హోల్డింగ్స్ 88.7 శాతం ఎక్స్‌టెంట్ ల్యాండ్ ఉన్నది. మీడియంలో పది ఎకరాల నుండి ఇరవై ఐదు ఎకరాలకు తీసుకున్నట్లైతే 99.9 శాతం మొత్తం హోల్డింగ్స్‌లో 70 లక్షల 51 వేల మంది సంబంధించి 1 కోటి 51 లక్షలు మీరు ఇచ్చిన పుస్తకం నుండే చెబుతున్నాను. ఎవరు అధ్యక్షా, బాగా డబ్బులున్నవారు, భూమి కల్గినవారు, 25 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్నవారు మొత్తం కూడా మీరు ఇచ్చిన లెక్కల ప్రకారం 9 వేల మంది రైతులు వారికి భూమి 2.6 ఎకరాలు కల్గి ఉన్నారు. దానికోసం భూస్వాములకు ఇచ్చారని అంటున్నారు. చాలా మంది రిటర్న్ ఇచ్చారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి పేరు మీద, నా భార్య పేరు మీద ఉన్న 42 ఎకరాలకు 12 సంవత్సరాలుగా 12విడతలలో ఇస్తే గివ్ అప్ అనే పథకం ద్వారా రిటర్న్ ఇవ్వడం జరిగింది. లెక్కలు చూసుకోండి అధ్యక్షా. వీటి మీద అవగాహన కల్పిస్తున్నామన్నారు. మీరు చేసిన అవగాహన ఏమిటి అధ్యక్షా. ప్రతి సంవత్సరం పంట ఎట్ల వేయాలి, పచ్చి రొట్ట ఎంత కావాలి, ఎరువులను ఎట్ల తగ్గించాలి అని ఆలోచించి చేశాము. మీరు ఇప్పుడు అడుగుతున్నారు 5 ఎకరాలకు ఇవ్వాలా, 10 ఎకరాలకు ఇవ్వాలా, గిరిజనులకు ఇవ్వాలా, వద్దా ఎస్సీలకు ఇవ్వాలా వద్దా అనే విధంగా మాట్లాడుతున్నారు. మేము ఇచ్చిన 1 కోటీ 51 లక్షల ఎకరాలలో అర కొర నష్టం ఖచ్చితంగా జరిగి ఉండవచ్చు. కానీ రైతులందరూ కూడా చిన్న, సన్నకారు రైతులే. ఆ రైతులందరికీ ......,

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- 25 నిమిషాలు మీరు మాట్లాడారు. దానిలో 2 నిమిషాలు ఇంటరప్షన్ వచ్చింది. మినిస్టర్ గారు మాట్లాడుతారు.

6.00 సా.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు పల్లా గారు, మరికొంత మంది సభ్యులు వ్యవసాయంపై మాట్లాడడం జరిగింది. పల్లా గారు రైతు బంధు సమితి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, అదే ప్రభుత్వ అధికారులు, అదే ప్రభుత్వం ఇచ్చినటువంటి లెక్కల ప్రకారమే మేము మాట్లాడుతున్నాము. తప్ప, ఇంతవరకు రైతు భరోసా ఏ రకంగా చేయాలనేది ప్రభుత్వ పరంగా మేము ఎక్కడా కూడా నిర్ణయించలేదు. రైతాంగంతో, రైతు సంఘాలతో, నిపుణులతో మాట్లాడుతున్నాము. భవిష్యత్తులో ఇదే సభలో చర్చ పెట్టి అందరి అభిప్రాయాలు తీసుకొని, ఆ ప్రభుత్వం యొక్క లెక్కల ప్రకారమే రూ.25 వేల కోట్లు పంట వేయని భూములకు, పంట పండని భూములకు ఇచ్చామని చెప్పి, ఆ ప్రభుత్వం లెక్కల ప్రకారమే భట్టి గారు మాట్లాడినా, ఎవరు మాట్లాడినా కూడా రూ.25 వేల కోట్లు పంట వేయని భూములకు ఇచ్చారనేది సత్యం. ఆ వివరాలు కూడా గౌరవ సభ్యునికి పంపిస్తాను.

అదే విధంగా పాలసీలకు సంబంధించి మాట్లాడుతున్నారు. గత 5 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటువంటి ఏ పథకాన్ని కూడా ఈ ప్రభుత్వం వాడుకోలేదు. చివరికి పచ్చిరొట్ట వేసేటువంటి విత్తనాలు తెచ్చుకోవడానికి కూడా అప్పు చేసి వెళ్ళిపోయారు. డ్రిప్ ఇరిగేషన్‌కు అప్పు చేసి వెళ్ళిపోయారు. మెకనైజేషన్‌కు గత 7 సంవత్సరాల క్రితం ఇచ్చిన వాటికి కూడా గత 5 సంవత్సరాల్లో ప్రభుత్వం చెల్లించలేదు. సబ్సిడీ ఇవ్వలేదు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. అకాల వర్షానికి, రాళ్ళ వర్షానికి పంట నష్టపోతే ఒక్కపైసా కూడా ఇవ్వలేదు. అయినా సరే, ఈ ప్రభుత్వం కష్టాల్లో ఉన్నా కూడా అకాల వర్షానికి గానీ, రాళ్ళ వర్షానికి పంట నష్టపోయిన వారందరికి నష్టపరిహారం ఇవ్వాలని భట్టి గారికి చెప్పాము. గత ప్రభుత్వం పంట నష్టపోయిన వారందరికి రూ.10వేలు ఇస్తామని చెప్పి ప్రకటించి, రూ.6,500 ఇవ్వాల్సింది ఉన్నా కూడా లేదు, గత ప్రభుత్వం రూ.10వేలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. మనం ఇద్దామని చెప్పి ప్రభుత్వంపై, ఫైనాన్స్ మినిస్టర్‌పై ఒత్తిడి తీసుకొచ్చి, ఎన్ని ఎకరాలు నష్టపోతే అన్ని ఎకరాలకు నష్ట పరిహారం రూ.10వేల చొప్పున ఇవ్వడం జరిగింది. ఆయన గారు 'రైతు భరోసా' గురించి మాట్లాడారు. దీని గురించి

భవిష్యత్తులో చర్చిస్తాము. రుణమాఫీకి సంబంధించి గతంలో ఉన్న రుణమాఫీ ఇందాక సభలో మీరు విన్నారు, సభ్యులందరూ కూడా విన్నారు. మొదటి సంవత్సరం 'రుణమాఫీ' 'రైతు భరోసా' ఐదారు నెలలు ఇచ్చిన సందర్భాలున్నాయి. రుణమాఫీ 4 కిస్తుల క్రింద 4 పాతికవేలు ఇచ్చారు. 5 సంవత్సరాల్లో 4 సార్లు ఇచ్చారు. అది వడ్డీకే సరిపోయిందని రైతుల యొక్క భావన. గత సంవత్సరం టర్మ్‌లో కూడా రుణమాఫీ లక్ష రూపాయలని చెప్పారు. ఇంకా ఎన్నికలకు నెలరోజుల సమయం ఉందని అనగా రూ.7,500 కోట్లు ఓఆర్ఆర్‌ని తాకట్టు పెట్టి ఇచ్చిన మాట వాస్తవం. మిగతా రైతు బంధుని మళ్ళీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.7,560 కోట్లు చెల్లించడం జరిగింది.

అదేవిధంగా పంటల బీమా పథకాన్ని తప్పకుండా మేము చేస్తామని చెప్పాము. దీనికి విధివిధానాలను తయారు చేసి మీతో కూడా చర్చిస్తాము. గత ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని కూడా పక్కన పెట్టేసింది. ఏ రకమైన నష్టం జరిగినా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది. తప్పకుండా ఈ ప్రభుత్వం రైతులందరికీ, అన్ని పంటలకు ప్రీమియం చెల్లించి, రైతు యొక్క పంట నష్టపోతే పంటల బీమా పథకం ద్వారా పంట నష్టపరిహారం ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆ పథకం ఏ రకంగా చేయాలో చెప్పండి.

రైతు భరోసా క్రింద కౌలు రైతులను ఆదుకుంటామని అన్న మాట వాస్తవం. అంటే పంట వేసిన మనిషికే పంట భరోసా వెళ్ళాలనేది ఈ ప్రభుత్వం ఆలోచన. దీనిపై మీ ఆలోచనలు చెప్పండి. రైతుకి ఆసామి ఉంటాడు, కౌలు రైతు ఉంటాడు. దానిని ఏ విధంగా గుర్తించాలి, పంట వేసిన రైతుకు ఏ విధంగా ఇవ్వాలి? అనే సలహా మీరు ఇవ్వండి. మేము తప్పకుండా పాటిస్తామని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. ఆగిపోయిన అన్ని కార్యక్రమాలను ఈ ప్రభుత్వం రివైవ్ చేయడమే కాకుండా మీరు ఆపిన పథకాలను పునరుద్ధరించి రైతు లోకానికి గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ ప్రభుత్వం చేసే బాధ్యత తీసుకుంది. అన్నింటిని పూర్తి చేస్తామని గౌరవ సభ్యునికి తమ ద్వారా మనవిచేస్తున్నాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ, త్వరగా ముగించండి.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, ముగిస్తాను. మేము ఇచ్చిన రైతు బంధులో ఎస్సీ దళిత రైతులకు 15 లక్షల ఎకరాలకు, ఎస్టీలకు 18 లక్షల ఎకరాలకు ఇచ్చాము. సన్న, చిన్నకారు రైతులకు ఒక కోటి 38 లక్షల ఎకరాలకు బరాబర్‌గా ఇవ్వడం జరిగింది. సీతక్క గారు ఇంతకుముందు లేరు కాబట్టి, ఇప్పుడు చెబుతున్నాను. కష్టపడి పోడు కొట్టుకున్న తరువాత రెండో పంట కాదు మొదటి పంటే కాదు కాబట్టి రెండో పంటకు కూడా ఇచ్చాము, ఇస్తామని చెప్పి 12 పంటలకు ఇచ్చాము. కాబట్టి, భట్టి గారు మేము రెండో పంటకు కూడా ఇచ్చామని చెబుతున్నాము.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- పల్లా గారూ, గౌరవ సభ్యులు పల్లా గారికి చెప్పేదేమంటే ఆ రోజున రైతు బంధు విధివిధానాలలో మనం చేసిన పద్ధతి తప్పు. ఎందుకంటే, ఇది పంట భరోసా. పంట వేసిన రైతుకే ఈ భరోసా ఇవ్వాలి. పంట వేయని వాటికి ఇవ్వడమునేది ఒక అపప్రధ, అపవాదు, అరిష్టము. రూ.25 వేల కోట్ల ప్రజాధనం పంట వేయని భూములకు వెళ్ళిందనేది వాస్తవం. ఏ ఎకరాలకు ఇచ్చారు, ఎవరికి ఇచ్చారనే సమాచారం గౌరవ సభ్యులకు పంపిస్తానని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధక్షా, వ్యవసాయ శాఖా మంత్రి గారు గతంలో కేబినేట్‌లో ఉండి కూడా ఉమ్మడి బాధ్యతను విస్మరిస్తున్నారు. రైతు బంధు విధివిధానాలు వేస్తున్నప్పుడు వారు మంత్రివర్గంలో లేరా? ఆనాటి నుండి ఈనాటి వరకు 12 సార్లు వేస్తే, ఏ రోజు కూడా ఎందుకు వేశారని...., (మైక్ కట్ చేయడం జరిగింది.)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- పల్లా గారూ, ఒక్క నిమిషం. ఆ రోజు చెప్పినవన్నీ చెప్పమంటావా? ఆ రోజు కేబినేట్‌లో ఏం చెప్పామనేది కేబినేట్‌లో ఉన్న మంత్రులకు, ముఖ్యమంత్రి గారికి కూడా తెలుసు. ఈ రైతు బంధుకి సంబంధించిన విషయంలో నేను ఏం మాట్లాడాను అనేది

కూడా తెలుసు. అన్ని పథకాల పట్ల నేను ఏం చెప్పానో కూడా ఆనాటి ముఖ్యమంత్రి గారిని అడగండి, అప్పటి కేబినేట్‌లో ఉన్న మంత్రులను అడగండి. ఈ సభలో అట్టి విషయాలు మాట్లాడటం సమంజసం కాదు. మీరు అడగటం కూడా సమంజసం కాదు. అసలు మిమ్మల్ని రైతు బంధు అధ్యక్షునిగా అన్నప్పుడే అది సూటబుల్ పోస్ట్ కాదని చెప్పారు. మిమ్మల్ని వైస్ ఛాన్సలర్‌గానో, లేదా విద్యా విధానానికో కమిషనర్ ఛైర్మన్‌గా వేస్తే అదన్న బాగు పడేది. అందుకే సూటబుల్ కాని పోస్ట్‌లో వచ్చి, సూటబుల్ కాని మాటలు మాట్లాడితే ఇంకా అన్‌సూటబుల్ అవుతుంది ప్లీజ్.

డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, ఏదైతే వ్యవసాయ శాఖా మంత్రిగా బాధ్యత ఏదైతే ఉందో ఆనాడు నిర్ణయం ఏ విధంగా ఉన్నా కూడా మీకు ఇష్టమైనా లేకున్నా దానిని పాటించారు కాబట్టి, ఆ నిర్ణయాన్ని మీరు వ్యతిరేకించకూడదు. ఆ నిర్ణయాన్ని మీరు తీసుకొని కొత్త నిర్ణయాన్ని ప్రకటించవచ్చు కానీ, మీ కేబినేట్‌లో మీరు కూడా బాధ్యులు, మీరు ఈ విధంగా దబాయించి మాట్లాడినంత మాత్రాన మీ నిర్ణయం మీరు ఒప్పుకోనట్టు, 10 సంవత్సరాలు ఖాళీగా దాని గురించి మాట్లాడకుండా ఉండడమనేదే అది కరెక్ట్ నిర్ణయంగా నేను భావిస్తున్నాను. (మైక్‌కట్ చేయడం జరిగింది.)

Sir, about the Social Welfare, the Budgetary allocation for Scheduled Castes Development Department is Rs.28,724 crores for 2024-25. The Telangana Government has launched Dalit Bandhu Scheme under which each beneficiary was provided a grant of Rs. 10 lakh in the Financial Year 2021-22. The expenditure of the scheme was Rs. 2,000 crores in 2022-23. Akbaruddin Owaisi saheb has pointed out in the Debate on the State Budget that Rs. 17,700 crores were allocated for Dalit Bandhu with a target to cover 1,500 beneficiaries per Assembly constituency in 2023-24 Budget. But actual expenditure was zero since not a single rupee was distributed by BRS and Congress Governments in the last Financial Year. In the current year, the allocation to Dalit Bandhu Scheme which is now renamed as Dr. Ambedkar Abhaya Hastam has been reduced Rs. 2,000 crores which will be sufficient to cover only 20,000 beneficiaries. I may recall that Chevella SC, ST Declaration of Congress has promised to provide Rs.12 lakhs per family to SCs and STs within 5 years starting from 2023-24 under Dr. Ambedkar Abhaya Hastam. Apart from SC Development Corporation, the Congress Government has established two separate corporations for Malas and Madigas to assist the prominent castes among the SCs. I already pointed out during the Debate on the Budget that there is a huge shortfall in the Budget expenditure on the SC, ST SDF year after year and in the current year. The Government should take steps to spend Rs. 33,124 crores earmarked for SCs and STs Sir. I would request the Chief Minister saheb to spell out the time frame for implementing the promise regarding A, B, C, D categorisation of reservation and for raising reservation to 18% for the SCs in the State as promised in Chevella SC Declaration.

Sir, about the Tribal Welfare, the Budgetary allocation for Tribal Welfare Department is Rs. 15,124 crores in the current year's Budget. Sir, the overall allocation for ST, SDF is Rs. 17,056 crores in the current year's Budget. The Congress Government has formed 3 separate Corporations including Komaram

Bheem Corporation for Adivasis, Santh Seva Lal Corporation for Lambadas and Erukula Corporation for Erukulas. In addition to the existing corporations, there are Scheduled Tribes Co-operative Finance Corporation and Girijan Co-operative Corporation Sir. I hope that these Corporations will help to achieve target for coverage of ST beneficiaries under the economic support programmes Sir. The Telangana Government has issued G.O.Ms.No.33 on 30th September, 2022 for enhancing the reservation for STs from 6% to 10% for admissions in educational institutions and appointments to the service under the State, and I hope the Government would strictly implement the enhanced reservation both in admissions in educational institutions and in appointments to the Government posts.

Women, Children and Disabled Welfare:- In the current year's Budget, the allocation for the Demand No. 25 has been raised to Rs. 2,669.81 crores Sir including Rs. 2,526.89 crore for Women Development and Children Welfare Department Rs. 125.70 crore for the Department for Empowerment of Persons with Disabilities. Sir, for senior citizens and transgender persons, the allocation is Rs.14.17 crores Sir. For Juvenile Welfare, for Street Children Rs. 14.17 crore have been allocated.

I welcome the initiative of the Government under the New Education Policy for opening 15,640 pre-schools at Anganwadi Sir.

صاحب! یہ بہت اچھا کام ہے جو حکومت کر رہی ہے۔ میں کہوں گا کہ اس میں دیانت داری کے ساتھ ہمارے علاقوں میں بھی آنگن واڑی سنٹرس کھولے جائیں۔ ہمارے علاقوں میں ہیں، لیکن وہ بہت ہی کم ہیں، اس لئے مزید سنٹرس کی ضرورت ہے۔ ہمارے تمام علاقوں میں غریب لوگ بہت ہیں۔ آنگن واڑی سنٹرس سے نہ صرف بچوں کو بلکہ حاملہ عورتوں کو بھی فائدہ ہے۔ تو میں کہوں گا کہ ہمارے اسمبلی حلقوں میں بھی اس پر concentrate کیا جائے اور زیادہ سے زیادہ سنٹرس ہمارے علاقوں کے لئے بھی دیے جائیں۔

Administration of Religious Endowments: This Demand relates to the administration of Hindu charitable religious institutions. I am surprised that the Budgetary allocation for the Endowments Department which covers expenditure on the salaries of Archakas under the Temple Employees Fund is very less.

Common Good Fund and assistance for upkeeping of the temples apart from grants for celebrating Bonalu festival has been placed at Rs. 237.07 crores in the current year's Budget as against the allocation of Rs. 414.45 crores during previous year. With regard to the Budget for the year 2023-24 the actual expenditure came to Rs. 235 crores in the year 2022-23 and the revised estimate is Rs. 288.82 crores for 2023-24. I don't know the reason for the reduction of allocation for Endowments Department and I hope Hon'ble Minister for Endowments, Mrs. Konda Surekha will clarify to this.

میڈم! لال دروازہ میں ایک مندر ہے، جس کی توسیع کے لئے اکبرالدین اویسی صاحب نے اس ایوان میں 8-6 مرتبہ بات کی ہے۔ وہ ایک چھوٹی، پرانی اور مشہور مندر ہے جہاں سے حیدرآباد کا سب سے بڑا بونال نکلتا ہے۔ ہم نے اس مندر کے لئے نمائندگی کر کے حکومت سے دس کروڑ روپے بھی منظور کروائے تھے۔ وہاں پر 800 گز پر جی ایچ ایم سی کی ایک فرید مارکٹ ہے۔ اس فرید مارکٹ کی جگہ کو بھی اس مندر میں ملانے کے لئے بات کی گئی تھی۔ اسی طرح کچھ مکانات اس مندر کی توسیع میں جا رہے ہیں۔ ان کے ساتھ بھی بیٹھ کر بات کی گئی تھی۔ وہ سب لوگ اپنی زمین اس مندر کو دینے کے لئے تیار ہیں۔ یہ بہت بڑا کام ہے۔ وہ نظام کے زمانہ کی پرانی مندر ہے۔ یہ فرید مارکٹ کی جگہ اور وہاں کے رہنے والے جو لوگ ہیں، ان میں کچھ لوگ unnecessary طور پر political hurdles ڈال کر اس کام کو رکوائے ہیں۔ اس کیلئے سابقہ حکومت کی جانب سے دس کروڑ روپے کا جی او بھی جاری کیا گیا تھا۔ میں اسپیکر صاحب کے ذریعہ منسٹر صاحبہ سے یہ گزارش کروں گا کہ آپ اس پر توجہ دیں اور اس بات کو یقینی بنائیں کہ آنے والے بونال سے پہلے اس مندر کی توسیع کر کے اس کو بڑا بنایا جائے گا۔ یہ وہاں کے لوگوں کی ایک عرصہ دراز سے خواہش ہے۔ ان تمام رپورٹس اور جی اوز کو میں آپ کے پاس بھیج رہا ہوں۔ آپ اس کو دیکھ لیجئے۔ بہت بہت شکریہ صاحب۔

7.20 రా. **శ్రీమతి మట్టా రాగమయి (సత్తుపల్లి):-** సభలో మాట్లాడడానికి సమయం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు అధ్యక్షా. వ్యవసాయ సంబంధిత అంశాల గురించి మాట్లాడాలనుకుంటున్నాను. ఈరోజు ప్రభుత్వం దాదాపు రూ.75 వేల కోట్లు వ్యవసాయానికి కేటాయించడం మన దేశంలోనే ఇంత భారీ ఎత్తున కేటాయింపులు జరగడం ఇదే ప్రథమం. దీనిలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచింది. గత ప్రభుత్వంలో కేటాయించిన వాటిని

పరిశీలించినట్లైతే పూర్తిగా ఖర్చు పెట్టడం జరగలేదు. కానీ, మన సిఎంగారు, డిప్యూటీ సిఎంగారు ఇద్దరూ కేటాయించిన ప్రతి రూపాయిని ఖర్చు పెడతామని స్పష్టంగా హామీ ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ చేస్తామనే హామీకి సంబంధించి జూలై 18వ తేదీన మొదటి విడతగా లక్ష లోపు రుణాలున్న రైతులకు రూ.6,098కోట్లను, జూలై 30వ తేదీన మధ్యాహ్నం 12.00గం.లకు లక్షన్నర లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేయడం జరిగింది. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీని చేయడం జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మీద నమ్మకంతో ప్రజలు మనందరిని గెలిపించి ప్రభుత్వ ఏర్పాటులో కృషిచేయడం జరిగినందుకు వారికి ఇచ్చిన మాటను ఇచ్చిన విధంగా నిలుపుకునే అవకాశం వచ్చినందుకు ఇంత మంచిగా మాట నిలుపుకునే ప్రభుత్వంలో నేను కూడా భాగస్వామురాలినైనందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రైతు భరోసా కార్యక్రమంలో ఎకరానికి రూ.15 వేలకు పెంచడం జరిగినందున దీనికి సంబంధించి ఒక కమిటీని వేసి ప్రతి జిల్లాలో రైతుల అభిప్రాయాలు, సలహాలు తీసుకొని దానికనుగుణంగా త్వరలోనే దీనిని అమలు చేయడం జరుగుతుంది. రైతు కూలీల విషయానికి వచ్చినట్లైతే, పని ఉన్నరోజునే పని ఉండేది, లేని రోజు పస్తులుండేవారు. గత ప్రభుత్వంలో వీరి గురించి ఏమాత్రం పట్టించుకోలేదు. మన ప్రభుత్వం అలాంటి వారిని గుర్తించి సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలని త్వరలోనే దీనికి సంబంధించిన విధివిధానాలు ప్రకటించబడతాయి. పంట బీమా కార్యక్రమం కూడా అమలు కాబోతుంది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డుల ప్రకారం 2014-2021 వరకు 6473 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వ్యవసాయం అద్భుతంగా ఉందని వారు చెప్పినట్లు ఉంటే , కేసీఆర్‌గారు నిజమైన రైతు బంధు అయితే అంత మంది రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకోవలసిన అవసరం వచ్చింది. గతంలో మహారాష్ట్ర తరువాత తెలంగాణలోనే ఎక్కువగా ఆత్మహత్యలు జరిగాయి. రైతు బంధు పథకాన్ని పెట్టక ముందు సుమారు 4432మంది రైతులు చనిపోగా, దీనిని అమలు చేసిన తరువాత 2230 మంది రైతులు చనిపోయారని అధికారికంగా స్టేట్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌వారు లెక్కలను తెలపగా, అనధికారికంగా మూడింతల మంది చనిపోయి ఉండవచ్చు. గత ప్రభుత్వం రైతు బ్రతికున్నప్పుడు భరోసా ఇవ్వలేకపోయారు కానీ, రైతు చనిపోయిన తరువాత రైతు బంధు ఇస్తామని చెప్పారు. రైతు భరోసా పథకం జీఓ నెం. 194 ప్రకారం ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు రూ.5 లక్షల రైతు బీమా అని గతంలోనే ఉండేది. బీఆర్ఎస్ వచ్చిన తరువాత దీని పేరును మార్చి రైతు బీమా పథకం అనే కొత్త పథకాన్ని తీసుకొచ్చామని వారు చెప్పుకోవడం జరిగింది.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్‌గారు కౌలు రైతులను అసలు రైతులే కాదని విమర్శించి నిందించి వారి ఆత్మాభిమానాన్ని దెబ్బతీశారు. ప్రభుత్వం తరఫున వారికి ఎటువంటి రైతు బీమా పథకాలు వర్తింపచేయనటువంటి వారు, మేము ముందడుగు వేస్తుంటే మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. సిఎం గారు, డిప్యూటి సిఎం గారు వరి పంటకు రూ.500/- బోనస్‌గా మద్దతు ధరను ప్రకటించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పండించిన పంటను నిల్వ చేసుకోవడానికి అల్ట్రా మోడ్రన్ కోల్డ్ స్టోరేజీలను ప్రతి నియోజక వర్గానికి ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందన్న విషయాన్ని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకుంటూ, మా నియోజకవర్గంలో ఒక కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి మంగళవారం రైతు వేదికల ద్వారా రైతు నేస్తం పేరుతో వ్యవసాయ శాస్త్ర వేత్తలతో డైరెక్ట్‌గా వీడియో కాన్ఫరెన్స్‌లను నిర్వహిస్తున్నారు. దీని వల్ల రైతు సోదరులు వారి వారి అనుభవాలను పంచుకోవడం, వారికున్న సందేహాలను తీర్చుకోవడం ఆధునిక వ్యవసాయంలో శిక్షణ పొందడానికి అవకాశం కల్గుతుంది. నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సబ్సిడీ క్రింద రైతులకు అందజేయాల్సిన అవసరం ఉంది. గత ప్రభుత్వంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు,

ఎరువులు దొరకక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. గత పది సంవత్సరాలలో ఎంతో మందికి క్యాన్సర్ వ్యాధులు, కిడ్నీల ఫెయిల్యూర్స్ పెరిగాయి దీనికి కారణం ఎక్కువగా రసాయనిక ఎరువులను వాడడం వల్ల ఈ విధంగా జరుగుతోంది. కనుక మనందరం ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించి రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి, జీవ ఎరువులు, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశలో శిక్షణా కార్యక్రమాలను అమలు చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా చిన్న వయస్సు కలిగిన రైతులకు ఆధునిక వ్యవసాయంలో శిక్షణ కార్యక్రమాలను, ఆధునిక వ్యవసాయ పనిముట్లైన డ్రోన్ల వంటి వాటిని ఉపయోగించడానికి వారికి రెగ్యులర్‌గా శిక్షణ కార్యక్రమాలను ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను. పండించిన పంటను మార్కెటింగ్ చేసుకోవడానికి వారికి అవగాహన తరగతులను నిర్వహించడం వల్ల వారికి నష్టం చేకూరదు.

వంట నూనెల విషయానికి వస్తే పామాయిల్‌ను ఎక్కువగా వాడడం జరుగుతోంది. దేశంలో సాలీనా వంద లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా, మనం మూడు లక్షల మెట్రిక్ టన్నులే పండిస్తున్నాము. మిగిలిన దానిని మనం విదేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. కాబట్టి, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలి. ఈ సంవత్సరం లక్ష ఎకరాల ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించే దిశలో నిధులను విడుదల చేశారు. వ్యవసాయ శాఖా మంత్రిగారు తుమ్మల నాగేశ్వర రావు గారు మా నియోజకవర్గంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంజూరు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

మా నియోజక ప్రాంతం సింగరేణి ప్రభావిత ప్రాంతం. మాకు కిలోమీటరు దూరంలో పొల్యూషన్ ఎక్కువగా ఉన్న కిష్టారం గ్రామాన్ని రీహాబిలిటేషన్ క్రింద తీసుకోనందున వారు చాలా ఎఫెక్ట్ అవుతున్నారు. అంతేకాకుండా మొన్న కురిసిన వర్షాలకు చాలా మంది ఇండ్లు కూలిపోయాయి. బ్లాస్టింగ్ వల్ల ఇండ్లు శిథిలావస్థకు చేరి ఎప్పుడు పడిపోతాయో తెలియక ఎస్సీ, ఎస్టీ కాలనీ ప్రజలు ప్రాణ భయంతో బిక్కు బిక్కు మంటున్నందున వారికి కొత్త ఇండ్ల నిర్మాణాలు చేయాలని, లేదా వేరే చోట వారికి స్థలాలను కేటాయించి రీహాబిలిటేషన్ క్రింద తీసుకోవాలని, వెంగళరావు కాలనీ, ఎన్టీర్ కాలనీవారు వర్షాలకు చాలా ఎఫెక్ట్ అయ్యారు కాబట్టి సింగరేణి అధికారులకు ఆదేశాలివ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

7.30 రా. కల్లూరు రెవెన్యూ పరిధిలో 300 ఎకరాల కస్టోడియన్ ల్యాండ్స్ ఉన్నాయి. అక్కడ ఎస్టీ తండాలు ఎక్కువగా ఉన్నాయి. గత 60 సంవత్సరాల నుండి కూడా 5 గ్రామాల వారు చిన్న రైతులు ఆ భూమిని సాగు చేసుకుంటున్నారు. వారికి పట్టాలు కాలేదు. 2015లో సర్వే జరిగింది. కానీ, గవర్నమెంట్ ఆర్డర్స్ వస్తే వారికి పట్టాలు ఇస్తామన్నారు. మీరు ఆదేశాలిస్తే, ప్రభుత్వం ద్వారా వారికి పట్టాలు వస్తే, వారు కూడా ఈ రైతు రుణమాఫీకి, రైతు భరోసాకు అర్హులు అవుతారని తమ ద్వారా తెలియజేసుకుంటూ, ఈ అవకాశం కల్పించినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ కౌసర్ మొహియుద్దీన్ (కార్వాన్):- ఈరోజు ఎంఐఎం పార్టీ తరఫున రెండు పద్దులపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మా ఎంఐఎం పార్టీ ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. 2019లో లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికల తరువాత వెంటనే రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలు జరిగాయి. 12,769 గ్రామ పంచాయతీలలో ఎన్నికైన సంస్థల పదవీకాలం ముగిసి దాదాపు ఆరు నెలలు దాటింది. మరియు అసెంబ్లీ ఎన్నికల తరువాత వెంటనే ఈ ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. తాజా ఎన్నికలు నిర్వహించనందున ఈ సంస్థలు ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయి. అధ్యక్షా, 6,000 ఎంపిటిసిలు మరియు 563 జడ్‌పిటిసిలలో ఎన్నికైన సంస్థల పదవీకాలం కూడా జూలై 4తో ముగిసింది. మరియు తాజా ఎన్నికలు ప్రకటించబడలేదు. ఫలితంగా ఈ సంస్థలు కూడా ప్రత్యేక అధికారుల క్రింద పనిచేస్తున్నాయి. తెలంగాణ

పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం, ప్రతి ఐదేళ్ళకు ఒకసారి సాధారణ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. రెండో సాధారణ ఎన్నికలు గ్రామ పంచాయతీలు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలకు జరగాల్సి ఉండగా, ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాల్సి ఉంది. ఎన్నికల నిర్వహణ కోసం 2024-25 బడ్జెట్లో 10 కోట్ల రూపాయలు కేటాయించారు.

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో ఎస్టీలకు 12 శాతానికి, ఎస్సీలకు 18 శాతానికి పెంచుతామని చేవెళ్ళ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో హామీ ఇచ్చింది. అదేవిధంగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపు కుల గణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ ఇచ్చింది. రాష్ట్రంలో త్వరలో కుల గణన చేపడతామని 2024 జనవరి 27న ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. కానీ, కాంగ్రెస్ పాలన తొమ్మిది నెలలు గడిచినా, కుల గణనను చేపట్టడానికి, పూర్తి చేయడానికి కాలపరిమితిపై ఎటువంటి సమాచారం లేదు. ఇటీవల ముఖ్యమంత్రి గారు పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అక్కడ కసరత్తు ప్రారంభించినప్పుడల్లా 56 కాలమ్‌లతో కుల గణనను పూర్తి చేయడానికి కనీసం ఐదున్నర నెలలు పడుతుందని అధికారులు ఆయనకు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దీనిని తన జీవిత లక్ష్యం అని పేర్కొన్నందున కుల గణన కాలపరిమితిని ప్రభుత్వం స్పష్టం చేయాలని నేను కోరుకుంటున్నాను. గ్రామ పంచాయతీ జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల నిర్వహణకు కాలపరిమితిని ప్రభుత్వం ప్రకటించాలని నేను కోరుకుంటున్నాను. ప్రభుత్వం మొదట కుల గణనను నిర్వహించి, ఆ తరువాత స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కోరుకుంటోంది. అంటే కుల గణన లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరిగే అవకాశం లేదు. ఎన్నికైన స్థానిక సంస్థలు లేనందున, కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సంఘం గ్రాంట్లు వచ్చే అవకాశం లేదు. ఎందుకంటే కేంద్ర నిధులను పొందడానికి ఈ సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం తప్పనిసరి. 2024-25 రాష్ట్ర బడ్జెట్‌లో 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం రూ.1,1342.61 కోట్లు, గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులకు రాష్ట్ర ఆర్థిక సంఘం నిధుల కోసం రూ.1,519.97 కోట్లు కేటాయించారు.

గ్రామీణాభివృద్ధి శాఖ అమలు చేస్తున్న ప్రధాన పథకాలలో ఆసరా .. ఇప్పుడు చేయూత అని పేరు మార్చబడింది. పెన్షన్ల పంపిణీ, మహిళా స్వయం సహాయక (DWACRA) సమూహాలు, స్త్రీ నిధి మరియు ఇతర రాష్ట్ర మరియు కేంద్ర పథకాలకు ఆర్థిక సహాయం వంటివి ఉన్నాయి. సీనియర్ సిటిజన్లు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, టాడీ టాపర్లు, నేత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా, మూత్రపిండాల రోగులకు నెలవారీ పెన్షన్లను 4 వేల రూపాయలకు, వికలాంగులకు నెలకు రూ.6 వేలు పెంచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా కాలపరిమితిని నిర్ణయంచలేదు. ప్రస్తుతం ఈ పెన్షన్లు ఇదివరకున్న మొత్తంతోనే మాత్రమే చెల్లించబడుతున్నాయి. మరియు లక్షలాది కొత్త దరఖాస్తులు ఇంకా ప్రాసెస్ చేయబడుతున్నాయి కాని, మంజూరు చేయబడలేదు. దాదాపు 7 నెలల క్రితం ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వం 5 హామీల కింద దరఖాస్తులను ఆహ్వానించినట్లు నాకు ఇంకా గుర్తుంది. ఆసరా పెన్షన్ పథకం నిజంగా వివిధ వర్గాల కింద పేదలలో పేదలకు సహాయం చేస్తోంది. అయితే, కొత్త దరఖాస్తుల మంజూరులో జాప్యం జరుగుతోంది. బ్యాంకుల ద్వారా పెన్షన్ల పంపిణీలో కూడా జాప్యం జరుగుతోంది. బ్యాంకుల ద్వారా పెన్షన్ల పంపిణీలో కూడా జాప్యం జరుగుతోంది మరియు నెల మొదటి వారంలో పెన్షన్ల లబ్ధిదారులకు చేరేలా ఆలస్యాన్ని తగ్గించేలాచూడాలని నేను ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

ఇందిరా మహిళా శక్తి పథకం బడ్జెట్లో ప్రకటించబడింది మరియు ఈ పథకం కోసం భారీగా లక్ష కోట్ల రూపాయలను సమీకరించాలని ప్రణాళిక చేయబడింది. మహిళా స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాలు అందించడానికి ఐదేళ్ల పాటు ప్రతి సంవత్సరం రూ.20,000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా స్వయం సహాయక బృందాలలోని ప్రతిసభ్యునికి ప్రమాదవశాత్తు జీవిత

బీమా కవరేజీని అందించడానికి ఇందిరా జీవిత బీమా పథకాన్ని కూడా ప్రకటించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని, అది ఎలా, ఎప్పుడు జరుగుతుందో వేచి చూస్తున్నామని ఆర్థిక మంత్రి చెప్పారు.

పశుసంవర్థక మరియు మత్స్య పరిశ్రమ.. యాదవ మరియు కురుమ వర్గాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి మరియు వారికి స్థిరమైన జీవనోపాధిని అందించడానికి గత ప్రభుత్వం గొర్రెల పెంపకం మరియు అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టింది. తెలంగాణ గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య ద్వారా 2017-2024లో మొత్తం 89.27 లక్షల గొర్రెలను 4.25 లక్షల మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు. 75% సబ్సిడీగా ప్రభుత్వం గొర్రెల ధర మరియు రవాణా ఖర్చులు పెరగడం వల్ల ప్రభుత్వం యూనిట్ ఖర్చును యూనిట్‌కి రూ.1.25 లక్షల నుండి రూ.1.75 లక్షలకు పెంచింది. అయితే, 2024 ఫిబ్రవరిలో కాగ్ తన నివేదికలో గొర్రెలు, మేకల పథకంపై కుంభకోణాన్ని బయటపెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏసిబి విచారణకు ఆదేశించింది. 7 జిల్లాల్లో రూ.253 కుంభకోణం జరిగిందని కాగ్ అంచనా వేయగా, రూ.700 కోట్లు కుంభకోణం జరిగిందని ఏసిబి అంచనా వేసింది. సంబంధిత కార్పొరేషన్ మాజీ ఎండి, ఇతర అధికారులను అరెస్టు చేశారు. మత్స్యశాఖ పరిధిలోని తెలంగాణ ఫిషర్మెన్ కో-ఆపరేటీవ్ సొసైటీస్ ఫెడరేషన్ ద్వారా చేపలను పంపిణీ చేయడంలో ఇలాంటి కుంభకోణం జరిగిందని నివేదించారు. ఈ రెండు కుంభకోణాల వివరాలను, దోషులను శిక్షించడానికి తీసుకున్న తదుపరి చర్యల వివరాలను ప్రభుత్వం అందించాలని నేను కోరుకుంటున్నాను.

7.40 రా. **శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్):-** అధ్యక్షా, నమస్కారం. మీరు మాకు అవకాశమిచ్చినందుకు కృతజ్ఞతలు. నేను రెండు పౌర సరఫరాల శాఖ మరియు టూరిజం మీద మాట్లాడుతాను. పౌర సరఫరాల శాఖ అంటే పేదలకు సంబంధించింది కాబట్టి కొంత సమయం ఇవ్వాలని కోరుతున్నాను. అధ్యక్షా, మేము ఏదైనా మాట్లాడితే విమర్శగా భావించకుండా ప్రభుత్వం దాన్ని సూచనగా తీసుకొని ప్రజలు మమ్మల్ని అడిగే అనుమానాలు నివృత్తి చేసేందుకు ప్రజల పక్షాన మేము మాట్లాడుతాం. ప్రభుత్వం నుండి మేము అడిగిన ప్రశ్నలకు సమాధానం ప్రజల్లో ఏదైతే అనుమానం ఉందో దానికి సమాధానం కూడా క్లియర్‌గా వస్తుందని నేను మీ ద్వారా కోరుకుంటున్నాను.

1964లో బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగం పొందుపరిచేటప్పుడు ఈ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనేది ఉండాలి, పేద రైతులు పంట పండించిన తరువాత దళారి వ్యవస్థ ఉండకూడదని, ఎంఎస్‌పి (మినిమమ్ సపోర్ట్ ప్రైస్)రావాలన్నారు. అప్పుడు దళారుల వ్యవస్థ పెరుగుతుంది కాబట్టి, బాబాసాహెబ్ అంబేద్కర్ గారు వ్యవసాయ చట్టాలను తీసుకొని రాజ్యాంగంలో పొందుపరిచారు. దానికి అనుగుణంగా 1964 ఎఫ్‌సిఐ యాక్ట్ ప్రకారం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 1965 జనవరి 14వ తేదీన ఏర్పడింది. ఎందుకంటే, దేశం మొత్తానికి ఒకటే చట్టం ఉండాలి. దేశంలో రైతు తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర ఎంఎస్‌పి ఇవ్వాలని 1965 నుండి ఏదైతే ఉందో అది జరుగుతుంది. దీనికి అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం కూడా సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్‌ను ఏర్పర్చుకొని ఇక్కడ రైతు పండించిన పంటను ప్రభుత్వమే కొనాలి అనుకున్నారు. మినిమమ్ సపోర్ట్ ప్రైజ్ ఏదైతే కేంద్రంలో ఎఫ్‌సిఐ నిర్ణయిస్తుందో, ఆ మినిమమ్ సపోర్ట్ ప్రైజ్ ప్రకారం కొనాలనే ఉద్దేశంతో ఈరోజు మన రాష్ట్రంలో ఉన్న ఏ ప్రభుత్వమైన కొనాలి. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఈ రాష్ట్రం ఏర్పడక ముందు కూడా సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ కొనుగోలు చేసింది. ఆరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రైతులు పండించిన పంటను రబీ గానీ, ఖరీఫ్ గానీ 2013-2014వ సంవత్సరానికి ముందు 24 లక్షల 2 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని ఆన్ రికార్డ్ చెబుతున్నాను. అంతకంటే ముందు 14 లక్షలు,15 లక్షలు,16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసుకుంటూ వచ్చింది. తరువాత గౌరవ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతులకు ఒక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి వారికి నమ్మకం కలిగించారు.

2014 తరువాత చూసినట్లైతే, సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ ద్వారా ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ అనేది గణనీయంగా పెరుగుతూ వచ్చింది. భూమి పెరగలే కానీ, పంట మాత్రం పెరిగింది. ప్రజలకు, రైతులకు ఒక నమ్మకం ఏర్పడింది. తద్వారా 2013-14లో 24 లక్షల 2 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, నేను సివిల్ సప్లై మంత్రిగా ఉన్నప్పుడు 2020లో ఒక కోటి 41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని ఆన్ రికార్డ్ నేను గర్వంగా చెబుతున్నాను. సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ ఒక కోటి 41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అది కూడా కరోనా కాలంలో కొనుగోలు చేసింది. దాని తరువాత గణనీయంగా పెరుగుతూ వచ్చి దాదాపు 1కోటి 30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వరకు కొనుగోలు చేశాము. నేను ఎందుకు చెబుతున్నానంటే, భూమి పెరగలేదు కానీ, కేసీఆర్ మీద రైతులకు నమ్మకం పెరిగింది. తద్వారా రైతు బంధు, నీళ్ళు ఇచ్చారని అద్భుతంగా ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ చెయడం జరిగింది. రైతులు పండించిన ప్యాడీని భారత దేశం మొత్తంలో రెండు పంటలు కొనుగోలు చేసిన ఏకైక ప్రభుత్వం కేసిఆర్ గారి తెలంగాణ ప్రభుత్వమని తెలుపుతున్నాను. 2023-24లో ప్రభుత్వం మారిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. 2023 వరకు కోటి 41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిన సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్, ఒకటేసారి స్విచ్ ఆఫ్ చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 47 లక్షలకు పడిపోయిందని మీరిచ్చిన రికార్డ్‌లో ఉంది. 47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని ప్రభుత్వం ప్రకటించింది. కోటి 41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిన సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్, 47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఎందుకు పడిపోయిందో కారణాలు చెప్పాల్సిన బాధ్యత ఉందని, కాబట్టి కారణాలు తెలపాలని నేను ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాను. ప్రభుత్వం మీద నమ్మకం లేదా? తెలంగాణలో భూమి తగ్గిందా? రైతులు తగ్గించారా లేదా.., (అధికార పార్టీ సభ్యులచే అంతరాయం) అధ్యక్షా, నేను 2009 నుండి 4 సార్లు కంటిన్యూస్‌గా ఎన్నికవుతూ వచ్చాను. నేను ఎప్పుడు మాట్లాడే వారిని ఎవరినీ డిస్టర్బ్ చేయలే. నన్ను కూడా ఎవరు చేయవద్దు. అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టండి. ఏదైనా ఉంటే, రిప్లైలో మాట్లాడండి. వారికి అవకాశం ఇస్తారు కదా! నేను మాట్లాడినదాంట్లో ఏదైనా తప్పుంటే రిప్లైలో చెప్పమని నేను మొదలే చెప్పాను. నేను ఆన్ రికార్డ్ మాట్లాడుతున్నాను. అధ్యక్షా, నేను ఉన్న ఫిగర్స్ చెబుతున్నాను. అవి ఏమైనా తప్పుంటే నన్ను అడగండి. ఈ 47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాబోయే కరీఫ్‌లోనైనా పెంచే అవకాశముందా చెప్పాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకు 47 లక్షల మెట్రిక్ టన్నులు అయిందనే దానికి నా అనుమానం ఏంటంటే పండించిన పంటను సివిల్ సప్లై డిపార్టుమెంట్ కొనలేదా. దాళారి వ్యవస్థ మళ్ళీ వచ్చిందా. దళారులు కొన్నారా లేదా సివిల్ సప్లై డిపార్టుమెంట్ ఎందుకు కొనలేదు. పంట తగ్గింది, డిపార్టుమెంట్ కొనడం తక్కువైందా తెలపాలని కోరుతున్నాను. రైతు బంధు ఇచ్చిన ప్రతి రైతు వద్ద సివిల్ సప్లై డిపార్టుమెంట్ ప్రతి క్వింటాను మీరు కొనుగోలు చేయాల్సిన బాధ్యత మీ మీద ఉన్నదని సభా ముఖంగా అడుగుతున్నాను. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, రెండవది.. తెలంగాణ రాక ముందు ఈ భూ భాగంలో 30లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. అది కేసిఆర్ గారు వచ్చిన తరువాత 1కోటి 4లక్షల ఎకరాల్లో వ్యవసాయం చేసారంటే పంట ఎంత ఉంటుంది. ఆ రోజు 2020వ సంవత్సరంలో పంట పెరుగుతుంది, రైస్ మిల్లర్ల ఇండస్ట్రీ పెరగలేదు. తెలంగాణలో మిల్లింగ్ కెపాసిటి పెరగలేదు. కానీ ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వాళ్ళు వడ్లు తీసుకోరు. ఖచ్చితంగా బియ్యం తీసుకోవాలి. మరి ఎట్టి పరిస్థితుల్లో బియ్యం చేయాలంటే అప్పటికే రైస్ మిల్లర్ల దగ్గర ధాన్యం పెరుగుతుంది. తడిసిన ధాన్యం కొనాలి. ఎందుకంటే అధ్యక్షా, ఈ యొక్క వ్యవసాయాన్ని మనం లాభాపేక్షతో చూడవద్దు. జియస్‌టీ లాభం తీసుకోండి. కలెక్షన్ తీసుకోండి. రోడ్డు ట్యాక్స్ తీసుకోండి, కానీ వ్యవసాయాన్ని మాత్రం మనం బాధ్యతగా చేయాలి. దాని మీద లాభం చూడవద్దు. దాని ప్రాఫిట్ ఎక్స్‌పెక్ట్ చేయవద్దు. అందుకే పేరుకుపోతుందంటే గౌరవ ముఖ్యమంత్రి

కేసీఆర్ గారు నేను సివిల్ సప్లై మంత్రిగా సార్ మరి వచ్చే పంటను పెట్టుకోవాలంటే రైస్ మిల్లుల్లో స్పేస్ లేదు. స్పేస్ వేకెట్ కావాలి. మనం తడిచిన ధాన్యం కొన్నాము. దాన్ని మిల్లింగ్ చేయాలంటే చేసే పరిస్థితి లేదు. కాబట్టి మీరు ఆ గోడౌన్ మొత్తం ఖాళీ చేయకపోతే వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు తీసుకునే పరిస్థితి లేదని చెబితే ఓపెన్ ఆక్షన్ పెడదామని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. 2021వ సంవత్సరంలో ప్రభుత్వం ఒక కమిటి వేసుకొని ఓపెన్ ఆక్షన్ పెట్టడం జరిగింది. అప్పుడు గ్లోబల్ టెండర్ పిలిస్తే దాదాపు 30 కంపెనీలు వచ్చాయి. అయితే వాళ్ళు రూ.1800 కోట్ చేయడం జరిగింది. అప్పుడున్న గౌరవ ముఖ్యమంత్రి గారు మనకు రూ.2500 నుండి 2600 వరకు కాస్ట్ అవుతుంది, రూ.1800కు టెండర్ ఇచ్చే సమస్యే లేదని క్యాన్సిల్ చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం లాస్ అయ్యే పరిస్థితి లేదని క్యాన్సిల్ చేసి ఎట్టి పరిస్థితుల్లో రూ.2500 రావాలని మళ్ళీ గ్లోబల్ టెండర్ పిలవడం జరిగింది. టెండర్‌కు నోటీస్ ఇస్తే దాఖలు చేశారు కానీ ఓపెన్ చేసే సమయానికి ఎన్నికల కోడ్ వచ్చింది. అప్పుడున్న చాలా మంది పెద్దలు బియ్యం అమ్ముతారా, అట్లా ఎట్లా అమ్ముతారు, ఇదేం పద్ధతని చాలా మంది అన్నారు. టెండర్ ఓపెన్ చేసే సమయానికి కాంగ్రెస్ వాళ్ళు వెళ్ళి ఎన్నికల కమిషన్‌కు కంప్లైంట్ ఇస్తే వాళ్ళు ఓపెన్ చేయవద్దంటే ఓపెనే చేయలేదు. కొత్త ప్రభుత్వం వచ్చింది. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత దాన్ని ఓపెన్ చేస్తే రేటు వస్తే బాగుండేది. కానీ, దాన్ని ఓపెన్ చేయకుండా ఈ ప్రభుత్వం రద్దు పరిచింది. దానిలో మతలబు ఏంటో అర్థం కాలేదు. 25లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పుడు మేమిచ్చాము. అప్పుడు సుమారు 1కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం ఉండేది. కానీ 25లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఖాళీఅయితే మళ్ళీ ధాన్యం వస్తుందని అనుకున్నాము. కానీ ప్రభుత్వం వెనువేంటనే 35లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి టెండర్ పిలిచింది. అధ్యక్షా, ఇక్కడ ప్రజలకు కొన్ని అనుమానాలు ఉన్నాయి. ఈ 35లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి టెండర్ పిలిస్తే భారత దేశంలో వందల వేల మంది వచ్చే అవకాశముంది. కానీ కొంత మందికే రావాలని చెప్పి టెండర్‌లో కండిషన్లు పెట్టి తెలంగాణలో ఎవరూ రాకుండా, ఎవరూ పార్టిసిపేట్ చేయకుండా కేవలం నలుగురు మాత్రమే పార్టిసిపేట్ అయ్యారు. నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ నలుగురు కాంట్రాక్టర్లు ఎవరనేది బహిర్గతం చేయండి. ఆ నలుగురు కాంట్రాక్టర్లు మాకు ఉన్న ఇన్ఫర్మేషన్ ప్రకారం క్వింటాకు రూ.2,007లు కోట్ చేశారు.

7.50 రా.

టెండర్లు పిలిచారు, నాలుగు కంపెనీలు వచ్చాయి. 90 రోజుల్లో గోడౌన్లను, రైస్ మిల్లులను ఖాళీ చేయాలి. ఇప్పటివరకు ఆ కాంట్రాక్టరు వెళ్లి ధాన్యం అడగడంలేదు కానీ డబ్బులు కావాలని అడుగుతున్నాడు. ఇదెక్కడి న్యాయం? 35 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తే 35 కిలోల ధాన్యాన్ని కూడా రైస్ మిల్లుల నుంచి అమ్మలేదు. మీరు వరి ధాన్యం ఇచ్చే అవసరం లేదు, రూ.2,007/-లు కాదు, రూ.2023/-లు ఇవ్వాలని రైస్ మిల్లర్‌లను బెదిరించే పరిస్థితికి వచ్చింది. రూ.2023/-లు కడుతున్నారు, 35 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యానికి కేవలం 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి మాత్రమే డబ్బులు కట్టారు. ఇప్పటికే 90 రోజులయ్యింది, మళ్లీ ఖరీఫ్ పంట వచ్చే అవకాశం ఉంది, ఎప్పుడు ధాన్యం ఖాళీ అవుతుంది, ఎప్పుడు ఖజానాకు డబ్బులు వసూలవుతాయి, ఇంకా ఎన్ని రోజులు వేచిచూడవలసి వస్తుంది. దయచేసి నిన్న, మొన్నటికే 90 రోజులైపోయింది, ఎక్స్‌టెన్షన్ ఇస్తున్నారు, మరి వచ్చే పంటను ఎక్కడ పెట్టాలి. OTP లేనిదే రైతులకు పేమెంట్ కాదు, కొనుగోలు కేంద్రం నుంచి రైస్ మిల్ OTP ఇస్తేనే పేమెంట్ జరుగుతుంది, రైస్ మిల్లర్‌లు ధాన్యం తీసుకోకపోతే ఎక్కడ పెట్టాలి. రూ.2007 నుంచి రూ.2023/-లు పెంచితే సుమారు క్వింటాలుపై రూ.220/-లు అంటే సుమారు రూ.750 కోట్లు ఏమయ్యాయో ఈ సభకు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అదైనా కట్టివ్వండి, అదే చెప్పండి, ఆన్ రికార్డ్ చెబుతున్నాను. 30 లక్షల టెండరు 90 రోజుల్లో 8 లక్షల

మెట్రిక్ టన్నుల ధాన్యానికి మాత్రమే డబ్బులు వసూలు చేశారు. గోదాములల్లో ఉన్న 35 లక్షల మెట్రిక్ టన్నులల్లో 30 కిలోలు కూడా ఖాళీ కాలేదు, 90 రోజులు మాత్రమే గడువు ఉండే, ఆ గడువును పెంచుతారా? ఆ గోదాములు ఖాళీ అవుతాయా, ఖాళీ కాకపోతే ఖరీఫ్ ధాన్యాన్ని ఎక్కడ పెడతారనే దానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది.

రెండవది-ప్రభుత్వం ప్రకటించింది, పిడిఎస్‌కు కానీ కాలేజీల కోసం కానీ సన్న బియ్యం కోసం టెండర్లు పిలుద్దామని చెప్పారు. ఈ వేలం పెట్టేటప్పటికే లక్షా 59 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం మన రైస్ మిల్లర్ల దగ్గర ఉంది. లక్షా 59 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి, మరాడిచ్చి, ఆ సన్న బియ్యాన్ని గనుక హాస్టళ్లకు ఇస్తే రూ.32 నుంచి రూ.35/-లు కన్నా ఎక్కువ కాదు. ఆ ధాన్యాన్ని కూడా ఆ నలుగురికే అమ్మేసారు, మళ్లీ టెండర్లు పెడితే రూ.57/-లతో కొనాలి. ఇక్కడ ఒక గమ్మత్తైన విషయం చెప్పాలా అధ్యక్షా, ఎవరైతే నలుగురు ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారో వాళ్లకే ఈ సంస్థ వచ్చింది, వాళ్లకే మనం రూ.2000/-లకు అమ్మాలి, వాళ్ల నుంచి రూ.57/-లకు కొనాలి. ఏంటి అధ్యక్షా, ఎవరి సొమ్ము? కాబట్టే దీన్ని క్లియర్‌గా సభకు చెప్పాల్సిన బాధ్యత ఉంది. ఈ టెండర్లల్లో అయిన గోల్‌మాల్, సన్న బియ్యానికి సంబంధించింది, ప్రభుత్వం పట్టించిన సన్న బియ్యం క్యాన్సిల్ చేశారు, మరి ఇంతవరకు ఆర్డర్ రాలేదు. సన్న బియ్యాన్ని క్యాన్సిల్ చేస్తున్నారా? సన్న బియ్యం కొనసాగుతుందా? సన్న బియ్యం కంటిన్యూ చేస్తే ఎంత ధరకు కంటిన్యూ చేస్తారు, దాని ద్వారా ప్రభుత్వానికి ఎంత నష్టం జరుగుతుంది? క్యాన్సిల్ చేశామని చెప్పారు, దానికి సంబంధించిన పత్రాలు ఇంతవరకు బయటకు రాలేదు. క్యాన్సిల్ చేశారా, లేదా అనేది చెప్పాలి. రాబోయేకాలంలో కాలేజీలకు సన్న బియ్యం ఎట్లా ఇస్తారు. నేనేమంటున్నానంటే మన దగ్గర ఉన్న సన్నబియ్యం లక్షా 59 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మనమే మరాడిస్తే, బియ్యం పట్టిస్తే కొననవసరం లేదు. మనం ధాన్యాన్ని నలుగురు కంపెనీలకు ఇచ్చి వాళ్లనుంచి మళ్లీ కొనుగోలు చేస్తామంటే ఇదేంటి. దీనిపై సమగ్ర విచారణ జరపాలి, నేను ఏదో ఆరోపణ మాత్రం చేస్తలేను. ఈ ప్రభుత్వం వచ్చాక దీనిపై చాలా మంది సభ్యులు మాట్లాడారు దీనిపై కమిషన్ వేయండి, తేల్చండి, ఎంక్వైరీ చేయండి, ఇది ప్రజల సొమ్ము.

శ్రీ కె. తారక రామారావు (మైక్ లేకుండా):-శాసన సభ వ్యవహారాల మంత్రిగారూ, ఎంక్వైరీ వేయండి.

శ్రీ గంగుల కమలాకర్:- కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో గురించి సభ్యులు అడిగినట్లుగానే నేను కూడా అడుగుతున్నాను. ఛత్తీస్‌ఘడ్‌లాగే మేము కూడా ఇస్తాము, వరికి బోనస్ ఇస్తామని అన్నారు. మొన్నటివరకు ఇవ్వలేదు, వచ్చే ఖరీఫ్ నుంచి వరికి బోనస్ ఇవ్వాలని కోరుతున్నాను. ఎక్కడ కూడా సన్నబియ్యానికి, దొడ్డుబియ్యానికి, అన్ని రకాల వరి పంటలకు బోనస్ ఇస్తామన్నారు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

I have their manifesto, మేనిఫెస్టో ఉన్నది, మీకు ఇస్తాము. అధ్యక్షా, మీరు మేనిఫెస్టో చూడండి, అన్ని రకాల పంటలకు బోనస్ ఇస్తామన్నారు. ఛత్తీస్‌ఘడ్ లాగ ఇస్తామని అన్నారు ఆ బోనస్ రూ.500/-లు ఇస్తామని అన్నారు, ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఖరీఫ్ పంటకు బోనస్ ఇవ్వండి, ఎందుకంటే చాలా మంది రైతులు దానిపై ఆధారపడతారు.

రేషన్ కార్డు అంశానికి వెళ్లే ముందు గ్యాస్ సబ్సిడీ గురించి వారు చెబుతున్న మహాలక్ష్మి పథకంపై మాట్లాడుతాను. అధ్యక్షా మన రాష్ట్రంలో కోటి 20 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి కానీ మన దగ్గర కేవలం 89 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. మరి ఈ 89 లక్షల మందికి మాత్రమే గ్యాస్ సబ్సిడీ ఇస్తారా? మిగతా 40 లక్షల మందికి ఇస్తారా లేదా? అర్హులు ఎప్పుడవుతారు... అందుకే రేషన్ కార్డు అంశానికి వస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అన్ని విషయాలు చెబుతాను. నేను ప్రతి శాసనసభ సమావేశాలకు వచ్చినప్పుడు ఎటువంటి కామెంట్లు చేయకుండా కూర్చున్నాను. నేను మాట్లాడానా? నాలుగుసార్లు వరుసగా గెలిచాను, బహుశా నాతోపాటు కొంతమంది

ఉండవచ్చు. ఎక్కడైనా కామెంట్ చేశానా, నేను చెబుతున్నది కరెక్ట్, ఆన్ రికార్డ్ చెబుతున్నాను. రేషన్ కార్డు మేము ఇవ్వలేదు అన్నారు కదా ఆన్ రికార్డ్ చెబుతాను, అధికారంలోకి రాగానే రేషన్ కార్డు ఇస్తామన్నారు. నాకు తెలిసి 10 మంది మంత్రులు త్వరలో రేషన్ కార్డులు, త్వరలో రేషన్ కార్డులు అని అన్నారు. ఆ త్వరలో ఎప్పుడు వస్తుందో చెప్పాలి. నేను విమర్శించడం లేదు. గ్యాస్ సబ్సిడీ రేషన్ కార్డులకు ముడిపడి ఉంది కాబట్టి రేషన్ కార్డులు ఎప్పుడిస్తారో ఒక తేదీని ఈ సభ ద్వారా ప్రజలకు చెప్పండి. రేషన్ కార్డులు ఎప్పుడిస్తారు? రేషన్ కార్డుతో ఎన్ని లింకులు ఉన్నాయెూ చెబుతాను. రేషన్ కార్డు ఎందుకనసరమంటే రేషన్ కార్డుతోనే మహాలక్ష్మి పథకం లింక్ పెట్టారు, రేషన్ కార్డు త్వరలో ఇస్తామని 8 నెలలు దాటింది, రేషన్ కార్డులు ఎప్పటివరకు ఇస్తారని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను.

గ్రామాలలో ప్రజాపాలన దరఖాస్తులను తీసుకున్నారు, అందులో రేషన్ కార్డుల వివరాల కోసం ప్రత్యేక కాలమ్ పెట్టలేదు. నాలాంటి వాళ్లు అడిగే తెల్లటి పేపర్‌పై రాసివ్వండని అన్నారు. ఈ రాష్ట్రంలో తెల్ల పేపర్‌పై రాసిచ్చిన అప్లికేషన్లు ఎన్ని, అవి ఎక్కడ ఉన్నాయి. ఇప్పటివరకు ఆ తెల్ల కాగితాలు ఎక్కడ ఉన్నాయెూ భగవంతుడికి కూడా తెలియదు. మీరు ఇచ్చిన ప్రజాపాలన అప్లికేషన్‌లో తెల్ల రేషన్ కార్డు గురించి సమాచారం రాయడానికి కాలమ్ లేదు. ఈ ప్రభుత్వం వచ్చి 8 నెలలు అయ్యింది, మీ-సేవను ప్రారంభించారా, రేషన్ కార్డు కోసం పోర్టల్ అయ్యిందా? వారికి ఇచ్చే ఉద్దేశం ఉందా? ఇప్పటికీ పేద ప్రజలు మీ-సేవకు వెళ్లి దరఖాస్తు చేద్దామంటే పోర్టల్ బంద్ ఉంది. పోర్టల్ బంద్ పెట్టి రేషన్ కార్డు ఎట్లా ఇస్తారు. రేషన్ కార్డు లేక 11 లక్షలమంది..

8.00 రా. మేము ఎన్ని ఇచ్చామెూ రికార్డ్స్‌తో సహా చెబుతాను. రేషన్ కార్డ్స్‌తో ముడిపెట్టి అన్ని పథకాలు పెట్టారు కాంగ్రెస్ పార్టీ. పేదప్రజలు రేషన్ కార్డ్స్ కొరకు ఎదురు చూస్తున్నారు. కాబట్టి, రేషన్ కార్డ్స్ ఏ తేదీ లోపల ఇస్తారో గౌరవ మంత్రివర్యులు తెలియజేయాలని కోరుతున్నాను. రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది మాసాలు అయింది, సన్న బియ్యం ఎప్పుడిస్తారో తెలియజేయాలని కోరుతున్నాను. 89లక్షల కార్డ్స్ మీద అంటే రెండు కోట్ల ఎనభై ఒక లక్ష యూనిట్స్‌కి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందజేస్తామని చెప్పారు వారి మ్యానిఫెస్టోలో. ఎంతోమంది సన్నబియ్యం ఇస్తారనే ఆలోచన పెట్టుకొని ఉన్నారు. ప్రభుత్వం ఇస్తామని చెప్పింది, ఇవ్వాలని కోరుతున్నాను.

మేము ప్రభుత్వంలోకి రాగానే multipurpose super market లాగా పెడతామని చెప్పారు వారు. ఎనిమిది, తొమ్మిది రకాలు ఇస్తామని చెప్పారు, నేను ఇవ్వాలనే కోరుకుంటున్నాను. పంచదార, సబ్బులు, పేస్ట్ మిగతావన్నీ ఇస్తామని చెప్పారు, నేను ఇవ్వాలనే కోరుకుంటున్నాను. నా మాటలు సూచనగా తీసుకోండి, విమర్శ కింద తీసుకోవద్దని నేను ముందే చెప్పాను. మీకు గింతేనా పర్సంటేజ్, మేము రాగానే గౌరవ వేతనం రూ.5,000/- ఇస్తామని చెప్పి రేషన్ షాప్ డీలర్లను రెచ్చగొట్టారు. మేము వారికి రూ.5,000/- గౌరవ వేతనం ఇవ్వాలనే కోరుకుంటున్నాము. మేము ఒక కమిషన్ వేస్తామని చెప్పారు. కమిషన్ వేసి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని కోరుకుంటున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు వెంటనే కేంద్రంలో మోదీ గారి ప్రభుత్వం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ విడిపోయినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఒక నోటీస్ ఇచ్చింది. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటాయి. ఈ రాష్ట్రంలో బీదలకు ఇంతే, national food security card కింద ఇంతకన్నా ఎక్కువ ఇవ్వమని చెప్పి ఆరోజు కేంద్ర ప్రభుత్వం ఒక లెటర్ ఇచ్చింది. 54,45,658 కార్డ్స్ ఇవ్వవచ్చు, ఇంతకన్నా ఎక్కువ మీ దగ్గర పేదలు లేరని చెప్పి కేంద్ర ప్రభుత్వం ఇన్నే రేషన్ కార్డ్స్ ఇవ్వాలని చెప్పింది. ఇంతమందే కాదు, ఇంకా చాలామంది ఉన్నారని, మాకు రేషన్ కార్డ్స్ పెంచాలని అప్పుడు కేంద్ర ప్రభుత్వానికి లెటర్ వ్రాయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం మేము పెంచమని చెప్పడంతో, మీరేంది ఇచ్చేది మేమే పెంచుకుంటామని చెప్పి national food security card తోపాటు, state food

security card అని పెట్టి అదనంగా 35లక్షల రేషన్ కార్డ్స్ మన రాష్ట్రంలోని పేద ప్రజలకు అందజేయడం జరిగింది. మొత్తంగా రాష్ట్రంలో 89లక్షల మందికి రేషన్ కార్డ్స్ అందజేయడం జరిగింది. మొత్తంగా మన జనాభా 3కోట్ల 75లక్షలు అనుకున్నప్పటికీ, రెండు కోట్ల ఎనభై ఐదు లక్షల మందికి రేషన్ కార్డుల హోల్డర్లుగా యూనిట్స్ ఇవ్వడం జరిగింది. భారతదేశంలో ఎక్కడా లేదు అధ్యక్షా. మన దగ్గర 85శాతం ప్రజలకు ఇవ్వడం జరిగింది. మీరు రేషన్ కార్డ్స్ ఇచ్చారా? అని మా అక్కలందరూ అంటున్నారు. 2016లో 31,196 రేషన్ కార్డ్స్ ఇవ్వడం జరిగింది. అందులో యూనిట్స్‌గా చూసుకుంటే 1,41,892 లబ్ధిదారులు లబ్ధి పొందడం జరిగింది. 2017లో 19,113 రేషన్ కార్డ్స్ అందజేయడం జరిగింది, యూనిట్స్‌గా చూసుకుంటే 1,02,000మంది. 2018లో 1,67,601 కార్డ్స్ ఇవ్వడం జరిగింది. 2019లో 99,571 కార్డ్స్ ఇవ్వడం జరిగింది. తరువాత 2021లో పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డ్స్ మొత్తం అందజేయాలని అప్పుడున్న ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పడంతో 3,11,025 ఒకటే సంవత్సరం ఇవ్వడం జరిగింది. 2022లో 18,970 రేషన్ కార్డ్స్ అందజేయడం జరిగింది. మొత్తంగా తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ 35లక్షలతోపాటు 6,47,479 రేషన్ కార్డ్స్ అందజేయడం జరిగింది. దానిద్వారా ఆ 35లక్షల రేషన్ కార్డ్స్ గాక అదనంగా 20,70,000 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డ్స్ అందజేయడం జరిగింది. అధ్యక్షా, నేను ఏమైనా తప్పు చెబితే గనుక ప్రభుత్వం సవరించాలని కోరుతున్నాను. నాకు తెలిసినంతవరకు ఒక్క ఫిగర్ కూడా తప్పు చెప్పలేదు. నేను పౌర సరఫరాల శాఖా మంత్రిగా పని చేశాను కాబట్టి చెబుతున్నాను.

ఎట్లా అయితే వికేంద్రీకరణ జరుగుతుందో అట్లాగే హైదరాబాద్ ఒక్కటే అభివృద్ధి కాకుండా, రెండవ తరగతి మరియు మూడవ తరగతి పట్టణాలైన జిల్లాలు కూడా అభివృద్ధి కావాలని ఆనాడు ఉన్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ గారు ఒక బృందాన్ని ఏర్పాటు చేసి అహ్మదాబాద్ సందర్శనకు పంపించడం జరిగింది. అక్కడున్నటువంటి ఒక రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌ను మనం తీసుకోవడం జరిగింది. సబర్మతి రివర్ ఫ్రంట్ అని అక్కడున్నటువంటి మురికి నాలాలను అద్భుతంగా టూరిస్ట్ స్పాట్‌లుగా తయారు చేయడం జరిగింది. పెద్ద, పెద్ద నగరాలకు ఆనుకొని డ్యామ్‌లు ఉంటే గనుక అలాంటి ప్రాంతాల్లో అది సాధ్యం అవుతుందని చెప్పి, మొదటగా పైలెట్ ప్రాజెక్ట్ కింద కరీంనగర్ లోయర్ మానేర్ డ్యాంలో Manair River Front అని ఒక గొప్ప ప్రాజెక్ట్‌ను చేపట్టడం జరిగింది. దానికి రూ.450కోట్లు నీటిపారుదల శాఖ నుండి, రూ.100కోట్లు టూరిజం ద్వారా కేటాయించుకోవడం జరిగింది. ఇంకా అద్భుతంగా అభివృద్ధి చేయాలని ఒక బృందాన్ని సౌత్ కొరియా కూడా పంపించడం జరిగింది. సౌత్ కొరియాలో ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అద్భుతమైన ప్రాజెక్ట్స్ ఉన్నాయని అక్కడికి పంపించడం జరిగింది. దాంతో Manair River Front కింద రూ.470కోట్లతో రిటెయినింగ్ వాల్స్ కూడా నిర్మించడం జరిగింది. అలాగే టెండర్ పిలిచి రూ.100కోట్లతో మిగతా పనులను ప్రారంభించడం జరిగింది. తెలంగాణలో మొన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే స్విచ్ ఆఫ్ చేసినట్లుగానే ఆ పనులు మొత్తం ఆగిపోయాయి. టెండర్ పిలిచాము కాబట్టి, దానిని వెంటనే పూర్తి చేయాలని టూరిజం మంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే, నిధులు వృథా కాకూడదు. ఒకసారి పూర్తయితే అది తెలంగాణ ప్రభుత్వానికే అస్సెట్. కరీంనగర్‌కు అస్సెట్ కాదు, తెలంగాణ ప్రభుత్వానికి అస్సెట్. దాంతోపాటు దానికి కంటిన్యూ చేయాలంటే మరో రూ.100కోట్లు కావాలి. గౌరవ ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇంకా ప్రారంభించని మూసీకే అంత బడ్జెట్ కేటాయిస్తామని చెబుతున్నారు. దానికి పెట్టండి, సంతోషం. కానీ, ప్రారంభించి మధ్యలో ఉన్నటువంటి Manair River Frontను కూడా పూర్తి చేయాలని వేడుకుంటున్నాను. మంత్రిగారిని రిక్వెస్ట్ చేయంగ, చేయంగ రూ.5కోట్లు కేటాయించడం జరిగింది. ఆ రూ.5కోట్లు ఎక్కడికి సరిపోవు. దయచేసి రూ.100కేటాయించి ఆ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని కోరుతున్నాను. ఆ ప్రాజెక్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు

సంబంధించినది కాబట్టి, శ్రీధర్‌బాబు గారు ఇందులో చొరవ తీసుకోవాలని నేను వారిని కోరుతున్నాను.

కరీంనగర్‌లోని హరిత రెస్టారెంట్‌ను అద్భుతంగా ప్రారంభించినప్పటికీ, పూర్తి కాలేదు, 80శాతం పూర్తయినప్పటికీ. గత మూడు, నాలుగు నెలల నుండి పనులు పూర్తిగా స్థంభించాయని చెబుతున్నారు. ఆగిపోయినటువంటి మిగతా 20శాతం పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఎస్ఆర్ఎస్‌పి పరివాహక ప్రాంతంలో బీడు భూములు ఉండవద్దని, బీడు భూములను కూడా సాగులోకి తీసుకురావాలని కాళేశ్వరం జలాలను తీసుకురావడం జరిగింది. తద్వారా నా నియోజకవర్గంలో గానీ, మా జిల్లాలో గానీ బీడు భూములు లేవు. బీడు భూములను, గుట్టలను కూడా దున్నుకోవడం జరిగింది. అద్భుతంగా భూమికి బరువయ్యే పంట పండింది. మొన్న చూస్తే చాలా బాధ అయింది. కాళేశ్వరం జలాలు రాలేదు. కాళేశ్వరం నుండి నీళ్లు ఎత్తిపోయలేదు. రిజర్వాయర్స్ మొత్తం ఎండిపోయాయి. తద్వారా రైతాంగం మొత్తం కుదేలయ్యే పరిస్థితి వచ్చింది. గతంలో ఎలాగైతే కాళేశ్వరం జలాలతో మానేర్ రిజర్వాయర్, మిడ్ మానేర్ నింపడంతో తద్వారా గ్రౌండ్ వాటర్ పెరిగింది, ఫ్లడ్ ఫ్లో కెనాల్ పెరిగింది, దాంతో వ్యవసాయం పెరిగింది. కాబట్టి, యధావిధిగా నీటిని ఎత్తిపోసి మిడ్‌మానేర్‌ను గానీ, లోయర్ మానేర్‌ను గానీ నింపితే సాగు నీటికి గానీ, త్రాగునీటికి గానీ ఎలాంటి ఇబ్బందులు ఉండవు. కాబట్టి, ప్రభుత్వం బేషజాలకు పోకుండా, మామీద కోపం ఉంటే ఉంచుకోండి. కానీ, రైతుల మీద ప్రేమ చూపించండని మీద్వారా మా మంత్రిగారిని కోరుకుంటున్నాను. నేను ఏదైతే ప్రజల పక్షాన మాట్లాడానో దానికి సమాధానం ఖచ్చితంగా ప్రభుత్వం ఇవ్వాలని కోరుతున్నాను. ఒకవేళ నేను చెప్పింది తప్పని భావిస్తే ప్రభుత్వం దాని మీద సభా సంఘం వేయాలని కోరుతున్నాను.

8.10 రా. **శ్రీ వాకిటి శ్రీహరి (మక్తల్):-** అధ్యక్షా, మొట్టమొదటిసారి అవకాశమిచ్చారు. హృదయపూర్వక ధన్యవాదాలు. పర్యాటక, సాంస్కృతిక శాఖ సబ్జెక్టుపై మాట్లాడుతున్నాను. ప్రతిసారి మనం మన తెలంగాణ కోటి రతనాల వీణ అని చెప్పుకుంటూ ఉంటాం. నిజంగా మన తెలంగాణ కోటి రతనాల వీణనే అధ్యక్షా. ఎన్నో కళలకు మన తెలంగాణ పెద్ద ఖజానా, పర్యాటక స్థావరాలకు ఇదొక నజరానా, ఇదే మన గొప్ప తెలంగాణ.

అధ్యక్షా, వాస్తవంగా విప్లవాలకు గానీ, కళలకు గానీ, కళాకారులకు గానీ, ఆధ్యాత్మిక దేవాలయాలకు గానీ మన తెలంగాణ పుట్టినిల్లు. ఈసారి మనం టూరిజం కొరకు రూ.619.38 కోట్లు బడ్జెట్‌లో పెట్టుకున్నాం. ఇంతకు ముందు మన గంగుల కమలాకర్ అన్న టూరిజం గురించి మాట్లాడారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడా కూడా ఎవ్వరూ అబ్జెక్షన్స్ చెప్పలేదు. టూరిజం గురించి నా దగ్గరున్న లెక్కల ప్రకారంగా, ఆన్ రికార్డ్ మాట్లాడుతున్నా అధ్యక్షా, ఇది నేను రాసుకున్నది కాదు. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా బడ్జెట్‌లో..., 2020-21కి రూ.520 కోట్లు అలొకేట్ చేసి, రూ.200 కోట్లు ఖర్చు పెట్టారు. 2022-23కి రూ.824 కోట్లు అలొకేట్ చేసి, రూ.255 కోట్లు మాత్రమే విడుదల చేశారు. 2023-24కి రూ.820 కోట్లు అలొకేట్ చేసి, రూ.177 కోట్లు మాత్రమే విడుదల చేశారు. అధ్యక్షా, మరి నిజంగానే తెలంగాణ టూరిజాన్ని డెవలప్ చేయాలనే ఆకాంక్ష ఉండుంటే, ఎందుకు పూర్తిస్థాయిలో బడ్జెట్‌ని ఖర్చు పెట్టలేదు? మీరు ఖర్చు పెట్టి ఉండుంటే, మీకు చెప్పుకోవడానికి అవకాశముండేది. అలా ఖర్చు పెట్టక, ఎంతసేపూ బట్టకాల్చి మీద పడేసే కార్యక్రమం చేయడం వల్ల ఏమవుతుంది? మన రాష్ట్రానికే నష్టం జరుగుతుంది.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో టూరిజం స్పాట్స్ ఉన్నాయి. మన బడ్జెట్‌లో తెలంగాణ టూరిజమ్‌కు పెద్ద ఎత్తున రూ.619 కోట్లు కేటాయించుకున్నాం కాబట్టి, పూర్తిస్థాయిలో ఎలా వినియోగించుకోవాలని మా టూరిజం మంత్రివర్యులు అనునిత్యం పాటుపడుతున్నారు. మరీ ముఖ్యంగా మన రాష్ట్రంలో నల్లమల అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున టూరిజం స్పాట్స్ ఉన్నాయి. మనం వీటిని అభివృద్ధి చేసుకుంటే, ఖచ్చితంగా మన రాష్ట్రానికి పెద్ద పేరుని తెచ్చిపెట్టడమే కాకుండా,

మంచి బిజినెస్ కూడా అవుతుంది. కాబట్టి, వాటిని ఏవిధంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేద్దాం అనే ఆలోచన చేసి, దానిలో భాగంగా, మా ఉమ్మడి పాలమూరు జిల్లాకు సంబంధించి నల్లమల అటవీ ప్రాంతంలోని అనేక టూరిజం స్పాట్స్‌ని మొన్ననే పెద్దలు దామోదర రాజనరసింహ గారిని, మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గార్లను మా ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రులందరినీ తీసుకుపోయి చూపించడం జరిగింది. అదొక్కటే కాకుండా, నా నియోజకవర్గంలో చూస్తే, జూరాల బ్యాక్‌వాటర్ ఒక మంచి టూరిజం స్పాట్‌గా ఉంటుంది. అదేవిధంగా మా 'చంద్రఘడ్' కోటను ఎక్కడా చూసుండరు. చాలా ఎత్తైన కోట. దాని మీద ఒక కోనేరు. ఒక స్టోన్‌పైన నీళ్ళుంటాయి. ఎక్కడి నుండి వస్తాయో ఎవ్వరికీ తెల్వదు. ఆ నీళ్ళు ఎప్పుడూ ఎండిపోలేదు. అటువంటి మహత్తరమైనటువంటి టూరిజం స్పాట్స్ మా దగ్గరున్నాయి. ఆత్మకూరులో పరమేశ్వరుని చెరువు ఉంది. సహజసిద్ధంగా ఆ చెరువు మధ్యలో శివుని గుడి ఒకటుంది. దాదాపు వంద సంవత్సరాలుగా ఆ చెరువులో ఎప్పుడూ నీళ్ళు ఉంటూనే ఉంటాయి. కానీ, ఆ నీళ్ళ కారణంగా ఎప్పుడూ కూడా ఆ గుడి పడిపోవడంగానీ, గుడికి డ్యామేజ్ కానీ జరగలేదు. అదేమాదిరిగా సంగంబండ డ్యామ్‌ని కూడా ఒక టూరిజం ప్లేస్‌గా తీసుకోవాలి. అదేకాకుండా, మా దగ్గర దత్తపీఠం ఉంది. అక్కడ కర్ణాటకకు, ఇక్కడ తెలంగాణకూ మధ్యలో ఒక ద్వీపముంది. అక్కడికి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి వందల, వేల సంఖ్యలో యాత్రికులు వస్తారు. ఎటునుండి వచ్చినా అక్కడికి బోట్‌లో వెళ్ళవలసి వస్తుంది. చాలా చక్కటి ప్రాంతం. దాదాపుగా ప్రతిసారి కూడా 40 రోజుల దీక్ష చేసేటప్పుడు, వందల వేల సంఖ్యలో మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు వచ్చి, వాళ్ళ మొక్కులు తీర్చుకుంటారు. అది మా నియోజకవర్గంలో ఉంది.

అధ్యక్షా, మా నియోజకవర్గం పేరు 'మఖస్థలము', ఇప్పుడు 'మక్తల్'. దాని ఒరిజినల్ పేరు 'మఖస్థలము'. అంటే, యజ్ఞ యాగాదులు జరిగే స్థలం. ఆనాటి చోళ రాజులు కట్టినటువంటి గుళ్ళూ, గోపురాలున్నాయి. మా దగ్గర దేవాలయాలైతే, పడమటి ఆంజనేయస్వామి, మల్లిఖార్జున స్వామి, వేణుగోపాల స్వామి, నాగరేశ్వర స్వామి, కుంభేశ్వర స్వామి, ఉజ్జెల్లి మహంకాళి నల్లగానమ్మ స్వామి, గూడబల్లూరు వేంకటేశ్వర స్వామి, మాగనూరు నృసింహ స్వామి, ఇవి మాత్రమే కాకుండా అధ్యక్షా, మా పక్కనే ఉన్నటువంటి కురుమూర్తి స్వామి దేవాలయాలు, పేదల తిరుపతిగా కొలచబడేటువంటి మన్నెంకొండ, అదే మాదిరిగా నిజాముద్దీన్ దర్గా..., ఈ విధంగా అసలు ఎక్కడా చూడని పర్యాటక స్థలాలున్నాయి. వేయి స్థంభాల గుడి ఉంది. ఎప్పుడూ కూడా అభివృద్ధికి నోచుకోలేదు. అటువంటి పుణ్యక్షేత్రాలు, మాదగ్గర మరీ ముఖ్యంగా, కర్ణాటక నుండి ఆల్మట్టి డ్యామ్‌లో నిండి బయటకొచ్చిన కృష్ణా నది, మా తల్లి, మా మక్తల్ నియోజకవర్గంలోని మా ప్రాంతంలో మన తెలంగాణ రాష్ట్రాన్ని తాకుతుంది. ఆ తల్లి తాకే ప్రదేశంలో కృష్ణా మరియు భీమా సంగమం.., గొప్ప ఆధ్యాత్మిక ప్రాంతముంది. ఇటువంటి ఆధ్యాత్మిక ప్రదేశాలున్న మా నియోజకవర్గంలో ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి పుష్కరాలు ఘనంగా జరుగుతాయి. మనం నిజంగా కూడా టూరిజం డెవలప్‌మెంట్ చేసుకోవాలనుకుంటే, కనీవినీ ఎరుగని విధంగా... పుష్కర స్నానాలకోసం ఘాట్‌లను నిర్మించి, పెద్ద ఎత్తున దేవాలయాలని..., వేయి స్థంభాల గుడి, నాగరేశ్వర గుడి..., ఇక్కడి నుండి సొరంగమార్గం ఉందంటారు. మక్తల్ మల్లిఖార్జున స్వామి గుడి నుంచి శ్రీశైలం మల్లిఖార్జున స్వామి వరకు సొరంగ మార్గం ఉందంటారు. నేను ఈ సందర్భంగా మా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈసారి టూరిజానికి బడ్జెట్‌లో రూ.619 కోట్లు కేటాయించడం జరిగింది. దానిని పూర్తిస్థాయిలో వినియోగించుకుని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి టూరిజం స్పాట్స్ అన్నింటినీ కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. అందుకు అవకాశముంది అధ్యక్షా.

మరి, ఇంతకుముందు మాట్లాడినటువంటి ప్రతిపక్ష నాయకులందరూ కూడా ఆరోజు... నేను వాళ్ళని విమర్శించడం లేదు. నిజంగా కూడా, శ్రీశైలంలో మన దిక్కున్నటువంటి ప్రాంతాలు, ఈగలపెంట గానీ, దోమలపెంట గానీ, నల్లమల

అడవుల్లో ఉన్నటువంటి ఎన్నో ప్రాంతాలు గానీ, అక్కమహాదేవ గుహలు గానీ, మక్తల్ నియోజకవర్గంలో ఉన్నవి గానీ, ఇవన్నీ ఎన్నో ఉన్నాయి. వీటన్నిటికీ కూడా ఆరోజు బడ్జెట్‌లో అలొకేట్ చేసి నిజంగా దృష్టిసారించి ఉండి ఉంటే, ఈరోజు మన దగ్గర చెప్పుకోవడానికి టూరిజం స్పాట్స్ ఎక్కువగా ఉండేవి.

అధ్యక్షా, నాకు ఎక్కువ సమయం కూడా వద్దు. నేను రెండు విషయాలు చెప్పేది ఉండె. ఎక్కడా కాంట్రొవర్సీకి పోకుండా చెప్తున్నాను. మా సోదరుడు కేటీఆర్‌గారు లేప్పుడు మీరెక్కడ అవకాశమిస్తారో అనుకున్నాను. కానీ, వారున్నప్పుడే సమయమిచ్చినందుకు కృతజ్ఞతలు అధ్యక్షా. మా నియోజకవర్గానికి సంబంధించిన విషయం చెప్పేందుకే నేను చూస్తున్నాను. మా అన్న కేటీఆర్ గారు రెండు నిమిషాలు ఈ విషయంపై దృష్టి సారించాలి. నియోజకవర్గాల అభివృద్ధి గురించి మాట్లాడేటప్పుడు, అక్కడ, ఇక్కడ నియోజకవర్గాల గురించి మాట్లాడుతారు. అధ్యక్షా, మా నియోజకవర్గంలో 7 మండలాలు, 3 మునిసిపాలిటీలు. ఆత్మకూరు, అమరచింత, నర్వా, మక్తల్, మాగనూర్, కృష్ణా, ఉట్కూర్. 3 మునిసిపాలిటీలు – ఆత్మకూరు, అమరచింత, మక్తల్. అధ్యక్షా, ఇది ఎక్కడైనా విన్నారా? మా మక్తల్‌లో ఈనాటికి కూడా ఒక డిగ్రీ కాలేజీ లేదు. కోర్టు లేదు, బస్ డిపోలేదు, ఫైర్ స్టేషన్ లేదు, 7 మండలాలలో 3 మండలాలకు స్వంత భవనాలు కట్టుకునేందుకు ఎక్కడా ప్లేస్ లేదు. గత పదేళ్ళలో ఒక భవనం కూడా నిర్మించలేదు. నియోజకవర్గం ప్రకారంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్రూమ్ స్కీము కూడా, మక్తల్ నియోజకవర్గంలో, చూపించేటందుకన్నా, కనీసం నియోజకవర్గంలోని హెడ్‌క్వార్టర్‌లో ఒక్కటంటే ఒక్క డబుల్ బెడ్రూమ్ కట్టి చూపించవలసి ఉంది కదా! ఒక్క ఇల్లు కూడా వద్దా? మా మక్తల్ నియోజకవర్గంలో పేదవాళ్ళు లేనే లేరా? ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. ఇళ్ళు నిర్మిస్తామని చెప్పి, మా దగ్గర కృష్ణా నది నుండి తెచ్చి పోసిన ఇసుకను కుప్పలు, కుప్పలుగా నిర్మిస్తామని చెప్పిన ప్రాంతంలో పోసి..., రాత్రికి రాత్రి ఏమయ్యిందో అందరికీ తెలుసు.

8.20 రా. అధ్యక్షా, నేను ఆన్ రికార్డ్ మాట్లాడుతున్నాను, ఏదైనా తప్పుంటే కూడా నేను సవరించుకుంటాను, తప్పు లేదని తెలుసుకొనే నేను మాట్లాడుతున్నాను అధ్యక్షా. కొత్త పింఛన్లు ఇవ్వలేదు. మూడు మున్సిపాలిటీలకు సంబంధించి గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా మున్సిపల్ డెవలప్‌మెంట్ ఫండ్‌కు ఇవ్వకపోతే మున్సిపాలిటీస్ ఎలా డెవలప్ అవ్వాలి అధ్యక్షా?

చాలా ఊర్లకు ఇప్పటి వరకు రోడ్ల సౌకర్యం లేదు. మా ఆత్మకూరులో ఉన్నటువంటి సీతక్కగారిని ఎన్నికలకు ముందు తీసుకువెళ్ళాం. గెలిచిన తరువాత ఉత్తమ్ కుమార్ రెడ్డిగారిని తీసుకెళ్ళి అక్కడి పరిస్థితి చూపించాం అధ్యక్షా. మా దగ్గర ఉన్న 13 పి.హెచ్.సి.లల్లో ముగ్గురు డాక్టర్లే ఉంటారు. మొత్తం రాష్ట్రమంతా ఎక్కడా లేకుండా ఉండవచ్చు, ఆత్మకూరు పెద్ద హెడ్ క్వార్టర్, పోస్టు మార్టం ఇప్పటికి కూడా బయట బట్టలు కట్టి చేస్తారు. ఇదెక్కడైనా విన్నారా? మా ఆత్మకూరులో ఆసుపత్రుల పరిస్థితి దయనీయంగా మారింది. అదే మాదిరిగా, అమరచింతల దగ్గర వేరే వసతి ఇంకేమీ లేదు అధ్యక్షా. అమరచింతలో మొత్తం బీడీ కార్మికులు, మగ్గం నేతలున్నారు. వాళ్ళకెక్కడా employment ఇచ్చే పరిస్థితి లేదు. మండలి హెడ్ క్వార్టర్‌లో ఇంటర్మీడియట్ కాలేజీ కూడా లేదు. ఇది అమరచింతల పరిస్థితి. ఉట్కూరు, నర్వా మధ్యలో ఇప్పటివరకు డెవలప్‌మెంటుకు నోచుకోలేదు. నర్వ మండలంలో ఇప్పుడు కొత్తగా ఇంటర్మీడియట్ కాలేజి అనుమతులు పెట్టుకున్నాం, వచ్చింది అధ్యక్షా. మా దగ్గర కృష్ణా నదీ పరీవాహక ప్రాంతం పూర్తిగా ఇరిగేటెడ్ ఏరియా అధ్యక్షా. ఇంత మంచిగ మాట్లాడారు కదా, రైతులు పూర్తి స్థాయిలో వ్యవసాయం చేసుకునే మండలాలు మక్తల్, కృష్ణా, మాగనూర్ మండలాలు అధ్యక్షా. పంట పండించిన ప్రతి రైతు కూడా అప్పుల పరిస్థితికి ఎప్పుడు వరి కోతకు వస్తుంది, అమ్ముకుందామని చూసే దయనీయ పరిస్థితిలో ఉన్నారు అధ్యక్షా. రేటు పెరగడానికి కూడా అవకాశం లేని పరిస్థితులు కూడా మనం చూశాం.

మా మక్తల్ నియోజకవర్గం, పర్ణికారెడ్డి గారికి చెందిన నారాయణ్‌పేట్ నియోజకవర్గానికి పక్కనే ఉన్నది, గతంలో చాలా సందర్భాలలో చూశాను, మొత్తం రాష్ట్రమంతా కూడా పాత బస్సులు, డొక్కు బస్సులు, ఫిట్‌నెస్ లేని బస్సులను మాత్రమే నారాయణపేట్ జిల్లాకు పంపిస్తారు. అదేందో నాకర్థం కాలేదు. ఆ నారాయణపేట నుండి నాకొచ్చే బస్సులు, ముంగట స్టీరింగ్ రోడ్డు మీద పోతది, వెనుక టైర్లు కింద పోతాయి. అది మా దౌర్భాగ్యమైన పరిస్థితి. నిజం, నేను అబద్ధం మాట్లాడడం లేదు. అబద్ధం మాట్లాడి ఉంటే మీరేమి punishment ఇచ్చినా నేను రెడీగా ఉన్నాను అధ్యక్షా. నారాయణపేట్ డిపో బస్సులు, మీరెవరన్నా అడగండి, అన్ని రాష్ట్రంలోని ఫెయిల్యూరు బస్సులు తీసుకొచ్చి మా దగ్గర వేస్తారు. ఇది మా దౌర్భాగ్యమైన పరిస్థితి.

గుళ్ళు, గోపురాలకు ఒక్క రోజు కూడా డెవలప్‌మెంట్ కార్యక్రమం తీసుకోలేదు అధ్యక్షా. మా దగ్గర నిజాముద్దీన్ దర్గా ఉంటది. అంతేకాకుండా, పెద్దయెత్తున మైనారిటీస్ ఉంటారు. మైనారిటీస్‌కి ఒక షాదీ ఖానా లేదు. హిందూ గుళ్లకు ఎక్కడా కూడా ఒక షెడ్డు వేసే కార్యక్రమం తీసుకోలేదు. మా దగ్గర ముంపు గ్రామాలలో 16 సంవత్సరాల నుండి...

మిస్టర్ స్పీకర్:- కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ వాకిటి శ్రీహరి:- అధ్యక్షా రెండు నిముషాలు.. ఇప్పటికీ ఉజ్జెల్లీ సంఘంకు ఎటువంటి అవకాశమివ్వలేదు. నేటివరకూ భూత్‌పూర్ లిఫ్ట్‌కి నోటిఫికేషన్ ఇవ్వలేదు. కొత్త ఊర్లకు లిఫ్ట్ చేయలేదు. ఇది మా దౌర్భాగ్యం. దీనితోబాటు కవులు, కళాకారుల గురించి అన్నారు. మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాతనే the Government has invited the poets and felicitated the Padma Awardees from Telangana along with the honorary cash prize of Rs.25,00,000 for 6 persons this year, never been done in the past by any of the Governments.

G.O.No.28 ప్రకారంగా, సింధు, యక్షక్ ఆనంద్‌కి, గడ్డం సాయమన్న గారికి, గడ్డం సమ్మయ్య గారికి, దాసరి కొండప్పగారికి, స్థపతీ ఆనందచారీగారికి, లిటరేచర్ కుల్లోల్ల విఠలాచారీగారికి, లంబాడీ ట్రైబ్‌లో ఉన్నటువంటి కేతావత్ సోమ్‌లాల్ గారికి, హరికథ చెప్పే ఉమా మహేశ్వర్‌గారికి, ఈ ఆరు మందికి మన ప్రభుత్వం వచ్చిన తరువాతనే ఒకరొకరికీ రూ.25 లక్షలు మనమిచ్చి ఆ కళలను కాపాడుకున్న వారమయ్యాం అధ్యక్షా. ఇదొక్కటే కాకుండా, G.O.No.200 ప్రకారంగా ఖచ్చితంగా ప్రతి జయంతి, వర్ధంతి చేసుకోవాలని మన ప్రభుత్వం వచ్చిన తరువాతనే చేపడుతున్నాం. గద్దర్ జయంతిని, ఈశ్వరీ భాయి వర్ధంతిని, దుద్దిళ్ళ శ్రీపాదరావు గారి జయంతిని, అదే విధంగా దాశరథికృష్ణామాచార్య జయంతిని, వీటన్నింటినీ అధికారికంగా చేసుకుంటున్నాం. ఇది కాదా మనకు కావాల్సింది? మన ప్రాంతంలో ఉన్న టూరిజం స్పాట్స్‌ని అభివృద్ధి చేసుకోడానికి అవకాశమున్నా కూడా అభివృద్ధి చేయలేదు అధ్యక్షా. ఇప్పుడు మనం అభివృద్ధి పనులు త్వరితగతిన చేపడుతున్నాం కాబట్టి, ఇవన్నీ మాట్లాడకుండా, ఈ అభివృద్ధి కార్యక్రమాలల్లో ఇంకేమైనా సూచనలు, సలహాలిస్తే ఖచ్చితంగా తీసుకుంటాం. జరిగింది ఆన్ రికార్డ్ అయితే ఉంటుంది కదా అధ్యక్షా. కేటీఆర్ గారు మమ్మల్ని కలిసినప్పుడల్లా మక్తల్ నియోజకవర్గంలో undeveloped పరిస్థితిపై వారు చెబుతూ ఉండే, ఇప్పుడా నియోజకవర్గాన్నే మరిచిపోయారని వారికి గుర్తు చేస్తూ ముగిస్తున్నాను, ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి (భువనగిరి):- నమస్కారం అధ్యక్షా. ఈరోజు మొదటిసారిగా పద్దుల మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అధ్యక్షా. ఈరోజు చాలా సుదినం. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రెండో దఫా ఋణ మాఫీ లక్షన్నర రూపాయల వరకు రూ.6,190 కోట్ల పైచిలుకు చేసినందుకు ముఖ్యమంత్రిగారికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి, తుమ్మల నాగేశ్వర రావుగారికి, సహచర క్యాబినెట్

మంత్రులందరికీ కూడా ధన్యవాదాలు చెబుతున్నాను. ఇది చాలా గొప్ప విషయం అధ్యక్షా. లక్ష రూపాయలు కూడా ఏ రాష్ట్రంలో చేయనిది, ఇక్కడ రెండు లక్షల రూపాయలు రెండవ దఫాలో చేస్తూ, ఆగస్టులోపు పూర్తి చేసే గొప్ప కార్యక్రమం చేస్తున్నారు, కాబట్టి ఇది రైతు పక్షపాత ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఈరోజు ఇంకొక్క సంతోషకరమైన వార్త ఏమిటంటే, మాకు సంబంధించి యాదాద్రి భువనగిరి జిల్లా కావచ్చు, నల్గొండ వరకు కూడా కావచ్చు, బాడపల్లి మూసీ కృష్ణా నదిలో కలిసేవరకు ఏదైతే మూసి నది ప్రవహిస్తుందో, వికారాబాద్ కొండల నుండి హైదరాబాదు నడిబొడ్డు మీద యాదాద్రి భువనగిరి మీదకెల్లి, నకిరేకల్ మీదికెల్లి నల్గొండ నుండి బాడపల్లి వరకు కలిసే మూసీ నది ప్రక్షాళణ కోసం హైదరాబాదు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం, అలాగే మూసీ ప్రక్షాళణ కోసం రూ.1,500 కోట్ల రూపాయలు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు క్యాబినెట్ సహచరులు ఇవ్వడం చాలా సంతోషకరం. ఇది మా ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష. ఎందుకంటే, ఒక్క 20,30 ఏండ్ల క్రింద మూసీ నదిలో స్నానాలు చేసేది, ఈతలు కొట్టేది, మూసీలో నీళ్ళు తాగేది, స్వచ్ఛమైన నీరు ప్రవహించే మూసీలో ఈరోజు మొత్తం మూసీ కాలుష్యమయమైంది, హైదరాబాదు సివరేజ్ మొత్తం వచ్చి, మా మూసీ నదిలో పడితే మా ప్రాంతమంతా కూడా కాలుష్యమైంది. ఫ్యాక్టరీల కాలుష్యం, సీవరేజ్ కాలుష్యంతో ఆ ప్రాంతమంతా కూడా కాలుష్యమయమై, ఆ మూసీ నది పరివాహక ప్రాంతము, పర్యావరణం అంతా కూడా నాశనవుయ్యే పరిస్థితి దాపురించింది అధ్యక్షా. ఇది చాలా దారుణం. దీని కోసం ఈరోజు మొదటి మెట్టుగా అంతకు ముందున్న ప్రభుత్వాలు కేవలం మూసీ ప్రక్షాళణ గురించి మాట్లాడాయి కానీ, ఒక్క రూపాయి నిధులు కూడా పెట్టలేదని ఈ సందర్భంగా చెబుతున్నాను. పదేండ్ల కాలం ధనిక రాష్ట్రం, డబ్బులుండి కూడా వారు మూసీ ప్రక్షాళణ గురించి చెప్పారు, కానీ, చేయలేదు. ఈరోజు ఈ ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు, క్యాబినెట్ సహచరులు ఈరోజు రూ.58 వేల కోట్లు నుంచి రూ.60 వేల కోట్ల వరకు Musi River Development take up చేస్తామని చెప్పి, మూసీ ప్రక్షాళణ చేస్తామని చెప్పి మొదటి విడతగా రూ.1,500 కోట్లు ఇచ్చారంటే, ఇది చాలా సంతోషం అధ్యక్షా. ఈరోజు మా ప్రాంతంలో నాడున్నటువంటి స్వచ్ఛమైన నీరు ప్రవహించాలి, నాడు ఉన్నటువంటి స్వచ్ఛమైన గాలి, నీరు ఉండాల్సిన అవసరముందని చెప్పి చెబుతున్నాను అధ్యక్షా.

ఫ్యాక్టరీల నుండి విడుదలయ్యే కాలుష్యంతోటి వేలాది మంది చనిపోతున్నారని కూడా సభ్యులు చెబుతున్నారు. పోచంపల్లి దగ్గర మూసీ కాలుష్యమేదైతే ఉందో పోచంపల్లి ఫ్యాక్టరీస్ నుంచి వచ్చే వాటర్ ట్యాంకర్ల ద్వారా కాలుష్యభరితమైన ఎఫ్లుయంట్స్‌ను తీసుకువచ్చి మూసీలో కలుపుతారు. పదివేల లీటర్ల ట్యాంకర్లో ట్రీట్‌మెంట్ చేయాలంటే లక్ష, రెండు లక్షల రూపాయలు ఖర్చవుతుంది. ఆ ఖర్చు ఎందుకు పెట్టాలని చెప్పి ఆ వాటర్ ట్యాంకర్లన్నీ తీసుకువచ్చి మూసీ నదిలో కలిపితే హైదరాబాదు నుంచి వచ్చే కాలుష్యానికి తోడు ఈ కాలుష్యం కలిసి మొత్తం ఆ నీళ్ళు తాగలేని పరిస్థితి ఏర్పడింది. అక్కడ గ్రౌండ్‌వాటరంతా కూడా కాలుష్యభరితమైంది అధ్యక్షా. ఇది చాలా దారుణం.

8.30 రా. నిన్నగాక మొన్న సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లో సిపిఎం వాళ్ళు కూడా మూసీనది ప్రక్షాళన మీద మాట్లాడారు. మా ముఖ్యమంత్రిగారు దానిపై నిధులు కేటాయిస్తున్నారు, మూసీ ప్రక్షాళన చేస్తున్నాము. ఏళ్ళతరబడి ఎన్నో సంఘాలు వీటి మీద మాట్లాడుతున్నారు, ధర్నాలు చేస్తున్నారు కానీ ప్రభుత్వాలు పట్టించుకోలేదు. కానీ మా ప్రభుత్వం మొదటి దఫాగా రూ.1500 కోట్ల బడ్జెట్‌ను మూసీ ప్రక్షాళన కోసం కేటాయించినందుకు చాలా సంతోషం. దీనికి మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, మూసీ ప్రక్షాళనే కాక, ఫ్యాక్టరీలపై కూడా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్మెంట్ మంత్రిగారు కూడా దీనిమీద తగిన కార్యాచరణ చేయాలి.

అధ్యక్షా ఇంకొక ముఖ్యమైన విషయం. మూసీకి నిధులు కేటాయించారు కాబట్టి, మూసీ సంబంధిత కాలువలు, మా ప్రాంత రైతులు ఈ మురికినీళ్ళు, హైద్రాబాదునుంచి కాలుష్యభరితమై వచ్చినటువంటి మురికి నీళ్ళతోనే వ్యవసాయం చేయడానికి అలవాటు పడ్డారు. ఇప్పుడు ఆ మురికి నీళ్ళు కూడా రాని పరిస్థితి ఉంది. మూసీ కాలువల ద్వారా ముఖ్యంగా బునాదిగాని కాలువ, పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాలువల ద్వారా భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడులలోని దాదాపు 12 మండలాలల్లో 60 నుంచి 70 వేల ఎకరాలకు ఉన్న కాలువల నుంచి నీళ్ళు పారడం లేదు.

నాడు కాంగ్రెస్ హయాంలోనే డాక్టర్ రాజశేఖర రెడ్డిగారి, యుపిఎ ప్రభుత్వంలో, కాంగ్రెస్ హయాంలోనే ఈ కాలువలను తీసారు. జలయజ్ఞంలో భాగంగా నాడు చేపట్టి దాదపు సగం పనులను పూర్తి చేస్తే, ఆ తరువాత దాన్ని పట్టించుకునే నాధుడు లేడు. ఈ కాలువలను కూడా అంతకు ముందు ఉన్న పాలకులు, ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆ కాలువల కొరకు మేము పాదయాత్రలు చేస్తే అప్పుడు 280 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు చేశారు, కానీ నిధులు విడుదల కాలేదు, నిధులు రాలేదు.

అరకొర నిధులతో మూడు కాలువల మీద 280 కోట్ల రూపాయలు శాంక్షను అయితే ఏదో 140 కోట్ల రూపాయలు మాత్రం రిలీజ్ అయ్యాయి. ఒక్కొక్క కాలువ కొరకు డిమాండ్ చేస్తే 2016వ సంవత్సరంలో పనులు మొదలై 2024వ సంవత్సరం వరకు సంవత్సరానికి ఒక్కొక్క కాలువకు ఐదు కోట్లు కూడా రానటువంటి పరిస్థితులు ఉండేవి.

ఆ వచ్చే అరకొర నిధులు అక్కడ వున్న ప్రొక్లెయిన్లకు, మెషినరీలకు, వర్కర్ల జీతాలకు సరిపోయేది. పనులు ఏమీ కాలేదు. వాళ్ళేదో 40 శాతం పనులు అయ్యాయని చెపుతున్నారు. ఇది చాలా ముఖ్యమైంది. ఒక ప్రాజెక్టు కడితే 60 వేల ఎకరాల పారుదలకు సంబంధించిన ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలంటే కనీసం 30 నుంచి 40 కోట్ల రూపాయల నిధులు అవసరం అవుతాయి. మాకు సంబంధించి ఈ మూసీ కాలువల ద్వారా, గ్రావిటీ ద్వారా, ఫ్లో అయ్యే నీళ్ళ ద్వారా ఉన్న కాలువలను వెడల్పు చేసి కట్టాలి. కాలువలు సన్నగా ఉన్నాయి గుర్రపుడెక్కను దాటి నీళ్ళు పారట్లేదు. కాలువలను వెడల్పు చేయాల్సిన అవసరం ఉంది. వీటికి సరైన నిధులు కేటాయించవలసిన అవసరముంది. దీనికి సంబంధించి గౌరవ మంత్రిగారు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు ఈ మూడు కాలువలకు సంబంధించి 400 కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. ఎస్టిమేషన్లు వేశామని బడ్జెట్ పద్దుల్లో పెట్టారు. చాలా సంతోషం.

అధ్యక్షా, మా ప్రాంతం కాలుష్యమైన ప్రాంతం. వాటర్ ఫిల్టర్లు పెట్టడానికి మొన్న పది గ్రామాలు తిరిగితే అక్కడ రైతులు త్రాగునీరే కాదు అన్నా మాకు సాగునీరు కూడా లేదు, మా పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నది, మాకీ ప్రాజెక్టులు కావాలని అంటే తప్పకుండా అసెంబ్లీలో మాట్లాడతాము, తప్పకుండా వస్తదని చెప్పాను. మాకు కాలువలు కావాలి, మా ప్రాంత ప్రజల ఆశలు మళ్ళీ చిగురించాలని కోరుతున్నాను.

ఇంకొక విషయం అధ్యక్షా. కాళేశ్వరంలో నాడు భాగమైనటువంటి బస్వాపూర్ రిజర్వాయర్.. ప్రాజెక్టులను కట్టి క్రింద ఉన్న వేలాది ఎకరాలకు, లక్ష ఎకరాలు అనుకోండి. క్రిందకు పారుదల కావాలంటే ముందు ముంపుకు గురైన గ్రామాలకు, అక్కడ ఉన్న 1000, 2000ల కుటుంబాలకు తిమ్మాపురం కావచ్చు, బస్వాపురం కావచ్చు ప్రక్క నున్న తండాలకు కావచ్చు., ఉనికి కోల్పోయిన వారికి ముందుగా నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరముంది. వారికి సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద 50 కోట్ల రూపాయలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. వారి భూమికి 100 కోట్లు ఇవ్వాల్సిన అవసరం ఉంది. వారికి సంబంధించిన స్ట్రక్చర్లకు 50 కోట్ల రూపాయలు ఇవ్వాల్సిన అవసరం ఉంది.

భట్టి విక్రమార్క గారు పీపుల్స్ మార్చ్ సందర్భంగా వారు అదే బస్వాపూర్ ప్రాజెక్టు మీద నుంచి పాదయాత్ర చేస్తూ మా భువనగిరికి వచ్చినపుడు వారివెంట 50,60

కిలోమీటర్లు మేము పాదయాత్ర చేశాము అధ్యక్షా. బస్వాపురం రిజర్వాయర్‌కూడా అతి ముఖ్యమైనదని ఈ సందర్భంగా చెపుతున్నాను. మా ప్రాంతంలోని ప్రజలు మూసీ నది కాలుష్యంతో నీళ్ళు లేని పరిస్థితుల్లో ఏళ్ళ తరబడి బాధపడ్డారు. అంతకు ముందున్న పాలకులు పట్టించుకోలేదు. ఇప్పుడు ప్రజాస్వామ్య పాలన వచ్చింది. కాబట్టి నిధులు కేటాయించి మా ప్రాంత ప్రజల ఆశలు నెరవేరుస్తారని కోరుతున్నాను. థాంక్యు.

శ్రీ జి.మధుసూధన్ రెడ్డి (దేవరకద్ర):- దన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు చాలా శుభదినం. ఎందుకంటే ఇచ్చినమాట నిలబెట్టుకోవడం కోసం, ఈరోజు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం లక్షా యాభైవేల లోపు రుణాలు వున్న అందరి రుణాలు మాఫీ చేయడం వల్ల ఈరోజు రైతులందరూ చాలా సంతోషంగా ఉన్నారు. దానికి గౌరవ ముఖ్యమంత్రిగారికి, గౌరవ ఆర్థిక శాఖ మంత్రిగారికి, గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారికి యావత్ తెలంగాణ రైతాంగం తరపున, దేవరకద్ర నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రానికి రహదారులు వెన్నుముఖ లాంటివి. కానీ గత ప్రభుత్వంలో ఈ రహ దారులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఉదయం నుంచీ వాళ్ళ సభ్యులు మాట్లాడింది కూడా వింటున్నాము. చాలా గ్రామాలలో రోడ్లు లేవని, రోడ్లు వేయాలని వారు కోరుతున్నారు.

ముఖ్యంగా గత ప్రభుత్వంలో చేసిన అప్పులకు అతీగతీ లేదు. చాలా పెద్దఎత్తున కార్పోరేషన్లు ఏర్పాటు చేసి, ఇరిగేషన్‌కు కార్పోరేషన్లు ఏర్పాటు చేసి అప్పులు చేశారు. అదేవిధంగా విద్యుత్‌కు కార్పోరేషన్లు ఏర్పాటు చేసి అప్పులు చేశారు. టిఎస్‌ఆర్‌బిసిని ఏర్పాటు చేసి ఆ కార్పోరేషన్ పేరుమీద కూడా అప్పులు చేశారు. అప్పులు తీసుకొచ్చి కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన పైసలని కూడా వీరు దారి మళ్ళించారు. అంటే రోడ్లు మంజూరు అయినా టెండర్లు పూర్తి కాలేదు. టెండర్లు అయిన దగ్గర చాలా మంది కాంట్రాక్టర్లు టెండర్ల ప్రక్రియలో పాల్గొనలేదు.

ఇప్పుడు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మేము రెవ్యూ చేస్తున్నపుడు అధికారులు చెపుతున్నారు. చాలాసార్లు మేము టెండర్లకు పిలిచాము కానీ ఎవరూ కూడా ఆ టెండర్ల ప్రక్రియలో పాల్గొనడం లేదని అధికారులు చెప్పారు. ఎందుకంటే బిల్లులు ఇవ్వడం లేదు కాబట్టి చాలాచోట్ల కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొనడం లేదని చెపుతున్నారు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 10 నుంచి 15 లక్షల రూపాయలకు సంబంధించిన బిల్లులన్నిటినీ చెల్లించడం వల్ల ఇప్పుడిప్పుడే కాంట్రాక్టర్లు ముందుకు వచ్చి కొన్ని టెండర్ల ప్రక్రియల్లో పాల్గొంటున్నారు.

ముఖ్యంగా మా మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి, మహబూబ్‌నగర్-హైద్రాబాదుకు అతి సమీపంలో ఉన్న జిల్లా అధ్యక్షా. రెండు నేషనల్ హైవేలు మహబూబ్‌నగర్ గుండా పోతున్నాయి. ఈ రెండు నేషనల్ హైవేలు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ పోతున్నాయి. ఈ రెండు నేషనల్ హైవేలకు సంబంధించిన లింకురోడ్లు కొన్ని అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఆ రోడ్లకు సంబంధించిన ప్రతిపాదనలను గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. ఈ మధ్య కాలంలోనే మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనకు ఆర్ అండ్ బి మినిస్టరు గారు వచ్చినపుడు ఆయన దృష్టికి మా సమస్యను తీసుకువచ్చాము. రోడ్లకు సంబంధించిన పనులు మొదలయ్యాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆర్ అండ్ బికి దాదాపు రూ.5,700 కోట్లు కేటాయించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

8.40 రా. అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో ఆర్ అండ్ బి శాఖకు రూ.5760 కోట్లు కేటాయించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మా దగ్గర రెండు నేషనల్ హైవేస్ మధ్యలో ఒక డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే, అంటే ఒక ఎకనామిక్ కారిడార్ ఏర్పాటయితే దాదాపు మూడు రాష్ట్రాలకు సంబంధించి అభివృద్ధి కావడానికి అవకాశం

ఉంటుంది అధ్యక్షా. గత ప్రభుత్వంలో కూడా చాలాసార్లు నా నియోజకవర్గంలో ఎయిర్ పోర్టు పెడతామని చాలాసార్లు సర్వేలు చేశారు, పోయారు గాని అక్కడెక్కడా ఊసే లేదు. కాని ఈసారి నేను గౌరవ ముఖ్యమంత్రిగారిని, సంబంధిత శాఖా మంత్రిగారిని కోరేది ఏమిటంటే మా దగ్గర 400 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. గత ప్రభుత్వంలో కూడా ప్రయత్నాలు చేశారు. ముఖ్యంగా నా నియోజకవర్గం గుదిబండ గ్రామం, అదే విధంగా చౌడేపల్లి గ్రామంలో డ్రై పోర్టు ఏర్పాటుకి సంబంధించి ల్యాండ్ సర్వే కూడా జరిగింది. కాని దానికి శాంక్షన్ ఏమీ రాలేదు. కనీసం ఇప్పుడైనా, ఈ ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రిగారికి మరియు సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నా. అక్కడ ఒక డ్రై పోర్టు ఏర్పాటు చేస్తే, ఖచ్చితంగా ఆ ప్రాంతం అంతా కూడా ఎకనామిక్ కారిడార్‌గా డెవలప్ కావడానికి అవకాశం ఉంటుంది.

ఇకపోతే బిల్డింగ్స్ విషయానికి వస్తే మనం మొదటగా మాట్లాడుకోవలసింది సెక్రటేరియట్ అధ్యక్షా. దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేసి, ఈ రోజు సెక్రటేరియట్‌ను కట్టారు. మంచిగా ఉన్న బిల్డింగ్‌ను పడగొట్టి, సెక్రటేరియట్‌ను కట్టడం వలన, ఆ డబ్బులన్నీ వృథా అయినాయి అధ్యక్షా. దాదాపు వెయ్యి కోట్లు. అందులో రూ.300 కోట్లు, ఐ.టి.కి సంబంధించి స్విచ్చెస్ మరియు భద్రతా పరికరాల కొరకు, without calling any global tenders అధ్యక్షా. నామినేషన్ పద్ధతిలో ఇచ్చారంటే ఒకసారి ఆలోచన చెయ్యండి. మొదటగా దాన్ని రూ.180 కోట్లుగా అంచనా వేసి, దాదాపు రూ.360 కోట్ల ప్రజాధనాన్ని అంటే గ్లోబల్ టెండర్లు పిలవకుండా చేశారు. నిన్న ఒకసభ్యుడు మాట్లాడుతూ ఏదో ash, బూడిద గురించి టెండర్లు పిలవలేదని చెప్పి మాట్లాడినాడు. మరి ఇంత పెద్ద విషయము రూ.351 కోట్లు అధ్యక్షా. గ్లోబల్ టెండర్లను పిలిచి, మంచి మంచి కంపెనీలు ఉన్నాయి, విప్రోగాని, టిసిఎస్ గాని, టెక్ మహేంద్రగాని ఇవన్నీ పార్టిసిపేట్ చెయ్యకుండా, వాళ్లు నామినేషన్ పద్ధతిలో ఇవ్వడం వలన దానిలో కూడా పెద్ద ఎత్తున అవినీతి జరిగింది అధ్యక్షా. ఈరోజు ఆ వెయ్యి కోట్ల రూపాయలను సెక్రటేరియట్ కొరకు ఖర్చు చేయడం వలన ప్రజా ధనం పెద్ద ఎత్తున దుర్వినియోగం అయింది. ఎందుకంటే ఆ వెయ్యి కోట్ల రూపాయలను మన 119 నియోజకవర్గాలకు పది కోట్ల రూపాయల చొప్పున ఇచ్చినా కూడా బాగుండేది. ఈ రోజు చాలామంది సభ్యులు మాట్లాడతా ఉన్నారు. చాలా నియోజక వర్గాల్లో ఆసుపత్రులు లేవని, స్కూల్ బిల్డింగ్స్ లేవని. అవన్నీ కూడా పూర్తికావడానికి అవకాశం ఉండేది అధ్యక్షా.

గత ప్రభుత్వంలో ఇంత పెద్ద ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం చేశారు అధ్యక్షా. ఆసుపత్రులు,పాఠశాలల్లో ఎక్కడా కూడా మౌలిక వసతులు కల్పించలేకపోయారంటే, ఒకసారి ఆలోచన చేయండి అధ్యక్షా. ఈరోజు మేం చాలా గ్రామాల్లో పర్యటిస్తున్నాము. పాఠశాల భవనాలు శిథిలమైపోయి ఉన్నాయి. కూలిపోయే స్థితిలో ఉన్నాయి. ఎక్కడా కూడా మరుగుదొడ్లు లేవు. సో, ఇవన్నీ కూడా గత ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. అక్కడ కూర్చున్న వాళ్లు కొందరు నవ్వుతున్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. పేదలకు ఇంటి స్థలాలు ఇస్తామన్నారు కదా. ఆలోచన చేయాలి, ప్రభుత్వానికి సలహా ఇచ్చేముందు. అరె, మనం పది సంవత్సరాలు అధికారంలో ఉండి, మనం చేయలేదు కదా, అని ఆలోచన చెయ్యకుండా, మీరు మాట్లాడుతున్నారు, సలహాలిస్తున్నారు.ఉచిత సలహాలు. మరి గత పది సంవత్సరాలుగా మీరెందుకు చేయలేదని ఈ సందర్భంగా వారిని నేను అడుగుతున్నా అధ్యక్షా.

అదే విధంగా ఆర్ అండ్ బి బిల్డింగ్స్ అధ్యక్షా. మాజీ ముఖ్యమంత్రిగారు ఫామ్ హౌజ్‌కే పరిమితం కావడం వల్ల క్షేత్ర స్థాయి పర్యటనలు ఎక్కడా జరగలేదు. దాని వలన మంత్రులు కూడా క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేపట్టలేదు. గతంలో మంత్రులుగాని, ముఖ్యమంత్రులు గాని, క్షేత్ర స్థాయిలో పర్యటనలకు వెళ్లినప్పుడు అక్కడ ఆర్ అండ్ బి భవనాల్లో మీటింగులు పెట్టేవారు. అయితే గత పదేళ్లలో ఎవరూ కూడా ఈ క్షేత్రస్థాయి పర్యటనలు చేయకపోవడం వల్ల, ఈ ఆర్ అండ్ బి భవనాలు మొత్తం మూతబడి ఉన్నాయి. మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతా ఉన్నా. ఆ ఆర్ అండ్ బి బిల్డింగ్స్ మొత్తం కూడా అందుబాటులోకి తీసుకురావాలి. ఎందుకంటే

అవి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మీటింగులు, అధికారిక కార్యక్రమాలు జరుపుకోవడానికి మనకు అవకాశం ఉంటుంది కనుక, ఈ ఆర్ అండ్ బి భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నాను. అలాగే మా దగ్గర కురుమూర్తి స్వామి టెంపుల్ ఉంది అధ్యక్షా. అది పేదల తిరుపతిగా పేరు గాంచింది. ప్రతి సంవత్సరం అక్కడ జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు లక్షలాదిగా భక్తులు అక్కడికి తరలివస్తారు. కాని ఆ టెంపుల్‌కి వెళ్లాలంటే దాదాపు 350 మెట్ల పై చిలుకు ఎక్కి, దర్శనానికి పోవలసి ఉంటుంది. దాని వలన దివ్యాంగులు, వయో వృద్ధులు, ఆరోగ్యం సరిగా లేని వాళ్లుగాని చాలామంది ఆ టెంపుల్ దర్శనానికి నోచుకోలేక పోతున్నారు. నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే ఎలివేటెడ్ కారిడార్‌తో కూడిన ఒక రోడ్ వేయడానికి ఈ విషయంలో నేను ఇప్పటికే మంత్రిగారికి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. వారు కూడా అందుకు సానుకూలంగా స్పందించారు. మరొకసారి నేను గుర్తుచేసేది ఏమిటంటే ఆ రోడ్ వేయడం వలన చాలామంది ప్రజలు, భక్తులకు ఉపయోగకరంగా ఉంటుంది.

అదే విధంగా చివరగా ఒక విషయం చెప్పి ముగిస్తాను అధ్యక్షా. మా నియోజకవర్గంలో ఇరిగేషన్‌కి సంబంధించి మా దగ్గర కొన్ని చెక్ డ్యాంలు నిర్మించారు. గతంలో ఎల్.ఏ. మంత్రిగారు ఇదే సభలో ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు చెప్పారు- రాష్ట్రంలో నిర్మించిన చెక్ డ్యాంలు శాస్త్రీయంగా లేవు అని శ్రీధర్‌బాబు గారు మాట్లాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. వాళ్ల అవసరాల కోసం, ముఖ్యంగా నా నియోజకవర్గంలో కొన్ని లీకేజెస్ అయినాయి, కొన్ని కూలిపోతా ఉన్నయి. మా దగ్గర రోడ్ కం చెక్ డ్యాం నిర్మించారు అధ్యక్షా. అది ఏ మాత్రం శాస్త్రీయంగా లేదు. నీరు నిలిచిపోవడం వల్ల మొత్తం పొల్యూషన్ ఏర్పడి, చాలా ఇబ్బందికరంగా ఉంది అధ్యక్షా. ఆ విషయాన్ని కూడా మీ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే అక్కడ వాటర్ stagnate అయి, రైతులకు ఏ మాత్రం ఉపయోగకరంగా లేదు. దాని వలన ప్రజలు రోగాల బారిన పడి, ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను కూడా పరిష్కరించాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అధ్యక్షా.

SRI MIR ZULFEQAR ALI (CHARMINAR):- Hon'ble Speaker Sir, first of all I am thankful to my Floor Leader, Akbaruddin Owaisi saheb who has given me this opportunity to speak on this Demand viz. Irrigation and Command Area Development, Roads and Buildings, Revenue, Registration and Relief, Animal Husbandry and Fisheries, Information and Public Relations.

Sir, as far as Irrigation and Command Area Development is concerned, as many as 73 projects have been taken up in the State till date including 34 major and 39 medium projects. All these big numbers 42 projects, 10 mega and 32 medium projects have been completed and 31 projects, 34 large and 7 medium projects are currently under construction Sir. The Budgetary allocation for the Irrigation Demand is Rs. 22,160 crores in the current year's Budget and the Government has committed to complete 6 irrigation projects which are in final stages of construction in the current year Sir and 12 other projects in the next year Sir. Both Congress and BRS Members are engaged in war of words on these issues and I don't want to add controversies now Sir. One thing I want to tell you Sir.

جب آبپاشی کی بات کی جارہی ہے، تو میں کہوں گا کہ حیدرآباد میں عثمان ساگر اور حمایت ساگر ہیں۔ یہاں پر پہلے جو پانی آتا تھا، وہ catchment area سے آتا تھا۔ وہ catchment area آہستہ آہستہ ختم ہوتا جارہا ہے بلکہ تقریباً ختم ہوچکا ہے۔ پہلے تو وہاں پر وقارآباد میں ایک ڈیم بنا کر پانی کو روک دیا گیا، پھر بعد میں water lifting projects بنائے گئے۔ اسی طرح وہاں پر کئی عمارتیں بنائی جارہی ہیں اور رنگ روڈس بھی وہیں سے جارہے ہیں۔ ان چیزوں کی وجہ سے بارش کا جو پانی ان تالابوں میں آتا تھا، وہ پانی اب نہیں آرہا ہے۔ ہم کو اس پر توجہ دینے کی ضرورت ہے۔ یہ تالاب نظام نے بنائے تھے۔ اس وقت حیدرآباد کی آبادی صرف چار لاکھ تھی اور اس آبادی کو دیکھتے ہوئے وہ بنائے گئے تھے، لیکن آج بھی الحمدللہ حیدرآباد کی عوام کو وہاں سے پانی سربراہ کیا جاتا ہے۔ یہ بات مشہور ہے کہ کہیں سے کوئی حیدرآباد کو آتا ہے اور یہاں کا پانی پیتا ہے تو لوگ کہتے ہیں کہ میاں، تم کو گنڈی پیٹ کا پانی لگ گیا۔ آپ گوداوری سے حیدرآباد کو جو پانی لانا چاہ رہے تھے، وہ کام بھی ابھی تک نہیں ہوا۔ وہ بھی آپ کو لانا چاہئے۔ آپ ان چیزوں پر توجہ دیجئے اور وہاں پر catchment areas میں جو illegal constructions ہو رہے ہیں، ان کو روکئے۔

8.50 రా. **Roads and Buildings:** The Regional Ring road envisaged two National Highways, one on the Northern side and other on the Southern side, a total length of 348 kms. An outlay of Rs.26,502 crores are already allocated Sir. The North road runs from Sangareddy, Tupran, Gajwel to Chotuppal and the Southern road runs from Chotuppal, Shadnagar and Sangareddy and it will be a 4 lane highway initially Sir. The State has to bear 50% of the Land Acquisition cost and Rs. 1,525 crores have been allocated for the purpose in the current year's Budget Sir. I would like the Government to announce the time frame for taking up these crucial projects with central assistance Sir.

صاحب! اس میں میں ایک اور بات کہنا چاہ رہا ہوں کہ National Highways جو ہمارے شہر میں آ چکے ہیں، ان پر نہ ہی کوئی توجہ دی جاتی اور نہ ہی ان کے repairs کئے جاتے۔ وہ کام جی ایچ ایم سی نہیں کر سکتا۔ اس کے لئے بھی ہم کو کچھ کرنا چاہئے۔ وہاں پر کئی potholes ہیں اور سڑکوں کی مرمت کی ضرورت ہے۔ جیسا کہ National Highway No.9 ہے جو مدینہ، پتھر گٹی، کالج، ہائی کورٹ، پرانا پل اور بہادر پورہ سے گزرتا ہے اور ایک روڈ جمخانہ سے شہر میں آتی ہے۔ ان سڑکوں کا کام جی ایچ ایم سی take up نہیں کر سکتا۔ آپ اس کو جی ایچ ایم سی کے حوالہ کر دیں تا کہ ان سڑکوں کی مرمت برابر ہو سکے کیونکہ یہاں پبلک کو تکلیف ہو رہی ہے۔

Construction of Camp office cum residence complexes has been taken up in 104 Assembly constituencies across the State and almost all these works are completed Sir. However, the works of these camp office cum residence complexes are not taken up in the 15 Assembly constituencies in Hyderabad District. I would like to say that these camp offices for the city MLAs are also necessary Sir.

صاحب! یہاں پر یہ سوتیلا سلوک کیوں کیا جا رہا ہے؟ آپ کے پاس 119 ایم ایل ایز ہیں۔ آپ 104 کیمپ آفیس بنا رہے ہیں جبکہ یہاں حیدرآباد میں نہیں بنا رہے ہیں۔ شہر میں بھی ان کی ضرورت ہے۔ اگر آپ کے پاس جگہ نہیں ہے تو ہم ان کے لئے جگہ دیں گے۔ آپ ہمارے شہر کے 15 حلقوں میں بھی کیمپ آفیس بنائیے۔

Sir, Revenue, Registration and Relief: The State Budget has allocated Rs. 1,161.80 crore for the Demand comprising 4 major Departments Sir viz. The Chief Commissioner of Land Acquisition, Registration & Stamps Department, Commissioner of Survey, Settlement and Land Records and Revenues and Disaster Management Department Sir. The Registration & Stamps Department has collected revenue of Rs. 14,291 crore in 2022-23 and Rs. 14,588 crores in the year 2023-24 and the target for the current Financial Year is Rs. 18,299 crores.

صاحب! جب آپ یہ کام کرنا چاہ رہے ہیں تو میں آپ کے سامنے ایک بات رکھنا چاہتا ہوں۔ Regularization کے لئے جی اوز جاری کئے گئے تھے جیسے جی او نمبر 58 and 59، لیکن ان پر روک لگا دی گئی۔ آپ ان کے تحت regularize کیجئے تا کہ حکومت کی آمدنی میں اضافہ ہو سکے۔ ہمارے اکبرالدین اویسی صاحب نے اسمبلی کے گزشتہ سیشن میں بھی اس مسئلہ کو اٹھایا تھا۔ آپ جی او نمبر 58 and 59 کے تحت regularize کیجئے۔ اسی طرح جی او نمبر 118 ہے۔ فرسٹ لانسر کے جو military quarters ہیں، وہ نظام کی جانب سے دئے گئے تھے، آپ ان کوارٹرس کو regularize نہیں کر رہے ہیں۔ ان لوگوں سے regularize کرنے کا وعدہ کیا گیا تھا اور اس کے لئے جی او نمبر 118 بھی جاری کیا گیا تھا، لیکن اس کے باوجود پتہ نہیں یہ کام کیوں نہیں کیا جا رہا ہے۔ اسی طرح جی او نمبر 117 اور 816 freehold lands کے بارے میں جاری کئے گئے تھے۔ مارڈپلی وغیرہ میں بھی کئی لوگ ہیں جن کے گھروں کو ابھی تک regularize نہیں کیا گیا ہے۔ وہ لوگ متعلقہ آفیسوں کے چکر کاٹ رہے ہیں۔ وہ CCLA Office کو جاتے رہتے ہیں، کبھی کلکٹر آفیس کو جاتے ہیں تو کہا جاتا ہے کہ متعلقہ فائل سی ایم صاحب کے پاس ہے یا منسٹر صاحب کے پاس ہے یا کلکٹر صاحب کے پاس ہے یا CCLA کے پاس ہے۔ وہ لوگ کئی دنوں سے پھر رہے ہیں۔ جن غریب لوگوں کو گھر دئے جا چکے ہیں آپ ان کے گھروں کو regularize کیجئے۔ ہمارے سالار ملت نے اس وقت کی حکومت سے نمائندگی کرتے ہوئے جی او جاری کروایا تھا۔ اس پر ہمارے صدر محترم نقیب ملت جناب اسدالدین اویسی صاحب نے بھی مختلف چیف منسٹرس کے پاس نمائندگی کی۔ ایسے ہی جناب اکبرالدین اویسی صاحب نے بھی کئی مرتبہ اس سلسلہ میں اسمبلی میں آواز اٹھائی اور نمائندگی کی۔ ہمیشہ یہی جواب ملا کہ ٹھیک ہے، ہم وہ کام کر دیں گے، لیکن وہ کام آج تک نہیں ہوا۔ آپ کم سے کم اب تو وہ کام کیجئے۔

میں ایک اور بات کہنا چاہتا ہوں کہ ہمارے جو رجسٹریشن آفیس ہیں، میں سمجھتا ہوں کہ یہاں اس ایوان میں جتنے بھی ممبرس بیٹھے ہوئے ہیں، وہ کبھی نہ کبھی تو کسی رجسٹریشن آفیس کو گئے ہوں گے۔ آج وہاں پر کیا حالت ہے آپ جا کر دیکھ سکتے ہیں۔ آپ اعظم پورہ کا آفیس دیکھئے، وہاں کسی قسم کی کوئی سہولت نہیں ہے۔ حکومت کو وہاں سے لاکھوں کروڑوں روپئے کی آمدنی حاصل ہو رہی ہے۔ ایسے ہی بہادر پورہ کا آفیس ہے، کالی قبر کے پاس چار مینار کا آفیس ہے حتی کہ بنجارہ ہلز کا ایرہ گڈہ میں جو آفیس ہے، یہ سارے کرایہ کی عمارتیں ہیں۔ حکومت کو وہاں سے کروڑوں روپئے کی آمدنی آ رہی ہے، لیکن لوگوں کو بیٹھنے کیلئے مناسب جگہ نہیں ہے۔ یہاں تک کہ وہاں پر ٹائلٹس بھی نہیں ہیں۔ وہاں نہ پانی کا انتظام ہے اور نہ ٹائلٹس ہیں۔ وہاں پر کسی چیز کی سہولت نہیں ہے۔ اس سے پہلے جناب اکبرالدین اویسی صاحب سے اسی ایوان میں وعدہ کیا گیا تھا کہ بنڈلہ گوڑہ میں رجسٹریشن آفیس قائم کیا جائے گا۔ وہاں پر کافی زمین ہے۔ فی الوقت وہاں پر پولیس کا پرانا آوٹ پوسٹ ہے۔ وہ عمارت پوری خالی پڑی ہوئی ہے۔ آپ اس میں فوری رجسٹریشن آفیس کو منتقل کیجئے۔ اعظم پورہ، بہادر پورہ، چار مینار وغیرہ کے آفیسس کو یہاں پر منتقل کیجئے کیونکہ وہاں پر آبادی بہت بڑھ گئی ہے۔ آپ اس آفیس کو bifurcate کیجئے اور وہاں پر آفیس کو منتقل کیجئے۔ اگر آپ کو جگہ چاہئے تو ہم جگہ دینے کے لئے تیار ہیں۔ جہاں پر رجسٹریشن آفیس ہیں، وہاں پر لوگوں کو بہت تکلیف ہے۔ آپ لوگ ان عمارتوں کے لئے لاکھوں روپئے کرایہ ادا کر رہے ہیں۔ ہمارے پاس زمین اور پیسہ ہے اور ہمیں اتنا پیسہ وصول ہو رہا ہے، ہم وہ آفیسس کیوں نہیں بناتے؟ آپ اپنے اچھے آفیسس بنائیے۔ آپ بیرون ممالک جا کر دیکھئے کہ وہاں پر کس طریقہ کے آفیسس ہیں۔ ان آفیسس سے آپ کو لاکھوں کروڑوں روپئے کی آمدنی آ رہی ہے، لیکن آپ عوام کے لئے کچھ بھی سہولت فراہم نہیں کر رہے ہیں۔ آپ وہاں پر ان آفیسس کو بنائیے، یہ میری آپ سے گزارش ہے۔

جی او نمبر 58 and 59 کے بارے میں تو میں آپ سے کہہ چکا ہوں۔ میں نے جتنے جی اوز کے بارے میں کہا ہے، یعنی جی او نمبر 117, 118, 59 and 58 اور 816، ان پر عمل کرنے سے تمام بے چارے غریبوں کو راحت ملے گی کیونکہ ان کے گھر بوسیدہ ہو گئے ہیں اور وہ گھر بنا نہیں سکتے کیونکہ ابھی تک ان کا regularization نہیں ہوا۔ تو آپ فوری اس مسئلہ پر توجہ دیجئے۔

Sir, about Animal Husbandry and Fisheries, the previous Government had introduced the Sheep Rearing and Development scheme to improve the economic condition of Yadavs and Karuma communities and to provide them substantial livelihood.

یہ سوچ کر سابقہ بی آر ایس حکومت کی جانب سے غریبوں کے لئے ایک اچھا کام کیا گیا تھا۔ میں سمجھتا ہوں کہ یہاں پر تلنگانہ میں پہلی مرتبہ ایسا کام کیا گیا تھا۔

A total of Rs. 89.27 lakhs sheep have been distributed to 4.25 lakh beneficiaries between 2017 and 2024 through the Telangana Sheep and Goat Development Co-operative Federation and the Government has incurred an expenditure of Rs. 3,955 crore as 75% subsidy Sir.

9.00 రా. The Government has also enhanced the unit cost from Rs.1.25 lakh to Rs.1.75 lakh per unit due to the increase in sheep price and transportation charges.

حکومت نے اتنی اچھی اسکیم لائی تھی، لیکن اس کے باوجود۔۔۔

CAG report has uncovered a scam on the Sheep and Goat scheme in its report in February, 2024. The Congress Government has ordered an ACB enquiry on it. The CAG has put the scam amount at Rs.250 Crores in 7 Districts and the ACB has estimated Rs.700 Crores.

اب اس میں یہ ہوا کہ۔۔۔

the former M.D. and other Officials of the Goat Corporation have been arrested. I came across the reports and there is similar scam in the distribution of fishes to Telangana Fisheries Co-operative Societies Federation and the Fisheries Department. I would like the Government to provide the details of both the scams and follow-up action be taken to bring the culprits by booking cases against them.

صاحب! یہ کام کرنا ضروری ہے۔ گزشتہ حکومت نے ایک اچھی اسکیم لائی تھی، لیکن اس میں بھی ایسی دھاندلی ہوئی۔ تو اس کی رپورٹ کو ایوان کے سامنے لایا جانا چاہئے۔ میں ایک اور بات کہنا چاہتا ہوں کہ Fisheries Department کی جانب سے fish products کے outlets ہر جگہ قائم کئے جا رہے ہیں جیسے بنجارہ ہلز میں بھی ایک outlet قائم کیا گیا ہے۔ مچھلی کمان اور گلزار حوض میرے حلقہ چار مینار میں ہیں۔ گلزار حوض میں ایک زمانہ میں مچھلیاں پالی جاتی تھیں اور وہاں پر ایک کمان بھی بنائی گئی تھی۔ تعجب کی بات یہ ہے کہ مچھلی کمان کے پاس مچھلی کا کوئی outlet نہیں ہے، جبکہ مچھلی کھانے والے زیادہ لوگ پرانے شہر میں ہیں۔ تو میں آپ سے یہی کہوں گا کہ آپ پرانے شہر میں بھی مچھلی کے outlets قائم کیجئے۔ وہاں پر جگہ ہے۔ آپ ہر جگہ یہ کام کیجئے تا کہ لوگوں کو سہولت ہو سکے۔

Lastly, with regard to Information and Public Relations, the allocation for Information and Public Relations Department is Rs.424.78 Crores including Rs.100 Crore for outdoor media, Rs.125 Crore for Print media, Rs.125 Crore for Electronic Media, Rs.25 Crore for production of Film Industry and Rs.11.28 Crore for the Journalists and their welfare fund. I would only suggest the need for the streamlining the functioning of the Information and the Public Relations Department. A closer monitoring of content in Print, Electronic and the Social media is necessary so that the image of the Government is not swayed by the vested interests. With these few words, I thank the Hon'ble Speaker Sir for giving me this opportunity.

శ్రీ పాయల్ శంకర్ (ఆదిలాబాద్):- అధ్యక్షా, ధన్యవాదాలు. ఎక్కువ విషయాల జోలికి నేను వెళ్లదలచుకోలేదు. ఆదిలాబాద్ జిల్లాలో క్రీడా పాఠశాల ప్రారంభించారు. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో 3 క్రీడా పాఠశాలలను ప్రారంభించిడం జరిగింది. కానీ, ఎటువంటి సిబ్బందిని నియమించలేదు. మిగతా హైస్కూల్స్ నుండి డెప్యూటేషన్‌పై తీసుకుంటున్నారు. అక్కడున్నటువంటి పరిస్థితి చూస్తే, ఎందుకు ఈ పాఠశాలలు ప్రారంభించారని కొంత బాధ కలుగుతోంది. దయచేసి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ క్రీడా పాఠశాలలకు రెగ్యులర్ స్టాఫ్‌ను నియమించాల్సిందిగా దయచేసి తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

గత దళిత బంధు గురించి నేను చర్చ చేయదలచుకోలేదు. దళిత బంధు ఎట్లా వచ్చింది, ఏం వచ్చింది, దాని వల్ల ఎవరికి ఏం బెనిఫిట్ అయ్యింది, ఏ పార్టీకి నష్టం అయ్యింది, ఏ పార్టీకి నష్టం లాభం జరిగింది అన్న విషయాల జోలికి వెళ్ళకుండా ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల మీద ప్రభుత్వం కొంత దృష్టి పెట్టాలని కోరుతున్నాను. సబ్‌ప్లాన్ నిధులు ఎక్కడా కూడా మళ్ళించడానికి వీలు లేదని, మళ్ళించే అధికారులకు పది సంవత్సరాలు జైలు శిక్ష ఖరారు చేసే విధంగా పేరుకు రకరకాల పెద్ద చట్టాలు తయారు చేశాము. కానీ, ఎస్సీలకు, ఎస్టీలకు సంబంధించిన నిధుల విషయానికి వస్తే వారికి కేటాయించిన నిధుల నుండే రుణమాఫీకి ఖర్చు

చేస్తున్నామని, రోడ్ల నిర్మాణానికి కూడా ఆ నిధుల నుండే ఖర్చుచేస్తున్నామని, కళ్యాణ లక్ష్మీ చెక్ ఇస్తే ఆ నిధుల నుండే వారికి సంబంధించి ఇస్తామని జవాబు ఇస్తున్నాము. అటువంటప్పుడు మిగతా రెగ్యులర్ స్కీమ్‌లకు ఇచ్చినట్లు ఈ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఆ విధంగా ఖర్చు చేసి చివరకు లెక్కలు చూపిస్తే, ఆ సామాజిక వర్గాలకు ప్రత్యేకంగా మనం చేస్తున్నదేమిటి? వారికి కేటాయించినవి స్పెసిఫిక్‌గా వారికే ఖర్చు పెట్టే విధంగా ఉండాలి కాని, రూ.4 వందల కోట్లు ఖర్చు పెట్టి రోడ్లు వేశాము కాబట్టి, మీ ఖాతాలో రాసుకోండి, రూ.200 కోట్లు బిల్డింగ్ నిర్మించినం కాబట్టి మీ ఖాతాలో రాసేసుకోండని అంటే, ఇది సరైన పద్ధతి కాదు. దీనిపై పర్టిక్యూలర్‌గా చర్చ జరగాలి. కేటాయించిన పద్దు అంతా కూడా ముఖ్యంగా వారికే ఖర్చు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

అదేవిధంగా ఒక ముఖ్యమైన విషయం 70, 80 సంవత్సరాల నుండి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి దళితులకు ఆ ఏజెన్సీ చట్టాల వల్ల ఎక్కడా కూడా లబ్ధి పొందలేకపోతున్నారు. కనీసం వారు అక్కడ ఇల్లు కట్టుకోవాలన్నా రూల్స్ పర్మిట్ చేయవు. మిగతా వారికి అక్కడ భూములు కొనుక్కోవాలంటే, సాధ్యం కాదు. ఉన్నటువంటి భూములకు పట్టాలివ్వాలంటేనేమో, ఎస్టీలకు తప్ప మిగతా వారికి ఇవ్వలేరు. అటువంటి సమయంలో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న దళితులపై ప్రత్యేక దృష్టి సారించాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఫారెస్ట్‌కు సంబంధించి Base-camp watchers and animal trackers.. వీరు ప్రాణాలకు తెగించి రూ.9,550/- లకు 24 గంటలు పనిచేస్తున్నారు. చిన్న తప్పు జరిగినా కూడా వారిని ఉద్యోగం నుండి తొలగిస్తారు. పాముకాటు వల్ల ఎంతోమంది ఉద్యోగులు చనిపోయారు. గతంలో దాదాపు 4 వేల మందిని కాంపా నుండి నిధులు తక్కువ వస్తున్నాయని ప్రభుత్వం తీసివేయడం జరిగింది. కాబట్టి, ప్రస్తుతం ఉన్నవారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ, ఉద్యోగం నుండి తొలగించిన వారిని మరల తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా ఫారెస్ట్‌కు సంబంధించి మా జిల్లాలోనే లక్షా ఎనభైవేల హెక్టార్ల అడవి ఉన్నది. దీనిలో ట్రైబల్‌కు పర్టిక్యులర్‌గా ఉపాధి అవకాశాలు కల్పించడానికి అవకాశం ఉన్నది. మిగతా రాష్ట్రాల్లో మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఒరిస్సాకు సంబంధించిన రాష్ట్రాల్లో కలపను విడిచిపెట్టి మిగతా చాలా ఔషధ గుణాలున్నటువంటి చెట్లు ఉంటాయి. వాటి మీద రీసర్చ్ చేసి, అక్కడ ఉపాధి అవకాశాలు కల్పించినట్లైతే, చాలామందికి మంచి జరిగే అవకాశం ఉన్నది.

అదేవిధంగా కవ్వాల్ అటవీ ప్రాంతంలో పులులు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాము కానీ, ఎక్కడా కూడా పులులు లేవు. మిగతాచోట నుండి తీసుకొచ్చి ఆ పులులను ఇక్కడ విడిచిపెట్టినట్లైతే టూరిజం వంటివి అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఈ అంశంపై ప్రభుత్వం దృష్టిసారించాలి.

9.10 రా. అదే విధంగా చెట్లు నాటడానికి కేవలం 'కంపా' నిధుల పైనే ఆధారపడ్డాము. కేవలం కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధుల మీద మనం ఆధారపడడం సరియైన పద్ధతి కాదు. రాష్ట్రం నుంచి కూడా కొంత నిధులు కేటాయించి నర్సరీలు అభివృద్ధి చేసే విధంగా ప్రయత్నం చేయాలి. ఇది చెప్పడానికి కొంత ఎక్కువ అనిపిస్తున్నా కానీ దీన్ని పరిశీలించాలని గౌరవ మంత్రి గారికి మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అడవికి ఏదైనా చిన్న దానితో అగ్గి తగిలినప్పుడు అగ్గి ఆర్పడానికి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వద్ద ఎటువంటి యాక్టివిటి జరగడం లేదు. ఆ యొక్క అగ్గి దాదాపు నాలుగు గంటల లోపు తగిలినప్పుడు వంద కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా కూడా తిరిగి మనం దాన్ని రిబిల్ట్ చేయలేము కాబట్టి దాని మీద కొన్ని డిపార్టుమెంట్లకు సంబంధించి ఎక్విప్‌మెంట్స్‌ను సప్లై చేయాలని మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి గతంలో గ్రామాల్లో ఇండ్ల స్థలాలు లేనటువంటి వారికి సోషల్ వెల్ఫేర్ నుంచి ల్యాండ్ ఎక్విజిషన్ చేసి ఇండ్ల స్థలాలు కేటాయించేవాళ్ళము. ఈ రోజు ఒక ప్లాట్ కొనుక్కోవాలంటే పల్లెటూర్‌లో కూడా దాదాపు 4లక్షలు లేనిది ప్లాట్ వచ్చే పరిస్థితి

లేదు. మనమిచ్చే పెన్షన్ల మీద పేద వాళ్ళు డబ్బులు జమ చేసుకొని ప్లాట్ కొనుక్కునే పరిస్థితి లేదు. ఆ ప్రభుత్వమైనా, ఈ ప్రభుత్వమైనా ప్రభుత్వ స్థలం దొరికిందంటే చాలు దాన్ని అమ్మేసి ఖజానా నింపుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పేదలకు పట్టాలిద్దామనే ఆలోచన గత ప్రభుత్వానికి లేదు, ఈ ప్రభుత్వానికైనా సరే పేదలు ఇండ్లు కట్టుకోవడానికి వెంటనే ల్యాండ్ ఎక్విజేషన్ చేసి వాళ్ళకు పట్టాలు ఇవ్వవలసిందిగా మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా, పంచాయితీ రాజ్‌కు సంబంధించి గ్రామాలన్నీ, రోడ్లన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. మనం వర్షాకాలం మధ్యలో ఉన్నాము. ఇంకొక రెండు నెలల తరువాత పూర్తిగా రోడ్లన్నీ చెడిపోయి ఏ గ్రామానికి వెళ్ళాలన్న కొంత ఇబ్బంది అవుతుంది. మిగతా సంక్షేమ పథకాలు ఎన్ని చేసినా మీరు రుణమాఫీ చేసినా, ఇంకేమి చేసినా రోడ్లు చెడిపోయిన తరువాత ప్రభుత్వానికి ఎంత చెడ్డ పేరు వస్తుందంటే మీరు లక్షల కోట్లు ఏ సంక్షేమ పథకానికి పెట్టినా రోడ్లు చెడిపోయిన తరువాత తిరిగి ఆ పార్టీలు ప్రభుత్వాల్లోకి రాలేదు. ఇది దేశమంతా జరిగిన ఎన్నికలను ఒక్కసారి బేరీజు వేసుకోండి. ఇప్పటికే రోడ్లన్నీ అస్తవ్యస్థంగా అయిపోయాయి. ఈ రాష్ట్రంలో టెండర్లు పిలిస్తే కూడా ఎవరూ వచ్చే పరిస్థితి లేదు. దాన్ని కూడా కొంత మీరు ఫైనాన్స్ డిపార్టుమెంట్‌తోని కో-ఆర్డినేషన్ చేసి ట్రాక్ మీద పెట్టండి. ఈ రాష్ట్రంలో రైల్వేకి సంబంధించిన ఆర్ఓబిలన్నీ కూడా పెండింగ్‌లో ఉన్నాయి. దానికి ఫైనాన్స్ డిపార్టుమెంట్‌తో కో-ఆర్డినేట్ చేయాల్సిన అవసరమున్నది. రెండు సంవత్సరాల క్రితం వచ్చిన బిల్లు, మూడు నెలల క్రిందట వచ్చిన బిల్లుకు తేడా లేకుండా నిధులు విడుదల అవుతున్నాయి. దానికి ఏదైనా ఒకసిస్టం డెవలప్ చేయండి. ముందు వచ్చినవాళ్ళకు ముందు ఇచ్చే ప్రయత్నం చేయండి. ఎమర్జెన్సీ ఏమైనా ఉంటే అది ముందు రోజు వచ్చినా పేమెంట్ చేయండి కానీ రెండు సంవత్సరాల క్రితం వచ్చిన బిల్లు అక్కడనే పడి ఉంటుంది, అదే రెండు నెలల క్రితం వచ్చిన వాళ్ళు ఏమి మాయ చేస్తున్నారో వాళ్ళకు బిల్లు చెల్లింపులు జరుగుతున్నాయి కాబట్టి ప్రభుత్వం దీని మీద ఒక సిస్టం తయారు చేయాలని మీ ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, అదే విధంగా యానిమల్ హస్బెండరీ విషయానికి వస్తే ఈ పథకంలో కొన్ని లక్షల మందికి ఉపాధి అవకాశమివ్వచ్చు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం గొప్ప పథకాన్ని ప్రారంభించింది. దాంటో మేకలకు, కుక్కలకు, కోళ్ళకు, పాల ఉత్పత్తులకు వంటి మిగతా చాలా వాటికి అవకాశాలున్నాయి. గతంలో ఉన్న ప్రభుత్వానికి నేను రెండు, మూడు సార్లు విజ్ఞాపన పత్రాలు కూడా ఇచ్చాము. ఈ స్కీమ్ మీద దృష్టిపెట్టండి, దాని ద్వారా ఇది పూర్తిగా 50% సబ్సిడీతో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నది. రాష్ట్రప్రభుత్వం దానిలో ఏమి చేయాల్సిన పని లేదు. కేవలం బ్యాంకర్లతో కో-ఆర్డినేట్ చేయడం వల్ల ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకి కొంత ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి కొంత అవకాశం ఉంటుంది కాబట్టి దయచేసి ఈ విషయం మీద మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇంకొక విషయం ఏంటంటే ఈ భారత దేశంలో రెండే రెండు సరస్వతీ ఆలయాలు ఉన్నాయి. ఒకటి తెలంగాణ రాష్ట్రంలోని మా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాసరలో మరియు మరొకటి కశ్మీర్ రాష్ట్రంలోఉంది. మా రామారావు పాటిల్ గారు చాలా సందర్భాల్లో సరస్వతి ఆలయం గురించి చెబుతారు. సమయం చూస్తే కొంత అటు, ఇటు కనిపిస్తుంది కాబట్టి త్వరగా ముగిస్తాను. ప్రత్యేకంగా మా ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ నుంచి ఆ యొక్క సరస్వతీ ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించి, అభివృద్ధి చేసే విధంగా ప్రయత్నం చేయాలని మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా, వ్యవసాయానికి సంబంధించి మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. వ్యవసాయ శాఖా మంత్రి గారు చాలా అనుభవజ్ఞులు. ఏ సమస్యను తీసుకొని వెళ్ళినా చాలా పాజిటీవ్‌గా పరిష్కరించే ప్రయత్నం చేస్తారు. మన తెలంగాణ రైతు మిగతా రైతులతో పోటి పడాలంటే నాణ్యమైన విత్తనాల సరఫరా జరగాలి. ఆ ప్రభుత్వమైనా, ఈ ప్రభుత్వమైనా రుణమాఫీ చేస్తాం, మిగతా పథకాలు ఇస్తున్నాము కదా మీరు నోరు తెరవద్దని రైతులని అంటే ఎలా అధ్యక్షా. మనం నాణ్యమైన విత్తనాలు ఇవ్వకపోతే సంవత్సరానికి రెండు సార్లు రుణమాఫీ

చేసినా రైతు బాగుపడడు. మొదలు ప్రభుత్వం నాణ్యమైన విత్తనాల మీద దృష్టిపెట్టాలి. నాణ్యమైన విత్తనాల మీద దృష్టి పెట్టాలంటే ప్రత్యేకంగా ఈ రాష్ట్రంలో కొన్ని విషయాల మీద రిసెర్చ్ జరగాలి. రిసెర్చ్ చేసే ప్రభుత్వ ఏజెన్సీలు హార్టికల్చర్, అగ్రికల్చర్ గానీ ఈ రోజు వారి మెయింటెనెన్స్‌కు నిధులు లేవు. వాచ్‌మెన్‌కు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నాయి. నా ఆదిలాబాద్‌లోనే దాదాపు 200 ఎకరాల ఏరియా ఉన్నది. అక్కడ సిబ్బంది లేదు. మేము ఏ రకమైన క్వాలిటీ విత్తనాలను ఇవ్వగలుగుతామనే విషయం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని అనేక సందర్భాల్లో శాస్త్రజ్ఞులు చెబుతారు. దయచేసి ప్రపంచమంతా కూడా బిటి-7, బిటి-8 వరకు పోయింది, ఇంకా మనం బిటి-2లోనే ఉన్నాము. మిగతా దేశాల్లో 40 నుండి 50 క్వింటాళ్ళ పత్తి దిగుబడి వస్తున్నది. మన దగ్గర 10 నుండి 15 క్వింటాళ్ళ పత్తి దిగుబడి మాత్రమే రైతులు తీయగలుగుతున్నారు. 50 క్వింటాళ్ళ పత్తి దిగుబడి తీసే రైతుకు, 12 క్వింటాళ్ళ పత్తి దిగుబడి తీసే రైతుకు ఏవిధంగా పోటీలో ఉండగలుగుతాడో దయచేసి ప్రభుత్వం ఆ దిశగా దృష్టిపెట్టాలని కోరుతున్నాను.

అదే విధంగా అధ్యక్షా, కేవలం ఇదంతా మనం ఏమను కుంటున్నామంటే ఈ రాజకీయ కాంపిటీషన్‌లో, ఈ రుణమాఫీ కాంపిటీషన్‌లో ఆ ప్రభుత్వం చేయలేదు కాబట్టి మేము చేస్తే క్రెడిటంతా మాకే వస్తుందని, అన్ని ఎన్నికల్లో మేమే గెలవగలమని అనుకుంటారు. రైతుకు ఒక్క రుణమాఫీతో సరిపోదు. రైతుకు కావాల్సిన మిగతా ఎక్విప్‌మెంట్ ఇవ్వాలి. రైతులకు డ్రిప్ లేదు, స్పింక్లర్లు లేవు, మోటార్లకు సబ్సిడీ లేదు, బోరు వేసుకుందామంటే సబ్సిడీ లేదు, ఈ రోజు ఫారెస్ట్ బార్డర్లో ఉన్న రైతులు ఫెన్సింగ్ లేక, అడవి జంతువులు వచ్చి పంటను విపరీతంగా నష్టం చేస్తున్నాయి కాబట్టి ఈ దిశగా ప్రభుత్వం ఆలోచించాలని మీ ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా అధ్యక్షా, ప్రభుత్వాలు ఏవైనా కూడా ఒక ప్రభుత్వం ప్రారంభిస్తుంది, ఇంకొక ప్రభుత్వం పూర్తి చేస్తుంది. సమయం కొంత కలిసి రాదు. కానీ ఒక సందర్భంలో ఆ ప్రభుత్వం మొదలు పెట్టింది కాబట్టి దానిలో ఏమి జరిగిందో, ఎట్లా జరిగిందో అనే ఈ బేషజాలకు పోయి దాదాపు 40 నుండి 60 శాతం ఖర్చైన కొన్ని ప్రాజెక్టులను..., ఉదాహరణకు మా అదిలాబాద్‌లో 'కొరాట-చనాక' ఒకటే ప్రాజెక్టు ఉన్నది. ఆ ప్రాజెక్టుకు తక్కువ సమయం కావాలి. నేను గౌరవ మంత్రివర్యులకు చెప్పినప్పుడు చాల పాజిటీవ్‌గా ఖచ్చితంగా దీన్ని పూర్తి చేస్తామని చెప్పారు. కానీ బడ్జెట్‌లో ఇచ్చిన డబ్బు చూస్తే కొంత సరిపోదు అధ్యక్షా. ఈ రాష్ట్రంలో వెంటనే మీరు కత్తెర పట్టుకొని వచ్చి ప్రారంభం చేసే ప్రాజెక్టు అది. ఒక 250 నుండి 300 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, మొదలు ఒక 150 నుండి 200 కోట్ల రూపాయలు ఇస్తే సరిపోతుంది. ల్యాండ్ ఎక్విజిషన్‌కు డబ్బులు లేవు. కలెక్టర్ ఖాతాలో పడిన డబ్బు దాదాపు రూ. 18 కోట్ల ఏదో ఇక్కడ నుండి పర్మిషన్ ఇవ్వని కారణంగా మళ్ళీ దానికి ఏమో పోయిందంట, మళ్ళీ తిరిగి పర్మిషన్ ఇస్తే అవుతుందట. ల్యాండ్ ఎక్విజిషన్‌కు డబ్బులిస్తే అదిలాబాద్‌లోని 'కొరాట-చనాక' ప్రాజెక్టు ద్వారా 50వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుంది కాబట్టి దయచేసి గౌరవ మంత్రి గారు సాధ్యమైనంత తొందరగా ఆ నిధులు విడుదల చేసి పనులు కొంత తొందరగా జరిగే విధంగా ప్రయత్నం చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మా ఏరియా అంతా కూడా సాత్నాలా మరియు పెను గంగా పరివాహక ప్రాంతం. వరదలొచ్చి ఆ ప్రాంతమంతా మునిగిపోతుంది. రైతు రెండు నెలలు కష్టపడి పంట పండించిన తరువాత దాదాపు 80% కోతకు, పూతకు వచ్చిన తరువాత పంట అంతా కొట్టుకుపోతుంది. మాకు 'సాత్నాలా' మరియు 'కొరాట-చనాక' ప్రాజెక్టులు రెండు పూర్తైతే తప్పితే రైతుల బ్రతుకులు బాగుపడవు కాబట్టి దయచేసి ప్రభుత్వం రైతులకు మంచి జరిగే విధంగా దృష్టి పెట్టాలని మీ ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, నిన్ననే ఆర్ అండ్ బి మంత్రి గారికి మరియు ఆర్థిక శాఖ మంత్రిగారికి నేను విజ్ఞప్తి చేశాను. అదిలాబాద్‌లోని ఆర్ఓబి 2017లో ప్రారంభమైంది. 2014లో జరిగిన ఎన్నికల్లో ఓడిపోయిన తరువాత కూడా ఢిల్లీలో బీజేపి ప్రభుత్వం వస్తే

నరేంద్రమోదీ గారి దగ్గరకు వెళ్ళి తిరిగి తిరిగి 2017లో దాన్ని మంజూరు చేసుకొని వచ్చాను. 2017లో నేను మంజూరు చేసుకొని తీసుకొస్తే ఇప్పుడు 2024వ సంవత్సరం వచ్చింది. ఇప్పటి వరకు అదిలాబాద్‌లో ఆర్‌ఓబి పూర్తి అవ్వలేదు. అది ఇప్పటి వరకు 80% పూర్తైంది. మిగతా 20%పూర్తి కావాలి. దానికి ల్యాండ్ ఎక్విజిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ఇవ్వడం లేదు. కాంట్రాక్టర్‌కు పేమెంట్ ఇవ్వడం లేదు. ఆ కాంట్రాక్టర్ మొత్తం తట్టబుట్ట పట్టుకొని లారీలన్నీ పట్టుకొని వెళ్ళిపోయాడు. ఈ తెలంగాణ రాష్ట్రంలో నేను పని చేసే పరిస్థితి లేదని కాంట్రాక్టర్ బహిరంగంగా మాట్లాడే పరిస్థితి వచ్చింది. దయచేసి తమరి ద్వారా ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు విజ్ఞప్తి చేసేది ఏమంటే ఇట్లా దాదాపు 80% అయిన పనులకు మీరు పాజిటీవ్ ఆలోచనతో దృష్టిపెట్టండి.

9.20 రా. అవి పూర్తి చేస్తే ప్రారంభోత్సవం చేసేది కూడా మీ ప్రభుత్వమే. ఈరోజు సభలో మీరు చేసిన మంచి పనులను ఏవిధంగా చెబుతున్నామో అదే విధంగా మా ఆదిలాబాద్ సభలో కూడా మీరు చేసిన సహాయాన్ని గొప్పగా చెప్పే ప్రయత్నం చేస్తాము. చివరికి ఎన్నికలు జరిగే సమయంలో ఎవరు మంచి చేశారు, ఎవరు చెడు చేశారని అంతిమంగా తీర్పు ఎన్నికలలో ప్రజలు నిర్ణయిస్తారు. కానీ ఈ సమయంలో ఏమి మంచి చేశారనేది మేము మంచిగా మాట్లాడుతాం కాబట్టి దయచేసి మా ఆదిలాబాద్ జిల్లాలో ROBకి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక దివ్యాంగుల పరిస్థితి చాలా బాధాకరంగా ఉంది. వారు ఎక్కడ తిరుగలేరు, వారు ఏ బ్యాంకు దగ్గరకు పోయినా వారిని మాట్లాడనిచ్చే పరిస్థితి లేదు. దివ్యాంగుల కొరకు ఒక పాలసీ తీసుకొని రండి, వారు బ్యాంకు నుండి ఉపాధి కొరకు ఏ లోన్ తీసుకున్నా కూడా దానికి ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చే విధంగా ఒక పాలసీ తీసుకొని రావాలి, దాని ద్వారా దివ్యాంగులకు కొంత ఊరట కలిగించినవారమవుతాము. సమాజమంతా వారి వెంట ఉండాల్సిన అవసరం ఉంది. వారి మనసులో ఉన్న ఒక రకమైన భాదతో వారు జీవితాంతం బాధతో బతుకుతారు. సమాజం వారికి భరోసా ఇవ్వవలసిన అవసరం ఉన్నందున దివ్యాంగులపైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి (హుజూర్‌నగర్):- అధ్యక్షా, బ్రీఫ్ ఇంటర్‌వెన్షన్ తరువాత చివరగా సభ్యులందరు మాట్లాడిన దానికి సమాధానం చెబుతాను. మొదటగా నేను ఈ శాసనసభకు 6సార్లు ఎన్నికైనాను. ఒకసారి పార్లమెంటుకు ఎన్నికయ్యాను. నిజంగా భారతదేశంలో లెజిస్లేచర్ రికార్డులో ఇది చాలా అరుదైన సందర్భం. కంటిన్యూస్‌గా ఇన్ని గంటలపాటు ప్రతి సభ్యుడు వారి, వారి అభిప్రాయాలు తెలియజేయడం మరి I really appreciate the Minister for Legislative Affairs, the Leader of the House, the Hon'ble Speaker and also the Opposition Members.

అధే విధంగా It may be pertinent to mention, ఈ రోజు జరుగుతున్న రుణమాఫీ విషయంలో స్వతంత్ర భారతదేశంలో its It is a unique record that in any State in this country Rs. 2 lakh farm loan waiver is a very very admirable gesture to farmers. నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని, గౌరవ ఫైనాన్స్ మినిష్టర్ గారిని, అగ్రికల్చర్ మినిష్టరు గారిని ఆ విషయంలో మనస్పూర్తిగా అభినందిస్తూ, నేను రెండు మూడు విషయాలు why I am intervening is that కొందరు సభ్యులు చెప్పే విషయాలు ఆన్ రికార్డు they are going in a wrong way. ముందుగా మాట్లాడిన పాయల్ శంకర్‌గారికి హార్ట్‌ఫుల్‌గా అష్యూరెన్స్ ఇస్తున్నాను. ఆయనకు నేను కలిసినప్పుడు కూడా చెప్పాను. చనాకా - కొరాటా ప్రాజెక్టు పూర్తి చేస్తాము. ఈ రాష్ట్రంలో ఉన్న 80,90 శాతం పూర్తయిన ప్రాజెక్టులను పూర్తిచేసి కొత్త ఆయకట్టులను సృష్టిస్తాం, ఈ ఆర్థిక సంవత్సరంలో వర్క్స్ మీద అంటే ఎస్టాబ్లిష్‌మెంట్ కాస్ట్ మీద కాకుండా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ మీద ....మా ప్రభుత్వం ఇరిగేషన్ మీద 10.820కోట్ల రుపాయలను ఖర్చు చేయబోతున్నాము. This is a record in Telangana.

గత అన్ని సంవత్సరాల కంటే కూడా ఎక్కువ ఖర్చు పెట్టబోతున్నాము. దీని తరువాత కూడా ఇది ఖర్చు చేసి ఇంకా ప్రాజెక్టులు ప్రోగ్రెస్ చేసేది ఉంటే ఇంకా ఎక్కువ ఖర్చు చేస్తామని మీకు మీ ద్వారా తెలంగాణ యావత్తు ప్రజానీకానికి సభాముఖంగా తెలియజేస్తున్నాను. స్పీకర్ సార్ చాలా మంది ఎమ్మెల్యేలు ఔట్ ఆఫ్ కన్సర్న్ నేను వారు చెప్పిన సజెషన్స్ కానీ, క్రిటిసిజమ్ కానీ చాలా పాజిటీవ్‌గా రిసీవ్ చేసుకుంటున్నాను.

గౌరవ సభ్యులు పౌర సరఫరా శాఖ గురించి చెప్పిన విషయాలను ముందుగా కరెక్ట్ చేయదల్చుకున్నాను. ఇన్ని రేషన్ కార్డులున్నాయి, ఇన్ని ఎల్‌పీజి కనెక్షన్స్ ఉన్నాయి , ఇంత మందికి ఎందుకు ఇచ్చారనే విధంగా మాట్లాడం జరిగింది. మా ప్రభుత్వం ఎల్.పీ.జి సిలిండర్ విషయంలో యాక్టివ్ ఎల్.పీ.జి కనెక్షన్ ఉండి తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికి 500 రుపాయలకే సిలిండర్ ఇవ్వడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటివరకు 42.9 లక్షల బెనిఫిషియల్స్‌కు ఇస్తున్నాము. ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రిగారు, ఉపముఖ్యమంత్రి గారు, నేను కేంద్ర పెట్రోలియం మినిష్టరు గారిని కలిసి ఈ సిస్టమ్‌ను మరింత మెరుగుపరచడానికి ... స్పీకర్ సార్ మేము ఆయిల్ కంపెనీస్‌కు అడ్వాన్స్ అమౌంట్ ఇస్తున్నాము, మీరు కస్టమర్ల నుండి 500 రూపాయలు మాత్రమే వసూలు చేయాలని , ఎందుకంటే ఇప్పుడున్న సిస్టమ్ ఏంటి? ఇప్పుడు ఫుల్ అమౌంట్ తీసుకొని ఆ తరువాత balance between Rs.500 and the cost of the cylinder is a direct transfer to the customer i.e. DBT . మూడు రోజులలో DBT ఇస్తున్నారు. దానికంటే సిస్టమ్‌ను ఇంకా మెరుగుపరచాలి కస్టమర్ 500 రుపాయలు మాత్రమే కట్టాలనే మంచి ఉద్దేశ్యంతో గౌరవ సీఎం గారు, డెప్యూటీ సీఎంగారు, నేను హర్దీప్‌పురి గారిని కలిసి ఆయిల్ కంపెనీస్‌కు మేము ముందే ప్రతినెలా పైసలు కడుతాము, ప్రజల దగ్గర నుండి 500 రుపాయల కంటే ఎక్కువ చార్జ్ చేయమని మేము రిక్వెస్ట్ చేయడం జరిగింది, దానికి వారు ఒకసారి పరిశీలన చేసి చెప్తామన్నారు. నేను స్పష్టమైన హామీ ఇస్తున్నాను.

ఈ మహాలక్ష్మీ పథకం కింద 500 రూపాయల గ్యాస్ సిలిండర్ విషయంలో తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇవ్వడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. 42.9 లక్షల బెనిఫిషియల్‌కి ఇస్తున్నాము. ఇంకా ఏదైతే ప్రజాపాలనలో అప్లికేషన్ పెట్టుకోలేదో ఏదైనా కారణం ఉండొచ్చు రాని వారందరికి కూడా ఇప్పుడు మేము ప్రారంభించిన ప్రజాపాలన సేవా కేంద్రాలకు అప్లికేషన్ పెట్టుకోమని చెప్పండి on record in the House I am giving my word record అందరికి ఇదే బెనిఫిట్ ఎక్స్‌టెండ్ చేస్తాము. అదే విధంగా రేషన్‌కార్డు విషయంలో అనేకమంది సభ్యులు మాట్లాడారు. చాలా క్యాటగారిక్‌గా అష్యూరెన్స్ ఇస్తున్నాను. స్పీకర్ సార్ ఎల్లుండి మా కేబినేట్ మీటింగ్‌లో దాని విధి, విధానాలు ఫైనలైజ్ చేస్తున్నాము .

రాష్ట్రంలో ఎలిజబుల్ ఉన్న వారందరికి అంటే ఇప్పుడున్న వారికి కొత్త వారందరికీ రేషన్‌కార్డులు ఇవ్వబోతున్నాము. రేషన్ కార్డుల విషయంలో మీకొక విషయం చెప్పాలి, అతి త్వరలో రేషన్ ద్వారా లబ్ధిదారులందరికీ సన్నబియ్యం ఇవ్వబోతున్నాము. కేటిఆర్ గారు కూడా అప్రిషియేట్ చేస్తరు. I am sure that you (K.T.Rama Rao) will appreciate it. వాస్తవంగా ఇప్పుడు మేము ప్రారంభం చేసిన సిస్టమ్ ఏముందంటే రేషన్‌కార్డులకు ఇప్పుడు కోర్స్ గ్రెయిన్ ఇవ్వడం జరుగుతోంది, దీన్ని వినియోగించలేక కనీసం 50శాతం పి.డి.ఎస్ రైస్ రీ-సైకిల్ కావడం,మిస్ యూజ్ కావడం అంటే కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కాని 40 రుపాయలకు కొంటున్న బియ్యం, ఉచితంగా మనం బెనిఫిషియరీస్‌కి ఇస్తున్నాం, అది మిస్‌యూజ్ అవుతుందన్న ఒక కన్సర్న్‌తో కొన్ని వేలకోట్ల రుపాయలతో కేబినేట్‌లో గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఖరీఫ్ పంటలో సన్నవడ్లు 500 రుపాయల బోనస్‌కు ప్రొక్యూర్ చేయబోతున్నాము.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

అది మా డెసిషన్ కేటీఆర్ గారూ. This is our decision. We can go to the public on that. ఇంకొకటి చెబుతాను.....500 రుపాయల బోనస్‌తో వడ్లను కొనబోతున్నాము, ఆ వడ్లను మిల్లింగ్ చేసి ఆ ఫైన్ రైస్‌ను రేషన్ కార్డుదారులందరికి కూడా సన్నబియ్యం ఇవ్వబోతున్నాము. రేషన్‌కార్డుల విషయంలో నా ముందు గంగుల కమలాకర్ గారు కొన్ని ఫిగర్స్ చెప్పారు వారు ఏదో కార్డులు ఇచ్చినట్టు నేను కొన్ని అఫిషియల్ ఫిగర్స్ చెబుతున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు రాష్ట్రంలో ఉన్న తెల్ల రేషన్‌కార్డులు 91లక్షా 68వేల 231, ఈ రోజు తెలంగాణలో ఉన్న కార్డులు 89 లక్షల 96వేల కార్డులు. గత పదేండ్లుగా కొత్త రేషన్‌కార్డుల విషయంలో కొంత అరకొర కొన్ని మాత్రమే ఇవ్వడం జరిగింది.

9.30 రా. అధ్యక్షా, నేను అధికారిక లెక్కలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు రాష్ట్రంలో ఉన్న తెల్ల రేషన్ కార్డులు 91,68,231. ఈరోజు తెలంగాణలో ఉన్న తెల్ల రేషన్ కార్డులు 89,96,000. గత పదేళ్లుగా కొత్త కార్డుల విడుదల విషయంలో అర, కొర కొన్ని ఇచ్చి ఉండవచ్చు. ఒక పద్ధతిలో బిపిఎల్ కుటుంబాలను అందిరినీ కవర్ చేసే ఉద్దేశంతో ఎక్కడైనా కొత్త రేషన్ కార్డులు ఇచ్చారా వారు. ఇవ్వలేదు, ఇవ్వలేదు. కానీ మేము చేయబోతున్నాము. మేము ఇచ్చేటువంటి తెల్ల రేషన్ కార్డులు, ఎల్లుండి జరిగే క్యాబినెట్ సమావేశంలో సబ్‌కమిటి ఫైనలైజ్ చేసి విధివిధానాలను ఫైనలైజ్ చేస్తాము. ఆదాయాన్ని గానీ, land holding ను దృష్టిలో పెట్టుకొంటాము. ఈరోజు బిపిఎల్ కుటుంబాలకు ఒకకొలమానం ఉంది. అధ్యక్షా, నేను డిసెంబర్ 7 నుండి పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్నాను. ఈ రాష్ట్రంలో ఒక్క గింజ కూడా సన్నబియ్యం మేము కొనలేదు.

ప్యాడీ auctions గురించి కూడా కమలాకర్ గారు మాట్లాడారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడే ఈ ప్రక్రియ ప్రారంభించారు. అలాగే వారు మాట్లాడుతూ, తెలంగాణేతర వారిని ఎవరినీ పార్టిసిపేట్ చేయనీయలేదని అన్నారు. కానీ, తెలంగాణ వాళ్లే పార్టిసిపేట్ చేయాలని, తెలంగాణ జిఎస్‌టి రిజిస్ట్రేషన్ ఉన్నవారే ఉండాలని ఆ ఆక్షన్‌లో mandatory చేసింది మేము. అదేవిధంగా వారు సన్నబియ్యం 1.6లక్షల మెట్రిక్ టన్స్ అని అన్నారు. వాస్తవంగా అది లేదు, కేవలం 40,000 మాత్రమే ఉంది. ఆ నలభై వేలనే మిల్లింగ్ చేసి ఇప్పుడు సన్న బియ్యం కింద హాస్టల్స్‌కి, మిడ్‌డే మీల్స్‌కి ఇస్తున్నాము. ఆక్షన్ విషయంలో కొంత క్లారిటీ ఇవ్వాలి, ఎందుకంటే ఈ విధమైన ప్రచారం కరెక్ట్ కాదు. వారు ఆక్షన్ చేసి టెండర్ పిలిచినప్పుడు రూ.1720/- వరకు ఉండింది. అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లో ఏ రేటు వచ్చిందో పరిశీలిస్తే, మధ్యప్రదేశ్‌లో ఆక్షన్ చేస్తే రూ.1271/-, చత్తీస్‌ఘడ్‌లో ఆక్షన్ చేస్తే రూ.1421/-, మేము ఆక్షన్ చేసినప్పుడు, దొడ్డు ధాన్యానికి రూ.2,007/- వచ్చింది, సన్న ధాన్యానికి రూ.2,400/- వచ్చింది. దయచేసి ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను.

అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఈ జూలై మాసంలో ఇంకో పథకాన్ని తీసుకువచ్చింది. Open sale of rice, where they have put the maximum price at Rs. 2,400. అంటే, రూ.2,400/- ధాన్యం అయితే, ప్యాడీ రూ.1,600/-. ఇవి గత కొన్ని సంవత్సరాల నుండి వచ్చిన రేట్లు అయితే వారు దానిని తప్పు పట్టడం చాలా విడ్డూరంగా ఉంది. వారు జూన్, 2023లో ఈ ప్యాడీని ఆక్షన్‌కి పెట్టినప్పుడు soaked, drenched, dis-coloured may not be fit for human consumption. రకరకాలుగా వారు డిస్క్రైబ్ చేశారు. ఆ ప్యాడీని మేము ఆక్షన్ చేసేసరికి ఇంకో 6 నెలలు దాటింది. ఈమధ్యలో ఇంకొంత తడిసి, ఇంకొంత డిస్‌కలర్ అయి, ఇంకొంత డీగ్రేడ్ అయింది. దాంట్లో వారు పెట్టిన ఆక్షన్‌కి, మేము పెట్టిన ఆక్షన్‌కి రూ.1100/- ఎక్కువ ప్రైస్ వచ్చిన మాటను కూడా నేను వారికి మనవి చేస్తున్నాను. వారు మాట్లాడుతూ ఈ యాసంగిలో 48లక్షల మెట్రిక్ టన్నులు ప్రొక్యూర్ చేశామని చెప్పారు. సభ్యులందరికీ తెలియజేసేది ఏమంటే, ఇప్పుడు మార్కెట్‌లో సన్న బియ్యానికి రేటు చాలా హై ఉండి, సన్న వడ్లను గవర్నమెంట్ ప్రొక్యూర్‌మెంట్‌కి ఏ రైతులు గానీ, ఏ మిల్లర్ గానీ ఆఫర్ చేయడం లేదు. సన్న

వడ్లకి, సన్న బియ్యానికి మార్కెట్‌లో చాలా ఎక్కువ ప్రైస్ ఉంది. So, they are not coming forward for Government procurement. దానిని మీరు దీనికి లింక్ చేయడం సరియైనది కాదు. మేము physical verification చేయిస్తే, ఎంత నిర్లక్ష్య వైఖరితో అమూల్యమైన ప్రజాధనం వారి పాలనలో మిస్ యూజ్ అయిందంటే, 20,000కోట్ల ప్యాడీ unsecuredగా మిల్లర్ల వద్ద పెట్టడం జరిగింది. అంటే, Civil Supplies Corporation బ్యాంక్ నుండి లోన్ తీసుకొని, రైతుల నుండి ప్యాడీ కొనుగోలు చేసి మిల్లర్లకి అన్ సెక్యూర్డ్‌గా ఇవ్వడం జరిగింది. మేము అది చేయడం లేదు, ఇప్పటినుండి చేయబోము. వచ్చే ప్రొక్యూర్‌మెంట్ నుండి మిల్లర్ల నుండి 25శాతం బ్యాంక్ గ్యారంటీ అడుగబోతున్నాము. I am trying to take their suggestions in a constructive and positive way without any criticism. ఫిజికల్ వెరిఫికేషన్‌లో భాగంగా శాంపిల్‌గా ప్రతి బ్యాగ్‌ను లెక్కబెట్టి చేయిస్తే, Fifty percent of the stock is missing. ఎప్పుడంటే, వారు ప్రొక్యూర్ చేసి అమూల్యమైన ప్రజాధనంతో ప్యాడీ కొనుగోలు చేసి వారి హయాంలో మిల్లర్ల వద్ద పెట్టింది more than 50 per cent is missing. ఇకవాళ్లు అడిగేది ఏమంటే, 90 రోజుల్లో ఎంత ప్రొక్యూర్ చేశారని మమ్మల్ని అడుగుతున్నారు. అక్కడ సగం ధాన్యం లేనేలేదు, దానికి ఎవరేమి చేస్తారు. అయినా సరే మేము చట్టపరమైన చర్యలు తీసుకొని దానిని కూడా సీరియస్‌గా రికవరీ చేసే ప్రయత్నం చేస్తున్నాము. వారు ప్రొక్యూర్ చేసిన ప్యాడీ మిల్లర్ల వద్ద పెట్టిన దానిని ఫిజికల్ వెరిఫికేషన్ చేశాము. మేము వచ్చిన తరువాత కూడా దానిని ఫిజికల్ వెరిఫికేషన్ చేశాం. మేము వచ్చిన తరువాత missing paddy is not more than two, three per cent. వారు ఉన్నప్పుడు missing paddy is more than Fifty percent. అధ్యక్షా, ఏడు నెలలు పౌర సరఫరాల శాఖ మంత్రిగా we have tried to reform the system. సిస్టమ్‌లో కొంత discipline, transparency, తీసుకురావాలని కొంత integrity తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాననే విషయాన్ని గమనించాలని నేను మనవి చేస్తున్నాను.

(శ్రీ గంగుల కమలాకర్ ..అధ్యక్షా, దయచేసి మైక్ ఇవ్వండి. నేను కూడా క్లారిఫికేషన్ ఇవ్వాలి)

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్స్‌కి లాస్ట్‌కి ఇస్తాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, వారు అడిగిన ప్రతి ప్రశ్నకి గౌరవనీయులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు సమాధానం చెప్పడం జరిగింది. వారు అడగని ప్రశ్నలకు కూడా, ప్రజలకు సంబంధించిన అంశం గనుక మంత్రిగారు కల్పించుకొని వారు అడిగిన ప్రతి ప్రశ్నకు జవాబు చెప్పడం జరిగింది. ఏదో బురదజల్లి కూర్చుందామని వారికి అలవాటు అయిపోయింది. అనేక అంశాలపై మంత్రి గారు జవాబు చెప్పడం జరిగింది. డిమాండ్స్‌కి సంబంధించి మంత్రులు రిప్లై ప్రారంభించమని చెప్పాలని మిమ్మల్ని కోరుతున్నాను.

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

డిమాండ్స్‌కి సంబంధించి మాట్లాడినప్పుడు వారిని క్లారిఫికేషన్స్ అడగమని చెప్పండి మీరు.

(శి గంగుల కమలాకర్ ..అధ్యక్షా, వారు నా పేరు తీసుకున్నారు)

సార్, ఇదేంది సార్ ఇది. వారు అడిగారు గనుక వారి పేరు తీసుకున్నారు. గౌరవ సభ్యులు కమలాకర్ గారు ఈవిధంగా అడిగారు. మంత్రిగారు సమాధానం చెప్పారు. దానికి పేరు తీసుకున్నారు. మాకు మైక్ కావాలంటే ఎట్లా అధ్యక్షా? అట్లా అంటే అందరి పేర్లు వస్తాయి. 119 మంది సభ్యులు మాట్లాడాలంటే ఎట్లా అధ్యక్షా?

శ్రీ కె. తారక రామారావు (మైకు లేకుండా):- ఎందుకు మాట్లాడనీయడం లేదు చెప్పండి.

9.40 రా. **శ్రీ డి.శ్రీధర్‌బాబు:-** మీరు బురదజల్లే కార్యక్రమం చేస్తే, మీరు మాట్లాడిన ప్రతీ మాటకు వారు సమాధానం చెప్పారు. మీరు మాట్లాడిన ప్రతి మాటకు మీకు

సమాధానం దొరిగింది. మళ్ళీ ఇంకా దానిలో కూడా ఏదో వెతికే ప్రయత్నం చేస్తే ఎట్లా? మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు వారి డిమాండ్స్‌కు సంబంధించిన రిప్లై కొరకు వెయిట్ చేస్తున్నారు.

శ్రీ కె. తారక రామారావు (మైకు లేకుండా):- అన్నా, నువ్వు ఇంతసేపు మాట్లాడే బదులు మాకు టైమిస్తే సరిపోయేది కదా?

(ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలచే సభకు అంతరాయం కొనసాగింపు)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- ఇదేమిటి అధ్యక్షా? వారికి ఇంట్రెస్ట్ లేకుంటే ఎలా? కావాలని ఏదో అంశంపైన మాట్లాడే ప్రయత్నం చేస్తుంటే ఎలా అధ్యక్షా? ఈరోజు మీరు (ప్రతిపక్షం) వారు చెప్పిన ఆక్షన్‌పై మాట్లాడారు. మీరు చెప్పిన సన్నరకం బియ్యంపైన మాట్లాడారు. మీరు చెప్పిన వైట్ రేషన్ కార్డు విషయంలో చెప్పారు. అనేక విషయాలపై స్పష్టతతో వారు జవాబు చెప్పిన తరువాత ఇంకా కూడా వారింకేదో మాట్లాడాలి, దాంట్లో ఏదో కనుగొనాలి, ఈరోజు వారు చెప్పిన జవాబులో పూర్తిస్థాయిలో స్పష్టత వచ్చింది. మరొక్కసారి ప్రజలను కన్ఫ్యూజ్ చేయాలని చూస్తూ, ఈరోజు సభాసమయాన్ని వారు వృధా చేయడం జరుగుతోంది అధ్యక్షా.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలచే సభకు అంతరాయం కొనసాగింపు)

మంత్రిగారు చెప్తున్నప్పుడు, చెప్పిన ప్రతి అంశాన్నీ దృష్టిలో పెట్టుకునే బాధ్యతగా చెప్పారు. వారేం చెప్పారు? మేము పాజిటివ్‌గా తీసుకుంటున్నామని చెప్పారు. ఎంత మంచిగా చెప్పారధ్యక్షా. మీ సలహాలను, సూచనలనూ కూడా పాజిటివ్‌గా తీసుకుంటామని మంత్రిగారు చెప్పారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలచే సభకు అంతరాయం కొనసాగింపు)

ఎట్లా సార్ ఇది? దయచేసి, నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను. Let's complete the rest of the Business.

మిస్టర్ స్పీకర్:- జగదీష్ రెడ్డిగారూ, మాట్లాడండి.

(బీఆర్ఎస్ సభ్యులు గంగుల కమలాకర్ గారు తాను మాట్లాడతామంటూ గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, ఒక్కటే విషయం చెప్తాను. ప్రజలకున్న అనుమానాలను బహిర్గతం చేసే బాధ్యత, క్లారిఫై చేసే బాధ్యత ప్రభుత్వానిది. నేను అదే అన్నా కదా సార్. గౌరవ మంత్రిగారు ఏమన్నారు? 47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నాము అనంటే, ఈసారి మా ప్రభుత్వంపై నమ్మకంతోని సన్నబియ్యం ఎక్కువేసిను అంటున్నారు. అంటే, ఈ పది సంవత్సరాల మా ప్రభుత్వంలో సన్న బియ్యం ఎప్పుడూ వేయలేదా సార్? ఇప్పుడే వేశారా సన్నబియ్యం? ప్రతీ రైతూ, దొడ్డు బియ్యంతోపాటు ఖచ్చితంగా సన్నబియ్యం కూడా సమానంగా వేస్తాడు, ఈసారి కూడా వేశాడు. అప్పుడు కూడా మేము కోటి నలభై లక్షల టన్నులను ప్రొక్యూర్ చేశాం, వాళ్ళప్పుడు కూడా సన్నబియ్యం వేశారు. ఈసారి ప్రొక్యూర్‌మెంట్ ఎందుకు తగ్గింది అని అడిగాను. ఇప్పుడే సన్నబియ్యమేసిను అన్నారు. అంటే, అంతకుముందు వేయలేదనా?

నెం.2, వారు సభ ముందట... we respect you Sir. గౌరవ మంత్రిగారు ఒక్క రేషన్ కార్డు కూడా ఈయలేదన్నారు. I am challenging Sir, నేను కూడా నాలుగున్నర సంవత్సరాలు మంత్రిగా పనిచేశాను. 91 లక్షల రేషన్ కార్డులు మాత్రమే ఫస్ట్ ఉన్నాయని చెప్పారు. సార్, సమైక్య రాష్ట్రంలో తెలంగాణ, ఆంధ్ర విడిపోయినప్పుడు, మనకున్న రేషన్ కార్డులు, కేవలం 54 లక్షలు మాత్రమే. సార్, ఐ యామ్ ఆన్ రికార్డ్ సార్. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ కార్డ్స్ వాళ్ళు, కేంద్ర ప్రభుత్వము, మీకు 54 లక్షల రేషన్ కార్డులు మాత్రమే ఇస్తామన్నారు. వారేమన్నారు? 91 లక్షలున్నాయన్నారు. కాదు సార్, మీరు 54 లక్షలు మాత్రమే ఇస్తే, మా పేదోళ్ళు ఏం కావాలె? స్టేట్ భరిస్తుందని చెప్పి, ఆనాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆరోజు 35 లక్షల 50 వేల స్టేట్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులిచ్చారు.

నెం.3, 2016 నుండి 2022 వరకు, శ్రీధర్‌బాబు గారు సజీవసాక్ష్యం, 2021లో నేనే వారి నియోజకవర్గంలోని భూపాలపల్లి జిల్లాలో, భూపాలపల్లి దగ్గర 3 లక్షల 11వేల కార్డులు ఆరోజు మేమిచ్చాం. ప్రతి సంవత్సరం ఇచ్చుకుంటూ పోయి, 6 లక్షల 47 వేల....

(అధికార పక్షం నుండి అభ్యంతరాలు)

సార్, కమిషనర్ ఉన్నారు కదా! సర్, రికార్డు తెప్పించండి. 6 లక్షల 47 వేలు ప్రతి సంవత్సరం ఇచ్చుకుంటూ వచ్చి, 20 లక్షల 70 వేల మంది లబ్ధిదారులు సార్, This is on record Sir. ఇది ఫెయిల్ అయితే కనుక, I will quit from the Assembly. (Mike cut)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- స్పీకర్ సార్, ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ.

(మినిస్టర్ గారూ, మొత్తం అయినాక చెప్పండి అని బీఆర్ఎస్ ప్రతిపక్ష సభ్యులన్నారు)

ఫస్ట్ ఏమన్నారు? సన్నబియ్యము, సన్న వడ్లు... Market Rate was much higher. సో, రైతులు గానీ, రైస్ మిల్లర్లు గానీ గవర్నమెంట్ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లకి రాలేదు. బయట అమ్ముకున్నారని చెప్పాను. రెండవ విషయం, రేషన్ కార్డుల విషయంలో..., రేషన్ కార్డుల విషయంలో...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

స్పీకర్ సార్...., స్పీకర్ సార్...,

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు మాట్లాడిన తరువాత మీకే మైకిస్తాను. దయచేసి సహకరించండి.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- స్పీకర్ సార్, నేనంటున్న విషయం, ఇది ఫ్యాక్ట్. It is just fact on record as per the Government records. తెలంగాణ ఆవిర్భావమైన రోజు తెలంగాణలో ఉన్న జిల్లాల్లో రేషన్ కార్డులు 91,68,231 కార్డులు. ఈరోజున్న రేషన్ కార్డులు 89,96,000. ఏవి ఎక్కువ కార్డులు? ఒక తప్పుడు విషయంలో సభలో చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 54 లక్షల కార్డులే ఇచ్చిందనీ, ఆ తరువాత కేసీఆర్ ఇంటర్వీన్ అయ్యి అడిషనల్ కార్డులిచ్చారన్నారు, ఇది పొరపాటు. ఈ కార్డులు గతంలో కూడా ఉన్నాయి. ఆ 35 లక్షల కార్డులు గతంలో ఎగ్జిస్టింగ్‌లో ఉన్నాయి. మీరు (గంగుల కమలాకర్ గారిని ఉద్దేశిస్తూ) మాజీ మంత్రి, మీకు ఈ విషయం తెలుసు. మరి ఎందుకు మీరు సభను మిస్‌లీడ్ చేస్తున్నారు? ఆ 35 లక్షల రేషన్ కార్డులు గతంలో కూడా ఉన్నాయి. మీరేమి కొత్తగా రెస్టోర్ చేయలేదు, మీరేమి కొత్తగా ఇవ్వలేదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:- గౌరవ మంత్రి గారూ, వాళ్ళు ఆక్షన్ వేయమని చెప్తున్నారు. నేను తమరికి కూడా చెప్పాను. మొదటిసారి మేము ఆక్షన్ పెడితే, రూ.1800లు కోట్ చేస్తే, మేము రిజెక్ట్ చేశాం. మళ్ళీ 20 లక్షల మెట్రిక్ టన్నులకు టెండర్లు పిలిచాము. సార్, రెండవసారి టెండరు పిలిచిన దానిని ఎందుకు రద్దుపరిచారు? నెం.1 పాయింట్ సార్. దాన్ని ఓపెన్ చేయొచ్చు కదా సార్? అప్పుడు ఇరవై, ఇరవై ఐదు వందలుంది... మీరు 35 లక్షలకు మెట్రిక్ టన్నులకు టెండరు పిలిచారు. ఈ 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఏయే కంపెనీలు వచ్చినాయో, సభాసంఘం పెట్టండి, ఎవరు టెండరు తీసుకున్నారో, ఆ ఆక్షన్ మొత్తాన్ని సభాసంఘానికి పెట్టండి సార్, అంతకు మించి నేనేమీ అడగడం లేదు.

(సార్, మమ్మల్ని టీవీల్లో చూపించమనండి అంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు గౌరవ సభాపతిని కోరారు)

నెం.2, ఎందుకోసమని మనం ఆక్షన్ పెట్టాం? తడిసిన ధాన్యముంటే....

మిస్టర్ స్పీకర్:- కేటీఆర్ గారూ, నా దగ్గర 3 టి.వి.లుంటే, మూడింట్లో కమలాకర్‌గారే కనబడుతున్నారు.

శ్రీ గంగుల కమలాకర్:- సార్, మనం ఆక్షన్ ఎందుకు పెట్టాం? అక్కడ గోడౌన్‌లు ఖాళీ కావాలి, రైస్ మిల్లులు

ఖాళీ కావాలని మనం ఆక్షన్ పెట్టాం. నెంబర్ వన్ పాయింట్. ఈరోజు మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి, ఎవ్వరూ డబ్బులు కట్టనవసరం లేదు, ప్యాడీ ఎవరైతే మీరు పెట్టలేదో, వాళ్ళందరూ 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇమ్మీడియట్‌గా టెండర్ తీసుకున్న వాళ్ళకు ఇచ్చేయమని, హౌస్ ద్వారా చెప్పమనండి. ఇవాళ ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

Sir, every rice mill is having the paddy. They are ready to give the paddy. ప్రభుత్వానికి రైస్ మిల్లర్స్ దగ్గరి నుంచి తెచ్చుకోమని చెప్పండి, but, don't collect the money.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల పరస్పర ఆరోపణలతో సభకు తీవ్ర అంతరాయం)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- స్పీకర్ సార్, this is not correct. అరే, మేము ఆఫీసర్ల టీంతో ఫిజికల్ వెరిఫికేషన్ చేశామంటుంటే... మీరు..., yes, నేను statement ఇస్తున్నా, All Rice Millers దయచేసి, మీరు ప్యాడీ ఆక్షన్‌లో ఏమి చేయాలో చేయమని చెప్పండి. మేమేమి అంటాం అంతక్నా...

(అధికార, ప్రతిపక్ష సభ్యుల పరస్పర ఆరోపణలతో సభకు తీవ్ర అంతరాయం)

శ్రీ గంగుల కమలాకర్:- సార్, ఒక్క నిమిషం సార్, గౌరవ మంత్రిగారు ఏమన్నారు? సన్నబియ్యం మేము టెండరు..., ఒక్క గింజ కూడా కొనలేదన్నారు సార్. నేనూ అదే క్లారిఫై చేయమన్నాను సార్. సన్నబియ్యం టెండరు పిలిచారు, అది ఉన్నదా? లేదా? రద్దయిందా? సన్నబియ్యం కొంటున్నారా? లేదా?

(అధికార, ప్రతిపక్ష పరస్పర ఆరోపణలతో సభకు తీవ్ర అంతరాయం)

నేనడిగింది అదే, వారు చెప్పారు, సన్నబియ్యం కొనం అన్నారు. Right, we will appreciate Sir, మన దగ్గర సన్నబియ్యాన్ని మరబట్టియ్యండి, దాన్నే హాస్టల్స్‌కి ఇచ్చేసేయండి.

నెంబర్ త్రీ, పారదర్శక ప్రభుత్వమంటారు కదా సార్? తమరు ముందు సభాసంఘం ముందుబెట్టండి. టెండర్ ప్రాసెస్ మొత్తం ఎప్పుడు స్టార్ట్ అయ్యింది? ఎవరు కాంట్రాక్టర్లు? ఎవరు టెండరు తీసుకున్నారు? ఎంత వరకు ప్రొక్యూర్‌మెంట్ చేశారు? 30 లక్షల ధాన్యంలో ఎంత రికవరీ చేసుకున్నాము? ఎన్ని డబ్బులు వచ్చినాయి? మనం కోట్ చేసింది రూ.2,007లు అయితే, how much we collected? Definite గా మీరందరూ కూడా సభాసంఘం దృష్టికి తీసుకురండి, transparent గా tender చేయండని మేము కోరుకుంటున్నాం. మేమడిగిందదే.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల పరస్పర ఆరోపణలతో సభకు తీవ్ర అంతరాయం)

క్లియర్‌గా ఉండండి, ట్రాన్స్‌పరెన్సీ ఉంది కదా..., you are open కదా..., నేనంది అది.

9.50 రా.

హౌజ్ కమిటీలో పెట్టి ఫస్ట్ టెండరు వేటికిచ్చారో వివరాలు తీయండి సార్. వారు ఇంకొకటి అన్నారు, మీరు అప్పనంగా రైస్ మిల్లర్లకు ఇచ్చిన్రు అన్నారు. సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ ప్రతి జిల్లా కలెక్టర్లు ప్రతి రైస్ మిల్లర్ల అలాట్‌మెంట్స్ వాళ్ళే ఇస్తారు. వాళ్ళు సిఫార్సు చేస్తేనే వడ్లు ఇస్తాం సార్. మేము మొదలే చెప్పాము, ఏ రైస్ మిల్ దగ్గర ప్యాడీ ఉన్నా కూడా ముక్కు పిండి వసూలు చేసే బాధ్యత ప్రభుత్వానిది సార్. రైస్ మిల్ దగ్గర ఒక్క క్వింటాలు ప్రభుత్వం యొక్క ప్యాడీ ఉన్నా కూడా ఖచ్చితంగా ముక్కు పిండి వసూలు చేయాలి, అవసరమైతే జైలుకు కూడా పంపించే ప్రయత్నం కూడా ఖచ్చితంగా చేయాలి. That is the Government of Telangana property. Yes, we have to appreciate. దాని మీద హౌజ్ కమిటీ వేయండి సార్. ఎన్ని రైస్ మిల్స్ దగ్గర ఎంత రైస్ ఉంది? ఎంత ప్యాడీ ఉంది, ఎంత రికవరీ చేశాం? ఎన్ని కేసులు పెట్టినాం? ఖచ్చితంగా హౌజ్ కమిటీ వేయండి సార్. మన ప్రతి గింజ కలెక్ట్ చేసుకుందాం. తెలంగాణ ప్రభుత్వం యొక్క ప్రతి గింజ కలెక్ట్ చేసుకుందాం, మేము కూడా ఖచ్చితంగా వస్తాం. కానీ, వాళ్ళ దగ్గర ప్యాడీ ఎంత కలెక్ట్ అయింది? Why you are

collecting the money from them? 35 లక్షల మెట్రిక్ టన్ ధాన్యంలో ఎంత ప్యాడీ మనకొచ్చింది? We have to collect the paddy only.

(అంతరాయం)

ఇది కాంగ్రెస్ పార్టీ యొక్క మ్యానిఫెస్టో సార్ (సంబంధిత కాగితం చూపుతూ). వరి ధాన్యం బోనస్ రూ.2,183/- బదులు రూ.2,683/- దొడ్డు వడ్లకు ఇస్తామని చెప్పారు, రూ.500/- బెనిఫిట్ సార్. దొడ్డు బియ్యం అన్నారు, సన్న బియ్యం అనలేదు. ఇందులో స్పష్టంగా మెన్షన్ చేసి ఉన్నది సార్. మొక్కజొన్న ...కాంగ్రెస్‌పార్టీ వాగ్దానం రూ.500 బెనిఫిషియల్ సార్. ఇది మీ మ్యానిఫెస్టో సార్, we are not deviating. This is your Manifesto Sir. మీరు దొడ్డు బియ్యంకి ఇస్తాము అన్నారు.

(అంతరాయం)

శ్రీధర్‌బాబు గారు.. ఇది మీరిచ్చినదే కదా? (సంబంధిత కాగితం చూపుతూ)... సన్నబియ్యంపై ఇస్తామన్నారా? దొడ్డు బియ్యంకి ఇస్తామని ఇక్కడ రాసి ఉంది సార్. మీరన్నట్లుగానే దొడ్డు బియ్యంకి ఇవ్వండి, సన్నబియ్యంకి ఇస్తామని ఎట్లంటారిప్పుడు? సార్, మీరు కూడా సివిల్ సప్లయిస్ మంత్రిగా చేశారు. దొడ్డు బియ్యం ఎంత వేస్తారు, సన్న బియ్యం ఎంత వేస్తారు? సన్న బియ్యం ఇంట్లో భోజనానికయ్యే మందం పెట్టుకుంటారు. FCI norms ప్రకారం సన్నబియ్యం ఎ గ్రేడ్ కాదు, సన్నబియ్యం బి గ్రేడ్. FCI norms ప్రకారం దొడ్డు బియ్యమే ఎ గ్రేడ్‌సార్. ఒకొక్క రకంలో సన్న బియ్యం తీసుకోదు కూడా ఎఫ్.సి.ఐ., దొడ్డు బియ్యమే తీసుకుంటారు. దొడ్డు బియ్యమే ఎక్కువ ఇస్తారు కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకొని దొడ్డు బియ్యంపై బోనస్ ఇస్తామన్నారు. యాసంగిలో దొడ్డు బియ్యంపై కాకపోతే దేనికిస్తాం సార్? ఆ టెంపరేచర్‌కు పగులుతుందని బాయిల్ చేస్తారు, అందుకే దొడ్డు బియ్యం వేస్తారు, మీరు యాసంగిలో ప్రతి దొడ్డు బియ్యంకి రూ.500/- బోనస్ ఇస్తామన్నారు. So we are demanding ప్రజల పక్షాన అన్ని రకాల వరి ధాన్యానికి రూ.500/- బోనస్ ఇవ్వండని చెప్పి కోరుతున్నాం as you promised. మీరేదైతే హామీలిచ్చారో దానిపై చెప్పండంతే, అంతకంటే ఏమీ లేదు.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- సన్నబియ్యం, సన్న వడ్లని, రాష్ట్రంలో రైతులు పండించుకోవాలని ఎంకరేజ్ చేయడానికి మా ప్రభుత్వం సన్న వడ్ల ప్రొక్యూర్‌మెంట్‌కి రూ.500/- బోనస్ ఇవ్వబోతున్నాం. That is our policy.

(ట్రెజరీ బెంచీ సభ్యుల హర్షధ్వానాలు)

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులు సభకు అంతరాయం కలిగిస్తూ, హౌజ్ కమిటీకి ఒప్పుకుంటున్నారా లేదా స్పష్టతనివ్వవలసిందిగా కోరారు)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు సవివరంగా ప్యాడీ ఆక్షన్ గురించి, గత ప్రభుత్వం ప్యాడీ తీసుకుపోయి ఎక్కడ పెట్టిందో, ఆ పెట్టిన దానిలో ప్యాడీ లేకుండాపోతే కూడా వాళ్ళు పట్టించుకోకుండా గాలికి వదిలేసి పోతే, ఇప్పుడు వారొచ్చిన తరువాత జాగ్రత్తపడి, ఆక్షన్ చేసి రాష్ట్ర ఖజానాకి డబ్బు జమ చేస్తా ఉన్నారు. ఈరోజు 19 పద్దులపై చర్చ జరిగింది. ఇప్పటికే, గం.10.00ని. కావస్తోంది, నిన్న.. తెల్లారుజామున గం.3.30ని. వరకు సభ నిడిపాము అధ్యక్షా. మనతోబాటు దాదాపు ఇక్కడ రెండు, మూడు వందల మంది ఉద్యోగులు కూడా పని చేస్తా ఉన్నారు. వాళ్ళు రాత్రి ఇంటికిపోవాలి, మళ్ళీ పొద్దున్నే గం.10.00ని.లకు హౌజ్‌కు రావాలి. రాత్రి గం.3.30ని. వరకు ఇక్కడే ఉంచి, పొద్దున్నే గం.10.00ని.లకు రమ్మని చెబితే, వాళ్ళకు కూడా చాలా ఇబ్బందిగా ఉంటది అధ్యక్షా. సభ్యులు దీనిని గమనంలోకి తీసుకోవాలి. ఇప్పటికే పద్దులపై చక్కగా అందరు సభ్యులు వివరంగా మాట్లాడారు, మీరు కూడా అందుకు తగ్గ టైం ఇచ్చారు. ఇంకా ఏడుగురు మంత్రులు సమాధానం చెప్పాల్సి ఉంది. ఏడుగురు మంత్రులను వారివారి సమాధానాలు చెప్పనివ్వండి, తరువాత ఏదైనా క్లారిఫికేషన్స్ కావాలంటే ఒకటి, రెండు వాళ్ళకివ్వండి అధ్యక్షా.

(అంతరాయం)

ముందు మంత్రులందరినీ సమాధానం చెప్పనివ్వండి. కావాలంటే ప్యాడీలో ఎంత నష్టం జరిగిందో, ఇంకా పూర్తి లెక్కలు చెప్పలేదు, దాని మీద హౌజ్ కమిటీపై కూడా సపరేట్ డిబేట్ పెడుదాము.

(అంతరాయం)

అధ్యక్షా, ఇంత తొండి వాదనతో ఇలా ముందుకు పోవడం కోసం ప్రయత్నం చేయడం కరెక్టు కాదు. మనం కూడా ఆలోచన చేయాలి. ఇందులో పని చేసే సిబ్బంది, సభ్యులు మళ్ళీ తిరిగి రావాలి. పొద్దున్నే మళ్ళీ ప్రిపేర్ కావాలి, మళ్ళీ సభలో చర్చ జరగాలి. దయచేసి మంత్రులతో మాట్లాడించండి. సమాధానాలు చెప్పించండి. Thank you.

శ్రీ కె.తారక రామా రావు:- (మైక్ లేకుండా) మేము ప్రధాన ప్రతిపక్షం, మేము అడుగుతున్నాం, మా డిమాండ్‌ను ఒప్పుకుంటున్నారా, లేదా చెప్పమనండి? హౌజ్ కమిటీ వేస్తారా, నిజాలు దాస్తారా? హౌజ్ కమిటీ వేయడానికి వారికి ప్రాబ్లం ఏంటి? ఇది ప్రజా పాలన అన్నారు. శాసన సభకంటే పెద్ద ఫోరం ఏముంటుంది సార్? ఏం దాస్తున్నారు, ఎందుకు దాస్తున్నారు? L.A. Minister గారు, are you agreeing to the demands or not? బయటపెట్టండి అంత భయమెందుకు?

శ్రీ డి. శ్రీధర్ బాబు:- ..(మైక్ లేకుండా) సమాధానమివ్వడం అయిపోయింది. వారు అడిగిందే అడుగుతున్నారు.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- డిమాండ్స్ మీద చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ముఖ్యంగా, వ్యవసాయ రంగం మీద, గౌరవ సభ్యులు విజయ రమణగారు, గండ్ర సత్యనారాయణగారు, కూనంనేనిగారు, పాల్వాయి హరీష్‌గారు, కొత్తా ప్రభాకర్ రెడ్డిగారు, మహేశ్వర్ రెడ్డిగారు, పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు, కమలాకర్‌గారు, ఎం.ఐ.ఎం. సభ్యులు, మధుసూదన్ రెడ్డిగారు, పాయల్ శంకర్‌గారు మాట్లాడారు. వ్యవసాయరంగం మీద మాట్లాడినటువంటి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పంటల బీమా పథకం గురించి భవిష్యత్తులో ప్రకృతి వైపరీత్యాల వల్ల, అకాల వర్షాల వల్ల, పంట నష్టపోయినటువంటి ప్రతి రైతుకు మేలు జరగాలని చెప్పి పంటల బీమా పథకాన్ని అమలు చేస్తున్నారా, లేదా అని చెప్పి గౌరవ సభ్యులు అడిగారు. సభ్యులందరూ కూడా రైతుల మీద, రైతుల కష్టాల మీద ఆనాడు..

(ఆ సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి హౌజ్ కమిటీకి 'యస్' ఆర్ 'నో' చెప్పమనండి అంటూ సభకు అంతరాయం కలిగించగా, గౌరవ సభాపతి శాసన వ్యవహారాల శాఖ మంత్రివర్యులు జోక్యం చేసుకుని మాట్లాడేందుకు అవకాశమిచ్చారు)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- శ్రీనివాస్ యాదవ్‌గారు సీనియర్ శాసన సభ్యులు. పోడియం స్టెప్స్ ఎక్కుతున్నారు, దయచేసి...ప్లీజ్, దానిని దాటొద్దు, మేము కూడా ఎప్పుడు రాలేదు.

(అంతరాయం కొనసాగింపు)

10.00 రా. అధ్యక్షా, గౌరవ సీనియర్ శాసన సభ్యులు కమలాకర్‌గారు అనేక అంశాలలో క్లారిఫికేషన్లు కోరారు. కొన్ని అలిగేషన్లు కూడా చేశారు. దానిపై మా గౌరవ మంత్రిగారు పూర్తి స్థాయిలో సమాధానం చెప్పడం జరిగింది. అన్ని తీర్లా మొత్తం పూర్తి స్థాయిలో సమాచారాన్ని కూడా ఇచ్చారు.

2014వ సంవత్సరం నుంచి 2023వ సంవత్సరం వరకు రేషన్ కార్డులు, ప్రొక్యూర్‌మెంట్, రైస్ మిల్లర్లు, వాటి ఆక్షన్‌కు సంబంధించి వారడిగిన ప్రతి ప్రశ్నకి సమాధానం చెప్పడం జరిగింది. అయినా కానీ వారు సంతృప్తి చెందలేదు. చెందకపోవచ్చు. కానీ ఇంకేమైనా వారి అనుమానాలను నివృత్తి చేయాలంటే, ఇప్పుడు డిమాండ్స్‌పై మంత్రిగారు రిప్లై మొదలుపెట్టారు. కాబట్టి క్లారిఫికేషన్స్‌లో వారి అనుమానాలను అడగండి.

వారికి పూర్తి స్థాయిలో సమాచారం అందినా కానీ వారు అనేక డిమాండ్లు మరొకసారి పెడుతున్నారు. ఆ డిమాండ్లకు సంబంధించి పూర్తి స్థాయిలో సమాధానం చెప్పాము కాబట్టి, ఈరోజు వారు అడిగిన దానికి ఎట్టి పరిస్థితుల్లో తావులేదని స్పష్టంగా చెపుతున్నాం. తావు లేదని చెపుతున్నాం కదా!

నేను గౌరవ మాజీమంత్రిగారికి కూడా, వారు ఇక్కడే కూర్చుని ఉండేవారు. అనేక సందర్భాలలో సిఎల్‌పి నాయకులుగా ఉన్న భట్టి గారు, నేను, సీతక్క గారు, పోడెం వీరన్న గారు, జయప్రకాష్ గారు, రాజ్‌గోపాల్‌గారు అనేక సందర్భాల్లో న్యాయపరంగానే ప్రొటెస్టు చేస్తాము, ప్రొటెస్టు చేస్తాము అని అడిగినా కానీ ఏరోజూ కూడా కనీసం మాట్లాడటానికి, ప్రొటెస్టు చేయడానికి ఆరోజు మాకు అస్కారం ఇవ్వలేదు. అవకాశం ఇవ్వలేదు.

ఈరోజు మేము చెప్పిన ప్రతీదానికీ ప్రొటెస్టు అంటే, దీనికేమైనా అర్థముందా? నేను దయచేసి గౌరవ సభ్యులను కోరుతున్నాను. డిమాండ్స్‌పై రిప్లై ఇస్తావున్న తరుణంలో, ఇంకా ఏడుగురు సహచర మంత్రులు సమాధానం చెప్పేది ఉంది. మీరు క్లారిఫికేషన్ సందర్భంలో అనేక విషయాలను లేవనెత్తడానికి అవకాశం ఉంది. దయచేసి, ఇప్పటికే మా సీనియర్ మంత్రిగారు తుమ్మల నాగేశ్వరరావుగారు రిప్లై మొదలుపెట్టారు, దాన్ని కొనసాగించాలని మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సభదృష్టికి తీసుకువచ్చిన అంశాలన్నిటిమీద డిమాండ్ మీద సభ్యులు లేవనెత్తినటువంటి సమస్యల పట్ల, రైతాంగానికి సంబంధించినటువంటి అంశాలన్నిటి మీద ఈనాడు రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సంబంధించిన అంశాల పై, ఆ కార్యక్రమాలను నిర్వర్తించడానికి ఈ బడ్జెట్‌లో పెద్దఎత్తున డిమాండ్‌కి సంబంధించిన ప్రొవిజన్లు పెట్టి వ్యవసాయ రంగానికి అత్యధికమైన ..

(పోడియం వద్ద బీఆర్ఎస్ సభ్యులు క్రింద కూర్చుని we want justice అనే నినాదాలతో నిరసన తెలిపారు)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, వాళ్ళు సమాధానం అడిగారు. చేస్తారా? లేదా అని అడిగారు. మేము లేదు అని చెప్పాము. ఇంకేంటి సార్ మరి. వారు అడిగింది ఏంటి.

(సస్పెండ్ చేయండి అంటూ బీఆర్ఎస్ సభ్యుల కామెంట్)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- మేమెందుకు చేస్తామండీ. ఈ సభలో మీరుండాలని మేము కోరుతున్నాము. మేము సస్పెండు చేయము, మీరుండాలి. మీరు ఉండాలి, మేము తప్పకుండా జవాబు చెపుతాం. ప్రతి ప్రశ్నకు జవాబు చెప్తాం. మీరు ఈ సభలో ఉండాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రతిపాదనను ఈ ప్రభుత్వం తిరస్కరించింది. దయచేసి సభ్యులు గౌరవప్రదంగా సభలో వ్యవహరిస్తే మంచిది. పెద్దఎత్తున స్పీకరు గారు, సభ్యులందరూ పాల్గొనేట్లుగా ఈ శాసన సభ నడుస్తున్నప్పుడు, ఈరోజు మీరు చేసే ఈ కార్యక్రమం ప్రజలు హర్షించరని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి కూర్చోండి. సివిల్ సప్లైస్ గురించి మీరు అడిగిన దానిని ప్రభుత్వం తిరస్కరించింది. మీ అభ్యర్థనను తిరస్కరించాము. మీ అభ్యర్థన ప్రభుత్వం తిరస్కరించింది.

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, తిరస్కరించామని వారికి చెప్పాము కదా!

శ్రీ కె.తారక రామారావు:- సార్, మాకుప్రొటెస్టుకు అవకాశం ఇవ్వండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- మీ అభ్యర్థనని తిరస్కరించాము. దయచేసి..

శ్రీ డి. శ్రీధర్ బాబు:- మీరు వేరే రూపంలో చర్చకు రండి దానిపైన మాట్లాడదాము. అప్పుడు సమాధానం చెపుతాం. వేరే రూపంలో రండి. ఇవి డిమాండ్స్, చాలా ఇంపార్టెంట్. మీరు కోఆపరేట్ చేయాలి. సార్, మీరు అడిగారు, సమాధానం చెప్పాము.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- మీరడిగిన ప్రశ్నలన్నిటికీ సమాధానం వచ్చింది. దయచేసి సహకరించండి. ఆ నష్టం ఎవరివల్ల జరిగింది, ఎప్పుడు జరిగింది, ఎట్లా జరిగిందనేది మంత్రిగారు వివరంగా చెప్పారు. వివరంగా చెప్పిన తరువాత కూడా ..

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, సభని ఆర్డర్‌లో పెడితే మంచిది.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- మీరు అడిగిన దానికి మూడు సార్లు, నాలుగు సార్లు చెప్పాము. కూర్చోండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఈరోజు వ్యవసాయ బడ్జెట్ మీద సభ్యులంతా కూడా సవివరంగా మాట్లాడారు. వారి అమూల్యమైనటువంటి సలహాలు, సూచనలు కూడా చేశారు. ప్రతిపక్ష పార్టీ సభ్యులు కూడా వారి గత పది సంవత్సరాల అనుభవాన్ని రంగరించి రైతాంగానికి సంబంధించినటువంటి అంశాల మీద పెద్ద ఎత్తున సూచనలు చేశారు.

అధ్యక్షా డిమాండ్ నెంబర్ (27) వ్యవసాయ శాఖ క్రింద మొత్తం రూ.33493,87,55,000/- రూపాయలకు మించని ఈ సొమ్మును కట్‌మోషన్ లేకుండా మంజూరు చేయాలని కోరుతున్నాను.

డిమాండ్ నెం (30) సహకార శాఖ క్రింద మొత్తం రూ.146,87,07,000/- రూపాయలకు మించని ఈ సొమ్మును కట్‌మోషన్ లేకుండా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

(we want justice, we want justice అంటూ బీఆర్ఎస్ సభ్యుల నినాదాలు)

డిమాండ్ నెం.(28) పశుసంవర్థక మరియు మత్స్యశాఖ పరిశ్రమ క్రింద1970,84,04,000/- రూపాయలకి మించని ఈ సొమ్మును కట్‌మోషన్ లేకుండా మంజూరు చేయాలని సభని కోరుతున్నాను.

10.10 రా. (ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు we want justice అంటూ చప్పట్లు చరుస్తూ, నినాదాలు చేయడం కొనసాగిస్తూనే ఉన్నారు)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ఏందిది? ఇది శాసన సభనా లేక ఏమన్నా బస్టాండా? ఆ చప్పట్లేంటి అధ్యక్షా? ఈ చప్పట్లేంటి అధ్యక్షా? ఐదు సంవత్సరాలు నేను అక్కడనే సిఎల్పి లీడర్‌గా కూర్చున్నాను. ఒక్క రోజైనా మేమిట్లా వెల్ లోకి వచ్చామా? ఒక్క రోజైనా వచ్చామా? మీరంతా మంత్రులుగా చేశారు, ఇదేం పద్ధతి? What is this? సారీ అధ్యక్షా. I never expected. ఈ రకంగా సభ మధ్యలో కూర్చుని, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా ఉన్నటువంటి ఈ సభలో మధ్యలో కూర్చుని, చప్పట్లు కొట్టుకుంటూ ఇదేం ఆనందం? ఇది కరెక్ట్ కాదు అధ్యక్షా. ఒకవేళ మీరు ఇట్లాగే చేయాలనుకుంటే కూడా, this is not the way. No, it is not correct. అధ్యక్షా, వారికి చెప్పండి, పోయి, కూర్చోమని. ఇది కరెక్ట్ కాదు అధ్యక్షా, వెల్‌లోకి వచ్చి, ఇట్లా కూర్చుని, సభా సాంప్రదాయాలను మంటగలిపేటటువంటి కార్యక్రమం మీరు ఈ రకంగా చేపడితే, ఇప్పటికే మీకు ప్రజలు బుద్ధి చెప్పారు. You are not correct. No, this is not correct. దయచేసి చెప్పండి అధ్యక్షా, వాళ్లను పోయి, కూర్చోమని. అధ్యక్షా, ఈ స్లోగన్స్, ఈ ప్లకార్డ్స్ వీటన్నిటికి అదిరిబెదిరిపోయే వాళ్లం కాదు, దయచేసి ఇది పద్ధతి కానే కాదు. దయచేసి సంయమనం, సభా మర్యాదలను పాటిస్తూ, వాళ్ల సీట్లకు వెళ్లి, కూర్చోమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- దయచేసి మీ సీట్లల్లో కూర్చోండి. ప్లీజ్, ప్లీజ్ లేవండి. సీట్లల్లో కూర్చోండి. సభా మర్యాదలను కాపాడండి, కేటీఆర్‌గారు. దయచేసి మీ సీట్లల్లో కూర్చోండి. మీకేం కావాల్నో నేను చెప్పి, ఇప్పిస్తా, దయచేసి మీ సీట్లలో కూర్చోండి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- కేటీఆర్ గారూ, ప్రశాంత్‌రెడ్డిగారూ, జగదీప్‌రెడ్డి గారూ, కమలాకర్ గారూ, అదే విధంగా సబితా ఇంద్రారెడ్డిగారూ, సునీతా లక్ష్మారెడ్డిగారూ...

ఈ రోజు నేను మీ అందరినీ కోరుతా ఉన్నా. సీనియర్ శాసన సభ్యులు మీరు. ఈ రోజు ఏదో కౌశిక్‌గారు చప్పట్లు కొట్టారంటే సరే, కొత్త శాసన సభ్యుడు కనుక, ఏదో ఆనందం కలిగింది, కింద కూర్చొని చప్పట్లు కొట్టినట్లున్నారు. కాని వారు కూడా కొడితే ఎట్లా అధ్యక్షా? సభకి గౌరవంగా ఉందా అధ్యక్షా? గౌరవంగా కనబడుతా ఉందా? ఒక్కసారి ఆలోచన చెయ్యండి.

అధ్యక్షా, ఈ రోజు నేను మరొక్కసారి వారిని కోరుతా ఉన్నా. మేము వారు సభలో ఉండాలని, చర్చలో వారందరూ కూడా పాల్గొనాలని, వారు ఏ అంశం చెప్పినా పాజిటివ్‌గా తీసుకోవాలనే ఉద్దేశంతో పొద్దుటి నుండి మా మంత్రులంతా కూర్చుని, ప్రతి పాయింటుని కూడా నోట్ చేసుకుని, ముందుకు పోతున్నారు. ఈ రోజు ఆ స్పిరిట్‌ను వారు మరిచిపోయి.. సభా గౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని, మీరేదైనా స్టాండ్ తీసుకోదలుచుకుంటే సభా గౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని, ముందుకు నడవాలని కోరుతున్నాను. అందరూ సీనియర్ శాసన సభ్యులే ఉన్నారు. కొత్తగా వచ్చిన ఒకరిద్దరికి తెలవకుంటే వారికి ఈ విధంగా చేయడం సభా సాంప్రదాయాలకి మంచిది కాదని చెప్పడం మరిచిపోతున్నారు అధ్యక్షా. నేను ఈ రోజు మరొక్కసారి కోరుతా ఉన్నా. గౌరవనీయులు ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు ప్రతి ప్రశ్నకి సమాధానం చెప్పడం జరిగింది. ప్రతి క్లారిఫికేషన్‌కి సమాధానం చెప్పడం జరిగింది. గత ప్రభుత్వానికి సంబంధించిన అనేక విషయాలను కూడా సభా దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకురావడం జరిగింది. మీరు అడిగిన డిమాండ్‌కి సంబంధించి అది మేము ఒప్పుకోవడం లేదని స్పష్టంగా చెప్పడం జరిగింది. కేటీఆర్‌గారు ఏమడిగారు? మీరు ఒప్పుకుంటారా, లేదా చెప్పండి సార్ అని అడిగారు. చెప్పాము. చెప్పాక కూడా మళ్లీ ఇలా చేయడం కరెక్ట్ కాదు. నిన్న ఎంత హెల్దీగా చర్చ జరిగి, రాత్రి మూడు గంటల వరకు ఉంటే కూడా, ఈ రోజు మళ్లా ..

సభా సంఘం వేయడం అనేది, it is a prima facie.. ఏవైనా అనుమానాలు నివృతి కాకుండా ఉంటే అన్నిటికి మేము సమాధానం చెప్పిన తరువాత ఈ విధంగా చేయడం సరి కాదు, ప్రశాంత్ రెడ్డిగారు లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రిగా పని చేశారు. ఈ రోజు మరొక్కసారి చెబుతా ఉన్నాను. దయచేసి కోఆపరేట్ చెయ్యండి. డిమాండ్స్ మొదలుపెట్టడం జరిగింది. ఒక డిమాండు పాస్ కావడం జరిగింది. అది రికార్డులో కూడా ఉంది. దయచేసి కోఆపరేట్ చెయ్యాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- అది అందించి, ఇది అందించి, కమలాకర్‌గారిని పాపం మీరు చాలా ఆయాసపెడుతున్నారు. ఏదన్నా అయితే కష్టమవుతుంది.

SRI K. TARAKA RAMA RAO:- Speaker Sir, I appreciate the Government on one thing Sir. మన పౌర సరఫరాల శాఖ మంత్రిగారు అన్నారు, సన్న బియ్యం ఇవ్వబోతున్నాము, తప్పకుడరా మీరు అప్రీషియేట్ చేస్తారనుకుంటున్నాము అని. Yes we appreciate you Sir. అభినందనలు కూడా చెబుతాము. అదే విధంగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నాము, ఎల్లుండి కేబినెట్‌లో డెసిషన్ తీసుకుంటాము అన్నారు. తప్పకుండా we welcome that also. స్వాగతిస్తావు. అయితే ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నప్పుడు ప్రభుత్వాన్ని తప్పకుండా అభినందిస్తాము.

అధ్యక్షా, రెండు విషయాలు. 57 మంది కొత్తసభ్యులు ఉన్నారు ఈ సభలో. సభ్యులందరికీ తమ హక్కుల గురించి తెలవాలి. ఒకటి- In a democracy in any kind of House, అది లెజిస్లేచర్ కావచ్చు, లేదా పార్లమెంటు కావచ్చు. The Opposition has its say and the Government has its way. అపొజిషన్ అనేది వారిని చెప్పనివ్వాలి. మాట్లాడనివ్వాలి. చెప్పిన తరువాత ప్రభుత్వం మాతో ఏకీభవించొచ్చు, ఏకీభవించకపోవచ్చు.

రెండవది సార్, వారు అన్నారు ప్రజా పాలన డెమాక్రటిక్‌గా చేస్తాం అని. The essence of the Democracy is Discussion, Debate and Dissent. డిస్కస్ చెయ్యాలి, డిబేట్ చెయ్యాలి ఒక వేళ నచ్చకపోతే, సంతృప్తికరంగా లేకపోతే డిస్సెంట్ చెయ్యాలి. తప్పదు. What we

are exercising is our Right in Democracy. మా మాజీమంత్రి గంగుల కమలాకర్ గారు ఏమన్నారు. నేను చెప్పింది తప్పయితే, రాజీనామా చేసి పోతాను అన్నారు. ఆరున్నర లక్షల కొత్త కార్డులు, 6.47 లక్షల కొత్త కార్డులు.

2016వ సంవత్సరంలో 31 వేల కార్డులిచ్చాము, 31,196, 2017లో 19,119 కార్డులు, 2018 లో 1,67,601 కార్డులిచ్చాము. 2019 లో 99,570 కార్డులు ఇచ్చాము. 2021లో 3,11,025 కార్డులిచ్చాము. నల్గొండ జిల్లాలో జగదీష్‌రెడ్డి గారికి, రాజగోపాల్‌రెడ్డి గారికి గొడవ కూడా అయింది కొత్త కార్డుల పంపిణీ విషయంలో. 2022లో 18,974 కొత్త కార్డులు, what you have said ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారు, మీరు ఒక్క కార్డు కూడా ఇవ్వలేదు అని కొంతమంది సభ్యులు మాట్లాడితే, కమలాకర్‌గారు సమాధానం ఇచ్చారు. కమలాకర్‌గారు ఏమన్నారు– మీరు వరి ధాన్యం విషయంలో ఏం చెప్పారు? మీ మేనిఫెస్టోలో శ్రీధర్‌బాబు గారు దీనికి ఛైర్మన్. ఇందులో స్పష్టంగా వరి ధాన్యం రూ.2,183 దొడ్డు బియ్యం ఎంఎస్‌పి అని చెప్పారు.

10.20 రా. వరి ధాన్యం దొడ్డు బియ్యం ఎంఎస్‌పి కి రూ.2183 ఇస్తారు. ఈ విషయం చాలా మంది సభ్యులకు తెలియకపోవచ్చు. సన్నవడ్ల ఎంఎస్‌పి దీనికి రూ.20/- ఎక్కువ ఉంటుంది. మీరు మ్యానిఫెస్టోలో దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని పెట్టారు. ఎందుకు ఇవ్వలేదని గౌరవ సభ్యులు అడిగితే దానిని బుల్‌డోజ్ చేస్తూ మాట్లాడారు. గౌరవనీయులు కమలాకర్‌గారు ఏం మాట్లాడారు? టెండర్ల విషయంలో బియ్యం మరియు సన్నబియ్యం కొనుగోలు విషయంలో బయట 42, 35 రూపాయలకు దొరుకుతున్న సన్న బియ్యాన్ని మీరు టెండర్ల ద్వారా 57 రూపాయలకు కొనవలసిన అవసరం ఏమిటి, ఆ టెండర్ రద్దు అయ్యిందా లేదా అని అడిగిన దానికి మంత్రిగారు సమాధానం ఇవ్వలేదు.

సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ ద్వారా మిల్లర్లను ట్రాన్స్‌పరెంట్‌గా నలుగురిని టెండర్లకు పిలిచామని మంత్రిగారు చెప్పిన దానిలో ఆ నలుగురు ఎవరని అడిగాము. ఆ నలుగురు బియ్యం ఎందుకు కలెక్ట్ చేయడం లేదు, డబ్బులు ఎందుకు ఇస్తున్నారు, ఎవరెవరి దగ్గర నుండి ఎన్ని డబ్బులు కలెక్ట్ చేసుకున్నారన్న విషయాల గురించి మాదగ్గర ఆధారాలున్నాయి అధ్యక్షా. ఈ కారణంతోనే మేము హౌజ్ కమిటీ వేయమని అడిగాము. This is a not a small scam. దీనిలో నేను మంత్రిగారిని అనడం లేదు, వారికి తెలియకుండా ఈ గవర్నమెంటులో చాలా జరుగుతున్నాయి. దాదాపు రూ.1100 కోట్ల కుంభకోణం ఇది. తప్పకుండా హౌజ్ కమిటీ వెయ్యాలి.

(అంతరాయం)

SRI D. SRIDHAR BABU:- Sir, what is this? Sweeping remarks, sweeping allegations are being made. వారు ప్రొటెస్ట్ చేస్తామన్నారు. వారు అడిగిన డిమాండ్‌ను మేము తిరస్కరించాము. ప్రొటెస్ట్ చేయవలసిందే. డిబేట్‌కి సంబంధించి Let them come in a different form. We are ready to answer.

శ్రీ కె. తారక రామారావు:- ప్రొటెస్ట్ చేయడానికే నిలుచున్నాను. మేము చెప్పేవన్ని మీకు రుచించాలని, మీరు చెప్పేవన్ని మాకు రుచించాలని లేదు. That is how democracy works. నేడు అధికారం ఉందని బుల్‌డోజ్ చేస్తామని, మీ మాట వినము అంటే మీ ఇష్టం మేము చేయగల్గింది ఏమీ లేదు. ప్రజల తరపున ప్రజల్లో ఉన్న అనుమానాలు మంత్రిగారి ప్రమేయం లేకుండా కుంభకోణం జరిగిందనే అనుమానాలున్నాయని వాటికి సంబంధించి మాకు స్పష్టమైన సమాచారం ఉంది కాబట్టే ప్రభుత్వాన్ని హౌజ్ కమిటీ వేయమని అడిగాము. స్పీకర్ గారిని ఫైల్స్ పెట్టమన్నాము. సివిల్ సప్లై శాఖలో జరిగిన మంత్రిగారిని నిందించడం లేదు. పెద్దవాళ్లు ఉన్నారు. రూ.1100 కోట్ల కుంభకోణం జరిగింది. ఈ ప్రభుత్వం యొక్క వివరణ, ప్రభుత్వ బాధ్యత సంతృప్తికరంగా లేదు కాబట్టి, మేము మా సభ్యులందరము ఈ చర్చను బాయ్‌కాట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము అధ్యక్షా.

(బీఆర్‌ఎస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ ఎస్. ఉత్తమ్ కుమార్ రెడ్డి :- అధ్యక్షా, సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్‌లో ఏం జరిగినా నేనే రెస్పాన్సిబుల్. సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్‌లో ఏమీ జరగలేదు. వారు అడిగిన ప్రతి దానికి చాలా వివరంగా వివరణలు ఇచ్చాము. మాట్లాడేవి పచ్చి అబద్ధాలు. సన్న బియ్యంలో కుంభకోణం జరిగిందన్నారు. సన్నబియ్యం కొనుగోలే చేయలేదంటే దానికి టెండర్ ఉందా, క్యాన్సిల్ అయ్యిందా అని మాట్లాడితే ఏం సమాధానం చెప్పాలి. ఒక్క గింజ సన్నబియ్యం కూడా కొనుగోలు చేయలేదని స్పష్టంగా జవాబు చెప్పాము. అదే విధంగా మీరు టెండర్ పెట్టిన దానికి తరువాత వచ్చిన ప్రైస్‌కి దాదాపు రూ.1100 కోట్లు అదనంగా ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. మీరు అవలంబించిన తప్పుడు విధానాలతో, ప్రొక్యూర్ చేసిన రబీకి మిల్లర్ల దగ్గర స్టాక్ లేదని స్పష్టంగా చెప్పాము. ఆన్ రికార్డ్ అధ్యక్షా. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ ఎక్కడెక్కడ అయితే ఈ టెండర్ ప్రక్రియ జరిగినదగ్గర అంతట కూడా రూ.1500/-, 1200 /- రేటు రావడం జరిగింది. తెలంగాణలో దొడ్డు ధాన్యానికి రూ.2007, సన్న వడ్లకు రూ.2400 అదే ధాన్యానికి వీరు ఉన్నప్పుడు ప్రైస్ రూ.1700 వచ్చింది. అంటే దాదాపు రూ.1100 కోట్లు అదనంగా ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. వారికి వేరే ఏ మతలబు ఉందో, వేరే ఏ సంబంధాలు ఉన్నాయో తెలియదు. ప్రభుత్వం ఆక్షన్ మరియు అన్ని విషయాల్లో పూర్తిగా పారదర్శకంగా పోయింది కాబట్టి వారి ప్రొటెస్ట్ అన్‌జెస్టిఫైడ్, ఖండిస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, మీరు సమయం ఇచ్చినప్పుడు అందరికి అందరూ మాట్లాడిన తరువాత మా సభ్యులు ఇంకా ఇద్దరు, ముగ్గురు మాట్లాడేది ఉంది. వారు మాట్లాడే అవకాశం ఉన్నప్పటికీ గందరగోళ పరిస్థితులు సృష్టించే ప్రయత్నం చేసి ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు పూర్తి స్థాయిలో వారు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానాలు ఇచ్చినప్పటికీ, వారి హయాంలో జరిగిన పొరపాట్లు ఏ విధంగా జరిగాయని చెప్పిన తరువాత, ఈరోజు ఏం మాట్లాడాలో తెలియక సభలో నుండి వారు పారిపోవడం జరిగింది. వారు పారిపోయారు అధ్యక్షా. వారి దగ్గర సమాధానం లేదు.

ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు మాట్లాడిన తరువాత సమాధానం చెప్పలేక ఈరోజు సభ నుండి పారిపోవడం జరిగింది. వడ్ల విషయంలో మా విజయ రామారావుగారు, మా గౌరవ సభ్యులు మాట్లాడితే బస్తా బియ్యం సేకరణకు సంబంధించి 10 కేజీలు తరుగు పేరిట రైతులను మోసం చేసిన ఆనాటి ప్రభుత్వం రైతుల గురించి మాట్లాడే నైతికహక్కు ఉందా అధ్యక్షా. 9 సంవత్సరాల కాలంలో ఒక్కసారు కూడా ప్రకృతి వైపరీత్యాలలో పంట నష్టపరిహారం ఇవ్వలేని ఆనాటి చేతకాని ప్రభుత్వంలో ఉన్నవారు, అనేక మంది రైతులు చనిపోతే ఒక్కనాడు కూడా పరామర్శించడానికి సమయం లేని వారా ఈరోజు రైతుల గురించి మాట్లాడుతున్నారు. వ్యవసాయం గురించి మాట్లాడేది వారా? ఈరోజు సన్నరకానికి సంబంధించి ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని ఇక్కడ వ్యవసాయానికి సంబంధించి పెద్ద ఎత్తున రైతులు ముందుకు రావాలని సన్న రకాల ధాన్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఉన్న నిర్ణయాన్ని స్వాగతిస్తారనుకుంటే ఇష్టారాజ్యంగా, అడ్డగోలుగా బురద చల్లుతాము, మీరే తుడుచుకోండని చెప్పే వైఖరిలో ఉంది.

ఇక్కడున్న చాలా మంది సీనియర్ సభ్యుల సహకారంతో, రాబోయే నాలుగున్నర సంవత్సరాలలో ఈ శాసన సభలో సమావేశాలను జరుపుతామని, ఈరోజు ఇన్ని గంటల పాటు చర్చించుకుంటున్నామంటే ఈ ప్రభుత్వ స్పిరిట్‌ను వారు గుర్తించాలి అధ్యక్షా. ఇన్ని గంటల పాటు ప్రతి ఒక్క సభ్యుడు డిమాండ్స్ మీద మాట్లాడడం మీకు ఏమన్నా అనుభవం ఉందా అధ్యక్షా? 1999 నుండి మేము శాసన సభను చూస్తూ, మేము కూడా 5వ సారి శాసన సభకు, పెద్దలు తుమ్మల నాగేశ్వర రావుగారు 1985 నుండే ఉన్నారు. డిమాండ్స్‌కు సంబంధించి ఇంత మంది శాసన సభ్యులు చర్చలో పాల్గొని ఒక ప్రోగ్రెసివ్ వే లో వారికి ఉన్న ఆలోచనలను, అభిప్రాయాలను ఇవ్వడం జరిగిందా అధ్యక్షా? ఒక మంచి స్పిరిట్‌తో మంచి ఆలోచనలతో ముందుకు వెళుతుంటే వారి వైఖరి ఈ విధంగా ఉండడం చాలా బాధాకరం, దురదృష్టకరము. వారి వైఖరిని ఖచ్చితంగా ఖండిస్తున్నాము.

SMT. KONDA SUREKHA (MINISTER FOR ENVIRONMENT & FORESTS AND ENDOWMENTS):- అధ్యక్షా, డిమాండ్ నెం.25 స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్‌పై గౌరవ సభ్యులు హరీష్‌రావు గారు, డిమాండ్ నెం.26 అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ రిలీజియస్ ఎండోమెంట్స్ పై గౌరవ సభ్యులు శ్రీ రామారావు పవార్‌గారు ఇచ్చిన కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకొని డిమాండ్స్‌ను ఏకగ్రీవంగా ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER:- I request the Minister for Panchayat Raj on behalf of the Chief Minister to give reply to the Demands for Grants of Social Welfare and the Demand for Grants of Tribal Welfare and also the Demand for Grants of Minorities Welfare. I request the Minister for Panchayat Raj and Rural Development to give reply to the Demands for Grants of Women, Child and Disabled Welfare and Demand for Grants of Panchayat Raj and also the Demand for Grants of Rural Development.

10.30 రా. **SMT. DANASARI ANASUYA (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT(INCLUDING RURAL WATER SUPPLY) AND WOMEN & CHILD WELFARE):-** Speaker Sir, Demand No. 21 - Social Welfare, Demand No. 22 - Tribal Welfare, Demand No.24 - Minority Welfare, Demand No.31 - Panchayat Raj and Demand No.32 - రూరల్ డెవలప్‌మెంట్ డిమాండ్స్‌పై సభ్యులు శ్రీ హరీష్‌రావు గారు ఇచ్చినటువంటి కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని డిమాండ్స్‌ను ఏకగ్రీవంగా ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER:- I request the Minister for Irrigation to give reply to the Demands for Grants of Irrigation and Command Area Development and also the Demand for Grants of Civil Supplies Administration.

SRI N. UTTAM KUMAR REDDY (MINISTER FOR IRRIGATION & CAD, FOOD & CIVIL SUPPLIES):- Speaker Sir, I request that the Demand No. 33 - Irrigation and Command Area Development be passed by the House.

I request the Demand No.38 relating to Civil Supplies Administration be approved by the House.

MR.SPEAKER:- I request the Minister for Prohibition and Excise to give reply to the Demands for Grants of Tourism, Art and Culture.

SRI JUPALLY KRISHNA RAO (MINISTER FOR PROHIBITION & EXCISE, TOURISM & CULTURE AND ARCHAELOGY):- Speaker Sir, Demand No. 37- Tourism, Art and Culture పై సభ్యులు హరీష్ రావు గారిచ్చిన కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకొని డిమాండ్స్‌ను ఏకగ్రీవంగా ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER: I request the Minister for Roads and Buildings to give reply to the Demands for Grants for Roads and Buildings.

SRI KOMATIREDDY VENKAT REDDY (MINISTER FOR ROADS & BUILDINGS, CINEMATOGRAPHY):- Hon'ble Speaker Sir, Demand No. 11 - Roads and Buildings పై సభ్యులు శ్రీ హరీష్ రావు గారిచ్చిన కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకొని డిమాండ్స్‌ను ఏకగ్రీవంగా ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఈ సందర్భంగా బీజేపీ సభ్యులు .. తమకు మాట్లాడడానికి మైకు ఇవ్వకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తూ సభ నుండి వాకౌట్ చేశారు.)

MR.SPEAKER:- I request the Minister for Revenue to give reply to the Demands for Grants of Revenue Registrations and Relief and the Demand Housing and also Demand for Grants of Information and Public Relations.

SRI PONGULETI SRINIVASA REDDY (MINISTER FOR REVENUE AND HOUSING, INFORMATION & PUBLIC RELATIONS):- అధ్యక్షా, Demand No. 18 Housing పై సభ్యులు శ్రీ హరీష్ రావు గారిచ్చిన కట్‌మోషన్స్ విత్‌డ్రా చేసుకొని డిమాండ్స్‌ను ఏకగ్రీవంగా ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా Demand No.5 - Revenue Registration approve చేయాలని కోరుతున్నాను. Demand No.19 - Information and Public Relations ను కూడా సభ ఆమోదించాలని కోరుతున్నాను.

DEMAND No. XV - SPORTS AND YOUTH SERVICES

Sri Thanneeru Harish Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 426,30,26,000/- for Sports and Youth Services by Rs. 100/-

సిద్దిపేట్ నియోజకవర్గంలో – వాలీబాల్ అకాడమీ ప్రారంభించకపోవడం, కోచ్‌లు నియమించకపోవడానికి నిరసనగా.

DEMAND No. XXV - ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS

Sri Ram Rao Pawar:- Speaker Sir, I beg to Move:

To reduce the allotment of Rs. 426,30,26,000/- for Sports and Youth Services by Rs. 100/-

Inadequate allocation and spending on development of Hindu temples inspite of huge income generated in the State of Telangana.

DEMAND No. XXI - SOCIAL WELFARE

Sri Thanneeru Harish Rao:- Speaker Sri, I beg to move:

To reduce the allotment of Rs. 28724,53,30,000/- for Social Welfare by Rs. 100/-

ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడానికి నిరసనగా హాస్టల్ పిల్లలపై భువన గిరిలో రేప్ జరగడం, హాస్టల్స్ రెసిడెన్షియల్‌స్కూల్స్‌లో ఫుడ్ పాయిజన్, దళితబంధు నిధులు కేటాయించనందుకు నిరసనగా ఆర్.టి.ఎఫ్./ఎం.టి.ఎఫ్. డిల్ పెండింగ్‌కు నిరసనగా.

DEMAND No. XXII- TRIBAL WELFARE

Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 15123,91,97,000/- for Tribal Welfare by Rs. 100/-

ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయపనందుకు, హాస్టల్స్‌లో ఫుడ్ పాయిజన్ జరగడం ఓవర్సీస్ స్కాలర్షిప్ నిధులు విడుదల చేయనందుకు నిరసనగా, నిర్మాణంలో ఉన్న తండా రోడ్స్‌కు, జి.పి. బిల్డిగ్స్‌కు నిదులు విడుదల చేయకపోవడం, నిర్మానంలో ఆలస్యానికి నిరసనగా ఆర్.టి.ఎఫ్/ఎం.టి.ఎఫ్. బిల్ పెండింగ్.

DEMAND No. XXIV - MINORITY WELFARE

Sri Thanneeru Harish Rao:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3002,60,27,000/- for Minority Welfare by Rs. 100/-

మైనారిటీలకు ఫీజు రీయింబర్సెమెంట్ ఆర్.టి. బిల్ పెండింగ్ ఓవర్సీస్ స్కాలర్షిప్ పెండింగ్, ఇమామ్/మోజంల జీతాలు పెంచనందుకు ఉర్దూ స్పెషల డిఎస్సి నిర్వహించనందుకు నిరసనగా, ఎం.టి.ఎఫ్. బిల్ ఇవ్వకపోడానికి.

DEMAND No. XXXI - PANCHAYAT RAJ

Sri Thanneeru Harish Rao:- Speaker Sri, I beg to move:

To reduce the allotment of Rs. 9341,56,34,000/- for Panchayat raj by Rs. 100/-

జి.పి.లకు గత ఏడు నెలల నుండి నిధులు విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9341,56,34,000/- for Panchayat raj by Rs. 100/-

రెండు నెలల నుండి ఆసరా పెన్షన్ – మే, 2024 జూన్, 2024 విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9341,56,34,000/- for Panchayat raj by Rs. 100/-

ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంగ్ నిదులు విడుదల చేయకపోవడం – పనిచేసిన ప్రజాప్రతినిదుల.

DEMAND No. XXXII - RURAL DEVELOPMENT

Sri Thanneeru Harish Rao:- Speaker Sri, I beg to move:

To reduce the allotment of Rs. 13179,54,57,000/- for Rural Development by Rs. 100/-

ఆసరా పెన్షన్ చెల్లింపులో జాప్యం, Egs మెటీరియల్ కాంపొనెంట్ చెల్లింపులో జాప్యానికి గ్రామ పంచాయతీలకు నిదులు విడుదల చేయకపోవడానికి, సర్పంచుల ఎం.పి.ఐ.సి. పెండింగ్ జీతాలను విడుదల చేయకపోవడం, గ్రామాల పెండింగ్ బిల్లులను విడుదల చేయకపోవడానికి నిరసనగా.

DEMAND No. XXVII - AGRICULTURE

Sri Thanneeru Harish Rao:- Speaker Sri, I beg to move:

To reduce the allotment of Rs. 3349,87,53,000/- for Agriculture by Rs. 100/-

రైతు ఋణమాఫీలో, రేషన్ కార్డ్, పి.ఎం.కె.ఎస్. పై రీషెడ్యుల్ లోన్స్, డిసెంబర్ 8, 2018 అనే సార్టంగ్ నిబంధన పెట్టడం, డిసెంబర్ 9, 2023 వరకు ఇంట్రెస్ట్ ఇచ్చి తరువాతది రైతులను కటమని బ్యాంకులు ఒత్తిడి చేయడం, బడ్జెట్ 26,000 కోట్లు మాత్రమే కేటాయించినందుకు నిరసనగా.

DEMAND No. XXXVII - TOURISM, ART AND CULTURE

Sri Thanneeru Harish Rao:- Speaker Sri, I beg to move:

To reduce the allotment of Rs. 620,16,82,000/- for Tourism and Art and Culture by Rs. 100/-

సిద్ధిపేట నియోజకవర్గంలో నిర్మాణంలో వున్న రంగనాయక సాగర్ టూరిజం ప్రాజెక్టపనులు అర్థాంతరంగా నిలిపివేసినందుకు నిరసనగా.

DEMAND No. XI - ROADS AND BUILDINGS

Sri Thanneeru Harish Rao:- Speaker Sri, I beg to move:

To reduce the allotment of Rs. 5787,49,38,000/- for Roads and Buildings by Rs. 100/-

గత ప్రభుత్వ హయాంలో మంజూరి అయినా రోడ్లు వివరాలు జిల్లాలవారిగా తెలపనందుకు నిరసనగా.

DEMAND No. XVIII - HOUSING

Sri Thanneeru Harish Rao:- Speaker Sri, I beg to move:

To reduce the allotment of Rs. 8424,06,97,000/- for Housing by Rs. 100/-

గత ప్రభుత్వంలో మంజూరి అయి నిర్మించిన (గృహలక్ష్మి పథకం) పేదల నివాస గృహాలకు చెలింపులు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8424,06,97,000/- for Housing by Rs. 100/-

నియోజకవర్గానికి ప్రభుత్వం మంజూరుచేసిన 3500 ఇండ్లు ఎం.ఎల్.ఏ.కు కాకుండా ఇంచార్జ్ మంత్రికి అధికారం కట్టపెట్టినందుకు నిరసనగా.

MR.SPEAKER:- The question is:

"That the Cut Motions No. 19-32 are before the House."

Those who are for the Cut Motions, please say 'Aye'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion was negatived and the Cut Motions were lost.

MR.SPEAKER:- I shall now put the Demands for Grants for voting. The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 1970,84,04,000/- under Demand No.XXVIII (28) – Animal Husbandry and Fisheries."

"That the Government be granted a sum not exceeding Rs. 426,30,26,000/- under Demand No.XV (15) – Sports and Youth Services."

"That the Government be granted a sum not exceeding Rs. 28724,53,30,000/- under Demand No.XXI (21) – Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 15123,91,97,000/- under Demand No.XXII (22) – Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 3002,60,27,000/- under Demand No.XXIV (24) – Minority Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 22160,48,96,000/- under Demand No.XXXIII (33) – Irrigation and Command Area Development."

"That the Government be granted a sum not exceeding Rs. 2497,71,64,000/- under Demand No.XXXVIII (38) – Civil Supplies Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 33493,87,55,000/- under Demand No.XXVII (27) – Agriculture."

"That the Government be granted a sum not exceeding Rs. 146,87,07,000/- under Demand No.XXX (30) – Co-operation."

"That the Government be granted a sum not exceeding Rs. 620,16,82,000/- under Demand No.XXXVII (37) – Tourism, Art and Culture."

"That the Government be granted a sum not exceeding Rs. 237,07,27,000/- under Demand No.XXVI (26) – Administration of Religious Endowments."

"That the Government be granted a sum not exceeding Rs. 1063,87,07,000/- under Demand No.XXIX (29) – Forest, Science, Technology and Environment."

"That the Government be granted a sum not exceeding Rs. 5787,49,38,000/- under Demand No.XI (11) – Roads and Buildings."

"That the Government be granted a sum not exceeding Rs. 2669,81,07,000/- under Demand No.XXV (25) – Women, Child and Disabled Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 9341,56,34,000/- under Demand No.XXXI (31) – Panchayat Raj."

"That the Government be granted a sum not exceeding Rs. 13179,54,57,000/- under Demand No.XXXII (32) – Rural Development."

"That the Government be granted a sum not exceeding Rs. 1161,79,83,000/- under Demand No.V (5) – Revenue, Registration and Relief."

"That the Government be granted a sum not exceeding Rs. 8424,06,97,000/- under Demand No.XVIII (18) – Housing."

"That the Government be granted a sum not exceeding Rs. 424,78,59,000/- under Demand No.XIX (19) – Information and Public Relations." Are before the House.

MR.SPEAKER:- Those who are for the Motion, please say 'Aye'

Those who are against, please say 'No' 'Ayes' have it, 'Ayes' have it,

"The Motion was carried and the Demands were granted."

బుధవారం 31.07.2024 తేదీన ఉదయం 10.00 గంటలకు తిరిగి సమావేశము అగుటకు సభను వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 10.38 P.M. to meet again at 10.00 A.M. on 31.07.2024)

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."